06-12Pg1exHMNWJQEBPR:Layout 1 12/6/22 12:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-12-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 306, పేజీలు : 10+6 వెల : 6.50

**సెనెగల్ పార్లమెంటులో కుర్చీలు విసురుకున్న ఎంపీలు** 5లో

**ఎన్నికలపై బిజెపి 'ముందస్తు' వ్యూహం**



సోమవారం తిరుమల శ్రీవారి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# జి20 సదస్సుకు సలహాలివ్వండి

### సన్నాహక సదస్సులో సిఎంలతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్‌లో వచ్చే ఏడాది నిర్వహించనున్న జి20 దేశాల కూటమి సదస్సు నిర్వహణలో అన్నివర్గాలు సలహాలు సూచనలు తెలియజేయాలని ప్రధానిమోడీ సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారం జరిగిన జి20 సన్నాహక సదస్సుకు దేశంలోని అన్ని రాష్ట్రాలముఖ్య మంత్రులు, కీలకరాజకీయ పార్టీల నాయకులను కూడా ఆహ్వానించారు. జి20 సదస్సులో చర్చించాల్సిన అంశాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలను కేంద్ర ప్రభుత్వం ఈ సమావేశంలో స్వీకరించేందుకు ఈప్రముఖకులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ≫2

# న్యాయ రాజధానితోనే రాయలసీమకు న్యాయం



సోమవారం జరిగిన గర్జన సభలో మాట్లాడుతున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

**'సీమ గర్జన'లో జెఎసి నేతల డిమాండ్**

**భారీగా హాజరైన అధికార పార్టీ నేతలు**

**వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి: మంత్రి బుగ్గన**

**కర్నూలు, డిసెంబరు 5, ప్రభాతవార్త :** 'మా నినాదం ఒక్కటే.. కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటు చేయడమే' అంటూ సీమవాసులు కదం తొక్కారు. దీనిలో భాగంగా సోమవారం ఉదయం 10 గంటలకు ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి వచ్చారు. శ్రీబాగ్ ఒప్పంద ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలంటూ మంత్రులు పెద్దిరెడ్డి, బుగ్గన, అంజాద్ బాషా, జయరాం, ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు శ్రీకాంత్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిలతో పాటు ఎమ్మెల్సీ ఇక్బాల్ తదితరులు మద్దతు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. సమ న్యాయం – సమ పాలన ముఖ్యమంత్రి విధానమని స్పష్టం చేసారు. కర్నూలు వేదికగా న్యాయ రాజధాని డిమాండ్‌తో జేఏసీ గర్జన నిర్వహించింది. ఇందులో సీమ ప్రాంతానికి చెందిన మంత్రులు..వైసీపీ నేతలు హాజరయ్యారు. అనేక రంగాలకు చెందిన సీమ ప్రముఖులు మద్దతు ప్రకటించారు. 1973లో జరిగిన పెద్ద మనుషుల ఒప్పందం మేరకు ఇప్పటికైన కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేస్తూ న్యాయ రాజధాని చేయాలని నేతలు డిమాండ్ చేసారు. వికేంద్రీకరణ అడ్డుకుంటే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. టీడీపీ అధినేత చంద్ర బాబుపైన వైసీపీ నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతా ≫2

# గుజరాత్‌లో మళ్లీ బిజెపి హవా



సోమవారం అహ్మదాబాద్‌లో ఓటు వేసిన సిరా గుర్తు చూపుతున్న ప్రధాని మోడీ

**హిమాచల్‌లోనూ బిజెపిదే ఆధిక్యం**

**ఢిల్లీ కార్పొరేషన్‌లో ఆప్ అధికారం!**

**ఎగ్జిట్ పోల్స్ అంచనా**

న్యూఢిల్లీ, డిసెంబరు 5: రెండురాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్రంలోను, రెండురాష్ట్రాల్లోను అధికారంలో ఉన్న భారతీయ జనతాపార్టీకే అధికార పగ్గాలు చేపట్టే అవకాశాలున్నట్లు ముందస్తు పోల్ సర్వేలు ప్రకటించాయి. ప్రధానంగా నాలుగుసంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్‌లో గుజరాత్‌లో బిజెపికి మెజార్టీస్థానాలు దక్కించుకునే అవకాశాలు కని పిసు స్తున్నాయి. అలాగే హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా బిజెపికే అధికారం చేపట్టేఅవకాశాలు మెండు ≫2

# ప్రైవేటు బస్సు ట్యాంకర్ ఢీ

**తమిళనాడు సరిహద్దులో ఘోర ప్రమాదం** 3లో

**నాలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురు మృతి**



ముందుభాగం నుజ్జునుజ్జయిన హైదరాబాద్ ట్రావెల్ బస్సు



సంకల్ప సిద్ధి బాధితులు

# ప్రజలకు 40 కోట్ల 'సంకల్ప సిద్ధి' టోపీ

**కూపీ లాగుతున్న పోలీసులు**

# సిఎం జగన్ హిట్ లిస్ట్ రెడీ

## ఆ ఎమ్మెల్యేలకు మరో ఛాన్స్!



**విశాఖపట్నం, డిసెంబరు 5 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేల ఎంపిక పైన సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. సిట్టింగ్‌లో ఎంతమందికి సీట్లు దక్కుతాయో, ఎంత మందిని పక్కన పెడుతారనేది పార్టీలో ఉత్కంఠ పెంచుతోంది. వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి ప్రతీ నియోజకవర్గం విషయంలోనూ ఆచీతూచీ వ్యవహారిస్తున్నారు. అభ్యర్థుల కంటే పార్టీ ముఖ్యమని ఇప్పటికే సీఎం స్పష్టం చేశారు. దీంతో తాజాగా ఎమ్మెల్యేల పనితీరు ప్రజల్లో ఆదరణ ఆధారంగా లిస్టు సిద్ధం చేశారు. ఇందులో కొందరు సీనియర్లు వెనుక వరుసలో ఉన్నారు. దీంతో ఇప్పుడు వారికి సీఎం ఏం చెప్పబోతున్నారు. ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారనేది కీలకంగా ≫2



06-12Pg2exHMNWJQE:Layout 1 12/6/22 12:22 AM Page 1





సోమవారం గాంధీనగర్‌లో ఓటు వేసేందుకు వచ్చిన ప్రధాని మోడీ తల్లి హీరాబెన్

# బిజెపి హవా

>> గా ఉన్నాయి. ఇక ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీ తన జెండా ఎగురవేస్తోంది. రెండురాష్ట్రాల్లోను బిజెపి తర్వాత ఆప్ పనితీరు అంతగా కనిపించలేదు. ఎన్నికల్లో కూడా ఆమ్ ఆద్మీకి ఓటర్లలో ఆదరణ తక్కువగానే ఉన్నట్లు కనిపిస్తోంది. గుజరాత్‌లో మొత్తం 182 స్థానాలకుగాను మెజార్టీ 92 స్థానాల్లో ఉంటుందని, హిమాచల్‌ప్రదేశ్‌లో 68 స్థానాలకుగాను 35స్థానాల్లో ఆధిక్యం ఉంటుందని తెలుస్తోంది. ఇక ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో 250 స్థానాలకుగాను ఆమ్‌ఆద్మీపార్టీకి 155 స్థానాలుంటాయని తేలింది. ప్రధాని నరేంద్రమోడీ,హోంమంత్రి అమిత్‌షాల స్వరాష్ట్రం అయిన గుజరాత్‌లో ఈసారికూడా బిజెపికే అకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మొత్తం 182 స్థానాల్లో 92స్థానాలు దక్కించుకోగలదని అంచనా. వివిధసంస్థలన్నీ సగటున చేసిన పోల్‌షర్వేలో 131స్థానాలు బిజెపికే వస్తాయని, 41 స్థానాలు కాంగ్రెస్‌పార్టీకి ఏడుస్థానాలు ఆమ్ ఆద్మీపార్టీకి ఇతరులు మూడుస్థానాలు దక్కించుకుంటాయని తెలుస్తోంది. ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం ఆమ్ ఆద్మీపార్టీకి మెజార్టీస్థానాలు లభిస్తున్నాయి. మొత్తం 250 వార్డుల్లో 155కిపైగా వార్డుల్లో ఆప్ గెలుస్తుందని, బిజెపికి 84 స్థానాలు మాత్రమే లభిస్తాయని చెపుతున్నారు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎప్పుడూ కాంగ్రెస్ బిజెపిలకే అధికారం కట్టబడెతూ వచ్చారు. ఈసారి ఆమ్‌ఆద్మీ పార్టీ పోటీలోనిలిచింది. దీనితో ఇక్కడ ముఖాముఖీపోటీ అనివార్యం అయింది. వివిద సంస్థలు నిర్వహించిన ఎగ్జిట్‌పోల్స్ వివరాలిలా ఉన్నాయి.

**గుజరాత్ మొత్తంస్థానాలు 182**

| సంస్థసర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| న్యూస్‌ఎక్స్ జన్‌కీబాత్ | 117:140 | 34:51 | 6:13 |
| రిపబ్లిక్‌టివి, పిమార్క్ | 128:148 | 30:42 | 2:10 |
| టివి9 గుజరాతి | 125:130 | 40:50 | 3:5 |
| మొత్తం సగటు | 131ప్లస్32 | 41 మైనస్37 | 7 ప్లస్7 |

**హిమాచల్‌ప్రదేశ్: మొత్తంస్థానాలు 68**

| సంస్థ సర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| న్యూస్‌ఎక్స్ జన్‌కీబాత్ | 32:40 | 27:34 | 0 |
| రిపబ్లిక్‌టివి పిమార్క్ | 34:39 | 28:38 | 0:1 |
| టైమ్స్‌నౌ: ఇటిజి | 34:32 | 28:33 | 00 |
| జీన్యూస్ బార్క్ | 35:40 | 20:25 | 0:3 |
| పోల్‌సర్వే సగటు | 37 | 28 | 0 |

**ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు: మొత్తం వార్డులు 250**

| సంస్థ సర్వే | బిజెపి | కాంగ్రెస్ | ఆప్ |
|---|---|---|---|
| ఆజ్‌తక్,యాక్సిస్ మై ఇండియా | 69:91 | 3:7 | 149:171 |
| న్యూస్ ఎక్స్,జన్‌కీబాత్ | 70:92 | 04:07 | 159:175 |
| టైమ్స్‌నౌ, ఇటిజి | 84:94 | 6:10 | 146:156 |

# రాయలసీమకు న్యాయం

>> లను సమానంగా చూడాలనేదే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యమని ఏపీ మంత్రులు స్పష్టం చేసారు. వికేంద్రీకరణతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. వికేంద్రీకరణను వ్యతిరేకించే పార్టీలకు బుద్ధి చెప్పేందుకు ఈ రాయలసీమ గర్జన చేపట్టామన్నారు. చంద్రబాబు కుప్పంలో ఎటువంటి అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. కుప్పాన్ని అన్ని విధాల సీఎం వైయస్ జగన్ అభివృద్ధి చేశారు..ఇందుకు ఇటీవల నిర్వహించిన ఎన్నికలే నిదర్శమన్నారు. కర్నూలుకు వచ్చి న్యాయ రాజధానికి వ్యతిరేకంగా మాట్లాడిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో ఆ మూడు సీట్లు కూడా రావని వైసీపీ నేతలు హెచ్చరించారు. అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలన్నదే సీఎం జగన్ లక్ష్యమని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారని చెప్పారు. రాయలసీమలో పుట్టిన చంద్రబాబుకు ఈ ప్రాంత అభివృద్ధిపై అసలు చిత్తశుద్ధి లేదన్నారు. రాయలసీమ ప్రాంతంలో నుంచి వచ్చిన ముఖ్యమంత్రులతో పాటు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కూడా ఒక్క హైదరాబాద్ తప్ప ఇంకా ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని మంత్రి పెద్దిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల అభివృద్ధి చెందాలని చెప్పి వికేంద్రీకరణ అనే సిద్ధాంతాన్ని సీఎం జగన్ ముందుకు తీసుకువచ్చారని మంత్రి చెప్పారు. చంద్రబాబును రాయలసీమ ద్రోహిగా పరిగణించాలని ప్రజలను పెద్దిరెడ్డి కోరారు. గడిచిన వెనుకబాటుతనానికి న్యాయ రాజధానితోనే న్యాయం జరుగుతుందని జేఏసీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కర్నూలును ఆంధ్రప్రదేశ్‌కు న్యాయ రాజధానిగా చేయాలనే నిర్ణయం ఇప్పటికి అత్యంత అవసరం. పదే పదే ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందకుండా పోయింది. ఒకప్పుడు సంపన్న ప్రాంతంగా పేరుగాంచిన ప్రాంతం ఇప్పుడు వెనుకబడిన ప్రాంతంగా నిలిచింది. వ్యవసాయం, పారిశ్రామికీకరణ వంటి రంగాలులో గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు పెరిగాయి. ఈ సమస్యలన్నింటికీ ముగింపు పలికేందుకు న్యాయ రాజధానిని ఇక్కడే నిర్మించడం సముచితమని జేఏసీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి ప్రజలనుద్దేశించి అన్నారు. దశాబ్దాల కాలంగా అన్నింటా నష్టపోతున్న రాయలసీమకు న్యాయం జరగాలంటే మూడు రాజధానుల్లో ఒకటిగా కర్నూలును డెవపల్ చేయాలని నేతలు డిమాండ్ చేసారు. చంద్రబాబు స్వప్రయోజనాల కోసమే ఆరాట పడుతున్నారని మంత్రి పెద్దిరెడ్డి విమర్శించారు. రాయల సీమకు న్యాయం చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని మంత్రి ఉషశ్రీ చరణ్ కొనియాడారు. రాయలసీమ వాసులకు మంచి చేయాలనే ఆలోచన చంద్రబాబుకు లేదని మంత్రి విమర్శించారు. అమరావతి ఏకైక రాజధానికి తాము ఒప్పుకునేది లేదన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసేవరకు అందరూ కలిసి పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. మరోసారి తాము మోసపోయేందుకు సిద్ధంగా లేమని స్పష్టం చేశారు. వికేంద్రీకరణతో టీడీపీకి మనుగడ ఉండదని చంద్రబాబుకు భయం పట్టుకుందన్నారు. రాజధాని అడిగే హక్కు ఏపీలో రాయలసీమ వాసులకే ఉందని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. అమరావతికి భూములిచ్చిన రైతులది త్యాగం అయితే, శ్రీశైలం ప్రాజెక్టుకు భూములిచ్చి సీమ ప్రాంత రైతులె ఎంతో త్యాగం చేశారని సిద్దార్ద రెడ్డి గుర్తు చేసారు. తమది త్యాగం కాదా అని ప్రశ్నించారు. తమ ప్రాంత అభివృద్ధి కోసం..తమ ప్రాంతానికి గుర్తింపు కోసం రాజధానిని కోరుతున్నామని స్పష్టం చేశారు. శ్రీశైలం ప్రాజెక్టుకు భూములిచ్చి రైతులకు ఎంతో త్యాగం చేశారని గుర్తు చేశారు. రాయల సీమకు చంద్రబాబు ద్రోహం చేశారని మండిపడ్డారు. అన్ని ప్రాంతాలకు సమానంగా రాయలసీమ అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో సీఎం జగన్ అడుగులు వేస్తున్నారన్నారు. ఎంతో మంది సీమప్రాంతం నుంచి ముఖ్యమంత్రులు పని చేసినా..ఇప్పుడు జగన్ తీసుకున్న నిర్ణయం సీమ ప్రాంతానికి మేలు చేస్తుందన్నారు. అందరం సీఎం జగన్‌కు మద్దతుగా ఉందామని, కర్నూలుకు న్యాయ రాజధానిని సాధించుకుందామని బైరెడ్డి సిద్ధార్థరెడ్డి పిలుపునిచ్చారు.

## జి20 సదస్సుకు సలహాలివ్వండి

>>జి20 సమావేశాలు విజయవంతం కావడానికి సహకరిం చాలని ప్రధాని మోడీ కోరారు. సమావేశంలో సుమారు 40 రాజకీయ పార్టీలకు చెందిన అధినేతలు,రాష్ట్రాల ముఖ్యమం త్రులను కూడా కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి ఆహ్వానాలు పంపించారు. జి20 కీలకసదస్సు వచ్చే ఏడాది సెప్టెంబరులో జరుగుతుంది. కాగా ఈ సమావేశంలో బెం గాల్ సీఎంమమతా బెనర్జీ,ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్, సిక్కిం నుంచి ప్రేమ్‌సింగ్ తమాంగ్, మహారాష్ట్రనుంచి ఏక్‌నాథ్‌షిండేలు హాజరయ్యారు.



సోమవారం న్యూఢిల్లీలో జరిగిన జి20 సన్నాహక సమావేశంలో ప్రధాని మోడీతో ముచ్చటిస్తున్న సిఎం జగన్

```
SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:05/12/22
DAY - SINGAM SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 259837
2nd Prize Rs.7000/- 97176
3rd Prize Rs.3500/-
21539 39562 41082 44511 54919
55549 59312 76429 83430 96494
4th Prize Rs.200/-
0191 1709 3279 5192 5290 6413 6805
8059 9027 9826
5th Prize Rs.100/-
0813 1881 2960 3012 3387 4240 4564
7804 8725 9599
6th Prize Rs.50/-
0013 1644 3040 4517 6125 7175 8781
0021 1678 3144 4610 6147 7221 8807
0205 1735 3198 4658 6182 7265 8912
0407 1924 3351 4708 6222 7370 8960
0441 1959 3564 4761 6291 7433 9416
0800 2112 3573 4787 6321 7633 9543
0824 2134 3652 5250 6360 7961 9596
0877 2141 3654 5397 6477 7963 9689
0907 2290 3827 5644 6660 8024 9720
1136 2357 3975 5668 6823 8051 9847
1170 2405 4068 5739 6846 8314
1196 2562 4152 5946 6963 8432
1392 2718 4187 5969 6972 8520
1413 2810 4189 6004 6982 8525
1420 2955 4467 6110 6985 8748

DAY - KUIL SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 728395
2nd Prize Rs.7000/- 36978
3rd Prize Rs.3500/-
15516 36604 44859 61478 64531
69113 69169 92862 94665 98631
4th Prize Rs.200/-
2038 2149 4195 4448 6040 6073 8066
8345 8801 9659
5th Prize Rs.100/-
0836 1487 3056 3262 4255 4835 6936
7261 7683 9382
6th Prize Rs.50/-
0077 1263 2080 3537 5626 7741 8940
0118 1376 2116 3732 5747 7832 8953
0152 1501 2389 3997 5911 7866 9072
0261 1576 2483 4251 6088 7867 9330
0282 1579 2557 4276 6210 7878 9341
0297 1603 2597 4278 6216 7936 9528
0403 1618 2803 4329 6360 7981 9697
0694 1639 2870 4494 6460 7995 9735
0785 1744 2898 4554 6484 8042 9774
0812 1764 3057 4776 6850 8149 9904
0906 1768 3219 4951 7105 8156
0941 1786 3245 5162 7533 8526
0959 1800 3377 5209 7567 8718
0992 1900 3385 5328 7642 8808
1223 2036 3442 5408 7715 8815

ROSA DEER ROYAL MONDAY
DrawDate on:05/12/22
DAY - ROSA SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 962426
2nd Prize Rs.7000/- 67567
3rd Prize Rs.3500/-
04334 04812 09427 37741 49343
60880 65138 70807 74427 89441
4th Prize Rs.200/-
0247 2982 4182 4685 4964 6004 7293
7600 9136 9293
5th Prize Rs.100/-
1004 1544 1685 2845 4187 4244 5925
6783 7921 8892
6th Prize Rs.50/-
0002 2237 3212 4054 6160 8032 9463
0003 2273 3247 4061 6521 8097 9552
0212 2324 3332 4120 6535 8230 9564
0276 2378 3339 4314 6577 8326 9640
0489 2604 3551 4488 6639 8456 9677
0808 2643 3560 4600 6650 8601 9765
0849 2648 3589 4897 6652 8660 9786
0970 2726 3608 4920 6850 8752 9839
1152 2740 3712 4938 6979 8784 9923
1406 2772 3728 5102 7140 8794 9927
1827 2926 3741 5117 7173 8958
1916 3058 3852 5494 7260 9139
1966 3080 3867 5563 7539 9242
1998 3083 3870 5779 7683 9305
2045 3183 4014 5997 7693 9359

DAY - DEER SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 689879
2nd Prize Rs.7000/- 10849
3rd Prize Rs.3500/-
09853 15447 28133 40973 43768
56957 57438 58403 61355 97659
4th Prize Rs.200/-
0173 0354 2692 3388 4261 4302 4847
5563 6194 8363
5th Prize Rs.100/-
1292 1453 2100 2830 3146 3151 4052
5592 8425 9544
6th Prize Rs.50/-
0047 1038 2110 2989 5016 6921 9005
0076 1102 2136 3228 5093 6944 9024
0134 1154 2246 3580 5144 7045 9045
0358 1243 2374 3668 5194 7151 9058
0369 1274 2465 3675 5426 7539 9148
0445 1317 2528 4060 5729 7936 9195
0477 1336 2576 4144 5778 8178 9353
0484 1358 2753 4163 5895 8277 9359
0506 1485 2789 4347 5967 8334 9484
0706 1489 2794 4380 6040 8495 9662
0722 1571 2849 4581 6235 8502
0762 1816 2895 4690 6314 8766
0829 1915 2931 4852 6338 8778
0835 1935 2945 4876 6385 8823
0840 2021 2946 4914 6441 8958

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:05/12/22
DAY - THANGAM SERIES  Dr No:164
1st Prize Rs.100000/- 315352
2nd Prize Rs.7000/- 87424
3rd Prize Rs.3500/-
04356 08843 20335 35120 39729
64362 85180 87201 88139 96069
4th Prize Rs.200/-
1219 1332 1779 3422 3920 4647 6986
7098 8235 9879
5th Prize Rs.100/-
0293 2030 2983 3761 4216 5709 7985
8596 9021 9999
6th Prize Rs.50/-
0049 1322 2831 4110 6034 7209 8661
0145 1359 3010 4238 6226 7221 9188
0172 1504 3050 4247 6296 7352 9216
0380 1578 3130 4624 6305 7442 9280
0383 1648 3211 4681 6363 7454 9284
0684 1687 3246 4961 6398 7663 9377
0704 1781 3258 5173 6488 7836 9460
0855 1793 3364 5273 6497 7948 9489
0904 1850 3445 5394 6529 8021 9563
0908 2025 3593 5416 6744 8081 9784
0931 2171 3657 5564 6772 8129
0967 2196 3728 5601 6923 8218
1014 2270 3932 5842 6969 8231
1207 2611 3933 5929 7009 8399
1313 2719 3977 5944 7127 8570

DAY - VAIRAM SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 117954
2nd Prize Rs.7000/- 08809
3rd Prize Rs.3500/-
02293 02657 08783 09204 11603
27930 34674 39629 45317 92775
4th Prize Rs.200/-
2712 3197 4250 4913 5353 6054 7844
8974 9810 9955
5th Prize Rs.100/-
0324 1232 1665 1927 3743 3757 6222
7696 8792 9438
6th Prize Rs.50/-
0031 0767 2826 4234 6268 7413 8877
0124 1045 2930 4418 6280 7425 8912
0131 1151 2946 4554 6339 7509 9015
0338 1274 2963 4566 6408 8093 9061
0376 1343 3019 4777 6543 8182 9413
0404 1361 3055 4901 6595 8223 9431
0422 1366 3085 4978 6717 8332 9440
0451 1626 3223 5000 6774 8399 9679
0460 1743 3238 5168 6831 8422 9782
0489 1796 3465 5241 6895 8506 9921
0514 1948 3484 5297 6972 8528
0575 2061 3941 5866 7056 8553
0638 2373 4005 5875 7101 8649
0664 2710 4025 5895 7157 8709
0754 2736 4048 5917 7274 8806

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:05/12/22
DAY - NALLANERAM SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 177296
2nd Prize Rs.7000/- 23242
3rd Prize Rs.3500/-
03822 07270 36057 40064 46369
51936 60813 77383 81981 95458
4th Prize Rs.200/-
0908 2827 3141 3531 4669 5329 6164
6641 8075 8857
5th Prize Rs.100/-
0738 1144 2331 3079 3789 3998 4487
6567 8415 8998
6th Prize Rs.50/-
0020 1095 3137 4639 5470 7033 8995
0133 1198 3447 4734 5601 7069 9158
0165 1305 3518 4737 5609 7453 9332
0264 1352 3656 4889 5696 7591 9356
0304 1407 3731 4903 5753 7633 9420
0403 1777 3791 4908 5952 7660 9479
0476 1874 3854 4925 6015 7868 9503
0487 1918 3893 4977 6477 7930 9627
0531 1921 3894 5131 6796 8043 9923
0623 2145 3954 5133 6840 8086 9984
0784 2373 3979 5175 6879 8157
0816 2509 3993 5252 6951 8201
0866 2867 4009 5291 6971 8503
0939 3019 4120 5321 6975 8664
0977 3086 4297 5398 6984 8747

DAY - MANI SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 462973
2nd Prize Rs.7000/- 84555
3rd Prize Rs.3500/-
07472 15956 42464 49667 57586
60663 65358 69323 83637 92143
4th Prize Rs.200/-
0339 1583 2559 4201 5319 5505 5650
5819 8194 9510
5th Prize Rs.100/-
0076 0360 1327 3163 3946 4617 5608
6092 8466 9552
6th Prize Rs.50/-
0029 1639 3142 4771 6538 7670 8992
0138 1773 3280 4913 6578 7855 9190
0142 1926 3376 5006 6601 8048 9264
0178 2188 3455 5008 6759 8275 9289
0181 2237 3458 5205 6804 8283 9332
0204 2438 3472 5340 6826 8312 9584
0367 2443 3484 5500 6836 8316 9594
0508 2637 3822 5578 6942 8482 9656
0783 2654 4032 5737 7028 8501 9787
0843 2706 4080 5964 7065 8584 9860
0901 2731 4136 5974 7077 8585
1081 2743 4179 5981 7188 8804
1459 2800 4361 6055 7554 8893
1487 2904 4468 6110 7600 8949
1607 3120 4584 6471 7602 8950

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:05/12/22
DAY - KUMARAN SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 935198
2nd Prize Rs.7000/- 22970
3rd Prize Rs.3500/-
02241 03377 40884 41952 46369
72316 77028 87147 88101 88718
4th Prize Rs.200/-
0338 3547 3802 5609 6210 6304 6793
7461 7564 9689
5th Prize Rs.100/-
0668 1013 1015 1124 1338 1696 2196
2872 8969 9813
6th Prize Rs.50/-
0175 1599 2546 4090 6196 7687 9228
0231 1610 2565 4265 6213 7699 9299
0262 1620 2765 4330 6357 7714 9367
0318 1626 3014 4526 6441 7788 9446
0403 1645 3035 4701 6517 7812 9537
0534 1882 3220 4854 6588 7839 9646
0607 2085 3462 5070 6625 8125 9667
0684 2115 3477 5128 6626 8196 9751
0702 2226 3506 5167 6953 8366 9754
0804 2228 3653 5349 7284 8494 9871
0897 2304 3682 5413 7306 8579
1064 2389 3838 5587 7320 8752
1075 2416 3884 5613 7398 8820
1153 2444 4021 5747 7516 8888
1518 2533 4050 6195 7598 9217

DAY - VISHNU SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 757455
2nd Prize Rs.7000/- 32648
3rd Prize Rs.3500/-
10445 20858 31541 33209 36871
40241 51016 67580 75526 84238
4th Prize Rs.200/-
0986 3182 4076 6088 6841 7541 8006
9142 9888 9935
5th Prize Rs.100/-
0837 4398 4788 4976 5878 6316 8929
9818 9834 9898
6th Prize Rs.50/-
0043 2273 3330 4932 6242 7833 9221
0134 2291 3436 4960 6254 7853 9329
0166 2365 3527 4969 6304 7956 9365
0256 2393 3577 5142 6374 7972 9532
0529 2495 3673 5151 6504 8287 9533
0582 2542 3682 5157 6572 8442 9553
0654 2559 3832 5184 6701 8498 9604
0749 2571 3995 5292 6736 8745 9625
1018 2589 4024 5311 6774 8859 9723
1045 2760 4058 5394 6782 8913 9857
1349 2948 4087 5764 7254 9006
1427 2951 4288 5873 7473 9029
1511 2982 4409 6016 7527 9050
1560 3154 4556 6101 7649 9115
1978 3171 4687 6175 7702 9197

SWARNALAXMI LION  PEARL MONDAY
DrawDate on:05/12/22
DAY - SWARNALAXMI SERIES  Dr No:164
1st Prize Rs.50000/- 169337
2nd Prize Rs.7000/- 71405
3rd Prize Rs.3500/-
14218 25314 36400 47613 58540
58730 69803 71976 82142 93337
4th Prize Rs.200/-
0440 3864 4228 4884 5287 5456 7528
7993 8347 9325
5th Prize Rs.100/-
0220 0891 3000 3116 3753 4070 6036
8935 9332 9512
6th Prize Rs.50/-
0026 1561 2572 3695 5497 7184 8812
0260 1621 3114 3734 5956 7356 8839
0299 1633 3152 3849 5980 7426 9108
0320 1648 3164 4072 6224 7585 9285
0748 1651 3213 4099 6274 7698 9390
0978 1654 3231 4245 6540 7711 9729
1053 1662 3298 4363 6605 7814 9786
1071 1795 3357 4374 6717 7818 9797
1119 1859 3392 4573 6786 7851 9820
1318 1882 3477 4714 6996 7923 9914
1332 1940 3508 4719 7030 7964
1350 1958 3534 5041 7034 8032
1396 1972 3613 5044 7064 8065
1501 2193 3636 5071 7102 8504
1512 2260 3652 5234 7171 8544

DAY - LION SERIES  Dr No:23
1st Prize Rs.50000/- 357870
2nd Prize Rs.7000/- 92977
3rd Prize Rs.3500/-
13376 24415 24966 35808 46149
57291 68803 79562 81458 92380
4th Prize Rs.200/-
0166 0343 0617 2574 2760 3043 4389
4429 7554 8328
5th Prize Rs.100/-
0135 2897 3023 4245 4271 4432 4523
6561 7950 8813
6th Prize Rs.50/-
0068 1486 2986 4922 6581 8229 9191
0241 1628 3250 4972 6614 8283 9259
0282 1698 3664 5054 6748 8360 9270
0291 1790 3778 5261 6795 8515 9283
0720 1822 3820 5316 6953 8544 9552
0739 1943 3904 5361 6997 8725 9582
0807 2164 3933 5655 7177 8854 9644
0888 2276 4075 5747 7231 8883 9816
1063 2322 4247 5788 7315 8891 9852
1099 2370 4424 5856 7623 8924 9856
1134 2451 4677 6025 7750 9022
1214 2621 4745 6128 7878 9108
1220 2747 4793 6153 7940 9148
1335 2888 4803 6183 7990 9171
1396 2946 4912 6395 8064 9183
```



డ్రైఫ్లవర్స్‌తో రూపొందించిన చిత్రపటాన్ని రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి, తదితరులు

# స్వామి దర్శనంతో ఆనందం

## ఆద్యంతం భక్తిభావంతో గోవిందుని ఆలయంలో రాష్ట్రపతి ముర్ము

**తిరుమల,డిసెంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంతో మనసుకు తెలియని అనుభూతి కలుగుతుందని, దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుంటే సంతోషం లభిస్తుందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ విశ్వాసం వ్యక్తం చేశారు. వెంకన్న ఆలయంలో రాష్ట్రపతి ఆద్యంతం భక్తిభావంతో గడిపారు. దేశప్రథమపౌరురాలి హోదాలో తొలిసారిగా తిరుమలకు విచ్చేసిన ముర్మ సోమవారం ఉదయం తిరుమల ఆలయక్షేత్ర సాంప్రదాయాన్ని పాటిస్తూ శ్రీవారి పవిత్ర పుష్కరిణిలో నీటిని ప్రోక్షణం చేసుకున్నారు. అనంతరం భూవరాహస్వామిని దర్శించుకున్నారు.

**మహాద్వారం వద్ద ఆలయమర్యాదలతో స్వాగతం:** రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా తిరుమలకు విచ్చేసిన ద్రౌపదిముర్ముకు సోమవారం ఉదయం శ్రీవారి ఆలయ మహాద్వారం వద్ద ఆలయ మర్యాదలతో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కిరణ్ దీక్షితులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ముర్మ తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో కొలువైన శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శేషవస్త్రం బహూకరించి, 2023 నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలు అందించారు. వెంకన్న దర్శనంతో మనస్సు ఆనందంగా ఉందని రాష్ట్రపతి టిటిడి అధికారులతో వెల్లడించారు. రాష్ట్రపతి ద్రౌపదిముర్మ వెంట కేంద్రపర్యాటకశాఖ మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు నారాయణ స్వామి, కొట్టు సత్యనారాయణ, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా, రాష్ట్రదేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, అదనపు డిజి రవిశంకర్ అయ్యర్, డిఐజి రవిప్రకాష్, తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, టిటిడి సివిఎస్ఓ నరసింహకిశోర్, చిత్తూరుజిల్లా ఎస్‌పి రిశాంత్‌రెడ్డి శ్రీవారిని దర్శించుకున్నారు.

**రాష్ట్రపతిని ఆకర్షించిన డ్రైఫ్లవర్స్‌ప్రతిమలు:** సాక్షాత్తు వేంకటేశ్వరస్వామికి అలంకరించిన పూలతో వినియోగించిన తరువాత డ్రైఫ్లవర్స్ టెక్నాలజీతో రూపొందించిన శ్రీవారు, పద్మావతి అమ్మవార్ల ప్రతిమలున్న ఫోటోఫ్రేమ్‌లు రాష్ట్రపతి ముర్మును ఆకట్టుకున్నాయి. ఎంతో అద్భుతంగా డ్రైఫ్లవర్స్‌తో స్వామి ఫోటో తీర్చిదిద్దడం శుభదాయకమని తెలిపారు. ప్రతి హిందూ భక్తులు తమతమ ఇళ్ళలో కలిగివుండటం సాక్షాత్తు ఆ దేవుడే ఇంట్లో ఉన్న అనుభూతి వ్యక్తం చేశారు. తిరుమల వెంకన్న ఆలయంలోపల ఉన్న ఉప ఆలయాలు, విమానవేంకటేశ్వరస్వామి ప్రాధాన్యత గురించి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు రాష్ట్రపతికి వివరించారు.

**వారం - వర్జ్యం**

6-12-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తి జ్యేష్ఠ
చతుర్దశి పూర్తి; భరణి ఉ.09-20
వర్జ్యం రా.09-41 ల 11-19
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

**వార్తాఫలం**

**మేషం:** కుటుంబంలో స్వల్ప మనస్పర్థలు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**వృషభం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**మిథునం:** ఆలోచనలు ఫలిస్తాయి. వృథా ఖర్చులను నియంత్రించడంలో విఫలం.

**కర్కాటకం:** బ్యాంకు రుణాలు మంజూరు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**కన్య:** విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**తుల:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. శుభ కార్యాలకు హాజరవుతారు.

**వృశ్చికం:** అనూహ్యంగా మొండి బకాయిలు వసూలు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చు.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. వాక్చాతుర్యంతో ముఖ్యమైన పనులు పూర్తి.

**కుంభం:** వ్యవసాయ భూమి కొనుగోలు. శత్రువులు మిత్రులవుతారు.

**మీనం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# సిఎం జగన్ హిట్ లిస్ట్ రెడీ

>> మారుతోంది. **వైసీపీ సిట్టింగ్‌ల్లో సీట్లు దక్కనిదెవరికి:** వైసీపీ ఎమ్మెల్యేల్లో సిట్టింగ్‌ల్లో తిరిగి సీట్లు దక్కేదెవరికి, సీట్లు కోల్పోయే ఎమ్మెల్యేలు ఎవరు. ఇప్పుడు ఇదే పార్టీలో ఉత్కంఠకు కారణమవుతోంది. ప్రభుత్వంలో పార్టీలో కీలక మార్పులు పూర్తి చేసిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే సీఎం జగన్ సిట్టింగ్‌ల విషయంలో ఒక అంచనాకు వచ్చినట్లు స్పష్టం అవుతోంది. రెండు నెలల క్రితం జరిగిన పార్టీ వర్క్ షాపులో సీఎం జగన్ ప్రత్యేకంగా ఎమ్మెల్యేల పని తీరు గురించి ప్రస్తావించారు. 27 మంది ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావించారు. వారికి ప్రజలతో సత్సంబంధాల విషయంలో వెనుకబడి ఉన్నారని హెచ్చరించారు. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని నిర్దేశించారు. ఆ 27 మంది విషయంలో మాత్రమే టిక్కెట్లు ఇస్తారా లేదా అనే చర్చ పార్టీలో ఉంది. కానీ ఇప్పుడు అనూహ్యంగా కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. ఆ 27 మంది గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వెనుకబడి ఉన్నారని, వారిలో కొందరి పనితీరు మెరుగుపడిందని తాజా నివేదికల్లో స్పష్టం అయ్యిందని సమాచారం. కానీ ఇక్కడే మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.

**ప్రజా మద్దతు ఆచారంగా మరో జాబితా:** ముఖ్యమంత్రి జగన్ పలు మార్గాల్లో, విభిన్న కోణాల్లో ప్రతీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు. ఎమ్మెల్యేల పనితీరు... సామాజిక సమీకరణాలు ప్రజామద్దతు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు... ప్రభుత్వం... సిట్టింగ్ ఎమ్మెల్యేపై సానుకూలత అంశాల ఆధారంగా ఈ సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం మేరకు రేటింగ్స్‌లో మరో 11 మంది నిర్దేశిత అంచనాల కంటే వెనుకబడి ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఆ జాబితాలో పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా నేతల సంఖ్య ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఇద్దరు ప్రస్తుత మంత్రులతోపాటుగా నలుగురు మాజీ మంత్రులు ఉన్నట్లు సమాచారం. నిత్యం వార్తల్లో నిలిచే మంత్రి కూడా ఆ జాబితాలో ఉన్నారు. పార్టీ ఫస్... లీడర్ నెక్స్ట్ అనే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటున్న వేళ... వీరికి టికెట్ల అంశంపైనా సీఎం ఏ నిర్ణయం తీసుకుంటారనేది చర్చకు కారణమవుతోంది.

**చంద్రబాబు నిర్ణయంతో వైసీపీలో:** టీడీపీ అధినేత చంద్రబాబు తన పార్టీ సిట్టింగ్‌లకు తిరిగి సీట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో 17 మంది తిరిగి టీడీపీ నుంచి పోటీకి సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి జగన్ టికెట్ల విషయంలో మాత్రం ఆచితూచి వ్యవహరిస్తున్నారు. టీడీపీ సిట్టింగ్‌లకే సీట్ల ఖరారు కావడంతో గతంలో ఆ నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన వారు ప్రస్తుతం ఆ నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులుగా ఉన్న వారి విషయంలో మాత్రం సానుకూలంగా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లోనూ ముగ్గురికి సీట్ల కేటాయింపుపైన సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీట్లు దక్కని వారికి మరో విధంగా పార్టీలో గుర్తింపు ఇస్తామంటూ ఇప్పటికే సీఎం సంకేతం ఇచ్చారు. అదే సమయంలో ఆరు నెలల ముందే టికెట్ల ప్రకటనపైన సీఎం స్పష్టత చేశారు.



సోమవారం న్యూఢిల్లీలో జి20 సన్నాహక సమావేశంలో చంద్రబాబుతో ప్రధాని మోడీ

**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65 కోట్లు
మరణాలు-66.46 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 224
మరణాలు - 0

**తెలంగాణలో**


తాజా కేసులు- 7
మృతులు -0

06-12Pg3exHMNWJQE:Layout 1 12/6/22 12:06 AM Page 1



# కాలుష్యం బారిన ఆధ్యాత్మిక నగరం!

## రోజురోజుకూ ప్రమాదం ఎక్కువంటున్న శాస్త్రవేత్తలు



**తిరుపతి,డిసెంబరు5ప్రభాతవార్తప్రతినిధి:** యాత్రా స్థలం...ఆధ్యాత్మిక నగరం తిరుపతిస్మార్ట్‌సిటీలో రోజురోజుకూ కాలుష్యశాతం పెరిగిపోతోందనే ఆందోళన పర్యావరణ శాస్త్రవేత్తలు, కేంద్రకాలుష్య నియంత్రణమండలి (సిపిసిబి) వ్యక్తంచేస్తోంది. ఇంటినుంచి సరదాగా నగర రోడ్లపై నడక సాగిద్దామనుకున్నా, ఉదయం సాయంత్రం వేళల్లో నడక అలవాటుచేసుకున్న ప్రజలు, సీనియర్ సిటిజన్లు ఇళ్ళను వదలి బయటకు రావాలంటే రోడ్లపై ధుమ్ముతో బాటు వాహనాల కాలుష్యంతో మరీ ఇబ్బందిపడుతున్నారు. ఇటీవల ఇదే విషయంపై కాలుష్యనియంత్రణమండలి కూడా కొంత ఆందోళన చెందింది. గాలి కాలుష్యం గత 24గంటల్లో (ఎక్యూఐ)231గా నమోదవడం జరిగింది. ప్రతి రోజూ ఈ కాలుష్యం శాతం 2.5 శాతం ఎక్కువవుతోందని శాస్త్రవేత్తలు అధ్యయనం. గాలిలో కాలుష్యశాతం 336 నుంచి 90 మధ్యలో ఉంటుంది. అయితే గత వారంరోజుల్లో ఈ కాలుష్యం 263శాతంగా నమోదవడం మరింత ఆందోళనకు దారితీస్తోంది. అయితే ఈ కాలుష్యం దీపావళి పర్వదినాల్లో తప్ప ఇదివరకు నమోదు కాలేదనేది సమాచారం. నగరంలో ప్రధానంగా అలిపిరి, కెటిరోడ్డు, ఆర్టీసి బస్టాండు, రైల్వేస్టేషన్, ప్రకాశంరోడ్డు, ఎంఆర్‌పల్లి, రేణిగుంటరోడ్డు, ఆర్‌సి రోడ్డు ప్రాంతాల్లో కాలుష్యశాతం మరీ ఎక్కువగానే ఉందనేది పర్యావరణ శాస్త్రవేత్తల అధ్యయనం. అయితే దీనిపై పర్యావరణ శాస్త్రవేత్తలు, ఎస్వీవిశ్వవిద్యాలయం అధ్యాపకులు, ప్రముఖ శ్వాసకోశ, ఊపిరి తిత్తుల వైద్యనిపుణులు కూడా కాలుష్యం పెరిగిపోవడానికి వాహనాలు నుంచి వెలువడే పొగ, రోడ్లపై, పరిసరాల్లో ధుమ్ము,ధూళి, పేరుకుపోయిన నిరుపయోగ గృహ నిర్మాణ పదార్థాలు వంటి వాటివి కారణాలుగా చెబుతున్నారు. కాలుష్యం శాతం ఆందోళన కలిగిస్తున్న సమయంలో సీనియర్‌సిటిజన్లు, వృద్ధులు, శ్వాసకోశతో ఇబ్బంది పడే ప్రజలు. చిన్నపిల్లలు వీలైనంత వరకు రోడ్లపైకి బయటకు రావద్దని సూచిస్తున్నారు. రాష్ట్రంలోని కొన్ని ఇతర నగరాల్లో కూడా గత వారంరోజుల్లో తక్కువశాతం కాలుష్యంశాతం నమోదైందనేది శాస్త్రవేత్తల సమాచారం. వాతావరణంలో మార్పులు, గాలికాలుష్యం ప్రధానంగా కాలుష్యశాతం పెరగడానికి కారణాలుగా చెబుతున్నారు. పెరుగుతున్న జనాభా, యాత్రికుల సంఖ్యతోబాటు విద్యుత్ వాహనాల వినియోగం పెరగాలని సూచిస్తున్నారు.



# గోతులాభారంలో రాష్ట్రపతి దాణా విరాళం

## రూ.6వేలు గోమందిరానికి అందజేత

**తిరుమల,డిసెంబరు 5ప్రభాతవార్తప్రతినిధి:** హిందువులు పవిత్రంగా భావించి పూజించే గోమాతకు విశిష్టస్థానం ఉందని, గోమాత ప్రదక్షిణ, దాణాతో అన్నీ శుభాలు కలుగుతాయని భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ము మనోభావం వ్యక్తం చేశారు. రెండురోజుల తిరుమల పర్యటనలో సోమవారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరుని దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణంలో తిరుపతి అలిపిరి వద్ద ఉన్న సప్తగోప్రదక్షిణమందిరాన్ని రాష్ట్రపతి ముర్ము దర్శించుకున్నారు. మందిరం వద్ద టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి,జెఇఓ సదాభార్గవి, సివిఎస్ఓ నరసింహకిశోర్ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత మందిరంలో రాష్ట్రపతి గోప్రదక్షిణ చేశారు. గోవులకు అరటిపళ్ళు, మేత తినిపించి వాటికి నూతన వస్త్రాలు సమర్పించారు. అనంతరం గోతులాభారంలో గోవును ఉంచి దాని బరువుకు సరిపడేలా 435 కిలోల సమగ్రదాణాను విరాళంగా అందించారు. ఇందుకు సంబంధించి 6వేల రూపాయలను గోమందిరం అధికారులకు అందజేశారు. అంతకుముందు స్వయంగా గోమాతకు గడ్డి,పండ్లు తినిపించి అనుభూతి చెందారు. ఈ కార్యక్రమంలో కేంద్రపర్యాటకశాఖమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు నారాయణస్వామి, కొట్టు సత్యనారాయణ, రాష్ట్రమంత్రి ఆర్‌కె రోజా, రాష్ట్రదేవాదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి ఉన్నారు. రాష్ట్రపతి తిరుమల పర్యటన పూర్తిగా పోలీసు బలగాల భద్రత నడుమసాగింది.

# ప్రభుత్వానికి అవసరమైనప్పుడే అసెంబ్లీ సమావేశాలా?

## పసుపల్లిలో 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం




**అంబాజీపేట,డిసెంబరు 5 ప్రభాతవార్త:** ప్రభుత్వానికి అవసరమైనప్పుడు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని,ప్రజా సమస్యల పరిష్కారానికి అసెంబ్లీని ఉపయోగించుకోవడంలేదని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద సాగర్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు, అమలాపురం పార్లమెంట్ ఇన్‌చార్జి గంటి హరీష్‌మాథూర్‌లు ఆరోపించారు.రాష్ట్రంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇంటింటికీ తిరిగి స్వయంగా తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ ప్రారంబించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం పసుపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి దేవాలయం లాంటి అసెంబ్లీలో అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు బూతులు మాట్లాడుతుంటే రాష్ట్ర ప్రజలు సిగ్గుతో తలదించుకుని ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అంటూ మదనపడుతున్నారన్నారు.151 మంది ఎమ్మెల్యేలను గెలిపించి అధికారం కట్టబెడితే వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని, ప్రభుత్వంనకు చెందిన స్థలాలు అమ్మాలను కున్నప్పుడు,కార్యాలయ భవనాలను తాకట్టు పెట్టాలనుకున్నప్పుడు,గతం నుండి కొనసాగుతన్న పథకాల పేర్లు, వ్యక్తుల పేర్లు మార్చాలనుకున్నప్పుడు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేసారు.పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పాటు,ఇసుక,కంకర,విద్యుత్,బస్ టికెట్ల ధరలు పెంచి సామాన్యులను ఇక్కట్లకు గురి చేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అర్థంకాని కొర్రీలు పెట్టి అన్నదాతలను అగచాట్లకు గురి చేస్తున్నారన్నారు. సుమారు ఇరవై రోజుల క్రితం కళ్ళాల్లో సిద్ధం చేసిన ధాన్యంను కొనేందుకు సంబందిత అధికారులు రాకపోవడంతో రేయింబవళ్ళు కళ్ళాల్లో ఉండలేక,ఇంటికి రాలేక రైతులు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు. మూడున్నరేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన రహదారులు, పూర్తికాని సాగునీటి ప్రాజెక్టులు,గతంలో వచ్చి ఈ ప్రభుత్వంతో ఇమడలేక ఇతర రాష్ట్రాలకు వెళ్లి పోతున్న పరిశ్రమలు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు.అంతకుముందు గ్రామంలో ఇంటింటికీ తిరిగిన టీడీపీ నాయకులు ప్రజలు పడుతున్న ఇబ్బందులను నమోదు చేసుకున్నారు.టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు దంతులూరి శ్రీనురాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అంబాజీపేట, అయినవిల్లి,పి.గన్నవరం, మామిడికుదురు మండలాలలో టీడీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలంకారి కళాఖండంలో రాష్ట్రపతి బయోగ్రఫీ

## మహిళలు సాధికారికంగా ఎదగాలి!



కంచిపట్టు చీరపై ముర్ము జీవిత చరిత్ర ఇన్‌సెట్‌లో రూపొందించిన కళాకారాణి పద్మావతి

**శ్రీకాళహస్తి,డిసెంబరు 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో ప్రఖ్యాతిగాంచిన కలంకారి కళాఖండానికి మరోసారి ఉన్నతస్థాయి ప్రశంసలందుకుంది. సోమవారం తిరుపతిజిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము కలంకారి కళాఖండాన్ని పరిశీలించి నిశ్చేష్టులయ్యారు. ఆ కళాఖండాన్ని పరిశీలించిన రాష్ట్రపతి దానిని చిత్రించిన కళాకారిణి పాలూరు పద్మావతిని అభినందించారు.అంతేకాకమహిళా సంఘాలప్రతిభను ప్రశంసించారు.మహిళా సంఘాల ద్వారా 'మహిళాసాధికారిత'ను సాధించాలన్నారు.

**కలంకారిలో రాష్ట్రపతి బయోగ్రఫీ:** శ్రీకాళహస్తి సంప్రదాయ కళలకు నిలయంగా ఉంది.ముఖ్యంగా కలంకారి కళ జాతీయ,అంతర్జాతీయస్థాయిలో అవార్డులు అందుకొని శ్రీకాళహస్తి ఖ్యాతిని ధార్మికతతో పాటు సంప్రదాయం పరంగా కూడా రాణిస్తుంది. ఈనేపథ్యంలో కలంకారిలో రాణిస్తున్న కళాకారిణి పాలూరు పద్మావతి 'బయోగ్రఫిల' రూపకల్పనలో సిద్ధహస్తులుగా రాణిస్తున్నారు.గతంలో రాష్ట్ర ముఖ్యమంత్రుల, ప్రధాని మంత్రుల బయోగ్రఫీలు రూపొందించారు.భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తిరుపతిజిల్లా పర్యటనకు వస్తున్నారని తెలుసుకున్న పద్మావతి తమ ప్రతిభను ప్రదర్శిస్తూ కంచిపట్టు చీర ఆరున్నర మీటర్ల'మీద పల్లు, జాకెట్ అర్థ మీటర్‌లో ముర్మజీవితాన్ని ఆవిష్కరించారు. ముర్మ బాల్యం, విద్యాభ్యాసం, రాజకీయ ప్రస్థానంను రూపొందించారు.సోమవారం పద్మాతి మహిళా విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో రాష్ట్ర పతి పరిశీలించుకుంటూ కలంకారి కళాఖండం వద్దకు వచ్చినపుడు ఆంగ్లంలో రాష్ట్రపతి జీవిత చరిత్రను రూపొందించటం గమనించిన రాష్ట్రపతి చలించారు. మంత్రముగ్దులయ్యారు.వెంటనే పద్మావతితో కలంకారి కళాఖండం వస్త్రంపై రూపొందించే విధానం,గురించి వాకబు చేయగా 'విజిటబుల్ కలర్స్‌తో రూపొందించే విధానాన్ని వివరించినపుడు' కలంకారి కళ ప్రాధాన్యత తెలుసుకున్న ముర్మ కళాకారులను అభినందించారు.ఇక్కడ మహిళలు సంఘాల ద్వారా సాధిస్తున్న ప్రగతిని గమనించి ప్రశంసించారు.మహిళా సాధికారితను సాధించాలని సూచించారు.మహిళలు ఆర్థికంగా ఎదిగినపుడే కుటుంబాలు సుభిక్షంగా ఉంటాయని ఆమె మహిళా సంఘాలకు సూచించారు.

# శివయ్య సేవలో బ్రెజిల్ దేశస్థులు

## కాలసర్పదోష నివారణ పూజలకు విశేష స్పందన

**శ్రీకాళహస్తి,డిసెంబరు 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలకు స్వదేశస్థులేకాకుండా విదేశీయులుకూడా అత్యధిక సంఖ్యలో హాజరౌతున్నారు. సోమవారం టూరిజం విభాగం తరపున బ్రెజిల్‌దేశస్థులు వచ్చారు. వారు ఇక్కడి ఆలయాన్ని సందర్శించి ఇక్కడ నిర్వహించే పూజలగురించి అడిగితెలుసుకున్నారు. ఇక్కడి ఆలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. దాంతో ఆలయ అధికారులు వారికి రూ.500ల దోష నివారణ పూజలకు ఏర్పాటు చేసారు.తరువాత ఆలయంలోని శిల్పకళను సందర్శించిన అవాక్యయ్యారు.

**ఎటు చూసినా శివనామస్మరణే:** సోమవారం శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడావీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం,శివనామస్మరణతో పాటు హాహాకారాలు చోటు చేసుకున్నాయి. ఓం నమ: శివాయ: నినాదాలతో దద్దరిల్లాయి. వేకువజామునుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలివచ్చిన భక్త జనం జీవనది సువర్ణముఖిలో పవిత్ర గంగతో స్నానమాచరించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. నాలుగు గంటలకే ఇఓ వికె సాగర్‌బాబు ఆలయంలో గోపూజను పర్యవేక్షించారు. సిబ్బందికి బాధ్యతల్ని అప్పగించారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అనుమతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరపున అభిషేకాలు ప్రారంభించారు. ఆయన ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా పర్యవేక్షించారు. అంచనాలకు మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

**ప్రసాదాలతో పాటు నిత్యాన్నదానం:** ఆలయానికి వచ్చిన భక్తులు ఇబ్బంది పడకుండా దేవస్థానం బస సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదానం ఎంతో ఉపయోగకరంగా ఉంది.గతంలో ఒక్కపూట మాత్రమే అందించే సదుపాయాల్ని నేడు విస్తృతం చేశారు. మధ్యాహ్నం భోజనాలతో పాటు సాయంత్రం రాత్రి అల్పాహారం వసతి కల్పించారు. దాంతో భక్తులు ఎంతో సంతోష పడుతున్నారు. అయితే చుట్టుపక్కల వ్యాపారులు మాత్రం నొచ్చుకుంటున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహుకేతు పూజలు జరుపుకుంటున్న బ్రెజిల్ దేశస్థులు



కుస్తీ పోటీల విజేతలు

# రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో పశ్చిమ గోదావరికి ప్రథమ స్థానం

## నెల్లూరుకు ద్వితీయ, చిత్తూరు జిల్లాకు తృతీయ స్థానం

**రేణిగుంట, డిసెంబరు 5 ప్రభాతవార్త:** 66వ రాష్ట్ర స్థాయి అండరు-19బాలికల, బాలుర ఛాంపి యన్ షిప్ రెజ్లింగ్(కుస్తీ)పోటీలు రేణిగుంట బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ముగిశాయి. ఆది వారం ప్రారంభమైన పోటీల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ రెండురోజులు స్కూలు ప్రాంగణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. క్రీడాభిమానులతో క్రీడా ప్రాంగణం కిక్కిరిసింది. ఉత్కంఠ భరితంగా జరిగిన పోటీల్లో పశ్చిమగోదావరిజిల్లా ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను సాధించింది.నెల్లూరు జిల్లా ద్వితీయస్థానంలో నిలువగా చిత్తూరుజిల్లా తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది.ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో పాల్గొనేందుకు అవకాశం లభించింది. బాలికలనుంచి 10మంది, బాలురనుంచి 20మంది మొత్తం 30 మంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడడానికి అర్హత పొందారు. టోర్నీ రాష్ట్రఅబ్జర్వర్ రమేష్ పర్యవేక్షణలో జరగగా, టెక్నికల్ అధికారి సాయిసుమతి, ఆర్గనైజింగ్ కమిటీ మెంబరు రేఖా రాణి, రాష్ట్ర గ్రాబ్లింగ్, రెజ్లింగ్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, మణికంఠ, రోహిణి తదితరులు పర్యవేక్షించారు. టోర్నీ ముగింపులో పాఠశాల ప్రధానాచార్యులు విష్ణువర్ధని, విజేతలకు మెడల్స్, మెమెంటోలు అందజేశారు.

# ప్రైవేటు బస్సు- ట్యాంకర్ ఢీ



బస్సును ఢీకొని బోల్తాపడిన ట్యాంకర్

**తడ, డిసెంబరు 5 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సమీపంలో తమిళనాడు పరిధిలోని పొన్నేరి సమీపంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం నలుగురి ప్రాణాలు తీసింది. హైదరాబాద్ నుంచి చెన్నైకి వెళుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సును ట్యాంకర్ లారీ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. తమిళనాడు పోలీసులు అప్రమత్తమై జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు 108 వాహనాలలో పలువురు క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు తరలించారు. ఏపీలోని తడను దాటిన తర్వాత తమిళనాడుకు చెందిన తిరువళ్లూరు జిల్లా పొన్నేరి తాలూకా తచ్చూరు కూటురోడ్డు వద్ద ఈ ప్రమాదం జరిగింది. జాతీయ రహదారి వంతెన ఎక్కే క్రమంలోనే ప్రైవేటు బస్సును లారీ ఢీకొంది. అప్పటికి విపరీతంగా కురుస్తున్న మంచు ప్రభావం ప్రమాదానికి కారణమైనట్లు స్థానికులు చెప్తున్నారు. వంతెన మీద ఒక్కసారిగా పెద్దశబ్దం రావడంతో అక్కడికి దగ్గరలోనే నివాసాలు ఉన్న వారు ఉలిక్కిపడి నిద్ర మేల్కొన్నారు. మంచు కారణంగా చీకటి వాతావరణంలో పోలీసులకు స్థానికులు సమాచారం అందించారు. ఇటు కవర్‌పేట, అటు పొన్నేరిల నుంచి హుటాహుటిన 108 వాహనాలు సంఘటన స్థలానికి చేరుకొని తీవ్రంగా గాయపడిన పలువురిని పొన్నేరి ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

ఈ సంఘటనలో ప్రైవేటు బస్సులో ఉన్న నలుగురు మృతిచెం దారు. వీరిలో ముగ్గురు అక్కడికక్కడే మరణిం చగా, మరొకరిని చికిత్స నిమిత్తం తరలిస్తుంటే మృతిచెందినట్లు తెలిసింది. ట్యాంకర్ బలంగా ఢీకొన్న కారణంగా ప్రైవేటు బస్సు ముందు భాగం నుజ్జునుజ్జయింది. డ్రైవర్ సీటు పక్కనే బస్సు ఎడమవైపు లారీ ఢీకొంది. ఈ ప్రమా దంలో ఇద్దరి శవాలు బస్సులోనే వేలాడుతు న్నాయి. 108 వాహనాలు వచ్చిన తర్వాత ఈ శవాలను వెలికి తీశారు. ప్రమాదం జరిగిన సమ యంలో ప్రైవేటు బస్సు నిండా ప్రయాణికులు ఉన్నట్లు చెప్తున్నారు.

**నాలుగు రాష్ట్రాలకు చెందిన నలుగురు...**
ఈ ప్రమాదంలో నాలుగు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నలుగురు మృతిచెందడం ఒక విశేషం. ఏపీలోని శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు ప్రాంతానికి చెందిన తోకల సతీష్ కుమార్ (27)తోపాటు కర్ణాటకలోని బెంగళూరుకు చెందిన తుమ్మల రోహిత్ ప్రభాత్ (24), తెలంగాణలోని హైదరాబాద్‌కు చెందిన ప్రైవేటు బస్సు క్లీనర్ శ్రీధర్ (35) సంఘటన స్థలంలోనే మృతిచెందారు.

కవర్‌పేట వద్ద ఈ బస్సులో ప్రయాణించడానికి ఎక్కిన తమిళనాడు ఆర్టీసీ డ్రైవర్ జానకిరామ్ (40) తీవ్రంగా గాయపడి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మృతి చెందాడు. ప్రమాదం జరిగిన తర్వాత పోలీసులు అగ్నిమాపక సిబ్బంది సహకారంతో మృతదే హాలను వెలికితీసి సకాలంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించారు. తీవ్రంగా గాయపడిన కొందరి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలిసింది.

# కెఆర్ఎంబి ఆర్ఎంసి భేటీ, తెలంగాణ గైర్హాజరు నివేదికపై సంతకం చేశాం: ఏపీ ఈఎన్సీ నారాయణరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్5:** కృష్ణానదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షక కమిటీ సమావేశం సోమవారంనాడు జలసౌధలో ముగిసింది. కన్వీనర్ ఆర్కే పిళ్లై నేతృత్వంలో కమిటీ భేటీ నిర్వహించారు. ఈ భేటీలో ఆంధ్రప్రదేశ్ ఈఎన్సీ నారాయణరెడ్డి పాల్గొన్నారు. కానీ తెలంగాణ నుంచి ఎవరూ హాజరు కాలేదు. భేటీకి గైర్హాజరీ విషయమై ఆర్ఎంసీకి తెలంగాణ లేఖ రాసింది. శ్రీశైలం,సాగర్ రూల్‌కర్వ్,జల విద్యుత్ ఉత్పత్తి అంశాలపై చర్చించారు. నివేదికపై ఏపీ సభ్యుల సంతకాలను ఆర్ఎంసీ తీసుకుంది. ఆర్ఎంసీ... కెఆర్ఎంబీకి నివేదిక సమర్పించనుంది. కాగా. నారాయణరెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎంసీ భేటీలో నివేదికపై సంతకం చేశామని, తెలంగాణ సభ్యులు హాజరైతే కొన్ని కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం,నాగార్జునసాగర్ నిర్వహణపై విధానాలు కొలిక్కి వచ్చేవని పేర్కొన్నారు. శ్రీశైలం జలవి ద్యుత్ ఉత్పత్తిలోనూ ఇరు రాష్ట్రాల మధ్య స్పష్టత వచ్చేదని తెలి పారు. శాశ్వత ఆర్ఎంసీ కూడా ఏర్పాటు అయ్యే దని తెలిపారు. ప్రస్తుతం ఆర్ఎంసీ కొనసాగు తోందా లేదా అనే దానిపై ప్రస్తుతం స్పష్టత లేదన్నారు.

**MUNICIPAL CORPORATION - TIRUPATI**

The Commissioner, Municipal Corporation, Tirupati invites Tender on e-Procurement platform from the "eligible contractors" for the following Works.

| IFB No. | Name of the work | No of Works | ECV Amount in Rupees in Lakhs |
|---|---|---|---|
| IFB No.230 to 238/GEN/22-23/To, Date : -12-2022 | Repairs to Municipal Corporation Office at Maternity Hospital | 9 Works | 74.48 |
| TOTAL | | 9 Works | 74.48 |

"For particulars please contact Municipal Engineer during office working hours (or) see e-Procurement market. Place : https://tender.apeprocurement.gov.in

Sd/- Commissioner, Municipal Corporation, Tirupati

# రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మవద్దు

## ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



సభలో ప్రసంగిస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబరు 5, ప్రభాతవార్త :** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను విజ్ఞప్తిచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలోగల రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె)లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నేడు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా సమస్యలు వస్తే తన దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారానికి ప్రయత్నిస్తానన్నారు. కాగా కార్యక్రమంలో యార్డుచైర్మన్ ముత్తినేని విజయశేఖర్, గ్రామ సర్పంచ్ పానుగంటి లక్ష్మీ త్రివేణి, గోపాలకృష్ణ సొసైటీ అధ్యక్షులు కోలపల్లి వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ ఏడి సౌజన్య, ఆర్‌బికె చైర్మన్ రవి తదితరులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకునే నేత జగన్మోహనరెడ్డి**
ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకోవటంలో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డికి సాటి మరొకరు లేరని, పాదయాత్రలో ఇచ్చిన హామీలేకాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చగలిగిన సత్తా కలిగిన సిఎంగా జగన్మోహనరెడ్డి కీర్తిగడిస్తున్నారని ప్రభుత్వవిప్ ఉదయభాను అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని 1వ వార్డు కాకాని నగర్‌లో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల సాదక బాధలు తెలుసుకుంటూ వీలైన వాటిని అప్పటికప్పుడే అధికారుల ద్వారా పరిష్కరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు తోపాటు కౌన్సిలర్ కొలగాని రాము తదతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జగనన్నకాలనీలో విద్యుత్ ఏర్పాటుకు శంకు స్థాపన**
జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్‌లోగల ఎల్‌పి-2 లేఅవుట్ జగనన్న కాలనీలో 912ప్లాట్లకు విద్యుత్‌అందించేందుకు విద్యుత్ నిర్మాణ పనులకు సోమవారం ఉదయ భాను శంకుస్థాపనచేశారు. ప్రతి గృహానికి విద్యుత్తు అందించేవిధంగా 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను, కరెంటు స్తంబాలు, వాటికి వీధిలైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకరరావు, వైసిపి పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్, ఎలక్ట్రికల్ డిఇ శ్రీనివాసరావు, ఏఇఇ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

6-12Pg4 :Layout 1 12/6/22 12:07 AM Page 1



వార్త


స్పష్టత లేకుండా దారితప్పి మాట్లాడటం కంటే మౌనం పాటించడం ఉత్తమం.

-రమణ మహర్షి

# ఈ చావులను ఆపలేమా?

యుద్ధానికి వెళుతున్న వీరుడు విజయమో వీరస్వర్గమో అన్నట్లు కదనరంగంలో దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగిరావడమో,లేక ఆ పోరులో అమరులు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసిన దానికి ఒక లక్ష్యం, అర్థంపరమార్థం ఉంటుంది. వీటన్నింటికంటే మించి దేశంకోసం ప్రాణత్యాగం చేశామని మాటలకు అందని సంతృప్తి ఉంటుంది. మన దేశం కోసం ఉద్యమంలో అసువులు బాసిన మన వీర జవానులను ఇప్పటికీ మనం మననం చేసుకుంటూనే ఉన్నాం. జోహార్లు అర్పిస్తూనే ఉంటాం.కానీ ఏలక్ష్యం లేదు. అన్నెం పున్నెం ఎరుగని వేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాల్లో బలైపోతూనే ఉన్నారు. లక్షలాదిమంది అంగవికలురుగా మారి కుటుంబాలకు భారమై జీవితాంతం నరకం అనుభవిస్తూనే ఉన్నారు. ఒకరో ఇద్దరో కాదు. ఒకరోజు, రెండు రోజులు కాదు. యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. 2021లో దేశంలో నాలుగు లక్షలకుపైగా జరిగిన రోడ్డు ప్రమాదాల్లో లక్షన్నర మంది మరణించగా మూడులక్షల డెబ్భైఒక్కవేల మంది గాయపడ్డారు. యేడాదియేడాదికి పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తున్నది. నిన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణలో వేర్వేరు ప్రమాదాల్లో పదిమంది మరణించారు. ఆ కుటుంబాల్లో తీరని విషాదఛాయలు నిండాయి. ఆదివారంసెలవు కావడంతో బంధువుల ఇంటికి బయలుదేరిన తండ్రీ కొడుకులు,మరొక చోట బంధువుల ఇంట పెళ్లికి వెళ్లితిరిగి వస్తున్న ఇద్దరుయువకులను మృత్యువు కబళించింది.ఇక రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, కడియాల కుంటకు చెందిన దంపతులు ఇద్దరూ కుమార్తెతో కలిసి తమ పెద్ద కుమార్తెను చూసేందుకు గిరిజన గురుకుల పాఠశాలకు వెళ్తున్న సమయంలో వెనుక నుండి వస్తున్న వాహనం మరొక వాహనాన్ని ఢీకొని ఆ వాహనం వీరి మోటార్ బైక్‌ను ఢీ కొట్టడంతో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. తల్లిదండ్రుల మృతితో మిగిలిన ముగ్గురుపిల్లలు అనాథలు అయ్యారు. ఇలా ఎన్నో కుటుంబాలకు ఈ ప్రమాదాలు తీరనివ్యథను మిగిలిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం యేటా ప్రపంచవ్యాప్తంగా పన్నెండు లక్షలమంది చనిపోతున్నారు. మరో ఐదు కోట్లమందికి పైగా క్షతగాత్రులవుతున్నారు. గత పదేళ్లలో తెలుగు రాష్ట్రాల్లోనే లక్షాయాభై వేలమందికి పైగా మరణించగా దాదాపు అరవై లక్షలకుపైగా గాయపడ్డారు. పోలీసుల రికార్డుల్లోకి రానివి, అందనివి ఎన్ని ఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయేవారిలో అధికశాతం పద్దెనిమిదేళ్ల నుంచి ముప్ఫైఐదు ఏళ్ల వయస్సు ఉన్నవారే. సంపాదన చేస్తున్న భర్తో, లేక కుమారుడో చేతికి అందివస్తున్న బిడ్డలను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి మనసు పెట్టి పెద్దలు ఒక్కసారి ఆలోచించాలి. ఒకటి,రెండు కుటుంబాలు కాదు యేటా వేలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితులు ఎలా ఉంటాయో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటే ద్రవించని హృదయం ఉండదు.యేటా వేలాదిమంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యంకాదు. ఈప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు. ప్రమాదాల్లో ప్రముఖులు ఎవరైనా చనిపోయినప్పుడో లేక పెద్దఎత్తున మరణాలు సంభవించినప్పుడో ప్రమాదాలను నివారిస్తామని, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని భారీగా ప్రకటనలు ఇవ్వడం ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. గతంలో విజయవాడలో రోడ్డు ప్రమాదంలో అప్పటి ముఖ్యమంత్రి ముఖ్యకార్యదర్శిరాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపు రాష్ట్ర యంత్రాంగం అంతా విజయవాడకు వెళ్లింది. అప్పటికప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది.రోడ్డు భద్రతాసంస్థను ఏర్పాటుచేశారు. ఆతర్వాత కొన్ని మార్పులతో మరింత పటిష్టంగా పర్య వేక్షించేందుకు పోలీసు డైరెక్టరేట్ జనరల్ స్థాయి అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఈ భద్రతావిభాగం కూడా రెండుగా ఏర్పడింది. అప్పటినుండి ఇప్పటివరకు ఆ ఉన్నతాధికారులకు జీతభత్యాలు ఇస్తున్నారేతప్ప పని కల్పించ లేదు. వ్యక్తులమీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేం దుకు ఇదొక ప్రత్యక్ష ఉదాహరణ.రాష్ట్రంలోనే కాదు రోడ్డుప్రమాదాల తీవ్రతను గుర్తించిన కేంద్రప్రభుత్వం2005లో కేబినెట్ సబ్ కమిటీ సూచన మేరకు రహదారిభద్రత, ట్రాఫిక్ నిర్వహణపై ఎస్.సుందరం నేతృత్వంలో ఒక కమిటీనినియమించింది. దేశవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డుప్రమాదాలను సమగ్రంగా అధ్యయనంచేసిన ఆ కమిటీ 2007లో ఒకనివేదికను సమర్పించింది. ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం తదితర కారణాలవల్లనే జరుగుతున్నాయని చాలాస్పష్టంగా పేర్కొంది. ఆ తర్వాత ఎన్నో అధ్యయనాలు జరిగాయి. చట్టాల్లో మార్పులు తెచ్చారు. ఎందరి మీదనో చర్యలు తీసుకుంటున్నామని చెప్తున్నారు. కానీ ప్రమాదాలు అంతకంతకు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. భారత్‌లో నడిచేవాహనాల సంఖ్య మొత్తం ప్రపంచ వాహనాల్లో కేవలం ఒకశాతం మాత్రమే. కానీ దేశంలో జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో మొత్తం ప్రపంచ రోడ్డు ప్రమాదాల్లో పదకొండు శాతానికిపైగా ఆక్రమిస్తున్నాయంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా మద్యంమత్తులో వాహనాలు నడిపి ప్రాణాలుతీసే వాహన చోదకులకు కఠినమైన శిక్షలతో పాటు మళ్లీ జీవితంలో వాహనం నడపడానికి వీల్లేకుండా పటిష్టమైన చట్టాన్ని రూపొందించాలి. ప్రమాదాల నివారణకు, నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాలి. అంతేకానీ సమీక్షలు, సమావేశాలు, పత్రికా ప్రకటనలతో కాలం గడిపితే ప్రమాదాలు మరింత పెరగకమానవు.

మితభాషి ఎక్కువగా వినగలుగుతాడు గనుక అతనే అధికంగా నేర్చుకుంటాడు.



లాల్ సాంగ్‌రపా

ప్రపంచం మొత్తం మన నుండి తొలగినప్పుడు, మన ప్రపంచంలోకి అడుగు పెట్టినవాడే నిజమైన మిత్రుడు.



నేతాజి

## ప్రజావాక్కు



### యధేచ్ఛగా గోవుల అక్రమ రవాణా

**తూర్పుగోదావరి** జిల్లా గొల్లప్రోలు జాతీయ రహదారి మీదుగా రాష్ట్రంలో ఇతర ప్రాంతాలనుండి నిత్యం ట్రావెలర్స్ టెంపోలో వందల కొద్ది గోవులను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబంధితఅధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం.కొంత మంది అక్రమ వ్యాపారస్తులు అన్ని నిబంధనలకు నీళ్లొదిలి ఒడిశా, మధ్యప్రదేశ్‌ల నుండే కాకుండా రాష్ట్రంలో కొత్త వలస, పార్వతీపురం, శ్రీకాకుళం, నర్సీపట్నం, పాడేరు మున్నగు ప్రాంతాల నుండి టెంపోవాహనాలలో వందలసంఖ్యలో గోవులను తాళ్లతోకట్టేసి, చోటులేకపోయినా కుక్కేసి అమానవీయంగా సామర్లకోట,పిఠాపురం ప్రాంతాల్లో ఉన్నపశువుల కబేళాలకు అక్రమంగా తరలిస్తున్నారు.ఇక్కడ పశువులను అతికిరాతకంగా వధించి మాంసాన్ని ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారు. పరమ పవిత్రమైన పుణ్యక్షేత్రాలకుఆలవాలమైన పిఠాపురం,సామర్లకోట ప్రాంతాలలో గోవధ జరుగుతుండడం బాధాకరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రజాధనం వృధా కాదా?

రాష్ట్రంలో ప్రధానమంత్రి సభల నుంచి ప్రభుత్వ అధికార సమావేశాలకు అధికారపార్టీ గర్జనలకు ప్రజలను బలవంతంగా తరలిస్తున్నారు.ఈతరలింపులో బెదిరింపులు,ప్రలోభాలు చోటు చేసుకోవడం అవే ప్రసార మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతుండడంతో ప్రజల్లో పాలకులపై చులకన భావం ఏర్పడుతుంది.అధికారదుర్వినియోగం, జనాల తరలింపునకు వాహనాలఏర్పాట్లకు కోట్లరూపాయలు ఖర్చుచేస్తున్నారు. గత ప్రభుత్వం విభజన హామీల్లో భాగంగా ప్రత్యేక హోదా సాధనకు ధర్మపోరాట సభలు నిర్వహిస్తే ప్రజాధనం వృధా చేస్తున్నారని గగ్గోలు పెట్టిన వైకాపాఇప్పుడు చేస్తున్నదేమిటి? ముఖ్యమంత్రి భద్రత పేరుతో ఆయా ప్రాంతాల్లో జనజీవనాన్ని పూర్తిగా స్తంభింపచేస్తున్నారు. పేదల పరిస్థితి దయనీయం.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎవరిని నమ్మాలి?

**పలువురు** అధికార వైకాపానేతలు మోసం చేశారంటూ ఆత్మహత్యలకు పాల్పడుతున్న వార్తలు నిత్యంపత్రికల్లో వస్తున్నాయి.కొన్ని నియోజకవర్గాల్లో సొంతపార్టీ కార్యకర్తలే హత్యలకు గురవుతున్నారు.కొందరు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులే బాధితులుగా వీధులకెక్కడం తాజాగా చూస్తున్నాం.ఇక్కడి పరిస్థితులతో తలబొప్పికట్టి పలువురు నేతల కుటుంబ సభ్యులు పక్క రాష్ట్రాలకు తరలిపోతుండడం అసలు ఎవరిని నమ్మాలో తెలియని అయోమయ పరిస్థితి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ఉపాధ్యాయులలో తీవ్ర నిరాశ

**ఎపిలో** ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశలో ఉన్నారు. గత వేసవి సెలవులలోనే ఉపాధ్యాయ బదలీలు చేస్తామన్నారు. ఇంతవరకు ఉత్తర్వుల ప్రకటన విడుదల చేయలేదు. జిల్లాల పునర్విభజన తర్వాత దూరప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులుబదలీ ఉత్తర్వులకొరకు ఎదురుచూస్తున్నారు. అక్టోబర్‌లో పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులు, 1998 డిఎస్సీ అర్హత పొందిన ఉపాధ్యాయు కూడా నియామక ఉత్తర్వుల కోసం చూస్తున్నారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయకపోవడంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతుండడం, పాఠశాలల విలీనంతో టీచర్ల కొరతను గుర్తించిన ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటుకు కసరత్తు ప్రారంభించింది. అలాకాక తక్షణమే బదలీలు జరిపి ఖాళీలను భర్తీ చేయాలని ఉపాధ్యాయులు కోరుకుంటున్నారు.

-చల్లాచంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నమ్మేదెలా?

**ముఖ్యమంత్రిగారు** ఇటీవల కాలంలో ప్రభుత్వవేదికలపై నుంచి నన్ను నమ్మండి, నన్నేనమ్మండి అనిప్రజలను వేడుకుంటున్నారు.అయితే బాబాయి హత్య కేసులో రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని,సాక్షులను,చివరకు సి.బి.ఐ.ని కూడా బెదిరిస్తున్నారని, విచారణ ప్రక్రియను రాష్ట్రం వెలుపల జరపాలని వివేకానంద రెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే అందరి వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాష్ట్రంలో విచారణ సరిగా జరగడం లేదని కేసును పక్క రాష్ట్రానికి తరలించారు.ముఖ్యమంత్రిని కుటుంబ సభ్యుల నుంచి సుప్రీంకోర్టు వరకు ఎవరూ నమ్మడం లేదు. పెట్టుబడిదారులు ఎప్పుడో రాష్ట్రం వైపు చూడటం మానేశారు. కోడి కత్తి కేసు అతీగతీ లేదు. ప్రజలు ఈ వాస్తవాలని గమనిస్తున్నారు. నా వెంట్రుకలు ఎవరూ పీకలేరు అని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి గారు నన్నే నమ్మండి అని వేడుకోవడం విచిత్రంగా ఉంది.?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### పాలకులకు బుద్ధి చెప్పాలి

**అమ్మోపులి** కథలోని బాలుడి పరిస్థితిని నేటి పాలకులు ఏదో ఒకనాడు ఎదుర్కోనవలసి వస్తుంది.పాలకులు చెప్పే అబద్ధాలనుప్రజలు మొదటిసారి నమ్ముతారు. రెండోసారి నమ్ముతారు. మూడోసారి నాలుగోసారి ఇలా కొంతకాలం నమ్ముతారు. ప్రతీ సారీ ఇచ్చిన హామీ మళ్లీ ఇస్తుండటంతో ఓట్ల కోసం అబద్ధాలు చెబుతూ తమని మోసం చేస్తున్నారనే నిజం తెలుసుకుంటారు. చివరకు బాలుడికి అయినట్టే వీరికి అవుతుంది.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉగ్రవాద నియంత్రణకు ఆర్థిక వనరుల కట్టడి

**ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసివస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాం గంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి.**

నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న అనేకమైన సవాళ్లలో ఉగ్రవాదంపెను సవాలుగా మారింది. నానాటికీ అనేక రూపాలలో రూపాంతరం చెందుతున్న ఉగ్రవాదం నేడు ప్రపంచంలోని అన్ని దేశాల ఆర్థిక, రాజకీయవ్యవస్థలను, ప్రజల జీవనాన్ని చిన్నాభిన్నం చేస్తూ దేశ సార్వభౌమాధికారానికి సవాలుగామారింది. ఒకప్పుడు ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన ఉగ్రవాద దేశాలునేడు అదే ఉగ్రవాదం చెరలో బందీలై ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు నేడు ప్రపంచం గమనిస్తోంది. దీనికి పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్లే చక్కని ఉదాహరణ. అఫ్ఘానిస్థాన్‌లోని ఉగ్రవాద తాలిబన్లకి, పాకిస్థాన్‌కి చెందిన తెహ్రీక్ ఇ పాకిస్థాన్ అనే ఉగ్రవాద సంస్థ సహకారం అందించింది. 2021 ఆగస్టులో అఫ్ఘానిస్థాన్ తాలిబన్ల వశమవడంతో అది పాకిస్థాన్ విజయంగా పాకిస్థాన్ సంబరాలు జరిపింది.ఇది ఇస్లాం విజయంగా అభివర్ణించింది.కానీ సంవత్సరం కూడా తిరగకముందే అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్‌కు సరిహద్దు ప్రాంతమైన చమన్ సరిహద్దు ప్రాంతాన్ని పాకిస్థాన్ నవంబర్ నెలలో మూసివేసింది. ఈ ప్రాంతం ఇరు దేశాల మధ్య వాణిజ్యం రవాణాకి, ప్రజల రాకపోకలకి ప్రధాన మార్గం. చమన్ ప్రాంతం మూసివేతతో పాకిస్థాన్‌లో ఆహార సరుకుల కొరతఏర్పడింది. దీంతోపాటుగా పాకిస్థాన్ ఆర్మీ జవాను గుర్తు తెలియని అఫ్ఘానిస్థాన్ పౌరుడు హత్య చేశాడు. ప్రతీకారంగా పాకిస్థాన్‌లోని ఖైబర్ ఫక్తున్‌ఖ్వాలోని లాకీమర్వత్ అదే పోలీసుస్టేషన్ పరిధిలోని పోలీసు వాహనంపైనా అఫ్ఘానిస్థాన్‌కి చెందిన ఉగ్రవాదులు దాడి చేయడంతో పోలీసు సిబ్బంది మరణించారు. 2022 నవంబర్ నాటికి ఉగ్రవాదాన్ని పెంచి పోషించిన పాకిస్థాన్‌లో 250 ఉగ్రదాడులు జరుగగా 433 మంది ప్రజలు,పోలీసు సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో పాకిస్థాన్ ప్రధాన షహబాజ్ షరీఫ్ దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటుందని గగ్గోలు పెడుతున్నారు. ఉగ్రవాద విధ్వంసం, పర్యవసానాలు పాకిస్థాన్‌కి ఇప్పుడిప్పుడే తెలిసి వస్తున్నాయి. భారతదేశం, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక. ప్రపంచ శాంతికై బుద్ధుని బోధనలు, సత్య,అహింసతో మహాత్ముడు బోధనలు, ప్రపంచశాంతి, భద్రతకు ప్రతిపౌరుడు కృషిచేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన 51అధికరణంతో ప్రపంచ పటంలో భారత దేశం తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి మనదేశం నేడు తీవ్రవాద, వేర్పాటువాద, దాడులతో అతలాకుతలమవుతోంది. మత మౌఢ్యంతో,రాజ్య భూ ఆక్రమణపై కొన్ని ఉగ్రవాద సంస్థలు ఏర్పడితే, మరికొన్ని ఉగ్రవాద సంస్థలు దేశాల ఆర్థిక, రాజకీయ వ్యవస్థలను కూల్చివేస్తున్నాయి. దేశంలో ప్రధానంగా 1993లో ముంబై వరుస బాంబు పేలుళ్లు, 2001 భారత పార్లమెంటుపైన దాడి,2003లో ఢిల్లీలో బాంబు పేలుళ్లు, ఆ తర్వాత 2005 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ వారణాసిలో బాంబు పేలుళ్లు, 2007 హైదరాబాద్ గోకుల్ చాట్‌లో బాంబు

డాక్టర్ ఎ.కుమారస్వామి

పేలుడు, 2008లో ముంబై తాజ్‌హోటల్‌పై దాడి, 2016 పఠాన్ కోట్‌పై దాడులతోపాటు అనేక జన సమూహప్రాంతాల్లో బాంబులను అమర్చి వేలాదిమంది ప్రాణాలను బలితీసుకుంది. కొన్ని దశాబ్దాలుగా ఉగ్రవాద దాడులకు బలవుతున్న మన భారతదేశం ఉగ్రవాద చర్యలను ఎదుర్కొంటూ, నిర్విరామంగా ఉగ్రవాద నియంత్రణకు కృషి చేస్తుంది. అనేక సందర్భాల్లో అంతర్జాతీయ వేదికలపైన ఉగ్రవాద నియంత్రణకు ప్రపంచ దేశాలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చింది. ఉగ్రవాద, తీవ్రవాద నిర్మూలనకు ప్రధానంగా ఐక్యరాజ్యసమితి, అమెరికా,ఫ్రాన్స్,ఆస్ట్రేలియా లాంటి దేశాలు నడుం బిగిస్తున్నాయి.



ఐక్యరాజ్యసమితిలోని యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ ఫర్ రిజల్యూషన్ ద్వారా 1999,2001 యూఎన్ ఆఫీస్ ఆఫ్ ది కౌంటర్ టెర్రరిజం, టెర్రరిజం ప్రివెన్షన్ బ్రాంచ్ ద్వారా తీవ్రవాద కార్యకలాపాలను నియంత్రిస్తుంది. 1989 సంవత్సరంలో పారిస్‌లో జరిగిన జి-7దేశాల సమావే శంలో ఇస్లామిక్, స్టేట్ ఆల్‌ఖైదా వంటి ఉగ్రవాద సంస్థలకు అందే నిధుల నియంత్రణకై ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ఉగ్రవాద విజృంభణకు కారణమవుతున్న ఆర్థిక మూలాలను, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న సంస్థలను నియంత్రించినట్లయితే కొంతమేరకు ఉగ్రవాదాన్ని నియంత్రిచవచ్చు ననే అంశాలని గమనించిన ప్రపంచ దేశాలు ఉగ్రవాద చర్యల నియంత్రణకై కలిసికట్టుగా నడుం బిగించాయి. ఇందులో భాగంగా నవంబర్ 18,-19, 2022 నాడు జరిగిన 'నో మనీ ఫర్ టెర్రర్' అనే అంశంపై న్యూఢిల్లీలో తీవ్రవాదం వ్యతిరేకంగా సమావేశం నిర్వహించడం జరిగింది. మొట్టమొదటి తీవ్రవాద నియంత్రణ సమావేశం పారిస్‌లో 2018, ఏప్రిల్ 25,26న అంతర్జాతీయ స్థాయిలో 'కం బ్యాటింగ్ ది ఫైనాన్స్ ఆఫ్ డైష్ అండ్ ఆల్‌ఖైదా' అనే పేరుతో ఫ్రాన్స్‌లో సమావేశం నిర్వహించగా 70 దేశాలు సమావేశంలో పాలుపంచుకున్నాయి. తీవ్రవాద సంబంధిత సమాచారాన్ని మార్పిడి చేసుకోవాలని, తీవ్రవాదం నియంత్రణకు అన్ని దేశాలు కృషి చేయాలని తీర్మానించుకున్నాయి.ఆ తర్వాత2019లో ఆస్ట్రేలియా రాజధాని మెల్‌బోర్న్‌లో రెండవ అంతర్జాతీయ స్థాయిలో తీవ్రవాదం నియంత్రణకు సమావేశం నిర్వహించడంజరిగింది. ఇందులో 65 దేశాలు, 15అంతర్జాతీయ సంస్థలు పాలుపంచుకున్నాయి. మూడవ అంతర్జాతీయ వ్యతిరేక సమావేశానికి సమావేశం భారత్ వేదికైంది. ఈ సమావేశం తీవ్రవాద ఆర్థిక కార్యకలాపాలను నార్కోటిక్స్, బిట్‌కాయిన్, క్రిప్టోకరెన్సీ ద్వారా ఎక్కువ మొత్తంలో డబ్బు కూడబెట్టి దాన్ని తీవ్రవాద కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్థిక మూలాలను కట్టడి చేసినట్లయితే కొంత మేరకు తీవ్రవాదాన్ని నియంత్రించవచ్చుననే భావనకు ప్రపంచ దేశాలు వచ్చాయి. ఆధునిక సాంకేతికతను ఉగ్రవాదులు దుర్వినియోగం చేస్తూ ఆన్‌లైన్ ద్వారా అనేక నేరాలకు పాల్పడుతున్నారు. ఈ నేరాల ద్వారా సంపాదించిన డబ్బును కూడబెట్టి వీటిని తీవ్రవాద కార్యకలాపాలు కొనసాగించడానికి ఆయుధాల కొనుగోలుకు, కాశ్మీర్, పంజాబ్, అసోం లాంటి కొన్ని ప్రాంతాలలో ఉగ్రవాద చర్యలను ప్రేరేపిస్తూ, పోలీసులపైన, ఆర్మీ సిబ్బందిపైనా రాళ్లు రువ్వడం, పెట్రోల్ బాంబు విసరడం, డ్రోన్ల కొనుగోలు, ప్రభుత్వ కార్యాలయాలను తగులబెట్టడం ఇలాంటి అనేక దుశ్చర్యలకు పాల్పడుతూ దేశ అంతర్గత భద్రతకు భంగం కలిగిస్తున్నారు. తీవ్రవాద ముఠాలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అంతర్జాలంలో వివిధ దేశాలను రహస్యాలను సేకరిస్తూ చిన్నాభిన్నం చేస్తున్నాయి. ఉగ్రవాద కార్యకలాపాల నిర్వహణకు సుమారు ఐదువేల వెబ్‌సైట్‌లను తీవ్రవాద సంస్థలు ఏర్పాటు చేశాయి. ఇందులో ముఖ్యంగా ట్విట్టర్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌ల ద్వారా ఉగ్రవాద కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను, ప్రసంగాలను మార్పిడి చేసుకుంటున్నారు. ఆధునిక,ఆర్థికవ్యవస్థకు పేరుగాంచిన డిజిటల్ చెల్లింపులద్వారా నిధులను సేకరించి, వీటి ద్వారా అత్యాధునిక కమ్యూనికేషన్ వ్యవస్థను, ఆయుధాలను కొనుగోలు చేస్తున్నారు. డ్రోన్లతో విధ్వంసం సృష్టించడం తీవ్రవాదులు కొత్తగా ఎంచుకున్న పంథా. భారత్, పాకిస్థాన్ సరిహద్దుల ఈ డ్రోన్ల ద్వారా ఉగ్రవాదులకు సమాచారాన్ని అందించడం, ఆయుధాలు, మారకద్రవ్యాలు, ఇతర సామాగ్రిని చేరవేస్తున్నారు. 2021 జమ్మూకాశ్మీర్‌లోని వైమానిక స్థావరంపైన డ్రోన్లను ప్రయోగించారు. నియంత్రణకు భారతదేశం అనేక చట్టాలను రూపొందించింది. ఇందులో ప్రధానంగా చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం 1967 (యుఎపిఎ), ఉగ్రవాద నిరోధక చట్టం 2002 (పిఒటిఎ) ప్రివెన్షన్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్ 2002 వీటితో అనేక తీవ్రవాద చట్టాలను ప్రభుత్వాలు రూపొందిస్తున్నాయి. ఇందులో ప్రధానంగా మోడీ ప్రభుత్వం దేశ భద్రతలు చర్యలుఅభినందనీయం. దేశ భద్రతవిషయంలో ప్రపంచ దేశాలతోపాటుగా మనదేశంలోని ప్రతి పౌరుడు దేశ సార్వభౌమాధికారాన్ని, లౌకికతత్వాన్ని, ప్రపంచ శాంతిని కాపాడుతూ

# ప్రతి పౌరునికి సమ న్యాయం జరగాలి!

రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసనసభల రూపకల్పనతోపాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్నమతాలు, రకరకాల కట్టుబొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగబద్ధం చేశారు. రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక వంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సార్వభౌమాధికార దేశంగా ప్రగతివైపు అడుగులు వేయాలి.అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మనదేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. భారతతొలి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, న్యాయ కోవిదులు, వివిధరంగాల ప్రముఖులతో

రామ కిష్టయ్య సంగనభట్ల

రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించుకున్నారు.రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు, శాసనసభల రూపకల్పనే కాదు కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది బాబాసాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపుదిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది.రాజ్యాంగ మౌలిక లక్ష్యం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరికీ అందించడం. ఈలక్ష్యం ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తిగల సమర్థవంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూపకల్పనే రాజ్యాంగం. చట్టం ముందు సమాన పరిగణన, వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అంశాల అధ్యయనం ద్వారా భారతీయ న్యాయవ్యవస్థ పాత్రను బలోపేతం చేయడం జరిగింది. రాజ్యాంగం అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృతపరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. వీటన్నింటికి రక్షణ న్యాయవ్యవస్థ కాబట్టి రాజ్యాంగ ముసాయిదా సంతకాల రోజును జాతీయ న్యాయదినోత్సవాన్ని జరపడానికి ఎంచుకున్నారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజావ్యతిరేకంగా ఉన్నా,రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా, అవి చెల్లవని చెప్పే అధికారం రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్టహోదా ఉంటుంది. అయితే కోర్టుల లో కేసుల నమోదు రేటు నానురాను పెరుగుతున్నది. న్యాయ మూర్తుల కొరత ఉన్నందున కేసుల పరిష్కారం సత్వరం జరు గక, చాలా కాలవ్యవధి పడుతున్నది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయం జరగకూడదన్న సూత్రం న్యాయవ్యవస్థకు పునాది. అందుకే న్యాయం అందడంలో జాప్యం కారణంగా చాలా మంది కోర్టుల్ని ఆశ్రయించడానికి సందేహిస్తున్నారనేది వాస్తవం. అయితే న్యాయవాద వృత్తిలో ఉన్నవారంతా చట్టబద్ధంగా సమస్యలను పరిష్కారించుకోవాల్సి ందిగా, ప్రజల్ని చైతన్యపర్చాల్సిన అవసరం ఉన్నది. ఈ మేరకు ప్రజల్లో విశ్వాసం పెంపొందించగలగాలి. బాధితుల హక్కులను కాపాడ టం, తీవ్రమైన నేరాలను నివారించడం, ప్రపంచంలోని శాంతి,భద్రతలకు భంగం వాటిల్లకుండా చేయడానికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యయుత కృషి జరగాలి.●

# పేద దేశాలపై కనికరం లేదా?

పాకిస్థాన్‌లో రోజుకు ఆరు గంటలు పైగా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. ఘనా ప్రభుత్వం చెల్లింపులు నిలిపివేయడంతో అక్కడి కాంట్రాక్టర్లు రహదారి నిర్మాణాలు స్తంభింపచేశారు. దీంతో అక్కడి బడి పిల్లలు మధ్యాహ్న భోజన సరఫరాను సాగే అవాంతరాలతో ఆపేయాల్సివచ్చిందని హెచ్చరిస్తున్నారు. ఎల్ సాల్వడార్‌లోని వైద్యశాలలో వృద్ధుల సేవలకు వారికి సంబంధించిన ఇతర కార్యక్రమాలకు పరిమితులు విధిస్తున్నారు. ఇలాంటవి ఇంకెన్నో వెలుగు చూడనివి ప్రపంచవ్యాప్తంగా అనేక అల్పాదాయ కదు పేద దేశాలలోనూ మానవాళిని పట్టి పీడిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న అనేక దేశాలలో ప్రభుత్వాలు పలురూపాల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోనడం నిత్యకృత్యమైంది. వారు ద్రవ్యకొరతతో అవసర వ్యయాలను, పెట్టుబడులను తగ్గిస్తున్నారు. కోతలు విధిస్తున్నారు.దీనికి కారణం వారిపై నానాటికీ పెరుగుతున్న రుణభారం, చెల్లింపుల ఒత్తిడి లాంటివి.పులిమీద పుట్రలా ఫెడరల్ రిజర్వుపెంచిన, పెంచుతున్న వడ్డీల భారం చెల్లింపులు బరువు ఎక్కువ అవుతుంది మరింతగా ఈ దేశీయ వ్యయంలో విపరీత కోతలతో ప్రపంచవ్యాప్తంగా అతి పేద దేశాల ప్రజలు నానా ఇక్కట్ల పాలవుతున్నారు. అందునా ఉక్రెయిన్‌పై రష్యాదాడి కారణంగా పలు విధాల ఏర్పడిన విపత్తులు ఒకపక్క,గతంలో మహమ్మారి కొవిడ్-19 పరిణామాలు అక్కడి ప్రభుత్వాన్ని పేదలని ఉమ్మడిగా పీడిస్తున్నాయి. గత దశాబ్దంలో అతి తక్కువ వడ్డీతో పశ్చిమదేశాలు, చైనా లాంటివి అనేక వర్ధమాన అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉదారంగా రుణాలిచ్చాయి. దానితో ఆయా దేశాల రుణభారం అనూహ్యంగా ఎన్నడూ లేనంతగా పెరిగిపోయింది. అది 2022 చివరకు ప్రపంచ జిడిపిలో 64.5శాతం ఉన్నట్లు ఐఎంఎఫ్ అంచనా వేసింది. అదే 2008లో అదే దేశాలలో ప్రభుత్వం రుణం అప్పటిజిడిపిలో 33.3 శాతంగా ఉంది. ఇంచుమించుగా ఇటీవల ఇది దాదాపు రెట్టింపు అయినట్లు తెలుస్తోంది. చెల్లింపులప్పుడు ఈ రుణభారం మరింత వ్యయంతో కూడుకున్నది. ఇందుకు ముఖ్య కారణం స్వదేశీ కరెన్సీలన్నీ డాలర్ మారకపు విలువతో బలహీనపడటం వలన. ఆయా దేశాలు వారి వారి అత్యవసర ఆహార, ఇంధన లాంటి వాటి దిగుమతులపై అదనంగా చెల్లించాల్సి వస్తోంది. వీటిలో కొన్ని ఆయా దేశాల్లోని పేదలకి సబ్సిడీలతో తగ్గింపు ధరకు సరఫరా చేస్తుంటారు.వాటిపై ఈ దుష్ప్రభావం అపారంగా పడుతుంది. దానితో వారి బతుకు

బి.లలితానంద ప్రసాద్

భారం మరింత దుర్భరం అవుతుంది. దినదినం గడపటం గగనమవుతోంది. అధిక వడ్డీలకు గడువుతీరుతున్న బాండ్ల చెల్లింపులకు అనేక పేదదేశాలు కష్టాలు ఎదుర్కొనక తప్పడంలేదు.బాండ్ల వారికి అసలుతోపాటు వడ్డీచెల్లించాల్సి వస్తుంది.వీటి పర్యవసానాలుఆయా దేశాల ప్రజల్ని అన్నివిధాల పీల్చిపిప్పి చేస్తున్నాయి. జెపిమోర్గాన 69 దేశాల ఎమర్జింగ్ మార్కెట్ బాండ్ల సూచికలో మూడింట ఒక వంతు దేశాల బాండ్లవ్యాపారం పది శాతంపైగా ఆదాయం ఇస్తున్న ట్లు పేర్కొంది. ఈ రేట్ల ప్రకారం కొత్త బాండ్ల జారీకి సంసిద్ధం అవ్వలేక అనేక దేశాలు కొట్టుమిట్టాడుతున్నాయి.వివిధ పరిణామాల కొత్త బాండ్ల అమ్మకాలు అత్యల్పం. అల్ప,కింది మధ్యస్థ ఆదాయం కలిగిన ప్రభుత్వాలు 2022 మొదటి తొమ్మిది నెలల్లో గత సంవ త్సరం కన్నా 70శాతం తగ్గాయి. కిందిస్థాయి ఆదాయ దేశాలు రుణాల చెల్లింపుల్లో తీవ్ర వైఫల్యం చెందినట్లు మరిన్ని ఆ దిశగా పయనిస్తున్నట్లు ప్రకటించడం ప్రస్తుతం నెలకొన్న దారుణ పరిస్థితికి అద్దంపడుతుంది.ఈ విపత్కర దుర్భర పరిస్థితులకు వారితోపాటు సహా ప్రపంచబ్యాంకు పాత్ర ఉమ్మడిగా, విడివిడిగా ఎంత అన్నది వారెన్నడూ పట్టించుకోరు. ఆర్థికవేత్తలు అనేకులు విశ్వసించేది ప్రపంచ ఆర్థికవ్యవస్థలని వర్ధమాన దేశాల పరిణామాలు పరిమితంగానే ప్రభావితం చేస్తాయి. అతి తీవ్రంగా ప్రభావితమై ప్రజలు పడరాని పాట్లుపడేది పేదదేశాల చిన్న చిన్న ఆర్థిక వ్యవస్థలు మాత్రమే. ఇటీవల ఫెడరల్ రిజర్వు వడ్డీ రేట్ల పెంపుదలలో నిదాన సూచిక, అలాగే ఇటీవల డాలర్ విలువలు కొంత స్థిరత్వం ఈ ఒత్తిళ్లు కొంతమేరకైనా తగ్గించవచ్చునేమో అని కొందరు భావిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా ఈ రుణభారం అనేక వర్ధమాన దేశాలపై దీర్ఘకాల ప్రభావంచూపుతాయి.అదే సమయంలోఅత్యంత పేద దేశాలలో ప్రజలు ఏ దామాషాలకు అందని రీతిలో ఆర్థిక విపత్తులు పాలుకానున్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన యుఎన్డిపి ఇటీవల విశ్లేషణలో 54 వర్ధమాన దేశాల అధిక రుణభారం గత మూడుశాతం ప్రపంచ జిడిపి కన్నా ఎక్కువ కలిగినవిగా గుర్తించారు. కానీ అత్యంత పేదరికంలో మగ్గుతున్న 600 మిలియన్లలో సగం పైగా అక్కడ జీవిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు అధికారికంగా చెప్పిన ప్రకారం వీటికారణంగా అంటే అధిక రుణభారం, అప్పులు అసలు వడ్డీలు చెల్లింపులు వలన అంతర్జాతీయ లక్ష్యమైన ఈ దశాబ్ది చివరకూ తప్ప దారిద్ర్యనిర్మూలన అసాధ్యంగా భావిస్తున్నారు. అనేక దేశాలలో అధికంగా రుణాలు, వాటిపై అధిక వడ్డీల చెల్లింపులకై జిడిపి మొత్తంలో తమ కోశాగారాలు ఉపయోగిస్తున్నాయి. పర్యవసానంగా ఆయా అల్పాదాయ పేదదేశాల్లో ప్రజానీకానికి అత్యవసరమైన విద్య,వైద్యం, ఆకలి మంటలు ఆర్పడం, దారిద్ర్య నిర్మూలన, నిరుద్యోగ సమస్య పరిష్కారం లాంటి అనేక అత్యవసర సేవలు బలవుతున్నాయి.అక్కడి ప్రజలంతా దిక్కుతోచక అనేక సంపన్న దేశాలలో పేదల లాగానే లేక అంతకుమించి అనుదినం తల్లడిల్లిపోతున్నారు.అక్కడ వీటికి ముగింపుఎప్పుడో అంతు బట్టడం లేదు. ఘనాలో రుణం చెల్లింపులు అక్కడి ఆదాయానికి 129శాతంగా ఉన్నాయి. 2020లో ఐ.ఎం.ఎఫ్ ప్రకారం ఆ దేశం రుణాలు సేకరించింది.ప్రస్తుతలోన్లు,బాండ్లపై వడ్డీలు చెల్లించడానికి అంగీకరించింది.ఈ సంవత్సరం వడ్డీ రేట్లపెంపుతో అక్కడి కరెన్సీ డాలర్ మారకం విలువ మార్పుతో 60 శాతంపైగా పడిపోయింది. ఈ విపత్కర పరిస్థితి నుండి బయట పడటానికి అక్కడ ఆర్థిక మంత్రి ఇటీవల ఈ పరిస్థితుల్లో మార్పుకై ప్రస్తుత బాండ్లనీ నూతన మెరుగైన షరతులతో పునర్వ్యవస్థీకరణ చేస్తూ ఉన్నట్లు వెల్లడించారు.ఇంతకన్నా మరొక మార్గం లేదంటున్నారు. ఇలాంటి అనేక దేశాల్లో సేకరించిన రుణాల్లో అధిక భాగం తిరిగి రుణాలు చెల్లింపులకి అధిక వడ్డీల చెల్లింపులకే సరిపోతుంది. దీంతో అక్కడ నుండి ఆ దేశం,అక్కడ ప్రజలు ఈ అప్పుల ఊబి నుండి ఎన్నడూ బయటపడే పరిస్థితులు కనిపించడం లేదు. సంపన్న దేశాలకు, సంపన్నులకు సంబంధించిన విషయాలకు, క్రిప్టోకరెన్సీ లాంటి అవాంఛితాలకు, ట్రంప్, మస్క్ లాంటి వారికి, నానా రూపాల సంఘవిద్రోహులకు, అవినీతిపరులకు, అసమర్థులకు మీడియాలో లభించే అనన్య ప్రాధాన్యత ఇలాంటి మానవీయ అంశాలకు, దయనీయ విషయాలకు దక్కకపోవడం, లభించకపోవడం మానవాళి పయనం ఏ దిశలో ఉన్నది తెలియపరుస్తుంది. వీటికి సంబంధించిన వార్తలు, వ్యాఖ్యలు, వ్యాసాలు, సంపాదకీయాలు లాంటివి అత్యంత అరుదుగా వాల్‌స్ట్రీట్ జర్నల్, వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ టైమ్స్ లాంటి వాటిలో తప్ప వెలుగు చూడవు. అధికార లాలసతో తహతహలాడిపోయే దేశాల ప్రభుత్వాలన్నీ తమ కర్తవ్యాన్ని బాధ్యతలనీ ఈ నిరంతర వెన్నంటు ఆర్థిక విపత్తుల నివృత్తికై ప్రజల కడగండ్లు రూపుమాప డానికి తప్పక కృషి చేయాలి. అప్పుడే వారి అధికా

# ఢిల్లీ మున్సిపాలిటీలో ఇక ఆమ్ ఆద్మీపాలన!

## 155నుంచి 175 వరకూ వస్తాయని ఎగ్జిట్‌పోల్‌సర్వేలు

**న్యూఢిల్లీ, డిసెంబరు5:** ఢిల్లీమున్సిపల్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ మెజార్టీస్థానాలు కైవసం చేసుకుంటుందని ముందస్తు పోల్‌సర్వేలు స్పష్టంచేస్తున్నాయి. మొత్తం 250 వార్డులు మున్సిపల్‌కార్పొరేషన్ ఆఫ్ ఢిల్లీ (ఎంసిడి)లో ఉంటే పోల్‌సర్వేల ప్రకారం ఆప్ 155 స్థానాలు దక్కించుకుంటుందని అంచనా. ఆప్ 149నుంచి 171 వార్డులరకూ గెలుచుకుంటుందని వివిధ సంస్థలు ప్రకటించాయి. ఆజ్‌తక్, టైమ్స్‌నౌ సర్వేలు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ పార్టీ 146 నుంచి 156 స్థానాలవరకూ గెలుస్తుందని అంచనావేసింది. ఆజ్‌తక్ సగటున బిజెపి 69 నుంచి 91 వార్డులు గెలుస్తుందని, టైమ్స్‌నౌ సర్వేలో బిజెపి 84 నుంచి94స్థానాలు గెలుస్తుందని తేల్చింది. న్యూస్‌ఎక్స్ పోల్‌సర్వే ప్రకారం ఆప్ 159నుంచి 175 స్థానాలు గెలుచుకోగలదని తెలిపింది. బిజెపికి 70నుంచి ,92 స్థానాలవరకూ వస్తాయి. మొత్తం మూడుఛానళ్ల ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్‌కు పది లేదా అంతకంటే తక్కువ వార్డులే లభిస్తాయని తేల్చాయి.




గడచిన 15 ఏళ్లుగా బిజెపి అధీనంలో ఉన్న ఎంసిడి ఈసారి ఆమ్ ఆద్మీపార్టీ చేతుల్లోకి వస్తోంది. కేజ్రీవాల్‌ప్రచారం ఆయన ఇచ్చిన హామీలు వంటివి మంచి ఫలితాలిచ్చాయి. అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామన్న హామీలు కూడా జనంలోకి బలంగా చొచ్చుకుపోయాయి. ఎగ్జిట్‌పోల్స్ అంచనాలు నిజం అయితే ఆమ్ ఆద్మీపార్టీ ఢిల్లీ ఎన్నికల్లో శక్తివంతమైన పార్టీగా నిలుస్తుంది. కేంద్రంలోని బిజెపి మంత్రులు, ఇతర ప్రముఖులందరినీ ప్రచారానికి పంపినా ఆప్‌కే ప్రజలు ఓటేసారని రుజువు అవుతుంది. ఢిల్లీ స్థానిక ఎన్నికలను జాతీయ అంశాలతోముడిపెట్టింది. ప్రధానిమోడీ అందరికీ అభివృద్ధిసందేశం ఢిల్లీ ప్రజల ముంగిట్లోకి వెళ్లలేదు. అంతేకాకుండా ఆప్ ఆదరణను కూడా అడ్డుకోలేకపోయింది.

ఆప్ ఇపుడు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వం, మున్సిపాలిటీని కూడా నియంత్రించేందుకు సిద్ధం అవుతోంది. ప్రాథమిక మౌలికవసరులప్రాజెక్టులను మరింతగాచేపట్టేందుకు ఆప్ ముందుకువస్తోంది.

ఎంసిడిని గతంలో మూడు జోన్లుగా విభజించారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు జోన్లుగా విభజించారు. ఎన్నికలకు ముందే ఒకే సంస్థగా మొత్తంమూడు జోన్లను విలీనంచేసారు.




# ఎన్నికలపై బిజెపి 'ముందస్తు' వ్యూహం

## జాతీయ సమావేశాలను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,డిసెంబర్ 5 :** బిజెపి జాతీయ పదాధికారుల సమావేశాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం మధ్యాహ్నం ఢిల్లీలో ప్రారంభించారు. ఈ నెల 5,6 తేదీల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా సమక్షంలో జరుగుతున్న ఈ సమావేశాలకు అన్ని రాష్ట్రాల అధ్యక్షులు, పదాధికారులు, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్రాల ఇంచార్జ్‌లు హాజరయ్యారు. ప్రజా సంగ్రామ యాత్రలో ఉండటంతో బండి సంజయ్ ఈ సమావేశాలకు హాజరు కాలేకపోయారు. కాగా, తెలుగు రాష్ట్రాల నుంచి పురంధేశ్వరి, డికె అరుణ, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, సత్యకుమార్, మురళీధరరావు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి, సోమూ వీర్రాజు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాల్లో ఆయా రాష్ట్రాల్లో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేయనున్నారు. గుజరాత్ ఎన్నికలు ముగియడంతో..వచ్చే ఏడాది ఎన్నికలు జరిగే తెలంగాణ, కర్నాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, త్రిపుర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలపై కమలనాథులు ఫోకస్ చేయనున్నారు. ఎన్నికల కోసం అను సరించాల్సిన వ్యూహం, ఎత్తుగడలపై చర్చించనున్నారు. ఆయా రాష్ట్రాల్లోని ప్రత్యేక పరిస్థితులపై స్థానిక నేతలు సమర్పించే నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోనున్నారు. తెలంగాణలాంటి ప్రాంతీయ సెంటిమెంట్లు బలంగా ఉన్న రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, అనుసరించాల్సిన వ్యూహంపై ప్రత్యేకంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. అంతేగాక 2024 లోక్‌సభ ఎన్నికల వరకెల్లా పార్టీని మరింత పటిష్టంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు అనుసరించాల్సిన జాతీయ వ్యూహంపైనా ఈ సమావేశాల్లో చర్చించనున్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తగినంత ప్రభావం చూపని రాష్ట్రాల్లో సంస్థాగతంగా ఎలా చొచ్చుకు వెళ్లాలిలాంటి అంశాలపైనా చర్చించ నున్నట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా రాష్ట్రాల పార్టీ ఇంచార్జ్‌లతోపాటు కేంద్ర మంత్రులు, ఎంపీల నుంచి ఇందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను బిజెపి అధిష్ఠానం ఎప్పటికపుడు తీసుకుంటూనే ఉందన్నది గమనార్హం. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనంత శత్రుత్వ భావం ఇక్కడి అధికార టిఆర్ఎస్‌కూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి మధ్య నెలకొన్న దృష్ట్యా ఈ సమావేశాల్లో తీసుకునే నిర్ణయాలపై ఆసక్తి నెలకొన్నది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఎంఎల్‌సి కల్వకుంట్ల కవితకు సిబిఐ ఇటీవలే నోటీసు జారీ చేసింది. మరోవైపు టిఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమవైపు లాక్కునేందుకు ఎర వేశారంటూ బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌కు తెలంగాణ పోలీసుల ఆధ్వర్యంలోని సిట్ నోటీస్ జారీ చేసింది. దాంతో, ఈ రెండు పార్టీల మధ్య వైరం ముదురు తోందన్న భావన కలుగుతోంది. ఇంత జరుగు తున్నా ఇదంతా టిఆర్ఎస్, బిజెపిలు కలిసి ఆడు తున్న డ్రామా అంటూ కాంగ్రెస్ విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో వేళ్లూనుకోవడం తేలికేమీ కాదని టిఆర్ఎస్‌పై గట్టిగా పోరాడటంతో పాటు తెలంగాణ సెంటిమెంట్‌కు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే పార్టీనే ఇక్కడి ప్రజలు ఆదరిస్తారని స్థానిక నేతలు తమ పార్టీ అధిష్ఠానానికి ఇప్పటికే ఫీడ్‌బ్యాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

# కత్తితో బెదరించి తల్లీ కూతుళ్లపై లైంగిక దాడి

**చెన్నై, డిసెంబరు 5:** తల్లీకుమార్తె ఇరువురినీ బెదిరించి ఇద్దరిపైనా లైంగిక దాడికి పాల్పడిన ఒక గంజాయి వ్యాపారిని పోలీసులు అరెస్టు చేసారు. రాణిపేట జిల్లా ఆర్కాట్ మాసపేటకు చెందిన భాస్కర్ గంజాయి వ్యాపారి, భార్య దుర్గ అదే ప్రాంతంలో వివాహిత ఒకరు భర్తతో విడిపోయి తన 17 ఏళ్లకుమార్తెతో కలిసి ఉంటోంది. ఈమె ఆర్కాట్‌లోని ఓ షూకంపెనీలో పనిచేస్తుండగా కుమార్తె ప్లస్‌టు చదువుతోంది. భాస్కర్‌భార్య దుర్గకు ఆమహిళతో అప్పుడప్పుడూ ఘర్షణలు జరిగేవి. కొద్దినెలల క్రితం భాస్కర్ గంజాయి కేసులో అరెస్టు అయి వేలూరుజైలులో ఉన్నాడు. గత వారంజైలునుంచి విడుదలయ్యాడు.భాస్కర్ భార్యతో కలిసి మహిళ ఇంటికి వెళ్లాడు. దుర్గ బయటినుంచి తలుపు తాళంవేసి నిలుచుంది. భాస్కర్ మహిళను భాత్‌రూమ్‌లోకి తోసి బయట తలుపువేసి ఆమె కుమార్తెను కత్తితో బెదిరించి అత్యాచారంచేసాడు. నగ్నంగా నిలబెట్టి సెల్‌ఫోన్‌లో ఫోటోలు విడియోలు తీసాడు. ఆ తర్వాత బాత్‌రూమ్‌లో ఉన్న వివాహితను కూడా కత్తితో బెదిరించి అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయం చెబితే ఇద్దరినీ చంపేస్తానని బెదిరించాడు. తరచూ విడియో చూపించి మహిళను బెదిరించి లైంగిక దాడికి పాల్పడేవాడు. మనస్తాపానికి గురైన మహిళ శనివారం రాణిపేట మహిళా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. పోలీసులు పోక్సో చట్టం కింద భాస్కర్‌తోపాటు ఆతని భార్యపైనా కేసునమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు.



# సెనెగల్ పార్లమెంట్‌లో కుర్చీలు విసురుకున్న ఎంపిలు

**డకార్, డిసెంబర్ 5:** సెనెగల్ పార్లమెంట్‌లో ఎంపీల ఘర్షణ తీవ్రరూపం దాల్చింది. ఒకరిపైకి ఒకరు కుర్చీలు విసురుకున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయింది. సెనెగల్ ప్రతిపక్షపార్టీ నేత మస్సాట సాంబ్.. అధికార పక్షం పార్లమెంట్ సభ్యురాలు అమీ నదియేను తొలుత చెంపదెబ్బ కొట్టారు. దాంతో, పార్లమెంట్‌లో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొన్నది. అమీ అక్కడే ఉన్న కుర్చీ తీసుకొని సాంబ్‌వైపు విసిరారు. దాంతో, మరికొందరు సభ్యులు వీరిద్దరినీ దూరంగా జరిపేందుకు యత్నించారు. ఈ ఘటనపై ఇరుపక్షాలు దూషించుకున్నాయి. ఆ తర్వాత సభ వాయిదా పడింది. ప్రస్తుత దేశాధ్యక్షుడు మ్యాకీ సాల్‌కు మూడోసారి పదవి కట్టబెట్టేందుకు ఓ ఆధ్యాత్మిక గురువు వ్యతిరేకంగా ఉన్నారు. ఎంపి అమీ దీనిని తప్పు పట్టారు. ఆమె వైఖరిపై ప్రతిపక్ష నేత మస్సాట అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన అమీ ముసిముసిగా నవ్వుతూ ఆయణ్ని వెక్కిరించారు. దాంతో, మస్సాట ఆగ్రహంతో ఆమె చెంపపై కొట్టారు. ఆ దేశంలో ఈ ఏడాది జులై నుంచే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య రాజకీయ ఉద్రిక్తతలు మొదలయ్యాయి. ఆ నెలలో జరిగిన ఓ ఎన్నికలో అధికార పార్టీ ఓడిపోవడంతో ఈ పరిస్థితి నెలకొన్నదని పరిశీలకులు చెబుతున్నారు. ఆ దేశ అధ్యక్షుడి ఎన్నిక 2024లో జరగనున్నది.

# లూడో లో తనను తానే పణంగా పెట్టుకుని ఓడిపోయిన మహిళ!

**లక్నో, డిసెంబరు 5:** ఆన్‌లైన్ గేమ్స్‌కు అలవాటు పడిన కొందరు ఎంతదూరమైనా వెళ్తున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో జూదం ఆడేవాళ్లు తీవ్ర నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఓ మహిళ జూదానికి అలవాటుపడింది. డబ్బులు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తనను తానే పణంగా పెట్టుకుని తన యజమాని వద్ద మరోసారి పందెం కట్టింది. అందులో ఓడిపోయి భర్తకు వదిలేసి అతనికి దగ్గరకు వెళ్లిపోవాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో పనిచేస్తున్న తన భర్త పంపిన డబ్బుతో రేణు అనే మహిళ జూదం ఆడేది. లూడో గేమ్‌కు బానిసైన ఆమె తన ఇంటి యజమానితో రోజూ ఆట ఆడేది. ఓ రోజు ఇద్దరూ ఆటలు ఆడుతూ బెట్టింగ్‌లు కడుతున్నప్పుడు ఆ మహిళ తన వద్ద ఉన్న డబ్బు మొత్తం పోగొట్టుకుంది. చివరకు తననే పణంగా పెట్టుకుంది. అందులో కూడా ఓడిపోయింది. ఈ విషయాన్ని రేణు తన భర్తకు ఫోన్ చేసి జరిగిన మొత్తం చెప్పింది. ఆమె భర్త ప్రతాప్‌గఢ్‌కు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనను వివరిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ఇప్పుడు వైరల్ అవుతోంది. తాను దేవ్‌కలిలో అద్దె ఇంట్లో ఉండేవాడినని రేణు భర్త పేర్కొన్నాడు. ఆరు నెలల క్రితం, అతను జైపూర్‌కు పని కోసం వెళ్లి తన భార్యకు డబ్బు పంపిస్తూనే ఉన్నాడు. ఆ మొత్తాన్ని రేణు జూదం కోసం ఉపయోగించింది. డబ్బు అయిపోయిన తర్వాత ఆమె లూడోలో పందెం కాసి తనను తాను కోల్పోయింది. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మహిళ ఇప్పుడు ఇంటి యజమానితో కలిసి జీవిస్తోంది.



# విరామం లేకుండా పనిచేస్తున్నా విశ్రాంతి తీసుకోవాలని కోరిన సోదరుడు

## ప్రధానిమోడీతో సోదరుడు సోమాభాయ్‌మోడీ

**గాంధీనగర్, డిసెంబరు5:** గుజరాత్‌లో నేడు, రెండో, చివరి దశ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే ప్రధాని నరేంద్రమోడీ అహ్మదాబాద్ లోని రాణిప్ ప్రాంతంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రధాని సోదరుడు సోమాభాయ్ మోడీ సైతం అదే పోలింగ్ కేంద్రంలో ఓటేశారు. అనంతరం ఆయన ఓ వార్తాసంస్థతో మాట్లాడుతూ ఆదివారం ప్రధాని మోడీ తమతో గడిపిన క్షణాలను గుర్తుచేసుకుని భావోద్వేగులయ్యారు. దేశం విరామం లేకుండా పనిచేస్తున్న నేపథ్యంలో కాస్త విశ్రాంతి కూడా తీసుకోవాలని సోదరుడిని కోరాను అని సోమాభాయ్ ఈ సందర్భంగా వెల్లడించారు. 2014 నుంచి జాతీయస్థాయిలో జరుగుతోన్న అభివృద్ధిని దేశ ప్రజలు విస్మరించలేరని, దాని ఆధారంగానే గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికులు ఓటేస్తారని అభిప్రాయపడ్డారు. ఈ క్రమంలోనే ప్రజలంతా బాధ్యతగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా గుజరాత్ తుది విడత పోలింగ్ వేళ ప్రధాని నరేంద్రమోడీ తన కుటుంబ సభ్యులను కలుసుకున్న విషయం తెలిసిందే. గాంధీనగర్‌లోని రైసన్ ప్రాంతంలో ఉంటున్న తన తల్లి హీరాబెన్ మోడీ నివాసానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కుటుంబసభ్యులతో మాట్లాడారు.

# భారత్ జోడో యాత్రలో అనూహ్య పరిణామం

## రాహుల్‌తో కలిసి నృత్యం చేసిన గెహ్లాట్, సచిన్ పైలట్!

**ఝులావర్,డిసెంబర్ 5 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఆదివారం సాయంత్రం మధ్యప్రదేశ్ నుంచి రాజస్థాన్ చేరుకుంది. ఈ యాత్ర సందర్భంగా రాజస్థాన్‌లో అనూహ్య పరిణామం జరిగింది. ఒకరికొకరు ఉప్పు, నిప్పుగా ఉండే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ ఝులావర్‌లో జరిగిన భారత్ జోడో యాత్రలో ఒకే వేదికపై కనిపించారు. వేదికపై గిరిజన నృత్య కళాకారులతో కలిసి రాహుల్ నృత్యం చేస్తుండగా, ఆయనతో వీరిద్దరూ కాలు కదిపారు. ఆ సమయంలో రాజస్థాన్‌కు చెందిన మరో కీలక నేత కమల్‌నాథ్ కూడా వేదికపై ఉన్నారు. రాహుల్ రాజస్థాన్ చేరుకోకముందు అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మద్దతుదారుల మధ్య ఆ రాష్ట్రంలో పోస్టర్ యుద్ధం జరిగింది.



ఇరువురు నేతల మద్దతుదారులు పోటాపోటీగా పోస్టర్లు, కటౌట్లు ఏర్పాటు చేశారు. ఇటీవల ఎఐసిసి అధ్యక్ష స్థానానికి ఎన్నిక నిర్వహిస్తున్న సమయంలో ఇరు వర్గాల మధ్య విభేదాలు మరోసారి రచ్చకెక్కిన విషయం తెలిసిందే. గెహ్లాట్ కాంగ్రెస్ అధ్యక్షుడైతే పైలట్‌ను ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని ఆ పార్టీ అధిష్ఠానం యోచించినట్లుగా వార్తలొచ్చాయి. దాంతో, గెహ్లాట్ వర్గం అందుకు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. గెహ్లాట్‌ను ముఖ్యమంత్రిగా కొనసాగించాల్సిందేనని వారు పట్టుపట్టారు. ఒక వ్యక్తికి ఒకటే పదవి అన్న నిబంధనను ఆ సందర్భంగా రాహుల్ గుర్తు చేయడంతో గెహ్లాట్ వర్గం కంగారు పడింది. పైలట్‌ను ముఖ్యమంత్రిని చేయకుండా ఒత్తిడి చేసింది. పైలట్‌ను సిఎంను చేస్తానంటే తాము రాజీనామా చేస్తామని 90మందికిపూగా ఎమ్మెల్యేలు బెదిరించారు. అందుకు సంబంధించిన వాదోపవాదాలు జరుగుతుండగానే గెహ్లాట్ ఎఐసిసి అధ్యక్ష ఎన్నికకు తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. దాంతో, గెహ్లాట్, పైలట్ వర్గీయుల మధ్య విభేదాలు తాత్కాలికంగా సద్దుమణిగాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 224

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,73,618

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 224 కేసులు నమోదయ్యాయి. మృతుల సంఖ్య నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,73,618 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,38,554 మంది కోలుకోగా 4434 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,630కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,977కి చేరగా, 79,87,277 మంది వరకు కోలు కున్నారు. 1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,658కి చేరింది.అందులో 67,53,573 మంది కోలుకున్నారు.

# రెండోవిడత గుజరాత్‌లో 58.7%పోలింగ్

## మోడీ,అమిత్‌షా సహా ఓట్లువేసిన ప్రముఖులు

**అహ్మదాబాద్, డిసెంబరు 5:** గుజరాత్ అసెంబ్లీకి రెండో విడతగాసోమవారం జరిగిన పోలింగ్‌లో 58.7శాతం మంది ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 93 సీట్లకుగాను రెండోవిడత సోమవారంపోలింగ్‌జరిగింది. రాష్ట్రంలోని అహ్మదాబాద్; వదోదర, ఉత్తర, మధ్య ప్రాంతంలోని 14జిల్లాలపరిధిలోని నియోజకవర్గాల్లో ఈ పోలింగ్‌జరిగింది. 2.5 కోట్లమంది ఓటర్లు ఈ పోలింగ్‌లోపాల్గొన్నారు. మొత్తం 833 మంది అభ్యర్థులు ఈ పోటీలో ఉన్నారు. వీరిలో అనేక మంది ప్రముఖులు కూడా ఉన్నారు. మొదటి దశలో 63.3శాతం ఓటింగ్‌ఝరిగిన గుజరాత్‌లో దక్షిణగుజరాత్; సౌరాష్ట్రల్లో పోలింగ్ ఆశాజనకంగా ముగిసింది. సాయంత్రం ఐదు గంటలవరకూ అందిన సమాచారం మేరకు 58.7శాతం నమోదయింది. పోలింగ్ గడువుముగిసాక క్యూలో నిలుచున్న ఓటర్లతోకలుపుకుంటే పోలింగ్‌శాతం మరికొంత పెరుగుతుందని అంచనా. ప్రముఖుల్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ ఘట్‌లోడియా స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఒబిసి నేత అల్పేష్‌ఠాకూర్, పటీదార్‌కోటా ఉద్యమనేత హార్ధిక్‌పటేల్, దళిత హక్కులనేత జిగ్నేష్ మేవాని వంటిప్రముఖులు ఈ పోటీలో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ రెండోదశ పోలింగ్‌లో క్యూలో నిలుచుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం రెండుదశలకుగాను రాష్ట్రంలో 51,782 పోలింగ్‌కేంద్రాలను ఏర్పాటుచేసారు. మోడీ ఓటుహక్కుసందర్భంగా నిర్వహించిన నడకను రోడ్‌షోగానే కాంగ్రెస్ విమర్శించింది. ఎన్నికల సంఘంవద్ద తాము ఫిర్యాదుచేస్తామని, మోడీ, అమిత్‌షాలు ఓటర్లకు అభివాదం తెలుపుతూ వచ్చారని, ఇదికూడా ఎన్నికల నియమావళిని ఉల్లంగించినట్లేనని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీపార్టీ సిఎం అభ్యర్థి ఇసుదాన్ గాద్వి తన ఓటును అహ్మదాబాద్‌లో వినియోగించుకున్నారు. తమ పార్టీ వందసీట్లకు పైగా గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తంచేసారు. ప్రధానిమోడీ తల్లి హీరాబెన్‌మోడీ కూడా తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాయసన్ ప్రైమరీ స్కూలులో తన ఓటువేసారు. అంతకుముందు మోడీ ఆయన తల్లిని నివాసంలోకలిసారు. ఇక కేంద్ర మంత్రి అమిత్‌షా తన ఓటును అహ్మదాబాద్‌లో వేసారు. మొదటిసారి ఓటర్లు ఎక్కువమంది పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అమిత్‌షా తన కుటుంబసభ్యులతోకలిసి వచ్చారు. వారిలో బిసిసిఐ కార్యదర్శి జైషాకూడా ఉన్నారు. ఎఎంసి సబ్‌జోనల్ కార్యాలయంలోని పోలింగ్ బూత్‌లో వారు ఓట్లువేసారు. సిఎం అభ్యర్థి భూపేంద్రపటేల్, గవర్నర్ ఆనందిబెన్‌లు కూడా పోలింగ్‌లోపాల్గొన్నారు. సిఎం షిలాజ్ అనుపమ్‌స్కూలులో ఓటువేస్తే గవర్నర్ ఆనందిబెన్‌పటేల్‌కూడా ఇదే ప్రాంతంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి హార్ధిక్‌పటేల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి 150కుపైగా సీట్లు గెలుస్తుందని ప్రకటించారు.



# లాలూ కిడ్నీ మార్పిడి ఆపరేషన్ సక్సెస్



**పాట్నా,డిసెంబర్ 5:** ఆర్‌జెడి అధ్యక్షుడు లాలూప్రసాద్ యాదవ్‌కు కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతంగా జరిగినట్లు ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు. లాలూకు సోమవారం సింగపూర్‌లో ఈ శస్త్ర చికిత్స జరిగింది. లాలూకు ఆయన పెద్ద కూతురు రోహిణి ఆచార్య కిడ్నీ దానం చేశారు. వీరిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీయాదవ్ ట్విటర్ ద్వారా తెలిపారు. తమ నాన్నగారిని ఆపరేషన్ థియేటర్ నుంచి ఐసియుకు షిఫ్ట్ చేశారని తేజస్వీ తెలిపారు. ఆస్పత్రిలో లాలూ ఉన్న వీడియోను కూడా తేజస్వీ ట్వీట్ చేశారు. కొన్నిరోజులుగా లాలూతోనే తేజస్వీ సింగపూర్‌లో ఉంటున్నారు. లాలూ క్షేమం కోసం ప్రార్థనలు చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని తేజస్వీ ట్విటర్‌లో పేర్కొన్నారు. పాట్నాసహా బీహార్‌లోని పలు ఆలయాల్లో లాలూ క్షేమం కోరుతూ ఆయన అభిమానులు సామూహిక ప్రార్థనలు చేశారు. సింగపూర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను వివాహమాడి అక్కడే స్థిరపడిన లాలూ కుమార్తె రోహిణి తన కిడ్నీని తండ్రికి దానం చేయడానికి ముందుకు వచ్చి అందరి ప్రశంసలూ అందుకున్నారు. తన తండ్రి ఎందరికో ఆదర్శమని, ఆయన కోసం తాను ఏది చేయడానికైనా సిద్ధమని ఆమె ప్రకటించారు. కిడ్నీ మార్పిడికి ముందు రెడీ టు రాక్ అండ్ రోల్..విష్ మీ గుడ్ లక్ అంటూ రోహిణి ట్వీట్ చేశారు. ఆస్పత్రిలో తన తండ్రితో దిగిన ఫోటోను షేర్ చేశారు.



# జర్మనీలో భారతీయులకు విద్యా, ఉద్యోగాలు మరింత సులువు

## ఆ దేశ విదేశాంగ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్

**బెర్లిన్, డిసెంబరు5:** భవిష్యత్తులో జర్మనీలో విద్యా, పరిశోధనలు, ఉద్యోగాలు చేయడం భారతీయులకు మరింత సులువకానుందని ఆ దేశ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి అన్నాలేనా బేర్‌బాక్ పేర్కొన్నారు. ఆమె రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ చేరుకొన్నారు. ఈ సందర్భంగా బేర్‌బాక్ మాట్లాడుతూ భారత్‌తో ద్వైపాక్షిక మొబిలిటీ అగ్రిమెంట్‌పై సంతకం చేయనున్నట్లు ప్రకటించారు. ఈ ఒప్పందంతో ఇరు దేశాల ప్రజల రాకపోకలు మరింత సులువు అవుతాయని వెల్లడించారు. భారత్ సందర్శన అంటే ప్రపంచంలో ఆరోవంతును చూసినట్లే అని పేర్కొన్నారు. వచ్చే యేడాదిలోగా భారత్ జనాభా చైనాను దాటేస్తుందన్నారు. ఇండో, పసిఫిక్ ప్రాంతంలో 21వ శతాబ్దంలో అంతర్జాతీయ విధానాలపై భారత్ స్పష్టమైన ముద్ర వేస్తుందని అభిప్రాయపడ్డారు. భారత్ 40 కోట్ల మంది ప్రజలను గత 15 ఏళ్లలో పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చిందని, ఈ సంఖ్య ఐరోపా సమాఖ్య జనాభాతో సమానమన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యతలపై అన్నాలేనా స్పందిస్తూ ప్రపంచవ్యాప్తంగా కీలక పాత్ర పోషించడానికి భారత్ సిద్ధమైంది. ఈ విషయాన్ని బాలీలో జరిగిన జి20 సదస్సులో భారత్ చూపించింది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధాన్ని జి20 వ్యతిరేకించడంలో అద్భుత పాత్ర పోషించింది.

# 65 కోట్లు దాటేసిన ప్రపంచకరోనా కేసులు

## 66.46 లక్షలకు చేరుకున్న మృతులు

జెనీవా, డిసెంబరు 5: ప్రపంచదేశాల్లో కరోనా కేసులు 65 కోట్లు దాటేసాయి. సోమవారం నాటికి 65 కోట్ల లక్షా 26వేల 734 మందికి కరోనాసోకి 66.46,993 మంది చనిపోయినట్లు తేలింది. మరో 37,068 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 62.71 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.63 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో 23.93కోట్లమందికికరోనాసోకి వారిలో 19.64 లక్షలమందిచనిపోయారు. మరో 7690 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.34 కోట్లకుపైగా నమోదుకాగా మరో 39.17 లక్షలమంది ఇప్పటికీమృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.94కోట్లమందికిపైగ ఆకరోనా బాధితులుంటే వారిలో 15.65 లక్షలమంది చనిపోయారు. మరో 8717 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.48 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.88 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20 కోట్లమందికి కరోనాసోకి 15 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 19.09 కోట్లవరకూ ఉన్నాయి. మరో 77.47 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.54 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 13.36 లక్షలమంది చనిపోయారు. మరో 10,191 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8,13 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,122 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 4,35,326 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.31కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 22,399 మందిచనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,21,337 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు.

# భవన నిర్మాణాలు, కూల్చివేతలపై ఢిల్లీలో మరోసారి నిషేధం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం మరోసారి కీలక నిర్ణయం తీసుకున్నది. రాజధాని పరిధిలో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాత్కాలిక నిషేధం విధించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు నిషేధం అమల్లో ఉంటుందని అధికారులు తెలిపారు. అయితే, అత్యవసర ప్రాజెక్టుల నిర్మాణాలకు మినహాయింపు ఇచ్చారు. గత నెలలో రాజధాని ప్రాంతంలో గాలి స్వచ్ఛత రికార్డుస్థాయిలో క్షీణించింది. దాంతో భవన నిర్మాణాలు, కూల్చివేతలపై నిషేధం విధించాలని కేంద్ర ఎయిర్ క్వాలిటీ ప్యానెల్ ఢిల్లీలోని అధికారులకు సూచించింది.
దానిని అమలు చేయడంతో రోజుల వ్యవధిలోనే గాలి నాణ్యత మెరుగుపడటం గమనార్హం. అయితే, ఆ తర్వాత ఆ నిబంధనలను తొలగించారు. దాంతో, తిరిగి గాలి నాణ్యత క్షీణించింది. ఈ నేపథ్యంలోనే భవన నిర్మాణాలు, కూల్చివేతలపై తాజాగా నిషేధం విధించారు.

## రహదారులు, కాలువల నిర్మాణానికి చర్యలు!



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : నగరంలో కాలువలు, రహదారుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలో 29వ డివిజన్‌లో రామకృష్ణ నగర్‌లో నిర్మించిన రహదారిని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను విరివిగా చేపడుతున్నామని చెప్పారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన రహదారి నిర్మాణానికి డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి చొరవతో ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి నూతన రహదారి నిర్మాణానికి చొరవ చూపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీఅసోసియేషన అధ్యక్షుడు ఈశ్వర్‌కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడా టీచర్ల కొరత రానివ్వం

### – ఉప విద్యాశాఖాధికారి విజయకుమారి



వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ప్రతి పాఠశాలలో సబ్జెక్టు టీచర్ ఉండి తీరాల్సిందేనని ఎక్కడ కూడా టీచర్ల కొరత రానివ్వమని పాలకొండ ఉపవిద్యాశాఖాధికారి ఆర్.విజయకుమారి అన్నారు. సోమవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో జరిగిన డివిజన్‌స్థాయి ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మూడు నుంచి 10వ తరగతి వరకు ఖచ్చితంగా సబ్జెక్టు టీచర్ ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఏదైనా స్కూల్‌లో ఉపాధ్యాయులు సెలవు పెడితే సంబంధిత పాఠశాల నుంచి వేరొక టీచర్‌ని పంపించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. టీచర్ లేకుండా పాఠశాల మూత పడిందన్న అపవాదు రాకుండా గట్టి చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా పదవ తరగతి వరకు ఉన్న హైస్కూళ్లపై ప్రత్యేక దృష్టి కనబర్చడం జరుగుతుందని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కూడా పటిష్టమైన విద్యావిధానంపై సహకరించాలని ఆమె అన్నారు. తన పరిధిలో వీరఘట్టం, పాలకొండ, సీతంపేట, భామిని, జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలు ఉన్నాయని, ఈ మండలాల్లో 33 ప్రభుత్వ హైస్కూళ్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం, పాలకొండ ఎంఇఓలు పర్రి కృష్ణమూర్తి, మీసాల సూర్యనారాయణ, వీరఘట్టం బాలికలు, బాలురు ప్రధానోపాధ్యాయులు దూసి నాగమణి, సుధీర్, బిటివాడ, సీతానగరం, తలవరం, కంబరవలస, వండువ, సంతనర్సిపురం ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్నాకరరావు, జి.రవిప్రసాద్, ఉప్పాడ అప్పారావు, వి.భాస్కరరావు, కెపి నాగమణి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర ఆలయంలో 25 మందికి దీక్ష వస్త్రాలు పంపిణీ



వంగర, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ఉత్తరాంధ్రలో ప్రసిద్ధి గాంచిన దేవాలయాల్లో ఒకటైన సంఘం గ్రామంలో వెలసిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ సంగమేశ్వర స్వామి వారిని సోమవారం మాజీ సర్పంచ్ రాయివలస గ్రామానికి చెందిన బొంగు వెంకటరత్నం నాయుడు, వంగర ఎంపిపి యు.సురేష్ ముఖర్జీ అన్నయ్య మద్దివలస సర్పంచ్ గణేస్ బెనర్జీతో పాటు భక్తులు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సిద్దాంతం గణపతిరావు ఆధ్వర్యంలో ఆలయానికి చెందిన నిరంతర అర్చకులకు దీక్షావస్త్రాలు 25 గురికి పంపిణీ చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించి శివుని ప్రసాదాలను స్వీకరించారు.

## స్పందనకు 45 వినతులు



సీతంపేట, ప్రభాతవార్త డిసెంబర్ 5 : స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీవో బి నవ్య ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 45 వినతులు వచ్చాయి. రక్షణగోడ మంజూరు చేయాలని ముగడపేటకు చెందిన ఎల్ నీలకంఠేశ్వరరావు కోరగా రహదారి పనులు ప్రారంభించాలని మసానుపుట్టి,బొడ్లపాడు,జంగళపాడు గ్రామస్థులు కోరారు. నాటు కోళ్ల షెడ్డు మంజూరు చేయాలని ఇప్పగూడకు చెందిన సవర తిరుపతిరావు కోరారు. రాతి కట్టు నిర్మాణాలు చేపట్టాలని రేగిడి గ్రామానికి చెందిన బి.రమేష్ స్పందనలో వినతులు సమర్పించారు. ఇలా అనేక సమస్యలు పరిష్కారం కోరుతు స్పందనకు వినతులు వచ్చాయి. స్పందనలో పీవోతో పాటు టిడబ్ల్యు ఇఇ జి.మురళీ, జీసిసి డిఎం సంధ్యారాణి, ఐకెపి ఏపిడి నారాయణరావు, ఓఎస్‌డి యుగంధర్, సీడీపీవో రంగలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 4న విశాఖపట్నంలో పునర్వివాహ పరిచయవేదిక

గరివిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ఆర్యవైశ్యుల పునర్వివాహ పరిచయ వేదిక కార్యక్రమం 2023 ఫిబ్రవరి 4న విశాఖపట్నంలో గల వాసవీ కల్యాణ మండపం, ఉడ్‌యార్డ్ వీధిలో జరుగుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షులు వి.వి.ఎస్.ఎన్.గుప్తా తెలిపారు. 2023 జనవరి 25వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని ఆయన కోరారు. ఆర్యవైశ్యుల్లో మొదటి వివాహం చేసుకుని కొన్ని కారణాలు వలన భర్త, భార్యను కోల్పోయి. మారు వివాహం చేసుకోలేని వారు పునర్వివాహ పరిచయ వేదికలో పాల్గొని తమ సంబరాన్ని కుదుర్చుకునే ప్రయత్నం చేయాలని గుప్తా కోరారు. విశాఖపట్నం ఆర్యవైశ్య కల్యాణమండపం సంఘం అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాన్ని సద్వినియోగం పరుచుకోవాలని ఆయన కోరారు. మరిన్ని వివరాలకు 9247866246 నెంబర్‌కి సంప్రదించాలన్నారు.

## బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి



బొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త : గ్రీన్ అంబాసిడర్ల గత తొమ్మిది నెలలు బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, గ్రీన్ అంబాసిడర్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సియుటియు ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు దర్నా చేపట్టారు. అనతరం కౌలు రైతు సంఘం జిల్లా అద్యక్షులు తొత్తడి పైడపునాయుడు కలిసి గ్రీన్ అంబాసిడర్ల మండల అద్యక్ష, కార్యదర్శులు నారాయణరావు, ఇఒపిఆర్‌డి సుగుణాకరరావుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన పది వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రాజకీయ వేదింపులు ఆపాలని, పిఎఫ్ ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అలాగే గ్రీన్ అంబాసిడర్లకు జీతాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్‌లు, ఎస్.కృష్ణ, అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి మహోత్సవాలు

వంగర, డిసెంబర్ 5 ప్రభాతవార్త : దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు వంగర మండలం వివిఆర్పేట గ్రామ పంచాయతీలో గల జె.కె గుమ్మడ గ్రామంలో వెలసిన దుర్గాదేవి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రామ ఉప సర్పంచ్ మరిచర్ల విజయలక్ష్మి, మరిచర్ల గంగారావు మాస్టార్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. దుర్గాదేవిని కోలాటం డబ్బులతో ఊరేగింపు జరిపారు.

## ప్రజలకు చేరువలో సీఎం జగన్మోహన్‌రెడ్డి

### – నగర మేయర్ విజయలక్ష్మి



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలకు చేరవవుతున్నారని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. నగరంలోని 37వ డివిజన్‌లో సోమవారం సాయంత్రం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలను అమలు చేసే ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాలు, ప్రయోజనం పొందుతున్న లబ్ధిదారుల గురించి అడిగితెలుసుకున్నారు. స్థానిక కార్పొరేటర్ కడియాల రామకృష్ణ మాట్లాడుతూ తమ డివిజన్‌లో డిప్యూటీ స్పీకర్ వీరభద్రస్వామి చొరవతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

### – వాసవీ క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్



విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : దేశం ప్రగతి మార్గంలో నడవాలంటే మార్గనిర్దేశం చేసే గురువులు ఉన్నప్పుడే సాధ్యమని, సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని వాసవీ క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్ అన్నారు. పట్టణంలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అనేక రంగాల్లో ప్రతిభను చూపుతున్నారని ఆయన చెప్పారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ విభాగంలో ఉపాధ్యాయులకు ప్రాధాన్యత కల్పిస్తూ ప్రత్యేకక్లబ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైస్ గర్నవర్ అలవెల్లి శేఖర్, వాసవీక్లబ్ సభ్యుడు ఎ.వి.కృష్ణారావు, జి.నారాయణరావు, కట్టమూరు రత్నారావు, సముద్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ బళ్లా లక్ష్మణరావు పనులు సరిగ్గా చేయడు

### – స్టాండింగ్ కమిటీ సభ్యుడు రాజేశ్ విమర్శ

విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : నగరపాలక సంస్థలో కాంట్రాక్టర్ బళ్లా లక్ష్మణరావు సరిగ్గా పనులు చేయడని, ఆయన టెండర్ దక్కించుకున్న ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.వి.వి.రాజేష్ అన్నారు. సోమవారం సాయంత్రం జరిగిన నగలపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన చర్చలో బళ్లా లక్ష్మణరావు గురించి ప్రస్తావన వచ్చింది. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ లక్ష్మణరావు చేపట్టిన ఎన్నో పనులు పెండింగ్‌లో ఉన్నాయని, టెండర్లు దక్కించుకోవడమే తప్ప సకాలంలో పనులు చేయడని చెప్పారు. ఇలాంటి వారి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ ఇంజనీర్ ఎస్.అప్పారావును కోరారు. 14వ ఆర్థిక సంఘం నుంచి చేపడుతున్న 11 పనుల పర్యవేక్షణను ఎఇలకు అప్పగించాలని కోరారు.

## మిల్లర్ల దోపిడీకి ధాన్యం రైతులు బలి కావాల్సిందేనా?



రేగిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ఈ ఏడాది ఖరీఫ్ వరి పంట రైతు చేతికి అందినప్పటికీ ధాన్యం కొనుగోలు చేసే నాథుడు లేక నిరాశ చెంది రైతులు తమ పంటను పొలాల్లోనే బడిపలు వేసి నూర్పులకు సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం మాత్రం ఆర్భాట ప్రచారం తప్పా ఒక్క గింజ కూడా ఎక్కడ కొనుగోలు చేయకపోవడంపై రైతలు పలు సమస్యల పట్ల ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, చెరకు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి నారు జనార్ధనరావుతో కూడిన ప్రతినిధి బృందం విజయనగరం పార్లమెంట్ మెంబర్ బెల్లాన చంద్రశేఖర్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. దళారులు, మిల్లర్లు దోపిడీకి ధాన్యం రైతులు బలి కావాల్సిందేనా అని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్‌కు రైతులు అడగగా మిల్లర్లతో మాట్లాడామని ధాన్యం ముక్క అవుతుందని ప్రభుత్వ నిబంధన ప్రకారం బియ్యం ఎఫ్‌సిఐ వారికి అందించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని మిల్లర్లు చెప్పిన విషయాన్ని ఎంపి సంఘం నాయకులకు తెలపగా దీనిపై వాస్తవాలను తెలుసుకోవడానికి శాంపిల్‌గా 100 బస్తాలు ధాన్యాన్ని ఆట చేసి వచ్చే ఫలితాలను బట్టి రైతులకు మద్దతు ధర అందేటట్లు చేద్దామని దీనికై చీపురుపల్లి, పాలకొండ, బొబ్బిలిలో ఈ నెల 8 తర్వాత ప్రయోగం చేద్దామని మాట ఇచ్చినట్లుగా సంఘం నాయకులు తెలిపారు. చొరవ తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో రైతుకు న్యాయం చేస్తే అంతకన్నా ఇంకేం ఉంటుందని ఎంపికి సంఘం ధన్యవాదాలు తెలిపింది. రైతులకు న్యాయం జరిగే విధంగా తమ వంతు కృషి చేస్తానని రైతులకు ఎంపి బెల్లాన చంద్రశేఖర్ హామీ ఇచ్చారని రైతులు నిరాశ చెంది తొందరపడి దళారులు, మిల్లర్లు దోపిడీకి గురి కావద్దని బుడితి అప్పలనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కామేశ్వరరావు, తవిటినాయుడు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన



సీతంపేట, ప్రభాతవార్త డిసెంబర్ 5 : ఎయిడ్స్ వంటి ప్రాణాంతకమైన వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.జీవన్ జ్యోతి అన్నారు.సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి,ఎయిడ్స్,టిబి వంటి వ్యాధుల పై జిల్లా ఎయిడ్స్ నివారణ,నియంత్రణ ఆధ్వర్యంలో కళాజాత బృందాలతో ప్రదర్శనలు ఇచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీవో వి ప్రభాకరరావు, అధ్యాపకులు, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిటీ క్రిస్మస్ వేడుకలు 2022



విజయనగరం (ప్రభాత వార్త) : విజయనగరం డిస్టిక్ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిటీ క్రిస్మస్ వేడుకలు–2022 ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నామని సంఘమిత్ర డాక్టర్ ఆర్.ఎస్.జాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు ఎస్ఎంబి చర్చిలో విలీయం కేర్ ప్రాంగణంలో ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా రెవ.పి.జీవన్‌కుమార్, జెనరల్ సెక్రటరీ ఏపీపీఎఫ్, ముఖ్య అతిథులుగా ఎపిపిఎఫ్ స్టేట్ అడ్వైజర్ డాక్టర్ వైయస్ థామస్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. అందరూ పాల్గొని సిటీ క్రిస్మస్ వేడుకలను విజయవంతం చేయాలని సంఘమిత్ర ఆర్.ఎస్.జాన్ కోరారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త
మంగళవారం, 06 డిసెంబర్ 2022

## బీసీలకు న్యాయం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

### – మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం (ప్రభాత వార్త) : బీసీలకు తెలుగుదేశం పార్టీతోనే న్యాయం జరుగుతుందని మాజీ కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు అన్నారు. బీసీలకు వైకాపా ప్రభుత్వం వెలబెట్టిందేమీ లేదన్నారు. విజయనగరం కోట జంక్షన్ వద్ద 'ఇదేం ఖర్మ–రాష్ట్రంలో బీసీలకి' అనే కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ బీసీనాయకులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు, పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున హాజరై దీక్ష చేస్తున్న నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా అశోక్ గజపతిరాజు మాట్లాడుతూ వైకాపా పాలకులు గొప్పలు చెప్పుకోవడం మినహా వెనుకబడిన వర్గాలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేసేందుకు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రాలో బీసీలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, వ్యవసాయానికి గిట్టుబాటు ధర, సబ్సిడీలు లేకపోవడంతో వారు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున మాట్లాడుతూ ఈ మూడేళ్ల కాలంలో కార్పొరేషన్ పదవులు ఇచ్చారు తప్పించి, ఒక్క కార్పొరేషన్ ద్వారా ఒక్క నిరుద్యోగికి పైసా రుణ సదుపాయం కల్పించలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు అనేక పథకాలు ద్వారా లబ్ధి చేకూర్చామన్నారు. వైకాపా ప్రభుత్వం కొత్తకొత్త పేర్లతో ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఒక్క పథకాన్ని కూడా సక్రమంగా అమలు చేసిన పాపానికి పోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో బీసీలు తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 27 కేసుల్లో ఘరాన దొంగ అరెస్టు

### 20 తులాల ఆభరణాలు స్వాధీనం – ఎస్పీ ఎం.దీపిక



విజయనగరం (ప్రభాత వార్త) : రాష్ట్రంలో 27 దొంగతనాలకు పాల్పడిన ఘరాన నేరస్థుడు పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలంగంగాడ గ్రామానికి చెందిన మామిడి తిరుపతిరావును అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ ఎం.దీపిక వివరాలను వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలం గంగాడ గ్రామానికి చెందిన మామిడి తిరుపతిరావు ప్రస్తుతం విశాఖపట్నం సిటీ శ్రీహరిపురం, చేపలమార్కెట్ ఏరియాలో నివాసం ఉంటున్నాడని, చెడు వ్యసనాలను అలవాటు పడి, గతంలో 60 దొంగతనాలకు పాల్పడి, జైలు శిక్షలు కూడా అనుభవించాడని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. నిందితుడు ఎపి 39 ఎంజి 2215 నంబరు గల స్కూటీపై వస్తుండగా ప్రదీప్‌నగర్ వద్ద పట్టుబడ్డాడన్నారు. విచారణలో నిందితుడు రాష్ట్రంలోని విజయనగరం పట్టణంలో–8, విశాఖపట్నం సిటీలో–3, రాజమహేంద్రవరంలో–5, జంగారెడ్డి గూడెంలో–9, భీమడోలులో–1, దేవరాపల్లిలో–1 నేరానికి పాల్పడ్డాడన్నారు. నిందితుడు తిరుపతిరావు పాల్పడిన 27 దొంగతనాల్లో విజయనగరం 1వ పట్టణ పి.ఎస్.బాలాజీ నగర్, ఉడాకాలనీలో–6 నేరాలు, విజయనగరం 2వ పట్టణ పిఎస్ పరిధిలోని శార్వాణీనగర్, వైఎస్ఆర్ నగర్2 నేరాలకు పాల్పడ్డాడన్నారు. ఈ సంవత్సరం జూలై, ఆగస్టు మాసాల్లో నిందితుడు విజయనగరం పట్టణంలో 8 నేరాలకు పాల్పడగా, అతని వద్ద నుండి 20 తులాల బంగారు ఆభరణాలు, తొమ్మిదిన్నర కిలోల వెండి వస్తువులను, రూ. లక్ష నగదు, ఎపి 39ఎంజి 2215 స్కూటీ రికవరీ చేసామని జిల్లా ఎస్పీ ఎం.దీపిక తెలిపారు. ఈ కేసుల్లో నిందితుడు తిరుపతిరావును అరెస్టు చేయుటలో క్రియాశీలకంగా పని చేసిన ఎస్ఐ వి.అశోక్ కుమార్, హెచ్‌సీలు ఎం.అచ్చిరాజు, టి.వి.ఆర్.కె.వి.ప్రసాద్, కానిస్టేబుళ్లు టి.శ్రీను, పి.శివశంకర్, ఎం.వాసు, శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ఎం.దీపిక అభినందించారు. ఈ మీడియా సమావేశంలో విజయనగరం ఇన్‌ఛార్జ్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు, 2వ పట్టణ సిఐ సి.హెచ్.లక్ష్మణ రావు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

### ఉద్యోగుల తొలగింపు మెమోను

## ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### – లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి



విజయనగరం (ప్రభాత వార్త) : వర్క్స్ అండ్ అకౌంట్స్ విభాగంలో పదేళ్లలోపు పనిచేస్తున్న ఉద్యోగులను విధుల్లోంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో వెంటనే రద్దు చెయ్యాలని లోక్ సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో పనిచేస్తున్న పొరుగు సేవలు, ఒప్పంద ఉద్యోగులను అంచెలంచెలుగా తొలగించడానికి ఏర్పాట్లు చేస్తోందని అందులో భాగంగానే ముందుగా వర్క్స్ అండ్ అకౌంట్స్ విభాగంలోని సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని గురుకుల వసతి గృహాల్లో పనిచేస్తున్న సుమారు 350 మంది వంట కార్మికులు, సహాయకులను తొలగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పిన దానికీ, చేస్తున్న పనులకి కనీసం పొంతనలేదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన రాష్ట్ర వ్యాప్తంగా 2.40 లక్షల మంది ఒప్పంద పొరుగు సేవల ఉద్యోగుల్లో ఆందోళన నెలకొందని, ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్మో హన్ రెడ్డి కాంటాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పని చేసే ప్రతి ఒక్కరినీ క్రమబద్ధీకరణ చేస్తా మని చెప్పారని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.32 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటించారని, కొత్తవి లేవు రావు గాని ఉన్నవి పీకేస్తానంటే ఎలా అని ముఖ్య మంత్రిని భీశెట్టి ప్రశ్నించారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల కుటుంబాల్లోని వృద్ధులు, వికలాంగులు, వితంతువుల పింఛన్లు ప్రభుత్వం రద్దు చేసి వారి కుటుం బాలను రోడ్డున పడేసిందని, కొంతమందికి నెలలు గడుస్తున్నా జీతాలు అందటం లేదని అటువంటి పరిస్థితిలో గోరుచుట్టుపై రోకలిపోటులా ప్రభుత్వం చర్యలు ఉన్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకు లోక్ సత్తాపార్టీ అండగా ఉంటుందన్నారు.



# పరారీలో ఉన్న దొంగవి. నీకెందుకురా ఉపోగానాలు?

## ట్వీట్టర్ వేదికగా ఎంపీ రఘురామకృష్ణంరాజుపై విరుచుకుపడ్డ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

ఎంపీ రఘురామకృష్ణంరాజుపై వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి.విజయసాయిరెడ్డి వ్యంగ్యాస్త్రాలను సంధించారు. సోమవారం ఆయన ట్వీట్టర్ వేదికగా ఆయన స్పందించారు. 'బ్యాంక్ ఫ్రాడ్ స్కాంలో లేకపోతే రోజూ నీకు తాగడానికి పీపాలు పీపాలు మందు ఎక్కడ నుంచి వస్తోంది పెగ్గూ? విగ్గులేకుండా బయటికి రాలేవు. మందు కొట్టకుండా మాట్లాడలేవు. ఒక్కపూట మందు లేకపోతే బతకలేవు. నీకెందుకురా రచ్చ బండలు, రాజకీయాలు? నువ్వు - నీ బ్రోకర్ పనులు' అంటూ ఆయన పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో 'ఒరేయ్ విగ్గూ! వాడెవడో ఉస్కో అనగానే మొరిగే కుక్కలా రెచ్చిపోతున్నావ్. ఉన్న కేసులు కాక తెలంగాణ పోలీసు సిట్ కూడా వెతుకుతోంది నీకోసం. భయం ఎక్కువైతే పెగ్గేసి పడుకో. ఏ క్షణాన డిస్క్వాలిఫై అవుతావో తెలియదు. పరారీలో ఉన్న దొంగవి. నీకెందుకురా ఉపోగానాలు?' అంటూ విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. మరో ట్వీట్‌లో 'ఒరే విగ్గు!.. పట్టపగలే పెగ్గేసుకొని పచ్చ మీడియా ముందు వాగుతావు. బ్యాంకుల్లో పేదలు దాచుకొన్న సొమ్ము వెయ్యి కోట్లకుపైగా దోచుకున్నావు. ఏడాది తర్వాత అసలు నీకు ఎంపీ పదవే ఉండదు. పచ్చ మీడియాలో యాంకర్‌గా కూడా పనికిరావు. జైలే గతి నీకు. నువ్వేమి ప్రజాప్రతినిధివిరా పెగ్గు?' అంటూ ఆయన పేర్కొన్నారు.

# రాజ్యసభలో ప్యానల్ వైస్ ఛైర్మన్ల జాబితాలో విజయసాయిరెడ్డికి చోటు

(ప్రభాతవార్త-విశాఖపట్నం)



రాజ్యసభలో ప్యానల్ వైస్ ఛైర్మన్ల జాబితాలో వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డికి చోటుదక్కింది. 8 మంది కలిగిన రాజ్యసభలో ప్యానల్ వైస్ ఛైర్మన్ల జాబితాలో రాష్ట్రం నుంచి విజయసాయిరెడ్డిని నియామకం చేశారు. మొత్తం 8 మందితో ప్యానెల్ పనర్ వ్యవస్థీకరణలో భాగంగా... విజయసాయిరెడ్డితో పాటు భువనేశ్వర్ కలిట, హనుమంతయ్య, తిరుచ్చి శివ, సుఖేందూ శేఖర్ రాయ్, సస్మిత్‌పత్రా, సరోజ్ పాండే, సురేంద్ర సింగ్ నగర్‌లకు ఈ ప్యానల్ వైస్ ఛైర్మన్ల జాబితాలో చోటు దక్కింది.

# జయహో బి.సిల మహాసభకు అధిక సంఖ్యలో వెళ్తున్నట్టు ఈర్లె అనురాధ వెల్లడి





కోటపాడు (అల్లిపురం), డిసెంబర్ 5, ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం నుంచి 21 బస్సులు, కార్లులో సుమారు 1200 మందితో మంగళవారం జయహో బిసిల మహాసభకు వెళ్తున్నట్లు జెడ్‌పీ స్త్రీ శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్లె అనురాధ కె.కోటపాడులో సోమవారం తెలిపారు. డిప్యూటీ సీఎం రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి బూడి ముత్యాలనాయుడు పిలుపు మేరకు విజయవాడలో 7వ తేదీన నిర్వహించే జయహో మిగతా11లో

# సీఎం జగన్ హిట్ లిస్ట్ రెడీ...

## ఆ ఎమ్మెల్యేలకు మరో ఛాన్స్...

విశాఖపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. ఇప్పుడు ఎమ్మెల్యేల ఎంపిక పైన సుదీర్ఘ కసరత్తు చేస్తున్నారు. సిట్టింగ్‌లో ఎంతమందికి సీట్లు దక్కుతాయో... ఎంత మందిని పక్కన పెడుతారనేది పార్టీలో ఉత్కంఠ పెంచుతోంది. వై నాట్ 175 నినాదంతో ముందుకు వెళ్తున్న ముఖ్యమంత్రి ప్రతీ నియోజకవర్గం విషయంలోనూ ఆచీ తూచీ వ్యవహరిస్తున్నారు. అభ్యర్థుల కంటే పార్టీ ముఖ్యమని ఇప్పటికే సీఎం స్పష్టం చేశారు. దీంతో తాజాగా ఎమ్మెల్యేల పనితీరు ప్రజల్లో ఆదరణ ఆధారంగా లిస్టు సిద్ధం చేశారు. ఇందులో కొందరు సీనియర్లు వెనుక వరుసలో ఉన్నారు. దీంతో ఇప్పుడు వారికి సీఎం ఏం చెప్పబోతున్నారు. ఎటువంటి నిర్ణయాలు తీసుకుంటారనేది కీలకంగా మారుతోంది.

### వైసీపీ సిట్టింగ్‌ల్లో సీట్లు దక్కనిదెవరికి...

వైసీపీ ఎమ్మెల్యేల్లో సిట్టింగ్‌ల్లో తిరిగి సీట్లు దక్కేదెవరికి, సీట్లు కోల్పోయే ఎమ్మెల్యేలు ఎవరు. ఇప్పుడు ఇదే పార్టీలో ఉత్కంఠకు కారణమవుతోంది. ప్రభుత్వంలో పార్టీలో కీలక మార్పులు పూర్తి చేసిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు ఎమ్మెల్యేల పనితీరు ఆధారంగా నిర్ణయాలకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే సీఎం జగన్ సిట్టింగ్‌ల విషయంలో ఒక అంచనాకు వచ్చినట్లు స్పష్టం అవుతోంది. రెండు నెలల క్రితం జరిగిన పార్టీ వర్క్ షాపులో సీఎం జగన్ ప్రత్యేకంగా ఎమ్మెల్యేల పని తీరు గురించి ప్రస్తావించారు. 27 మంది ఎమ్మెల్యేల పేర్లు ప్రస్తావించారు. వారికి ప్రజలతో సత్సంబంధాల విషయంలో వెనుకబడి ఉన్నారని హెచ్చరించారు. గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని నిర్దేశించారు. ఆ 27 మంది విషయంలో మాత్రమే టిక్కెట్లు ఇస్తారా లేదా అనే చర్చ పార్టీలో ఉంది. కానీ ఇప్పుడు అనూహ్యంగా కొత్త అంశాలు తెర మీదకు వస్తున్నాయి. ఆ 27 మంది గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో వెనుకబడి ఉన్నారని, వారిలో కొందరి పనితీరు మెరుగుపడిందని



తాజా నివేదికల్లో స్పష్టం అయ్యిందని సమాచారం. కానీ ఇక్కడే మరో ట్విస్ట్ చోటు చేసుకుంది.

### ప్రజా మద్దతు ఆచారంగా మరో జాబితా...

ముఖ్యమంత్రి జగన్ పలు మార్గాల్లో... విభిన్న కోణాల్లో ప్రతీ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో సమాచారం సేకరిస్తున్నారు. ఎమ్మెల్యేల పనితీరు... సామాజిక సమీకరణాలు ప్రజా మద్దతు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు... ప్రభుత్వం... సిట్టింగ్ ఎమ్మెల్యేపై సానుకూలత అంశాల ఆధారంగా ఈ సమాచారం సేకరిస్తున్నారు. ఇప్పటివరకు అందుతున్న సమాచారం మేరకు రేటింగ్స్‌లో మరో 11 మంది నిర్ధేశిత అంచనాల కంటే వెనుకబడి ఉన్నారని విశ్వసనీయ సమాచారం. ఆశించిన స్థాయిలో పనిచేయని వారి జాబితాలో పశ్చిమ గోదావరి, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లా నేతల సంఖ్య ఎక్కువగా ఉందని తెలుస్తోంది. ఇద్దరు ప్రస్తుత మంత్రులతో పాటుగా నలుగురు మాజీ మంత్రులు ఉన్నట్లు సమాచారం. నిత్యం వార్తల్లో నిలిచే మంత్రి కూడా ఆ జాబితాలో ఉన్నారు. పార్టీ ఫస్ట్... లీడర్ నెక్స్ట్ అనే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయాలు తీసుకుంటున్న వేళ... వీరికి టికెట్ల అంశంపైన సీఎం ఏ నిర్ణయం తీసుకుంటారనేది చర్చకు కారణమవుతోంది.

### చంద్రబాబు నిర్ణయంతో వైసీపీలో

టీడీపీ అధినేత చంద్రబాబు తన పార్టీ సిట్టింగ్‌లకు తిరిగి సీట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అందులో 17 మంది తిరిగి టీడీపీ నుంచి పోటీకి సిద్ధం అవుతున్నారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి జగన్ టికెట్ల విషయంలో మాత్రం ఆచీతూచీ వ్యవహరిస్తున్నారు. టీడీపీ సిట్టింగ్‌లకే సీట్లు ఖరారు కావడంతో గతంలో ఆ నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి పోటీ చేసిన వారు... ప్రస్తుతం ఆ నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలుగా ఉన్న వారి విషయంలో మాత్రం సానుకూలంగా ఉన్నారు. ప్రస్తుతం ఉన్న మంత్రుల్లోనూ ముగ్గురికి సీట్ల కేటాయింపుపైన సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీట్లు దక్కని వారికి మరో విధంగా పార్టీలో గుర్తింపు ఇస్తామంటూ ఇప్పటికే సీఎం సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో ఆరు నెలల ముందే టికెట్లు ప్రకటిస్తారని సీఎం స్పష్టం చేశారు. దీంతో సిట్టింగ్ ఎమ్మెల్యే సీట్లు దక్కేదెవరికి... సీఎం జగన్ ఎవరిని పక్కన పెట్టబోతున్నారనేది ఇప్పుడు పార్టీలో ఆసక్తి ఉంది.

# మర్డర్ మిస్టరీ వీడినట్టే..!

**పోలీసుల అదుపులో నిందితుడు..?- మహిళను హత్య చేసి డ్రమ్ములో ప్యాక్ చేసిన వైనం - ఏడాది క్రితమే దారుణానికి ఒడిగట్టిన నిందితుడు..?**

**- అస్తి పంజరంగ మారిన మహిళ మృతదేహం - హత్యకు గురైన మహిళ ఎవరో..?**



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగరంలో పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి వికలాంగుల కాలనీలో వెలుగు చూసిన డ్రమ్ములో మహిళ మృతదేహం ఘటన సంచలంగా మారింది. హంతకుడు ఓ మహిళను అత్యంత దారుణంగా హత్య చేసి డ్రమ్ములో దుర్గంధం బయటకు రాని విధంగా ప్యాక్ చేశాడు. దీంతో హత్య సంఘటన వెలుగు చూడడానికి ఏడాది సమయం పట్టింది. హంత కుడు ఎవరన్నది పోలీసులు గంటల వ్యవధిలో గుర్తించినప్పటికీ హత్య కాబడిన మహిళ ఎవరన్నది తేల్చలేకపోతున్నారు. ఏదిఏమైనా వికలాంగుల కాలనీలో వెలుగు చూసిన ఘటనలో చుక్కు ముడులెన్నో ఉన్నాయి. వీటన్నింటినీ పోలీసులు విప్పే పనిలో ఉన్నారు.

### ఘటన ఇలా వెలుగు చూసింది..

కొమ్మాదికి చెందిన రమేష్ అనే వ్యక్తి ఎండాడలో లారీ కట్స్ రిపేర్ పనులు చేస్తుంటాడు. ఐదేళ్ల క్రితం వికలాంగుల కాలనీలో ఓ రేకుల షెడ్‌తో కూడిన ఇంటిని కొనుగోలు చేసుకొన్నాడు. దానికి మరమ్మతులు చేయించి అద్దెకు ఇస్తూ వచ్చాడు. 2020లో ఆ ఇంటిని ఓ కుటుంబానికి (భార్య భర్తలు) అద్దెకిచ్చాడు. కొన్ని నెలల తర్వాత డెలివరీ నిమిత్తం భార్యను తీసుకొని భర్త ఊరికెళ్ళాడు. అప్పటి నుంచి ఇల్లు కాళీ చేయకపోగా సామాన్లు కూడా తీసుకెళ్లలేదు. ఇదిలా ఉండగా ఊరెళ్లిన వాళ్ళు ఎప్పటికి రాకపోవడం, దానికి తోడు అద్దె కూడా చెల్లించకపోవడంతో ఇంటి ఓనర్ రమేష్ ఆదివారం వికలాంగుల కాలనీల తన ఇంటికి వచ్చాడు. తన దగ్గర ఉన్న తాళంతో తలుపులు తీసుకొని లోపలికి వెళ్లే సరికి విపరీతంగా దుర్గందం రావడంతో పరిశీలించగా ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో పూర్తిగా కుళ్లిపోయిన, పొడవాటి జుట్టు కలిగిన మహిళ అస్థిపంజరాన్ని గుర్తించారు. దీంతో ఒక్కసరిగా హాడలిపోయి వెంటనే పిఎంపాలెం పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న నార్త్ ఎసిపి చుక్క శ్రీనివాసరావు, పిఎంపాలెం సిఐ రామకృష్ణ క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి దర్యాప్తు ప్రారంభించారు. ఇంటి ఓనర్ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇంట్లో అద్దెకు దిగి తన భార్యను డెలివరీకీ తీసుకెళ్లిన భర్తే హత్య చేసి ఉంటాడని పోలీసులు అంచనాకు వచ్చారు. ఈ నేపథ్యంలో ఇంట్లో అద్దెకు దిగి ఏడాది దాటినా రాని వ్యక్తి ఋషిగా గుర్తించారు. ఇంకా లోతుగా దర్యాప్తు చేయడంతో ఋషి భార్య బ్రతికే ఉందని నిర్ధారించారు. హత్య కాబడిన మహిళ ఏవరన్నది చిక్కుముడిగా మారింది. దీంతో ఋషిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలుస్తుంది.

### పోలీసుల అదుపులో నిందితుడు..!

పిఎంపాలెం పోలీస్ స్టేషన్ పరిధి వికలాంగుల కాలనీలో వెలుగు చూసిన మర్డర్ మిస్టరీని చేధించడానికి రంగంలోకి దిగిన పోలీసులు అన్నీ కోణాల్లో దర్యాప్తు చేశారు. ఇంటో అద్దెకు దిగిన వ్యక్తి ఋషినే నేరస్తుడిగా అనుమానిస్తూ ఆ కోణంలో దర్యాప్తును నిశితంగా చేశారు. నిందితుడ్ని విచారించడంలో తానే మహిళను హత్య చేసినట్టు పోలీసులు వద్ద ఒప్పుకొన్నట్టు తెలుస్తోంది. నిందితుడి భార్య బ్రతికే ఉండంతో ప్రియురాలిని హత్య చేసి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం అయినట్టు సమాచారం. ఇదిలా ఉండగా నిందితుడిగా అనుమానిస్తున్న ఋషి ప్రియురాలు కూడా క్షేమంగా ఉన్నట్టయి పోలీసుల దర్యాప్తులో తెలిసినట్టు సమాచారం. హత్య కాబడింది ఇటు భార్యా అటు ప్రియురాలు కాకపోతే ఎవరన్నది చిక్కుముడిగా మారింది. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్టు తెలుస్తోంది. కావున హత్య కాబడిన మహిళను కూడా గుర్తించేస్తారని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# దక్షిణ నియోజకవర్గ స్థాయి సమావేశం



అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి గండి బాబ్జీ ఆధ్వర్యంలో దక్షిణ నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ చేస్తున్న ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమం అన్ని వార్డుల్లో త్వరగా ప్రారంభించాలని నిర్ణయించారు. ప్రజలు వద్దకు వెళ్తుంటే వారి సహకారం చాలా బాగుందని ప్రభుత్వం పట్ల తీవ్రమైన వ్యరిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. దీనిని మనం సద్వినియోగం చేసుకోవాలని ఇంటింటికి తిరిగి వారి సమస్యలు తెలుసుకొని మన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని హామీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగడం లేదని, ధరలు పెరిగాయని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని వార్డు అధ్యక్షులు పోటీ చేసిన అభ్యర్థులు క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇంచార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, అనుబంధ విబాగాలు కమిటీ సభ్యులు, ఐటిడిపి సభ్యులు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి నాయకుడి ఇంటి పునాదికి అక్రమంగా గ్రావెల్ తరలింపు

**- జగనన్న కాలనీపేరుతో పర్మిషన్ - అడ్డదారిలో బైటకుపోతున్న గ్రావెల్ - అక్రమ గ్రావెల్ తరలింపు తన దృష్టికి వచ్చిందంటున్న మైనింగ్ ఎడిసుబ్బారాయుడు - గ్రావెల్ తరలింపును అడ్డుకున్న యువకుడు**

పాయకరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పాయకరావుపేటలో గ్రావెల్ దందా యధేచ్ఛగా కొనసాగుతుంది. ప్రభాతవార్త గ్రావెల్ ఇక్కడ మైనింగ్ అధికారులు ఎక్కడ తదితర కొన్ని శీర్షికలతో వార్తా కథనాలు ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ కథనాలపై మైనింగ్ శాఖాధికారులు స్పందించకపోయినా పాయకరావుపేట పోలీసులు స్పందించి మూడు గ్రావెల్ ట్రాక్టర్లను పట్టుకుని మైనింగ్ అధికారులకు ఇటీవల అప్పగించిన విషయం తెలిసిందే. రెండు రోజులుగా మౌనంగా ఉన్న గ్రావెల్ వ్యాపారులు మళ్ళీ గ్రావెల్ తవ్వకాలకు తెరలేపారు. మండలంలోని పిఎల్‌పురం గ్రామంలో మాజీసర్పంచ్ సోదరుడైన ఓ టిడిపి నాయకుడి ఇంటినిర్మాణంలో భాగంగా పునాదులకు అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్నారు. సగానికిపైగా పునాది అక్రమ గ్రావెల్‌తో నిండిపోయింది. గ్రావెల్ ట్రాక్టర్లను ఆ టిడిపి నాయకుని పునాదినింపేందుకు వెళుతుండగా గ్రామంలో ఇంటి నిర్మాణ సమీపంలో ఒక యువకుడు అడ్డుకున్నాడు.





గ్రావెల్ తోలడానికి వీలులేదని పోలవరం కాలువ గ్రావెల్ తవ్వేస్తున్నారని జగనన్న ఇంటి నిర్మాణానికి గ్రావెల్ తోలుకుంటే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఊళ్ళోకి వెళితే ఎట్టిపరిస్థితులలోనూ ఒప్పుకునేదిలేదని సుమారు రెండు గంటలకు పైగా ట్రాక్టర్లను నిలిపివేశాడు. సిఐ అప్పలరాజు విలేకరుల ద్వారా సమాచారం అందుకుని ఆ ట్రాక్టర్లు ఉన్న ప్రదేశానికి వెళ్ళి పునాది నింపుతున్న ప్రాంతానికి వెళ్ళిచూశారు. పోలీసులు వెళ్ళేసరికి ట్రాక్టర్లను పోలీసులకు కనిపించకుండా దారిమళ్ళించేశారు. దీంతో పోలీసులు తిరిగివచ్చేశారు.సుమారు రెండు రోజుల క్రితం పిఎల్‌పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అదేగ్రామంలో జగనన్న ఇంటికోలనీల పునాదులు నింపేందుకు తహశీల్దార్ ద్వారా కొన్నిట్రాక్టర్లకు పర్మిషన్ పొందినట్టు తెలిసింది. ఆ పర్మిషన్ పొందిన ట్రాక్టర్లలో కొన్ని ట్రాక్టర్లను దారిమళ్ళించి పిఎల్‌పురం గ్రామంలోని టిడిపి నాయకుడి పునాది గ్రావెల్‌తో నింపుతున్నారు. ఆ నాయకుడు ఇంటితో పాటు నిభందనలకు విరుద్ధంగా మరికొన్ని ప్రైవేటు స్థలాల్లో పునాదులు నింపేందుకు ఆక్రమంగా మిగతా11లో

# నూతన సచివాలయాలు ప్రారంభించిన ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు



యలమంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలో మేజర్ పంచాయితీ ఏటికొప్పాక గ్రామంలో నూతనంగా నిర్మించిన రెండు సచివాలయాలను సోమవారం ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), మాజీ డీసీసీబీ చైర్మన్ సుకుమార్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏటికొప్పాకలో రూ.65 లక్షలు వ్యయం చేసి నూతన సచివాలయ భవనం నిర్మించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పలు సంక్షేమ పథకాలు వివరించారు. పంచాయితీ ప్రజలు, రైతులు సచివాలయం సేవలను వినియోగించుకోవాలన్నారు. సచివాలయ అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు గోగుల జగన్నాధం, మాజీ డీసీసీబి చైర్మన్ సుకుమార్ వర్మ, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జె.ప్రసాద్‌రావు, ఎంపీపీ బోదెపు గోవింద్, జెడ్పీటీసీ సేనాపతి సంధ్యారాణి, వైసీపీ పట్టణ, మండల అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర, కొల్లి త్రినాథ్, సర్పంచ్ బి.లక్ష్మి, ఎంపీటీసీలు నాగిరెడ్డి అమ్మాజీ నాగిరెడ్డి దేవుడమ్మ కర్ణం వీసం బంగారు బాబు యూటిఆర్ దేవరాపల్లి రమణ, ఎంప్రసాద్, బయ్యవరం సర్పంచ్ గంధం శివ, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా భగవద్గీత జయంతి వేడుకలు ప్రవచనం

సింహాచలం ప్రభాతవార్త



ఆదివారం శాఖ గ్రంథాల యంలో ఆదివారం సాయంత్రం యోగ విజ్ఞానసమితి.. రీడర్స్ ఫోరం కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో పాల్గొన్న పలువురు వక్తలు భగవద్గీత విశిష్టతను వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇనియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ డాక్టర్ జి.రవీంద్రవర్మ మాట్లాడుతూ భగవద్గీత ప్రపంచంలో ఏ మానవుడైన అనుసరించదగ్గదని కాలాలకు, వ్యక్తులకు మతాలకు అతీతమైనదని పేర్కొన్నారు. కిడ్నీవ్యాధిపై అవగాహన కల్పించడమే కాకుండా, పలువురు సందేహాలకు నివృత్తి చేయడం, వీటిలో ఆసక్తిగా ఆసుపత్రి రాగలిగితే ఉచితంగా వైద్య సేవలందిస్తానని అందుకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. కళాకాల సంస్కృత ప్రధాన ఆచార్యులు వేవి. రమణశర్మ మాట్లాడుతూ నేటి ఆధునిక యుగంలో మనిషి జీవితం యాంత్రికంగా మారిపోతుందని దీనినుండి బయటపడిన తిరిగి మానవత్వం వైపు ప్రయాణించేందుకు భగవద్గీత ఒకటే మార్గమని అన్నారు. ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ జగన్నాథ్ మాట్లాడుతూ ఒత్తిళ్ల నుండి బయటపడేందుకు భగవద్గీతను మించిన ఓషధం మరోకటి లేదని చెప్పారు. దీనికి ముందు సింహాచలం దేవస్థానం విశ్రాంత ప్రధాన అర్చకులు జి.గోపాలకృష్ణమాచార్యులు గీతానామపూజ, హారతి ఇచ్చి అందరికి ఆశీర్వచనం అందజేశారు. రీడర్స్ ఫోరం కమిటీ అధ్యక్షులు బిబి రాజేం ద్రప్రసాద్ హాజరైన భక్తులందరికీ భగవద్గీత ప్రతులను ఉచితంగా అందజేశారు. పాల్గొన్న వారికి లక్కిడిప్ ద్వారా వీరబ బహుమతి పంపిణీ చేశారు. గ్రంథాల అధికారి ఎస్.వి.నరసింహం స్వాగత దానిని నస్యాస శెట్టి, సృత్య కారిణి శిరీష, సునీత నిర్వాహకులు కామేశ్వరి, లక్ష్మి, జయలక్ష్మి, సివాచిన్ రాజు, యల్లమ్మ పాల్గొన్నారు.

# సింహగిరిపై రెండోవిడత 32 రోజులు దీక్షలు ప్రారంభం

## -ఇవో త్రినాథరావు శాస్త్రోక్తంగా మాలలు ధరించిన భక్తులు

## హరినామస్మరణ నడుమ భక్తులు కోలాహలం

సింహాచలం ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీవరాహలక్ష్మి నృసింహస్వామివారి ఆలయంలో సోమవారం సింహాద్రినాథుని 32 రోజుల నృసింహ దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ నృసింహ దీక్షలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్తుల హరినామస్మరణల నడుమ సింహగిరి పులకరించింది. పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. తొలుత ఆలయ స్థానాచార్యులు టిపి.రాజగోపాల్ ఇతర అర్చక పరివారము సహాయ కార్యనిర్వ హణాధికారి నరసింహారాజు భక్త బృందం అంతా తులసి మాలలతో స్వామివారికి రాగి దాల్గుతో పూజా ద్రవ్యములు తదితర సామాగ్రి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమ ంత్రోచ్చారణల నడుమ మాలలు మంగళకరాతులు ఇచ్చారు. పలు పీఠాలకు చెందిన నిర్వాహకులు భక్తులు సింహగిరి హరి నామస్మరణ మారు మోగించారు. ఆలయ స్థానాచార్యులు సహాయ కార్యనిర్వాహణాధికారి నరసింహారాజు పాల్గొన్నారు.

# జగనన్న ఇల్లు లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఇవ్వాలి

## సీపీఐ డిమాండ్

చోడవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



సీపీఐ ఆధ్వర్యంలో చోడవరం మండల కార్యాలయం వద్ద అనకాపల్లి జిల్లా కార్యదర్శ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్జగన్ ఇల్లు లేని ప్రజలకు ఇల్లు మంజూరు చేస్తూ లక్షా 80వేలు ఇస్తున్నారు. ఆ సొమ్ముతో ఇల్లు కట్టడం సాధ్యం కాదు. ఇప్పుడు వున్న పరిస్థితుల్లో సిమెంట్ ఐరన్ ఇసుక, గృహోపకరణాలు సామాన్య రేట్లు ఆకాశం అంటుతున్న నేపథ్యంలో ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయకపోతే ఇల్లు నిర్మించలేని పరిస్థితి కాబట్టి ముఖ్యమంత్రి వర్యులు జగనన్న ఇల్లు లబ్ధిదారులకు 5 లక్షల రూపాయలు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ డిమాండ్ చేస్తా వుంది. అదేవిధంగా చోడవరంలో కారెసెట్టి వినాయక బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వారు జగనన్న కాలని లబ్ధిదారుల వద్ద ఇల్లు నిర్మిస్తామని 25వేల రూపాయలు తీసుకుని మేరకు వివరించే నిర్మిస్తామని చెప్పి ఇప్పుడు చేతులు ఎత్తేసి లబ్ధిదారులకు 25వేల రూపాయలు వెనక్కి ఇవ్వమని అడగ్గా మొండిగా వ్యవహరిస్తూ వున్నారు. లబ్ధిదారులు నుండి సుమారుగా ఆరు లక్షల రూపాయలు తీసుకుని ఇల్లు నిర్మిస్తామని రేకోవటే మీ పట్టాలు రద్దు అవుతాయని లబ్ధిదారులు బెదిరిస్తున్నారు. పునాదులు ఎత్తివేయడానికి సుమారుగా లక్ష రూపాయలు వరకు వీరు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక తహశీల్దారు కాంట్రాక్టర్లపై వర్యులు వేపట్టి లబ్ధిదారులకు న్యాయం చేయాలని సీపీఐ డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దారు వినతిపత్రం ఇస్తూ జగనన్న ఇల్లు బోగస్ లబ్ధిదారులను తొలగించాలని పేదవారికి ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ వారికి న్యాయం జరిగే వరకు నిరంతరం సీపీఐ పోరాడుతా వుంటారని తెలియజేశారు. చోడవరం పాత బస్టాండ్ నుంచి ర్యాలీగా వెళ్లి తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో శంకరరావు, నాగూరు, సత్తిబాబు, జగదీష్, ఈశ్వరరావు, శ్రీనివాసరావు, ప్రసాద్ శ్రీనివాసరావు, శ్రీను పాల్గొన్నారు.

# మిస్ టీన్ సూపర్ గ్లోబ్ విజేత తేజు నందనను అభినందించిన మేయర్ గొలగాని

ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త



విశాఖ వ్యాలీ స్కూల్లో 10వ తరగతి చదువుతున్న బాలిక తేజు నందన అంతర్జాతీయ పోటీల్లో భారతదేశానికి మిస్ టీన్ సూపర్ గ్లోబ్ 2022 విజేతగా నిలిచింది. దుబాయిలో మూడు రోజుల పాటు జరిగిన ఈ అంతర్జాతీయ పోటీల్లో వివిధ దేశాల నుండి దాదాపు 40 మంది పోటీ దారులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో తేజు నందన మిస్ టీన్ సూపర్ గ్లోబ్ వరల్డ్ 2022 విజేతగా నిలిచి కిరీటాన్ని సొంతం చేసుకుంది. వీటితో పాటు ఈ ఏడాదిలో మిస్ ఇండియా 2022, బెస్ట్ వాక్ మిస్ టీన్ ఆంధ్రప్రదేశ్ 2022 టైటిల్ ను సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా ఆమె సోమవారం పెదగదిలి మేయర్ క్యాంపు ఆఫీసులో మేయర్ను కలిశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ చిన్నప్పటి



నుండి మోడలింగ్ పై ఉన్న ఇష్టంతో ఆరోవ తరగతి నుండి మోడలింగ్ చేస్తున్న చిన్న వయస్సు లోనే భారత దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన నందన ను ప్రత్యేకంగా మేయర్ అభినందించింది భవిష్యత్ లో మరెన్నో పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు వైఎస్ఆర్ సీపీ సెల్ బోని శ్రీనివాసరావు, కోడిబోయిన బంగార్రాజు, నందన తల్లిదండ్రులు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న వైసిపి పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు

పాడేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని వైసిపి సీనియర్ నాయకులు పాడేరు నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారికి దర్శించుకోవడానికి వచ్చిన చొక్కాకుల వెంకటరావుకు ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్లు.పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి,డాక్టర్ నరసింగరావు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆయన పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాన్ని అర్చకులు అందజేశారు.అమ్మవారి ఆలయాన్ని దర్శించుకోవడానికి వచ్చిన చొక్కాకుల వెంకటరావుకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి శ్రేణులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు

గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త



హనుమాన్ వ్రతం సందర్భంగా జింక్ ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 58వ వార్డు వైఎస్సీపీ అధ్యక్షులు గులిబిండల కృష్ణ స్వామి వారిని దర్శించుకొని అనంతరం వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటూ తోనంగి వెంకటరమణ, జగన్నాధం, పెద్దగాడ్రీను, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ల సమస్యలు ఎంపీ జీవీఎల్ దృష్టికి

గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త



గాజువాకలో జరిగిన కెఎస్ఆర్ ఆత్మీయ సమావేశంకు ముఖ్య అతిథిగా వచ్చిన రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి ఆటో సంఘం అధ్యక్షులు గొలగాని నాయుడు, గౌరవ అధ్యక్షులు బాటా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆటోడ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు అన్యాయంగా జరిమానాలు వేస్తున్నారని అన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ జీవీఎల్ ఉన్నతాధికారులతో కమిషనర్ తో మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. యూనిఫారం ప్రతీఒక్కరూ విధిగా ధరించాలని అది మన ఉనికిని ఐక్యతను తెలియజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో 84 ఆటో సంఘాల నాయకులు భాస్కర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జయహో బిసి మహాసభను జయప్రదం చేయండి

## పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి

పాడేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త



బిసిలు అంటే బ్యాక్వర్డ్ కాదని బ్యాక్ బోనని చాటి చెప్పిన ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.దేశ చరిత్రలోనే బిసిలకు 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసినటువంటి చరిత్ర ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్‌కే దక్కిందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ఈనెల 7వ తేదీన విజయవాడలో జరగనున్న జయహో బిసి మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిసిలకువైసిపి శ్రేణులకు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పిలుపు నిచ్చారు.సోమవారం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి



ఆడిటోరియంలో పాడేరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో అమె అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 56 బిసి కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వారి ఆర్థికాభివృద్దికి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు.గతంలో బిసిల కోసం పట్టించుకునే పాలకులే లేరని సిఎం జగన్ వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తూ వారి సంక్షేమం అభివృద్ది ద్యేయంగా కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.బిసిలను ఇంత కాలం రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగా చూస్తూ వాడు కునేవారని వారి అర్ధిక పురోభివృద్ధికి కృషి చేసినటువంటి పరిస్థితులు ఎప్పుడూ లేవని భవిష్యత్‌లో బిసిలే దేశానికి రాష్ట్రానికి వెన్ను ముకగా నిలిచేవిధంగా వారిని రాజకీయంగా ఆర్థికంగా,సామాజిక రంగాల్లో ప్రగతిని సాధించే విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలను రూపొందించి అమలు చేస్తుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి అన్నారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన పాడేరు నియోజకవర్గ అసెంబ్లీ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభివృద్దికి కృషిచేస్తూ వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడానికి 56 బిసి కార్పోరేషన్లు ఏర్పాటు చేసి బిసిలకు సుమిచిత స్థానం కల్పించిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన అన్నారు.బిసిలంటే ఓటు బ్యాంకు కాదని బిసిలంటే వెన్నుముక అని గుర్తించిన ఏకైక నాయకులు వైఎస్ జగన్ అని చొక్కాకుల వెంకటరమణ అన్నారు. బిసిలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కార్పోరేషన్లు ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక సిఎం వైఎస్ జగన్ అని నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటకావుఅన్నారు.విజయవాడలో జరగనున్న జయహో బిసి గర్జన విజయ వంతానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు పిలుపు నిచ్చారు.అంతకు ముందు వైసిపి శ్రేణులతో ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ విగ్రహానికి, వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. సమావేశంలో ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్బ నరసింగరావు,బిసి సెల్ డైరెక్టర్ గాడి నాగమణి,స్వచ్ఛంధ్రా కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ మీరా,బ్యూటీవికేషన్ గ్రీనరీ కార్పోరేషన్ డైరెక్టర్ చిటికెల సత్యవతి,బిసి సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు,పెట్ల నాయుడు, సత్యనారయణ, నాగరాజు, గోపి,బొరటి కృష్ణారావు, రామరాజు.వి.మూర్తి,వరహాలు,బండారి ముసలి,బిసి సెల్ మండల పార్టీ అధ్యక్షులు శివరాత్రి నాగేశ్వరరావు,పాడేరు ఎంపిపి సొనారి రత్నకుమారి,వైస్ ఎంపిపి కనకాలమ్మ.మాజీ ఎంపిపి ఎస్‌వివి రమణ మూర్తి,రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు,జి.మాడుగుల జెడ్పీటిసి మత్స్యరాస వెంటలక్ష్మి, మాజీ ఎంపిపి మత్స్యరాస వెంకటగంగరాజు(బుజ్జి),వైసిపి నాయకులు మినుములు కన్నాపాత్రుడు,కొట్టగుల్లి నాగేంద్ర,కొట్టగుల్లి కొండాజీ,అల్లాడ నాగేష్,రొబ్బి శంకరరావు,రొబ్బి మధు వైసిపి నాయకులు,బిసి సెల్ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.అంతకు ముందు జయహో బిసి మహాసహ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# మహిళా సంఘ రుణ వసూలులో జాప్యం చేస్తే జీతాలు నిలుపుదల : ఏపిఎం ఆదినారాయణ

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త



మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల వసూలులో జాప్యం చేస్తే జీతాలను నిలుపుదల చేయడం జరుగుతుందని వి.ఓ.ఏ.లకు ఏపియం ఆదినారాయణ సూచిం చారు. సోమవారం రాజవొమ్మంగి వెలుగు మీటింగు హాలులో మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి అధ్యక్షతన వి.ఓ.ఏలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసమైఖ్యల వారీగా చెల్లించాల్సి న అప్పులు వివరాలను వెల్లడించారు. 59 వి.ఓల పరిధిలో రూ.18 లక్షలు వసూలు కావాల్సి ఉందన్నారు. ఎక్కువగా రుణవసూలు చేయాల్సి న విఓఏలు మూడు రోజులు లక్ష్యం పూర్తి చేయాలన్నారు. పసుపు, చింతపండు, చీపుర్లు కొనుగోలు చేసి ఇంకా సొమ్ములు చెల్లించకపోవడంపై ఏపియం చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైఖ్యన అధ్యక్షురాలు కొనకం వరలక్ష్మి, సెక్రటరీ పూసం లింగమ్మ, ట్రెజరర్ బీరబోయిన జోగారత్నం, సిసిలు నానిబాబు, నిర్మల, పూర్ణిమ, సింహాచలం, గౌరమ్మ, ఆదినారాయణ, సిబ్బంది రాజశేఖర్, అనూష 59 విఓఏలు పాల్గొన్నారు.

# నేడు ఓదార్పు మందిరంలో ప్రత్యేక పార్ధనలు

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఓదార్పు మందిరంలో మంగళవారం ప్రత్యేక ప్రార్ధనలను నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు కొండపల్లి యోహోషువా (రాము), కొండపల్లి సృజనకుమారి తెలిపారు. ఈ మందిరం ఏర్పడి 11 సం.పూర్తయిన సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలు, చిన్నారులకు బట్టలు పంపిణీ చేస్తామని రాము అన్నారు. తదుపరి ఆత్మీయవిందు ఏర్పాటు చేసినట్లు సృజనకుమారి వెల్లడించారు.

# చినరెల్లంగిపాడులో రామాలయ నిర్మాణానికి పూజలు



రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలం బడదనాంపల్లి పంచాయతీ చినరెల్లంగిపాడు గ్రామంలో సోమవారం తిరుమల తిరుపతి దేవస్థానం రూ. 10 లక్షలు సహకారంతో సమర సత సేవా పౌండేషన్ వారి ఆద్వర్యంలో శ్రీశ్రీ సీతారామ ఆలయం నిర్మాణ పూజలు జరిగాయి. గ్రామానికి చెందిన పాశెం చలమయ్య (శేషగిరి) ఆలయ నిర్మాణానికి స్థలాన్ని ఇవ్వడం జరిగింది. సమరసత సాంస్రృతిక ప్రముఖ్ పల్లాల ఈశ్వరరెడ్డి గ్రామస్థులుతో పూజలను చేయించారు. ఈ కార్యక్రమంలో దంతులూరి శివరామచంద్రరాజు, సర్పంచ్ గొల్లపూడి లక్ష్మీదుర్గ, ఉపసర్పంచ్ యర్రంశెట్టి సుబ్రమణ్యం, పాశెం చలమయ్య (శేషగిరి), సమరసత డివిజన్ కన్వీనర్ కర్రి సన్యాసిరెడ్డి, సహాకన్వీనర్ నమ్మి అప్పారావు, సాంస్రృతిక ప్రముఖ్ పల్లాల ఈశ్వరరెడ్డి, డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాధ్‌రెడ్డి, కోసూరి సుబ్రమణ్యం, కృష్ణవర్మ, కాకర్ల పూడి సీతా రామరాజు (బాబు), బంటుపల్లి చంద్రరావు, పందూరి బుజ్జి, కినపర్తి రాజబాబు, నీలాద్రి ఎర్రయ్య దొర, నీలాద్రి అప్పారావు, తూపూరి నాగేశు, నీలాద్రి సత్తిబాబు, వనబాల వర్మ, వడుగుల మణిరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రావెల్ రోడ్లులా తయారవుతున్న ఆర్అండ్‌బి రహదారులు

రాజవొమ్మంగి, డిసెంబరు 5, ప్రభాతవార్త



ఆర్అండ్‌బి రహదారులు గ్రావెల్ రహదారులుగా తయారయ్యాయి. రాజవొమ్మంగి మండలంలో జెడ్డంగి..కొమరాపురం మీదుగా గొంటువానిపాలెం ప్రధాన రహదారికి చేర్చే ఆర్అండ్‌బి రహదారి పూర్తిగా పాడయి రాకపోకలకు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. జెడ్డంగి, అమీనాబాద్, చికిలింత, వంచంగి, మారేడుబాక, వాతంగి, లోదొడ్డి పంచాయతీలకు చెందిన 25 గిరిజన గ్రామాల ప్రజలు ప్రయాణం చేయడానికి ఈ రహదారిని ప్రతీ రోజూ వినియోగిస్తున్నారు. విద్య, వైద్యం, నిత్యావసర వస్తువులు, మండల కేంద్రానికి వెళ్ళాలన్నా రహదారిపై ప్రయాణం చేయాలి. 2008 సం.లో నాబార్డు (ఆర్.ఐ.ఏ.డి) రూ.287 లక్షలతో నిర్మించిన ఈ రహదారిని అప్పటి రాష్ట్ర ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖామాత్యులు స్వర్గీయ జక్కంపూడి రామ్మోహనరావు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఇప్పటివరకూ తూర్పుగోదావరి జిల్లాలో ఈ రహదారికి ఉండేది. కాని రోడ్డును కొత్తగా నిర్మించవలసిన పరిసిన్థతి తయారైంది. దూసరపాము.. బోయపాడు ఆర్అండ్‌బి రహదారి ఆధారంగా లబ్బర్తి, లాగరాయి, గడుఓకుర్తి, కింద్ర, కిర్రాబు పంచాయతీల పరిధిలో 20 గిరిజన గ్రామాల ప్రజలను రాకపోకలు సాగిస్తున్నారు. ప్రతీ ఏడాది వర్షాలులో నెల్లిమెట్ల వద్ద సప్టాపై నీరు పొంగి ప్రవహించడంతో ఆప్రవాహానికి వాహనాలు కొట్టుకుపోయి ప్రయాణికులు స్థానికులు సహకారంతో సురక్షితంగా ప్రాణాలుతో బయట పడుతున్నారు. వాగు ప్రవాహం తగ్గిన తరువాత వాహనాలను బయటకు తీస్తున్నారు. జెడ్డంగి.. గొంటువానిపాలెం రహదారి 29.5 కి.మీ, దూసరపాము.. బోయిపాడు రహదారి 19 కి.మీ. వైకుంఠపురం..చెరుకుంపాలెం ఆర్అండ్‌బి రహదారి 8.5 కి.మీ విస్తరించి ఉన్నాయి. రోడ్డుకు ఇరుపక్కల కనీసం తుప్పలు కొట్టిగోతులను పూడ్చిన దాఖలాలు లేవు. రాకపోకలల్లో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేని విధంగా తుప్పలు రోడ్డు అల్లుకున్నాయి. ఈ విషయంపై జెఇ హరిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా రంపచోడవరం డివిజన్ పరిధిలో 400 కి.మీ ఆర్అండ్‌బి రహదారులు ఉన్నాయన్నారు. రాజవొమ్మంగి మండలంలో మూడు రహదారులు, జడేరు..మోహనాపురం, అడ్డతీగల తిమ్మాపురంలో 0.700 మీటర్లు రహదారులకు ఇరుప్రక్కల తుప్పలు తొలగింపునకు రూ.12 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. చెరుకుంపాలెం.. వైకుంఠపురం ఆర్అండ్‌బి రహదారి ఇరుప్రక్కల మార్జిన్లకు గ్రావెల్ కూడా వేస్తామన్నారు. అర్జంటు రిపేర్లుగా గుర్తించి విజయవాడ ఉన్నత స్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపామని వివరించారు. ప్రస్తుత్తం రాజమండ్రి..మారేడుమిల్లి.. భద్రాచలం ఆర్అండ్‌బి రహదారి ప్రాంతంలో రంపచోడవరం నుండి చింతూరు ప్రారంభం వరకూ రూ.94 లక్షలతో అర్జంటు రిపేర్లు, మెయింటినెన్స్ పనులు చేస్తున్నట్లు ఏఇ తెలిపారు. ఇదే రహదారిలో పాములేరు వద్ద రూ.94 లక్షల్లో రూ.60 లక్షలుతో పనులు చేయడం జరుగుతుందన్నారు. ఆర్అండ్‌బి రహదారుల సమస్యను తీర్చాలని గిరిజనులు కోరుతున్నారు.

# వాలంటీర్ గౌరవ వేతనం ఇప్పించాలంటూ వినతి

గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త



జీవీఎంసీ 88వ వార్డు కాపుజగ్గరాజుపేట సచివాలయంలో మడక విజయలక్ష్మీ అనే వాలంటీర్ గత 10 నెలలుగా వాలంటీర్ విధులు నిర్వ హిస్తున్నప్పటికీ తనకు రావల్సి న గౌరవ వేతనం రావడం లేదంటూ సచివాలయం అడ్మిన్‌ను అడగగా ఉన్నతాధికారులను కలవాలంటూ సూచించడంతో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈనెల 25వ తేదీ లోపు తనకు రావల్సి న గౌరవ వేతనం వచ్చేటట్లు చూస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఆమెతో పాటూ నాయకులు మాడిశ అప్పలరాజు, సంద్రాన అప్పలరాజు, సంద్రాన త్రినాధ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు పెంచిన జగన్

## సీఎం జగన్‌కు మద్యం షాపుల్లో ఉద్యోగులు పాలాభిషేకం

పాయకరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ప్రభుత్వ మద్యం షాపుల్లో పనిచేసే ఉద్యోగుల ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. మూడేళ్ళ తరువాత ఒక్కొక్క ఉద్యోగికి 3500 జీతం పెంచడంతో ఉద్యోగులు సంబరాలు చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా గౌతమ్ థియేటర్ ఎదురుగా సెంటర్ ముందుగల వైన్‌షాపు వద్దజెడ్పీటీసి లంక సూరిబాబు, పట్టణవైఎస్ఆర్ అధ్యక్షులు దగ్గుపల్లి సాయిబాబా, మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు గూటూరుశ్రీనివాస్, వైసీపీ నాయకులు జగతాశ్రీను ఆధ్వర్యంలో వైన్‌షాపులో పనిచేసే ఉద్యోగులు జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సంధర్భంగా వైసీపీనాయకులు, మద్యంషాపు ఉద్యోగులు మాట్లాడుతూ మూడేళ్ళతరువాత తమకు జీతాలు పెంచడం చాలా ఆనందంగా ఉందని సీయం జగన్ తమకష్టాలను గుర్తించి తీసుకున్న నిర్ణయం అభినందనీయమన్నారు. గతంలో సేల్సు మాన్‌కు 15వేల జీతం ఉండేదని ఆజీతాన్ని ఇప్పుడు 18500లుగా పెంచారని అదేవిధంగా సూపర్వైజర్లుకు 17వేల 500 ఉండేదని ప్రస్తుతం 21వేలకు పెంచారని 3వేల రుపాయలు జీతం ఒక్కొక్కరికీ పెరిగిందని అన్నారు. సీయం జగన్ తమను అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డుసభ్యులు ధనిశెట్టిబాబి, వైసీపినాయకులు కేశనకుర్తి సత్తిబాబు, మద్యంషాపు ఉద్యోగులు ఉన్నారు.

# 9న విజయవాడకు విచ్చేయండి

## జిల్లా కాంగ్రెస్ అసెంబ్లీ ఇంచార్జులు పిలుపు



పాయకరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 9వ తేదీన విజయవాడలో ప్రమాణస్వీకార మహోత్సవంలో భాగంగా జరగనున్న బహిరంగసభకు భారీగా తరలిరావలసిందిగా జిల్లాప్రజలకు, నాయకులకు పార్లమెంటుపరిధిలో కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు పిలుపుఇచ్చారు. సోమవారం పాయకరావుపేట లింగాల కాలనీ ప్రాంతంలో ఏపిసిసి సమన్వయ సభ్యునిగా నూతనంగా నియమితులైన రుత్తలశ్రీరామమూర్తికి నియోజకవర్గఇంచార్జి తాళ్ళూరి విజయకుమార్ ఆధ్వర్యంలో సన్మానంతో పాటుగా ఘనసత్కారం చేశారు. ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరు మాట్లాడుతూ ఈనెల 9వతేదీన విజయవాడలో ఏపీకాంగ్రెస్ భాద్యతలు స్వీకరించనున్న నూతనఅధ్యక్షుడుగా గిడుగురుద్రరాజు, వర్కింగ్‌ప్రెసిడెంట్లు జంగా గౌతమ్, మస్తాన్‌వలి, సుంకరపద్మశ్రీ, రాకేష్‌రెడ్డిల ప్రమాణమహోత్సవానికి అంతా తరలిరావలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం నగరఅధ్యక్షుడు గొంపగోవింద్, ఏపిసిసి సమన్వయ సభ్యుడు రుత్తల శ్రీరామమూర్తి, ఏపిసిసి ప్రధానకార్యదర్శి మాడుగుల నియోజకవర్గం ఇంచార్జు బొడ్డుశ్రీనివాస్, చోడవరం ఇంచార్జు గూనూరువెంకట్రావు, పెందుర్తి ఇంచార్జు ఆడారిరమేష్‌నాయుడు, యలమంచిలి ఇంచార్జు కూండ్రపుఅప్పారావు, పేటపట్టణఅధ్యక్షుడు పెరుమాళ్ళు వెంకటరమణ, జిల్లానాయకులు దగ్గుపల్లిబాలరాజు, ఏస్‌కెసహా, యుగందర్, బైపురెడ్డి, శేషుబాబు, ప్రగడచక్రి, గారాఅర్జున్ పాల్గొన్నారు.

# ఒక్కో ఇంటికీ 5 లక్షలు మంజూరు చెయ్యాలి

పాయకరావుపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



జగనన్న పథకంపేరిట ఇంటినిర్మాణం నిమిత్తం ఒక్కో ఇంటికి మంజూరుచేస్తున్న 1లక్ష 80వేల రుపాయలు ఏమాత్రం సరిపోవడం లేదని 5లక్షలు ఉచితంగా లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరుతున్నట్లు సీపీఐ, ఏపివ్యవసాయ కార్మికసంఘాల నాయకులు ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ కార్యాలయంలో అందచేసిన వినతిపత్రం ద్వారా లబ్ధిదారులు కోరారు. ఈ సంధర్భంగా వీరు తెలియచేస్తూ జగనన్న ఇళ్ళపథకం పేరిట సెంటుస్థలం ఇచ్చి పక్కా ఇళ్లు నిర్మించి పేదలకు అందచేస్తామని తెలియచేసి ఇళ్ళస్థలాలు లబ్ధిదారులకు మంజూరుచేయడం జరిగిందన్నారు. ఇంటినిర్మాణానికి రూ1లక్షా 80వేలు మాత్రమే ప్రభుత్వం మంజూరుచేసిందన్నారు. ఈ డబ్బు నిర్మాణానికి ఏమాత్రం సరిపోదన్నారు. బాడుగ ఇళ్ళల్లో అద్దెకట్టలేని పరిస్థితులలో మగ్గిపోతున్న నిశ్శాహాయులకు జగన్ ఇళ్ళస్థలాలు మంజూరుచేస్తే సొంతింటి కల నెరవేరుతుందని ఎంతో ఆశపడ్డారని అయితే ఇంటినిర్మాణానికి ప్రభుత్వ మంజూరుచేసిన 1లక్షా 80వేలు ఏమాత్రం సరిపోక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. 5 లక్షలు ఒక్కో ఇంటికి మంజూరు చేయాల్సిందిగా ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. జగనన్న కాలనీలలో తాగునీరు, మురుగునీటి పారుదల, విద్యుత్‌సౌకర్యం, రోడ్లు, చెత్త తరలింపు తదితర మౌళిక సదుపాయాలు కల్పించాల్సిందిగా వీరంతా కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లాకార్యవర్గ సభ్యురాలు బందులు సుబ్బ లక్ష్మి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లాఉపాధ్యక్షులు వెలుగుల అర్జునరావు, దార్లసూర్యప్రకాష్, దార్లశ్రీకాంత్, రామకృష్ణ, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అధికారంలోనికి వస్తే చక్కెరకర్మాగారాలు అభివృద్ధి పథంలో సంతరించుకుంటాయి

## పాకలపాటి రవిరాజు



పాయకరావుపేట రూరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

బీజేపీ రాష్ట్రఅధ్యక్షులు సోమువీర్రాజు న్యాయకత్వంలో భారతీయజనతాపార్టీ అధికారంలోనికి వస్తే ఏపీలోని చక్కెరకర్మాగారాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో సంతరించుకుంటాయని ఆపార్టీకి సాన్‌మోర్చా ఉత్తరాంధ్రాజోనల్ ఇంచార్జి పాకలపాటిరవిరాజు తెలియచేసారు. సోమవారం స్థానిక విలేకరులకు రవిరాజు తెలియచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లో చక్కెర కర్మాగారాలను మూసివేసారని అయితే సోమువీర్రాజు న్యాయకత్వంలో పార్టీఅధికారంలోనికి రావడంద్వారా చక్కెరకు మహర్ధశ ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ మినహా దేశవ్యాప్తంగా చక్కెర ఉత్పత్తి గణనీయంగా ఉందని ఉత్తరాంధ్రా జోనల్ ఇంచార్జి పాకలపాటి రవిరాజు తెలియజేశారు.

# చినదొడ్డిగల్లు గ్రామంలో కళాజాత కార్యక్రమం

నక్కపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ అలాగే జిల్లా ఎయిడ్సు నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు చైల్డుఫండు లింక్‌వర్కర్‌స్కీం ఆధ్వర్యంలో అనకాపల్లిజిల్లా నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు గ్రామంలో సంతమార్కెట్ వద్ద సోమవారం కళాజాత కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఐవి ఏవిధంగా వ్యాపిస్తుందన్న అనేక అంశాలతో పాటుగా తీసుకోవాల్సి న జాగ్రత్తలపై కళాజాత బృందం నాటకరూపకంగా పూర్తిగా అవగాహన కలుగచేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొల్లంచంద్రం, ఎంపీటీసి వెలగా ఈశ్వరరావు, సచివాలయం సిబ్బంది ఏఎన్ఎం వెంకటలక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి సూపర్వైజర్ డిరమణ, లింక్‌వర్కర్ డిఆదినారాయణ, జిసిహెచ్‌నర్సింగరావు గ్రామప్రజలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఐ అండతో అక్రమ నిర్మాణం

## వత్తాసు పలుకుతున్న జోనల్ కమిషనర్, పట్టణ ప్రణాళిక అధికారులు

## అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారు అంటూ జోనల్ కమిషనర్‌పై ఆరోపణలు?





గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు ఎరుకుల వీధి సచివాలయంకి ఎదురుగా జరుగుతున్న భారీ నిర్మాణం పై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు నిర్మాణం చేస్తున్న నిర్మాణదారుడుకి ఆర్.ఐ బంధువు కావడంతో నిర్మాణం జోలికి వెళ్ళడం లేదు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు. 107 గజాల ఇంటి స్థలంకి అనుమతి పొంది భారీ బహుళ అంతస్థు నిర్మాణం చేస్తున్న కనీసం కన్నెత్తి చూడకుండా అధికారులు వ్యవహరిస్తున్నారు. పేదవాడు అయితే హుటాహుటీన స్పందించి చర్యలు తీసుకునే అధికారులు ఈ నిర్మాణానికి మాత్రం వత్తాసు పలుకుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగే నిర్మాణాలపై వారికి సహకరించే వారిపై చర్యలు తీసుకోవల్సి న జోనల్ కమిషనర్ సైతం ఈ నిర్మాణం జోలికి వెళ్ళకూడదని హుకం జారీ చేసినట్టు స్థానికులు విమర్శలు వినిపిస్తున్నారు. రోడ్డు ఆక్రమణ చేస్తూ రెట్టింపు స్థలం ఆక్రమణ చేసి నిర్మాణం చేస్తున్న జీవీఎంసీ అధికారులు స్పందించకుండా ఉండటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలే వార్డు పర్యటనలు చేస్తూ కాలువపై నిర్మాణం చేసిన నిర్మాణాన్ని తొలగించాలని ఆదేశిస్తున్న జోనల్ కమిషనర్‌కి ఈ నిర్మాణం కనిపించలేదా అంటూ స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జీవీఎంసీ కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

**అక్రమ నిర్మాణాలకు పరోక్షంగా జోనల్ కమిషనర్ సహకారం అంటూ ఆరోపణలు:**

గతంలో అక్రమ నిర్మాణాలపై ఆరోపణలు ఎదురుకున్న ప్రస్తుత జోనల్ కమిషనర్ మళ్ళీ అవే ఆరోపణలు పునరావృతం అవుతున్నాయి. ఇటీవలే జీవీఎంసీ 87వ వార్డులో పట్టణ ప్రణాళిక అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన నిర్మాణంపై చర్యలు తీసుకుంటే నిర్మాణదారుడు కమిషనర్‌కు ఇవ్వాలంటూ ఒక వ్యక్తి డబ్బులు తీసుకొని వెళ్లారనిబహిరంగంగాఆరోపించారు. ఇలాపలు నిర్మాణాలు వద్ద ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# జయహో బీసీ సభను విజయవంతం చేయండి

## ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల పిలుపు

అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఈనెల 7వ తేదీన విజయవాడలో జరగనున్న బీసీ జయహో కార్యక్రమానికి సంబంధించి టెక్కలి ఎమ్మెల్సీ టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యే దువ్వాడ శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి హాజరైన వైఎస్సార్సీపీ టెక్కలి నియోజకవర్గం పరిశీలకుడు ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీసీలు అంటే బ్యాక్ వర్డ్ కాస్ట్‌గా గుర్తించారని మన ప్రభుత్వంలో బీసీలు అంటే బ్యాక్ బోన్‌గా గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బీసీలంతా రుణపడి ఉండాలని ఆయన కోరారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దఎత్తున నియోజకవర్గం బీసీ నాయకులు అంతా జయహో బీసీ మహాసభకు హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా టెక్కలి నియోజకవర్గం నాలుగు మండలాల జెడ్పీటీసీలు ఎంపిపిలు వైస్ ఎంపీపీలు సర్పంచ్ లు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబెర్స్, మండల కన్వీనర్లు బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఘనంగా హనుమత్ వ్రతం

అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



విశాఖపట్నం నగరం మెయిన్‌రోడ్డు నందు గల పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీఆంజనేయస్వామి వారి దేవస్థానంలో సోమవారం హనుమత్ వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి పంచామృతాభిషేకం, సింధూరార్చన, తమలపాకులతో సహస్రనామార్చన అత్యంత వైభవంగా జరిగింది. భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ రూ.216/-లు చెల్లించిన వారికి లడ్డు, పులిహోర, సింధూరం ఇవ్వడం జరిగింది. సాయంత్రం శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారని దేవాలయ ఈవో పిఎల్ఎన్ రాజు తెలిపారు.

# సామ్రాజ్య వాదానికి మతోన్మాదం తోడైతే ప్రమాదకరం

## యుపిఎస్సి మాజీ సభ్యులు, మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్ చలం

ప్రభాతవార్త, విశాఖపట్నం



మనదేశంలోని లౌకిక మూలాలు అశోకుని కాలం నుంచి ఉన్నాయి. మనుషులంతా ఒక్కటే అనే నినాదం పురాణకాలంలోనూ విస్తరించిందని, 1991లో ఆర్థిక సామ్రాజ్యవాద విధానంతో పాలకులు అనుసరించిన సంస్కరణలు కొంత మేర దేశ లౌకిక మూలాలను దెబ్బతీశాయని ప్రొఫెసర్ కెఎస్ చలం పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఓ పక్క ఈ ప్రమాదకర సంస్కరణలపై దేశ ప్రజల్లో ఆందోళన కొనసాగుతున్న క్రమంలో 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేత జరిగిందన్నారు. ఈ దేశంలో లౌకిక వాదానికి పెద్ద ప్రమాదం దాపురించిందని వ్యాఖ్యా నించారు. ఇది యాధృచ్ఛికమా ? లేదా కావాలని చేశారా ? అనే అంశాన్ని పరికించి చూస్తే ఆ రోజు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి నాడు దేశంలోని హిందూత్వ శక్తులు ఈ రోజును ఎంచుకుని బాబ్రీ విధ్వంసానికి పాల్పడడం దేశంలోని ప్రజలంతా విస్మయానికి గురైన సంగతిని నేటికీ మరిపోలేమన్నారు. ఇంతవరకూ ఈ విధ్వంసంపై చాలా విశ్లేషణలూ వెలువడ్డాయన్నారు. హిందూత్వ మూకలు పని గట్టుకుని బాబ్రీ మసీదును నాశనం చేసి తమ అజెండా అమలు కోసం నాటి నుంచి ప్రయత్నిస్తున్నారు. ఆనాటి నుంచీ ఈ దేశం హిందూత్వం వైపు పయనించేలా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ తరహా దుర్మార్గ ఘటనలు మనదేశంలో ఎక్కడా సరిగ్గా లిఖించబడకపోవచ్చు. మానవ నాగరికతను మరింత వెనక్కి నెట్టే చర్యలపై మేధావివర్గం నోరుమెదపాలన్నారు. ఆర్థిక సామ్రాజ్యవాదం ఒకవైపు, మతోన్మాదం మరోవైపు భారత దేశ మూలాలపై దాడులు చేస్తూ ప్రజలను, వ్యవస్థలను తీవ్ర అవస్థలకు గురిచేయడం అందరూ ఖండించాల్సిన విషయమన్నారు. లౌకిక వాదులు ఈ అంశాలపై ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రమాదకర పోకడలు పెరగకుండా అభ్యుదయ శక్తులు కలిసికట్టుగా పునరేకీకరణ కావాల్సిఅవసరం ఉందని ఆచార్య కె.యస్.చలం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 29 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఆదేశాల మేరకు స్పందన కార్యక్రమాన్ని ఎస్సీ ఎస్టీ సెల్ ఏసీపీ ఎన్.బాపూజీ సోమవారం విశాఖ సిటీ పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. అన్నీ పోలీస్ స్టేషన్లో జరిగిన స్పందన కార్యక్రమాలను సీపీ సిహెచ్.శ్రీకాంత్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షించారు. అందులో భాగంగా ఎస్సీ ఎస్టీ సెల్ ఏసీపీ ఎన్.బాపూజీ స్వయంగా స్పందన పిటిషనర్లతో మాట్లాడి ఫిర్యాదులను పరిశీలించారు. తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి



సమస్యలను సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు కుటుంబ కలహాలు, భూవివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసాలకి సంబంధించినవి సివిల్ కేసుల విషయానికి సంబంధించిన 29 ఫిర్యాదులను అందజేశారు.

# ఘనంగా అన్నదానం ముగింపు కార్యక్రమం



ఆరిలోవ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డు విశాలాక్షినగర్ శ్రీ భక్తకుంకుమ రామాలయం ప్రాంగణంలో శ్రీరామ అయ్యప్ప అన్నదానం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల కాలం (41 రోజులు) అన్నదాన కార్యక్రమం మంగళవారంలో ఘనంగా ముగించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ఆర్థిక సాయం అందజేసిన అన్నదాత శ్రీసుందరరావు స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయనకు పీఠం గురుస్వాములు వేదమంత్రాలతో పూలమాలలతో ఘనస్వాగతం పలికి సాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భవానీలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ప్రతి ఏడాది ఎన్ని లోటుపాట్లు ఉన్న అయ్యప్ప మాలధారులకు స్వాములకు శ్రీరామ అయ్యప్ప అన్నదాన ట్రస్ట్ సభ్యులు మండల కాలం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు సోమేష్, శ్యామసుందర్ స్వామి, గోపి వెంకటరమణ స్వామి, వాసు గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేయాలని ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

అనకాపల్లి, ప్రభాతవార్త



అనకాపల్లి ఆర్‌డివో ఆఫీస్‌లో నారా చంద్రబాబు నాయుడు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఖండిస్తూ సూపర్డెంట్ శ్రీనివాస్‌కి టీడీపీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్ల సురేంద్ర తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మళ్ళ సరేంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కులవృత్తులను ప్రోత్సహిస్తూ ఆదరణ పథకం ఏర్పాటు చేసి వారికి తోపుడు బళ్ళు, వాషింగ్ మిషన్లు, సెలూన్ షాపులో వంటి అనేక వస్తువలు అందజేయడం జరిగిందని కానీ ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాలు అయినా బీసీలకు ఆదరణ పథకం ఎత్తివేసి అన్యాయం చేసిందని బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆఫీసులు లేకుండా కూర్చోవడానికి కుర్చిలేకుండా బీసీలను అన్యాయం చేసిందని బీసీ యువకులకు ఉద్యోగాలు లేక స్వయం ఉపాధి కల్పనకు బీసీ కార్పొరేషన్‌లో నిధులు లేక ఇబ్బందులు గురువుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరపు త్రినాధ్, సబ్బవరపు గణేష్, కొణతాల రత్నకుమారి, శంకర్ల పద్మలత, పిట్ల రాజు మారిసెట్టి శంకర్రావు, తిప్పన అప్పారావు, శివఅప్పారావు, వేగి కృష్ణ, ఆకుల నానాజీ ఎల్లపు శ్రీనివాసరావు, బాల, నీలిగిరి శ్రీను, రాజు బత్తుల శ్రీనివాసరావు, రమణబాబు, మహాలక్ష్మి నాయుడు, వరప్రసాద్, భానుచందర్, సరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## ఏపి ఎస్‌బీసీఎల్ సంస్థ సిబ్బంది

కోటపాడు, డిసెంబర్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజీస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఏఈపీ ఎస్‌బీసీఎల్ సేల్స్ మాన్, సూపర్వే జర కు 3500 రూపాయలు పెంచారు. అని ఆ




సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం ఏపి ఎస్‌బీసీఎల్ సంస్థ సిబ్బంది సేల్స్ మేన్స్, సూపర్వేజర్‌లు ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన మండల జెడ్పీటీసీ అనురాధ, ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ లంకవానిపాలెం సర్పంచ్ వెచ్చలపు దొరబాబు మిగతా సర్పంచ్లు హాజరయ్యి ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది.

# భక్తి శ్రద్ధలతో హనుమద్ వ్రతం

అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



జాతీయ రహదారి సూర్యనగర్ పరిధిలోగల శ్రీ యోగి సిద్ధాంజనేయ స్వామివ వారి దేవాలయంలో హనుమద్ వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ స్వామివారు ముత్యాల కవచధారిగా భక్తులకు దర్శమిచ్చారు. ముందుగా అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు పాంచరాత్ర ఆగమ సాంప్రదాయంలో అభిషేకములు హనుమద్ వ్రతాన్ని ఆచారించి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. సామూహికంగా సుందరాకాండ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పెనుమత్స సుబ్బరాజు ప్రముఖ అధ్యాత్మిక వేత్త ఎంవి రాజశేఖర్ ఆలయ కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి గుడివాడ దంపతులు



అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త

బురుజుపేటలోని వేంచేసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మార్గశిర మాసోత్సవాల సందర్భంగా సోమవారం రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ దంపతులు సోమవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష, ధర్మకర్తల మండల చైర్మన్ కొల్లి సింహాచలం, ధర్మకర్తలు అమర్నాథ్ దంపతులను సాదరంగా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం మంత్రికి శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాలను అందజేశారు. మేళతాళాలు మంగళవాయిద్యాలతో మంత్రిని ఆలయంలోని ఆహ్వానించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.

# నిత్యావసర సరుకుల పంపిణీ

అగనంపూడి, ప్రభాతవార్త



జీవీఎంసీ 85వ వార్డు అగనంపూడి పెదమడకలో నున్న సర్వహిత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడవ రోజువార కూలీ కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అగనంపూడిలో పినమడక బిసి కాలనీ, దిబ్బపాలెం వద్ద నివసిస్తున్న మూడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుంటుంబాలకు దాతలు సిహెచ్ గణపతిరావు, ఆడారి వెంకటకృష్ణ, ఆర్థిక సహాయంతో ట్రస్ట్ నిధులతో ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, పప్పులు, పంచదార్ల, నూనె, చింతపండూ మొదలగు వస్తువులను అందజేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గంధోలి నరసింగరావు, ట్రస్ట్ వ్యవస్థాపకులు గుదే సుశీల గజేంద్రరావు, ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి గోవిందరావు, ట్రస్ట్ ప్రతినిధులు కడిమి హనుమంతురావు, పొన్నగంటి కొండలరావు, గంధోలి వరలక్ష్మి, ఆడారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గీతం ప్రగతిలో పూర్వవిద్యార్థుల భాగస్వామ్యం

## వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద




రుషికొండ, డిసెంబర్ 5, ప్రభాతవార్త

2040 నాటికి ప్రపంచంలోని అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దాలన్న గీతం లక్ష్యాన్ని చేరడానికి పూర్వ విద్యార్థులను సహితం భాగ స్వామ్యులను చేస్తామని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద పిద్దవట్టం తెలిపారు. డిసెంబర్ 17వ తేదీన హోమ్‌కమింగ్ పేరిట నిర్వహిస్తున్న గీతం పూర్వవిద్యార్థుల సమావేశం వివరాలను వెల్లడించడానికి సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఏడాది పూర్వవిద్యార్థులు సమావేశానికి 1500మంది పైగా వివిధ దేశాల నుంచి గీతం పూర్వ విద్యార్థులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. పూర్వవిద్యార్థుల సహయంతో ప్రస్తుత విద్యార్థులకు మార్గదర్శక కార్యక్రమాల నిర్వహణతో పాటు గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ (విడిసి) ద్వారా స్టార్టప్‌లలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రానున్న ఏడాదిలో జీవశాస్త్ర స్టార్టప్‌ల ప్రోత్సాహకానికి బయోనెస్ట్ ఏర్పాటు కు సన్నాహాలు చేస్తున్నామని ఆయన వివరించారు. గీతం పూర్వవిద్యార్థి సంబంధాల విభాగం డైరెక్టర్ నవీన్ మాట్లాడుతూ పూర్వవిద్యార్థులు సహకరిస్తున్నారని తెలిపారు. విదేశాలలో ఉన్న విద్యార్థులు ఏటా తమ భారతదేశపు ప్రయాణంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనడం అలవాటుగా చేసుకునేందుకు వీలుగా ఏటా డిసెంబర్ 17వ తేదీన హోమ్‌కమింగ్ క్రమం తప్పకుండా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. డిసెంబర్ 17న జరిగే పూర్వవిద్యార్థుల సమావేశంలో క్రీడా పోటీలు, సాంస్కృతిక పోటీలు గీతంలో వివిధ విభాగాలు సందర్శన అధ్యాపకులతో ముఖాముఖి భవిష్య ప్రణాళికపై చర్యలు హోమ్‌కమింగ్-2022 లో భాగంగా నిర్వహిస్తామన్నారు. విలేకర్ల సమావేశంలో గీతం జిసిజిసి సహాయ డీన్ గురుమూర్తి, గంగాధరన్, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ అమిత్‌భద్ర, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డీన్ ప్రొఫెసర్ విజయశేఖర్, గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, గీతం దంత కళాశాల సహయప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# డీజీఎం మధుసూధన్‌రావుకు ఘనసత్కారం



గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త

భెల్ హెచ్‌పీవీపీ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు భెల్ ఎంప్లాయిస్ రైట్స్ ప్రొటక్షన్ ట్రేడ్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఎ.మధు సూధన్‌రావు ఇ5నుండి ఇ6డీజీఎంగా పదోన్నతి వచ్చిన సందర్భంగా అసోసియేషన్ సెక్రటరీ చిడిపి మహేష్ చేతుల మీదుగా శాలువా కప్పి పుష్పగుచ్ఛెంతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కొల్లి దేముడు మాట్లాడుతూ మధుసూధన్‌రావు నిరంతరం కంపినీ అభివృద్ధి కొసం శ్రమిస్తూ ఎనలేని కృషి చేసిన వారిలో ముఖ్యులు అని చెప్పారు. గతంలో ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ లైజన్ ఆఫీసర్‌గా పలు కార్యక్రమాలు చేసి అందరి మన్ననలు పొందిన మంచి మనసున్న వ్యక్తి అని అన్నారు. కార్యక్రమంలో మద్ది ముసిలిరెడ్డి, బి.రాజ్‌కుమార్, నరసింగరావు, డి.సత్యనారాయణ, కరణం దేముడు, కె.శంకర్‌రావు, టి.సాంభశివరావు, జయప్రకాశ్, వైవీ రమణ పాల్గొన్నారు.

# ఏటికొప్పాకలో గ్రామ సచివాలయ ప్రారంభోత్సవంలో రొంగలి

అల్లిపురం, డిసెంబర్ 5, ప్రభాతవార్త



ఎలమంచిలి నియోజకవర్గం ఏటికొప్పాక గ్రామంలో గ్రామ సచివాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి ఎలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రొంగలి జగన్నాథం మాట్లాడుతూ ఆ రోజు పాదయాత్రలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చినా హామీ మేరకు ఈ దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయమైన గ్రామ సచివాల వ్యవస్థా తీసుకురావడం గొప్ప విషయం తద్వారా గ్రామ వలంటీర్లు గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాలకు, రైతులకు గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా సంక్షేమ ఫలాలు అందించాలని మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒక పక్క సంక్షేమ ఒకపక్క అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు వెళుతూ అభివృద్ధిలో భాగంగా నాడు-నేడు ద్వారా విద్యా వ్యవస్థ దేశంలోనే అత్యద్భుతంగా మెరుగుపరిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఒకపక్క ఆరోగ్యం ఈ రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీలు తీసుకుని వచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా కొన్ని లక్షల మందికి మెరుగైన వైద్యాన్ని అందిస్తూ కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా కరోనా కష్టకాలంలో వలస కూలీలను ఆదుకోని ఈ దేశంలోనే గొప్ప ముఖ్య మంత్రిగా ప్రజల గుండెలో నిలిచిపోయారు. ఈ దేశంలోనే అత్యధిక బీసీలకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 10 ఎంపీలకు గాను 6 పార్లమెంట్ సభ్యులు, 4 రాజ్యసభ సభ్యులు, 11 రాష్ట్ర మంత్రులు చేసిందే కాక సుమారు 68,000 పైచిలుకు బీసీ సామాజిక వర్గానికి పెద్దపీట వేయ్యడమే కాకుండా 139 కులాలకు గాను 65 బీసీ చైర్మన్లు ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఈ రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేస్తూ విజయవాడలో ఈనెల 7న ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బీసీ వెనుకబడిన కులాలే వెన్నెముక్క సభను జయప్రదం చేయాలని ఎలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) ఎలమంచిలి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి రొంగలి జగన్నాథం, మాజీ డిసిసిబి చైర్మన్ సకుమార్‌వర్మ, మండల ఎంపీపీలు, జడ్పిటీసీలు, ఎంపిటిసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.


# తెరువుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

## యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు

అనకాపల్లి, డిసెంబర్ 5, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి యలమంచిలి నియోజకవర్గం మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలో గల తెరువుపల్లి సచివాలయం పరిధిలో తెరువుపల్లి గ్రామంలో యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు



(కన్నబాబు) మాజీ డిసిసిబి చైర్మన్ యు సుకుమార్ వర్మ (తేజ)లు కలిసి ఇంటింటికి తిరుగుతూ జగనన్న మూడేళ్ల పాలనలో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిదారులు గుర్చి వివరిస్తూ గ్రామంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే ఆ సమస్యలను పరిస్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించడం అయినది. ఈ కార్యక్రమంలో యలమంచిలి నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు వస్తేనే బీసీలు గుర్తుకొస్తారా

## జిల్లా టీడీపీ అధ్యక్షులు బుద్ధ నాగజగదీష్

అనకాపల్లి, ప్రభాతవార్త





2019 ఎన్నికల్లో బబీసీ ఓట్లు దండుకోని అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మరలా ఎన్నికల సమీపిస్తున్నందున బీసీల ఓట్లు గుర్తుకొచ్చాయిని అప్పుడెప్పుడే ఆమోదించి వదిలేసిన బీసీ డిక్లరేషన్ తెరమీదకి తీసుకొచ్చిందని బీసీలను మరోసారి మోసగించడానికి అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు బడ్జెట్లో బీసీల కోసం కేటాయించిన నిధులను ఇతర పథకాలకు మళ్లించి బీసీలకు తీరని ద్రోహం చేశారని బీసీలను అందని పల్లకి ఎక్కించామని గొప్పటు చెప్పుకుంటూ 56 కార్పొరేషన్లు పెట్టి నిధులు కేటాయించకుండా పదవులు పందేరం చేశారే తప్ప ఒక్క బీసీకి రుణం ఇచ్చిన దాఖలు లేవని నాగజదీష్ మండిపడ్డారు. ప్రభుత్వంలో అత్యంత కీలకమైన శాఖలకు సామాన్య బీసీలకు ఉపయోగపడే కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే గొప్పగా చెప్పుకుంటున్నారని బీసీలకు జరిగినలబ్ధి ఏఒక్కరికి అందలేదని రాష్ట్రంలో అందరికీ వర్తించే పథకాల లబ్ధినే బీసీ లెక్కల్లో ప్రత్యేకంగా చూపించి జగన్‌రెడ్డి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని ఘాటుగా విమర్శించారు. 2019 ఫిబ్రవరి 17వ తేదీన ఏలూరు సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించారని అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదేళ్ళలో బీసీ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తామని సంవత్సరాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే బీసీ డిక్లరేషన్ ఎక్కడుందో తెలియని పరిస్థితి వైసీపీ ప్రభుత్వంలో ఉందని మరోసారి బీసీలను మాయ చేయడానికి డిసెంబర్ 7వ తేదీన విజయవాడలో బీసీ గర్జన ఏర్పాటుచేసి దూరమైన బీసీలను మరోసారి మోసం చేయడానికి ఎత్తులు పై ఎత్తులు వేయడానికి ప్రణాలికలు సిద్ధం చేస్తున్నారని 139బీసీ కులాల్లో 56కులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్ రండి సర్కార్ వాటివల్ల జరిగిన మేలు చెప్పాలని కోరారు. జగన్‌రెడ్డి నిధులు కేటాయించకుండా బటన్ నొక్కి అందరికి ఇస్తున్న పథకాలను విడదీసి బలహీన వర్గాలకు మూడున్నర సంవత్సరాలలో 88 కోట్లు కేటాయించారు. ఇకనైనా బీసీలపై చిత్తశుద్ధి ఉంటే బడ్జెట్లో కేటాయించిన నిధులను బీసీ కార్పొరేషన్‌కి విడుదల చేయాలని వైసీపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో కులవృత్తులు చేసుకునే ప్రతి వారికి బీసీ కార్పొరేషన్ ద్వారా పదిమంది సభ్యులతో గ్రూపుగా ఏర్పడిన వారికి రుణాలు మంజూరు చేశారని అలాగే ఆదరణ పథకంలో ఆధునికరణ పనిముట్లను ఇచ్చి వారి కార్పొరేషన్‌లో ఒక్క సమావేశాన్ని నిర్వహించే పరిస్థితి లేనికార్పొరేషన్‌కి డైరెక్టర్‌గా ఉన్నారని పదవులు ఇచ్చి బీసీలను అవమానపరిచారని మండిపడ్డారు. జగన్‌రెడ్డికి బీసీల మీద ప్రేమ నాలుక మీదే ఉందని ఆచరణలో లేదని నాలుగు శాతం ఉన్న రెడ్లకి ఇచ్చిన ప్రాధాన్యత 55శాతం ఉన్న బీసీలకు ఎక్కడ న్యాయం చేశారని ఆయన ప్రశ్నించారు.

# కెఎన్ఆర్ అందరివాడు

## సామాజిక సేవ ఆయన నైజం

## ఆయన వ్యక్తిత్వానికి పదవులే వెతుక్కుంటూ వస్తాయి : ఎంపీ జీవీఎల్





గాజువాక, డిసెంబర్ 5, ప్రభాతవార్త

వ్యక్తిత్వం గొప్పదైతే ఆ వ్యక్తిని సమాజం ఎప్పుడూ గౌరవిస్తూనే ఉంటుందని బీజెపి రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అన్నారు. విశాఖ విమానాశ్రయ సలహా కమిటీ సభ్యుడిగా ఇటీవల నియమితులైన గాజువాక భాజపా కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావుకు పార్టీ గాజువాక కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ కళ్యాణ మండపంలో సోమవారం ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎంపీ జీవీఎల్ మాట్లాడుతూ విశాక నగరానికే తలమానికంగా ఉన్న గాజువాక పట్టణంలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయడంలో కెఎన్నాఆర్ కృషి వెలకట్టలేనిదని అన్నారు. తొలి నుంచి సామాజిక సేవే ధ్యేయంగా సేవలందిస్తున్న ఆయన భాజపాలో చేరాక పార్టీకి ఈ ప్రాంతంలో పూర్వ వైభవం తీసుకువచ్చారని చెప్పారు. చేసిన సేవలు, మంచితనం ఎప్పుడూ వృధాగా పోదని అందుకు ఆయనకు లభించిన పదవే ఉదాహరణ అని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. కెన్నాఆర్ మాట్లాడుతూ జీవీఎల్ విశాఖపట్నంలో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని చెప్పారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పై ప్రతిపక్షాలు కేంద్రంలోని భాజపా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్న తరుణంలో కేంద్ర మంత్రులతో ఎప్పటికప్పుడు మాట్లాడి ప్లాంట్ పురోభివృద్ధి, నిర్వాసితుల ఉపాధి, నిరుద్యోగ సమస్యలపై ఎప్పటికప్పుడు ఆయన స్పందిస్తున్న తీరు చాలా గొప్పదని పేర్కొన్నారు. నాయకులు గూటూరు శంకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణంరాజు, బాటా శ్రీను, శశిధరన్‌పిళ్ళై, నాగేశ్వరారవు, గోలిశంకర్‌రావు, దల్లి గోవిందరావు, సొంబాబు, బొండా యల్లాజీరావు, పెంటయ్య, పేర్ల సత్యారావు, కాదా శ్రీను, ముసలయ్య, కోసూరు తాతారావు, రోహిణి, జిలకర్ర భువనేశ్వరి, కట్ట పద్మ, దుర్గ, భాస్కర్, అయ్యల్‌నాయుడు, లుక్సురాజు, నాయుడు, కళావతి, సత్తిబాబు, శ్రీరామ్‌మూర్తి, చందు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు న్యాయం చేయాలని వినతి

**పీఎం పాలెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ స్టేట్ బీసీ సెల్ ఆదేశాల మేరకు భీమిలి నియోజకవం టీడీపీ ఇన్‌చార్జి కోరాడ రాజ బాబు నాయకత్వంలో జీవీఎంసీ 6వ వార్డు ప్రెసిడెంట్ దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వార్డు బీసీ సెల్ ప్రెసిడెంట్ రెడ్డి సత్యనారాయణ అధ్యక్షతన రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు ఆనందబాబు గొల్లంగి, జిల్లా కార్యదర్శి గురునాథ్, వార్డు సెక్రటరీ నాగేశ్వరరావు, వార్డు మహిళ అధ్యక్షురాలు బబ్బేలు, వార్డ్ యూత్ ప్రెసిడెంట్ నక్కా రమణ, వార్డు వైస్ ప్రెసిడెంట్ కొరగంజి సూరిబాబు, వార్డ్ సీనియర్ నాయకులు సర్వదేముల్లు, విశాఖ రూరల్ మండలం, డిప్యూటి తహశీల్దార్ మురళికి, బీసీలకు జరుగుచున్న అన్యాయాలపై తగు న్యాయం చేయాలని సోమవారం విశాఖ రూరల్ మండల ఆఫీస్ ముందు డిటి నాయకులు నిరసన తెలియజేస్తూ వినతిపత్రాన్ని ఇచ్చారు.

## గిరిజన విద్యార్థుల మృతిపై సమగ్ర విచారణ నిర్వహించాలి

### బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కన్వినర్ డా.బాక లవకుశ



**అరకులోయ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

గిరిజన విద్యార్థులు తరచుగా ఎఎస్సార్ జిల్లాలో మృతి చెందడంపై సమగ్ర విచారణ నిర్వహించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక(సీఆర్పీఎఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఫోరం జిల్లా కన్వీనర్ డా.బాకా లవకుశ మాట్లాడుతూ పాడేరు మండలం డోకులూరు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి సిదరి సూరిబాబు అనారోగ్యంతో జి.మాడుగులలో ఇంటి వద్ద మరణించారని తీవ్ర అనారోగ్యానికి గురౌతున్న విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడానికి గిరిజన సంక్షేమ శాఖ అధికారులు మీన మేషాలు లెక్కిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని వాపోయారు. నెంబర్ వన్ స్కూల్ 7వ తరగతి చదువుతున్న పాంగి నవీన్ (14) జి.మాడుగుల మండలం గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతూ అనారోగ్యం తో కంకిపాటి హారిక మృతి చెందారని డోకులూరు ఆశ్రమ బాలురు పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి సిదరి సూరిబాబు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారని డుంబ్రి గూడ మండలం ఎంపిపి పాఠశాల విద్యార్థి గడ్డంగి శామ్యూల్ 6వ తరగతి చదువుతూ అశువులు బాశారని పేదరికంతో కొండలు, కోనలుదాటి విద్యాభ్యాసానికి వచ్చిన విద్యార్థులు అశువులు బాస్తుండడంతో తల్లిదండ్రులు పాఠశాలలకు పంపించడానికి భయపడుతున్నారని అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర, కేంద్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌ల దృష్టికి తీసుకువెళుతున్నామని బాలల హక్కులకు విఘాతం కలిగితే చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఉపేక్షించేది లేదని అన్నారు.

## గిడుగు ప్రమాణ స్వీకారానికి అధిక సంఖ్యలో తరలిరండి



**మాడుగుల డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షునిగా నియమబడిన గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి అనకాపల్లి జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు తరలిరావాలని అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బి భానుమూర్తి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం మాడుగుల వేణుగోపాల స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన నియోజక వర్గ స్థాయిలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పడాల కొండలరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో భానుమూర్తి కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని సంక్షేమాన్ని వివరించారు. నియోజకవర్గ ఇన్ చార్జి కొండలరావు మాట్లాడుతూ నూతన పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విశాఖ ఏజెన్సీలో అనే సేవా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ఆర్ మూర్తి, మాడు గుల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పుట్ట అమరయ్యా గుప్త మాడుగుల మాజీ జెడ్పిటిసి బి.భవాని, పెందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విన్నకోట రాము, అనకాపల్లి ఇన్‌చార్జి సత్యనారాయణ, కాళ్ళ వెంకటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.రాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ యేసు రాజు తదితరులు మాట్లాడారు.

## నామినేషన్ డిపాజిట్ డబ్బులు తక్షణమే ఇవ్వాలి



**హుకుంపేట, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

గత ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా డిపాజిట్ చేసిన వారికి వెంటనే డబ్బులు చెల్లించాలని బూర్జ పంచాయితీ ఎంపీటీసీ మజ్జి హరి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్పంచ్ కు రూ.1000 ఎంపిటిసిలకు రూ.1500 చొప్పున నామినేషన్ కోసం చెల్లించమన్నారు. సుమారు ఏడాదిన్నర గడుస్తున్న స్థానిక అధికారులు డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకపోవడం విచారమని గత ప్రభుత్వ హయంలో ఎన్నికలు జరిగిన 15 రోజులకే డిపాజిట్ చేసిన వారికి డబ్బులు చెల్లించేవారని, ప్రస్తుత అధికారులు ఇప్పటికి చెల్లించకపోవడం సరికాదని తక్షణమే స్పందించి డిపాజిట్ డబ్బులను చెల్లించాలని ఆయన కోరారు.

## జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వైన్ ఉద్యోగులు

**ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు జీతాలు పెంపుదల చేయడంతో జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సోమవారం ఉదయం కొరుప్రోలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గొల్లబాబూరావును కలిసి ఆయనను పూలమాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో పని చేస్తున్న వైన్ షాపు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి కుటుంబాలు సంతోషపడేలా జీతాలు పెంచడం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముందు చూపుకు నిదర్శనమన్నారు. మండల వైన్ షాపు ఉద్యోగులు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బంగారమ్మపాలెంలో కొనసాగుతున్న ధర్నా



**ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ మత్స్యకారులు చేస్తున్న ధర్నా కొనసాగుతుంది. సోమవారం నాటికి వారం బంగారమ్మపాలెంలో ఎవిఓటి బి గేటుకు ఎదురుగా ధర్నా నిర్వహించారు. సుమారు 15 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్కు అందించారు. అధికారులు వస్తున్నారు వెళ్తున్నారు తప్ప తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎవిఓటి నిర్మాణం చేపట్టిన దగ్గర్నుంచి చేపల వేట లేక ఆస్కారం లేకపోవడంతో మత్స్యకారులు జీవనోపాధి కోల్పోయామన్నారు. మత్స్యకారులకు ఇవ్వాల్సిన ప్యాకేజీతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించేవరకు ధర్నా విరమించబోమని వారు తెలిపారు. మాజీ సర్పంచ్, ఎంపిటిసిలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం

**ఎస్.రాయవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం ప్రారంభమైందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్లబాబూరావు అన్నారు. సోమవారం 2వ రోజున వమ్మవరం గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. నవరత్నాల కరపత్రాలను ఇంటింట పంపిణీ చేసేటప్పుడు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజానురంజకంగా పరిపాలిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో గడప గడపకు వెళ్ళిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహాలకు రూ.5 లక్షలు ఇవ్వాలి : సిపిఐ డిమాండ్



**గూడెంకొత్త వీధి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహాలకు రూ.5 లక్షలు ఇవ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సిపిఐ) డిమాండ్ చేసింది. భారత కమ్యూనిస్ట్ పార్టీ జికెవీధి మండల సమితి కార్యదర్శి కంకిపాటి సత్తిబాబు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జికెవీధి సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న గృహాలకు ఒక లక్ష ఎనభై వేల రూపాయల నుండి ఐదు లక్షల రూపాయల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొట్టడం రాజబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ద్వారా పేదలకు ఇల్లు కట్టుకోవడానికి రూ.5లక్షలు ఇస్తామని చెప్పిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టుకోవడానికి నిధులు సమకూర్చలేదని, కేంద్ర ప్రభుత్వం రూ.78 వేలు రాష్ట్ర ప్రభుత్వం రూ.72 వేలు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.18 వేలు, మరుగుదొడ్డికు రూ.12 వేలు ఇస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న రేట్లకు ఈ నగదు చాలదని, అందుకే రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఐ కార్యదర్శ సభ్యుడు సుంకరి విష్ణుమూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో గల ఎస్టీలకు గృహాలకు, ఇందిరమ్మ గృహాలకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా సమితి సభ్యుడు కస్తూ భగవాన్, సిపిఐ సీనియర్ నాయకులు దేశగిరి కృష్ణ, రైతు సంఘం అధ్యక్షుడు ఇంగువ రామరావు, టిపిబాబు, శ్రీరామ్, జోగిరాజు, దేవుడు, ఏర్రయ్య ఒల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ధనుర్మాసంలో వాడవాడలా ఆధ్యాత్మిక కార్యక్రమాలు



### ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు వెల్లడి

**నక్కపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ఈ నెల 16 నుంచి ప్రారంభం కానున్న ధనుర్మాసం సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గంలోని వాడవాడలా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామని సమరసతా సేవా ఫౌండేషన్ (ఎస్ఎస్ఎఫ్) జిల్లా మహిళా కన్వీనర్ కె.లలిత, పాయకరావుపేట నియోజకవర్గం ధర్మ ప్రచారక్ కట్టా వీరబాబు చెప్పారు. సోమవారం ఉపమాకలో గ్రామ కన్వీనర్ల శిక్షణా తరగతులు, ఈ నెల 21న జరగనున్న హిందూ ధర్మ సమ్మేళనం తదితర అంశాలకు సంబంధించి సమావేశం నిర్వహించారు. మండల కన్వీనర్ దవర సింగి రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో లత, వీరబాబు మాట్లాడుతూ టీటీడీ, ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలంలోని దళితవాడల్లో ఆలయాల నిర్మాణాలకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. 21న ఉదయం నుంచి సాయంత్రం వరకూ జరిగే గ్రామ కన్వీనర్ల శిక్షణా తరగతులు, హిందూ ధర్మ సమ్మేళనానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీ ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ముందుగా ఉపమాక దేవస్థానం ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు టీడీపీ మండలశాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేశ్ కలిసి ఈ అంశాలపై చర్చించారు. ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు సేనాపతి సూర్యారావు, నర్సింహరాజు. మైలపల్లి శ్రీను, శ్రీరాములు, పాల్గొన్నారు.

## శాంతి సాధన పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ

**గూడెంకొత్తవీధి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 234 బెటాలియన్ కమాండెంట్ సంజీవ్ ద్వివేది వారి ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జీకేవీధి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆర్వి నగర్ శాంతి సాధన పాఠశాలలో సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్టు, వాలీ బాలు, ఫుట్‌బాల్, ఇతర క్రీడా సామగ్రిని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ అసిస్టెంట్ కమాండెంట్ బీరెంధర్ కుమార్ జికేవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్ సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి, పాఠశాల యాజమాన్యం, 234 బెటాలియన్ ఎఫ్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## జి.మాడుగులలో జనసేన పార్టీ మండల కార్యాలయం ప్రారంభం



**జి.మాడుగుల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

జి.మాడుగుల మండల కేంద్రంలో అట్టహాసంగా జనసేన పార్టీ మండల కార్యాలయాన్ని పాడేరు, అరకు పార్లమెంట్ జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య, జి.మాడుగుల మండల నాయకులు ప్రారంభించారు. డా.వంపూరు గంగులయ్య మాట్లాడుతూ సమస్యలతో సతమతమవుతున్న గిరిజనులకు తోడుగా నిలవాలని తెలిపారు. కార్యాలయం ఏర్పాటుకు కృషి చేసిన గంగులయ్యకి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని మండల అధ్యక్షులు తెలిపారు. యూత్ అధ్యక్షుడు మస్తాన్ మాట్లాడుతూ పార్టీ కార్యాలయం తమకు నైతికా స్థైర్యాన్నిచ్చిందని ఇది జనసైనికుల సమిష్టి విజయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొర్ర భానుప్రసాద్, తదితరులు మాట్లాడారు.

## నేల తల్లిని కాపాడుకుందాం

### ప్రపంచ మృత్తిక (నేలల) దినోత్సవంలో రైతులతో చర్చాగోష్టిలో శాస్త్రవేత్తలు, అధికారులు

**యలమంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



నేల ఆరోగ్యాన్ని కాపాడుకునేలా, సారాన్ని పెంచేదిశగా ప్రతి ఒక్కరూ శ్రద్ధ పెట్టాలని జిల్లా వనరుల కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ టి.దాసు అన్నారు. సోమవారం బిసిటీ - కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ప్రపంచ మృత్తికా (నేల) దినోత్సవానికి ముఖ్య అతిధిగా ఆయన పాల్గొన్నారు. ఏ చౌడు నేలకైనా విరుగుడు పచ్చిరొట్ట ఎరువు లేనని చౌడు భూములున్న ప్రతీ ఒక్కరూ పచ్చిరొట్ట ఎరువులు వాడాలని కోరారు. భూమాత పరిరక్షణపై దృష్టి సారించాలని కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డా.శైలజ కుర్రా సూచించారు. ప్రపంచ మృత్తికా దినోత్సవం ప్రత్యేకత ప్రాధాన్యతలను భూసార శాస్త్రవేత్త బి.శ్రీహరిరావు వివరించారు. స్థానిక సర్పంచ్ కే.తాతబ్బాయి మాట్లాడుతూ నేలను అమ్ముకోకుండా నమ్ముకోవాలని, భవిష్యత్తరాలకి ఉపయుక్తకరమైన నేలను అందించాలని కోరారు. జిల్లా భూసార పరీక్షా కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్ జె.ప్రసాద్ మాట్లాడుతూ ప్రకృతి మనకు ప్రసాదించిన వరం నేలతల్లి అని, ఆ తల్లి ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునని సూచించారు. అనంతరం నేల ఆరోగ్య కార్డులను రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 118 మంది రైతులు 17 మంది వ్యవసాయ విద్యార్థులతోపాటు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు నాగేంద్ర, డాక్టర్ ప్రవీణ్, బాల మురళి పాల్గొన్నారు.

## రిసార్ట్స్ యజమానులు నిబంధనలు పాటించాలి



**చింతపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండలంలోని లంబసింగి తాజంగి గ్రామాలలో ఉన్న రిసార్ట్స్, హోర్ట్స్, టెంట్స్, కాటేజీలు యజమానులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని చింతపల్లి ఎఎస్ పి.ప్రశాంత్ కిశోర్ తెలిపారు. సోమవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో రిసార్ట్స్ యజమానులందరితే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసార్ట్స్ వద్ద తప్పని సరిగా సీసీ కెమెరాలు, చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటకుల వద్ద నుంచి ఆధార్ కార్డు, పూర్తి అడ్రస్ తమ, తమ రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. పర్యాటకుల వద్ద నుంచి అధిక మొత్తం వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని, అధికారులు నిర్ణయించిన ధరలు బోర్డు రిసార్ట్స్‌లో ఉండాలన్నారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పార్కింగ్‌లు ఏర్పాటు చేసుకోవాలని కాటేజీలలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించినా మద్యం సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్వాహకుల బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు. సిఐ రమేష్, ఎస్ఐ ఆలీ రిసార్ట్స్ యజమానులు పాల్గొన్నారు.

## మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

**చింతపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లాలో గిరిజన విద్యార్థుల మరణాలు అరికట్టే విధంగా హెల్త్ అసిస్టెంట్లను నియమించి, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కన్వీనర్ కె.రాజశేఖర్ అన్నారు. మండలంలోని ఎఐఎస్ఎఫ్ సంఘం కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థిని, విద్యార్థుల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన ఆశ్రమ కళాశాలలో హెల్త్ అసిస్టెంట్లు నియమించకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించడం వలననే విద్యార్థుల అకాల మరణాలు సంభవిస్తున్నాయన్నారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో మెస్ చార్జీలు పెంచకపోవడం వలన పౌష్టికాహారం లోపంతో రక్తహీనతతో విద్యార్థులు మరణిస్తున్నారన్నారు. గతం ప్రభుత్వ సర్వే ప్రకారం రుజువైందని, ఎటువంటి చర్యలు తీసుకో కుండా, విద్యార్థులకు వసతి గృహ మెస్ చార్జీలు పెంచకుండా, కనీసం వసతి గృహంలో మౌళిక సదుపాయాలు కూడా కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం గిరిజన విద్యార్థినీ విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల మరణాలపై రాష్ట్ర ప్రభు త్వం బాధ్యత వహించాలని, ఇవి ప్రభుత్వ హత్యలని ఎఐఎస్ఎఫ్ ఖండిస్తుందన్నారు. మెస్‌చార్జీలు నెలకు రూ.3 వేలు పెంచాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల నాయకులు సురేష్, చంటి, శివాజి, తేజ పాల్గొన్నారు.

## చేతి పంపుల మరమ్మత్తు



**దేవీపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

అల్లూరి సీతారామ జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామ పంచాయితీ, పోతవరం గ్రామాలలో హ్యాండ్ పంపు మరమ్మత్తు పనులను సోమవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర దగ్గర ఉండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా దేవీప ట్నం మండలం వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్, శరభవరం, దేవారం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ శరభవరం దేవారం గ్రామపంచాయితీలో ఎక్కడైనా చేతి పంపులు మరమ్మతులకు గురైన వెంటనే స్థానిక సర్పంచ్ వారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. మీరు తెలియజేసిన వెంటనే సంబంధిత మెకానిక్‌లను తీసుకొచ్చి చేతి పంపు బాగు చేసి మంచినీళ్లు అందించే బాధ్యత మాదన్నారు. ఈ కార్యక్రమంలో దేవారం గ్రామపంచాయితీ గుమస్తా అడబాల పుల్లారావు, తుర్రం అబ్బులు దొర, మడి మణి కుమార్ దొర తదితరులు పాల్గొన్నారు.



## వనుగుపుట్టులో బోర్‌వెల్

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి గ్రామ పంచాయితీలో గల వనుగుపుట్టు గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జలజీవన్ మిషన్ ద్వారా రూ.4.9 లక్షల నిధులతో వనుగు పుట్టు, బోడిపుట్టు గ్రామాలలో రూ.3.5 లక్షల నిధులతో బోర్‌వెల్ వేయించారు. సర్పంచ్ నరసింగరావు, సుజన కోట సెగ్మెంట్ ఎంపీటీసీ మజ్జి సుబ్బలక్ష్మి, వార్డు మెంబర్, బల రాం, గ్రామ వాలంటీర్, భాగ్యలక్ష్మి, ఆర్.డబ్ల్యూ.ఎస్. సిబ్బంది, గణపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బీసీలను దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

**భీమునిపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



రాష్ట్ర జనాభాలో 50 శాతంకి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల (బిసి) ను గత మూడున్నర సం.గా నయవంచనకు గురి చేస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కురుపాం నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సోమవారం భీమిలి జోన్‌లో ఉన్న 1,2,3,4 వార్డుల నాయకులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీనుబానుకి వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయిందని జీఓ నెంబర్ 217ను రద్దు చేయాలని, మత్స్యకారులకు సబ్సిడీపై వలలు, పడవలు పంపిణీ చేయాలని అన్నారు. 1వ వార్డు పార్టీ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు మాట్లాడుతూ దారి మళ్లించిన బిసి సబ్ ప్లాన్ నిధుల్ని బీసీల పురోభివృద్ధికి తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ కౌన్సిలర్ చురకల రమణ మాట్లాడుతూ షరతులు లేకుండా విదేశీ విద్యకు నిధులు కేటాయించాలని కోరారు. మాజీ కౌన్సిలర్ చిలక నర్సింగరావు మాట్లాడుతూ చేనేతలకు సబ్సిడీ పథకాలు పునరుద్ధరించాలని అన్నారు. 4వ వార్డు అధ్యక్షులు పాసి నర్సింగరావు మాట్లాడుతూ ఈ మూడున్నర సంవత్సరాలలో అక్రమంగా బీసీ నేతలపై పెట్టిన కేసులను ఉపసహరించుకోవాలని కోరారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరరావు, కనకల అప్పల నాయుడు, దొంతల పైడిరాజు, మాజీ కౌన్సిలర్ పుక్కళ్ళ లక్ష్మి కుమారి, మద్దిల సుబ్బారావు, నరవ రామారావు, బంక ప్రసాద్, గణేష్ రెడ్డి, పైడిపల్లి నర్సింగావు, సన్యాసిరావు వాడమొడలు రాంబాబు, అశోక్ తదతరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి : ఇన్‌చార్జ్ మహేష్



**ఆనందపురం డిసెంబర్ 5 ప్రభాతవార్త**

దివ్యాంగ విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ముత్తంశెట్టి మహేష్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు విభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఎస్ఎస్ పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మహేష్ మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులకు వచ్చే రాయితీలు ట్రాన్స్ పోర్ట్, ఎస్కార్ట్, ఎలవెన్స్‌లు, సదరం సర్టిఫికెట్లు సద్వినియోగపరచు కోవాలన్నారు. భవితకు రెగ్యులర్‌గా పిల్లలను పంపించడంవలన వారిలో దాగివున్న స్కిల్స్ అభివృద్ధి చెందుతాయని, వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ ఎంపీపీ పాం ద్రంకి శ్రీను సర్పంచులు బిఆర్ బి నాయుడు, బొట్ట రామకృష్ణ, లంక రాంబాబు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కన్వీనర్ కోరాడ అప్పలస్వామి నాయుడు, దివ్యాంగుల సహిత ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, నాగమణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గిరిజనులకు స్వయం ఉపాధి చూపడమే లక్ష్యం

### పాడేరులో శిక్షణా కేంద్రం భవనానికి కలెక్టర్, ఎమ్మెల్యే భూమి పూజ

**పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త**



గిరిజన యువతకు స్వయం ఉపాధి మార్గాలు చూపే దిశగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిరంతరం పని చేస్తున్నాయని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.50 లక్షల కేంద్ర ప్రత్యేక సహాయ నిధులతో పాడేరు ఐటీడీఏ కార్యాలయం సమీపంలో నూతనంగా నిర్మించనున్న శిక్షణా కేంద్రానికి అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలిసి పాడేరు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, పిఓ గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్ భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. శాసనసభ్యులు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గిరిజన యువతకు శిక్షణ ఇచ్చి వారిని స్వయం ఉపాధి మార్గాల దిశగా పయనించేలా ఈ కేంద్రం తోడ్పాటు అంది స్తుందని ఆమె అన్నారు. ఐటిడిఏ పిఓ రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలెక్టర్ అభిషేక్, సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి, కొట్టగుల్లి సుబ్బారావు,ఎంపీపీ సోనారి రత్నకుమారి, గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ డివిఅర్ ఎమ్ రాజు డిఈ అనుదీప్, మాజీ ఎంపిపి ఎస్వీ రమణ మూర్తి, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



## కుటుంబ డాక్టరు విధానం...

**పీఎం పాలెం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కుటుంబ డాక్టరు విధానం అనే కార్యక్రమాన్ని ప్రయోగాత్మకంగా 21 అక్టోబర్‌న ప్రారంభించడం జరిగింది. ఈ ప్రయోగాత్మక కార్యక్రమంలో ఇద్దరు వైద్య అధికారులను నియమిస్తారని వారిలో ఒకరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సేవలందించేందుకు గాను, మరొక వైద్యాధికారి గ్రామీణ ప్రాంతంలో సేవలందిస్తారని తెలిపారు. ప్రయోగాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్రీనివాస్, కలెక్టర్ ఎ.మల్లికార్జున్‌చే కుటుంబ, ఆరోగ్యశాఖవారికి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.విజయలక్ష్మి, ఫ్యామిలీ ఫిజిషియన్ దానం నోటరీ ఆఫీసర్ డా. ఎన్విడిఎం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరులో బైక్ ర్యాలీ..స్కూటీ నడిపిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

**పాడేరు, డిసెంబర్5, ప్రభాతవార్త**



పాడేరు మార్కెట్ కమిటీనూతన ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టనున్న కూతంగి సూరిబాబు ముందుగా పాడేరు మార్కెట్ యార్డు వద్ద ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, డా.నరసింగరావు ఆశీస్సులు తీసుకున్నారు. వైసిపి శ్రేణులతో కలిసి మార్కెట్ యార్డు నుంచి భారీ బైక్ ర్యాలీ అంబేద్కర్ జంక్షన్ వరకూ నిర్వహించారు. జై జగన్..జై భాగ్యాలక్ష్మి.. అంటూ పార్టీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, చైర్మన్ సూరిబాబు, డా.నరసింగరావు, ఎంపిపి రత్నకుమారి అంబేద్కర్ విగ్రహానికి. డా.వై.ఎస్ఆర్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి స్కూటీ నడుపుతూ అందరిని ఆకట్టుకు న్నారు. వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సరస్వతి, వైస్ ఎంపిపి కనకలమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, సర్పంచ్లు సీదరి రాంబాబు, వంతల రాంబాబు, సన్నిబాబు, చిట్టి బాబు, సుశీల, చిట్టమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పాడేరు మార్కెట్ కమీటీ చైర్మన్‌గా కూతంగి సూరిబాబు ప్రమాణ స్వీకారం

**పాడేరు, డిసెంబర్5,ప్రభాతవార్త**



పాడేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా కూతంగి సూరిబాబు పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన సూరిబాబు మాట్లా డుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధి కి తనవంతు కృషి చేస్తానని రైతులకు అన్ని రకాలుగా ఆదుకోవడానికి సహకరిస్తానని చైర్మన్ సూరిబాబు అన్నారు. చైర్మన్‌గా తనను నియమించినందుకు కృషి చేసిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి, ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.నరసింగరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు ఛైర్మన్ సూరిబాబు తెలియజేశారు. చైర్మన్‌గా సూరిబాబు చేత ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సరస్వతి, వైస్ ఎంపిపి కనకలమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, సర్పంచ్లు సీదరి రాంబాబు, వంతల రాంబాబు, సన్నిబాబు, చిట్టిబాబు, సుశీల, చిట్టమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నేడే వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ

7వపేజీ తరువాయి

చేయబడ్డాయి అన్నారు. ఈ పింఛనలను గ్రామ వార్డు వాలంటీర్ల ద్వారా పింఛను మొత్తం పంపిణీ చేయబడుతుందన్నారు. ఈ మొత్తాలను గ్రామ వార్డు సచివాలయాలకు పంపిణీ చేశామని సచివాలయాల ద్వారా వాలంటీర్లు పెన్షనర్లకు వారి ఇంటి వద్ద నేరుగా పెన్షనర్ల చేతికే పెన్షన్ మొత్లాను అందజేస్తారని అన్నారు. ఇందుకోసం 2.66లక్షల మంది వాలంటీర్లు సిద్ధంగా వున్నట్లు తెలిపారు. లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే సందర్భంగాలో గుర్తింపు కోసం బయోమెట్రిక్ ఐరిస్ విధానాలను అమలు చేస్తున్నామని, అలాగే ఆర్‌బిఐఎస్ విధానంను కూడా అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. సాంకేతిక కారణాల వల్ల ఏ ఒక్కరికీ పెన్షన్ అందలేదనే ఫిర్యాదు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. పెన్షన్ మొత్తాలను ఐదు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తి అయ్యేలా వాలంటీర్లను అదేశించామని అన్నారు. డిసెంబర్ 1న వైయస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కి సర్వం సిద్ధం అని, 62.31లక్ష మంది పెన్షనర్లకు 1584.87కోట్లు విడుదల, 17.173అమరావతి భూమిలేని పేదల పింఛన్లు, వైయస్ఆర్ పింఛను కానుకతో పంపిణీ , 2.66లక్షల మంది వాలంటీర్లు ద్వారా ఇంటింటికి పెన్షన్ల పంపిణీ, ఐదు రోజుల్లో నూరుశాతం పెన్షన్లను పంపిణీ చేయాలి, డిఆర్‌డిఎ కాల్ సెంటర్ల ద్వారా పర్యవేక్షణ, ఆర్‌బిబిఎస్ ద్వారా పెన ్షనర్ల ఫేషియల్ అథెంటికేషన్, లబ్దిదారులకు బయోమెట్రిక్ ఐరిస్ విధానం, వంటివి పెన్షన్ల పంపిణీ ప్రక్రియలో 15వేల మంది వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ వార్డు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సెక్రటరీలు, భాగస్వాములు అవుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 26జిల్లాల డిఆర్‌డిఎ కార్యాలయాల్లోని కాల్ సెంటర్ల ద్వారా పెన్షన్ల పంపిణీ ని పర్యవేక్షిస్తామని తెలిపారు.

## 'మహా' నగరమా? కుగ్రామమా..?

7వపేజీ తరువాయి

తెలుస్తోంది. ఈ అపరిశుభ్రతతో పాటు దోమలు వృద్ధి చెందదడంతో.. స్థానిక ప్రజలు అనరోగ్యపాలవుతున్నారు. ఇదే అంశంపై పలుమార్లు అధికారులకు తెలియజేసినా... తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తోంది. మట్టిరోడ్డు మీదుగా డ్రైనేజీ లేక ఆ మురికినీటి నిల్వాలు పేరుకుపోతుండడంతో... ఆ నీటి నిల్వల్లోనే పందులు సంచారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### ఫిర్యాదులు చేస్తున్నా... పట్టించుకోని వైనం

తమ సమస్యలను పట్టించుకోవాలంటూ జీవీఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నా... ఆ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఏడాది కాలంగా ఆయా అధికారులు.. మౌళిక సదుపాయాలు కల్పనకు నిధులులేమి అంటూ కాలాయపన చేస్తున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్న ప్రతీసారి... స్థానిక సచివాలయ సిబ్బందితో పాటు ఇంజనీరింగ్ అధికారులు ఆయా ప్రాంతాన్ని సందర్శించడమే జరుగుతుంది తప్ప.. అభివృద్ధి చేసేది మాత్రం కనిపించడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టిసారించి... తాము అనారోగ్యపాలుకాకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## నేవీ డే ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

7వపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఆరు పథకాలను వర్చ్యువల్‌గా ప్రారంభిస్తారని పేర్కొన్నారు. 2వ తేదీన పూర్తిసా ్థయిలో డెమో రిహార్సల్స్ జరుగుతాయన్నారు. అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. కార ్యక్రమంలో నావెల్ అధికారులు, పోలీసు, జీవీఎంసీ, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలి

7వపేజీ తరువాయి

ఎప్పటికప్పుడు రీడింగ్ తీసి రికార్డుల పుస్తకాల్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. నగరంలోని అగనంపూడిలోని కెబీఆర్ పంపింగ్ హౌస్‌ను, విస్కో వాటర్ ప్లాంట్, గోదావరి పైపులైన్, నరవ, రైవాడ 15 ఎంజిడి, 33 ఎంజీడి ప్లాంట్ మేఘాద్రిగెడ్డ, పద్మనాభపురం రిజర్వాయర్లను పరిశీలించారు. నరవ ప్లాంట్‌లో తాగునీటి రీడింగ్ నమోదు సరిగా నిర్వహించలేదని, చాలా ప్లాంట్లలో సిబ్బంది హాజరు, డ్రెస్ కోడ్ లాంటివి సరిగా అమలయ్యేలా చూడాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇకపై సిబ్బంది హాజరు, త్రాగునీటి రీడింగ్ డ్రెస్‌కోడ్ తదితరులు సిరగా అమలయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఏ షిఫ్ట్‌లో ఎంతమంది విధులు నిర్వహిస్తున్నారో, వారు పని చేస్తున్న విధి విధానాలు అడిగి తెలుసుకొని.. ఇంకా మెరుగైన విధంగా ఎలా పనిచేయాలో సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలో ఎస్ఈ కెవిఎన్ రవి, ఈఈలు ఏడుకొండలు, వెంకటేశ్వరరావు, మాధవరావు, డిఈలు కామేష్, ఎఈ అప్పారావు, రాజ్‌కుమార్‌రెడ్డి, విస్కో మేనేజర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకమ్మ ఆలయంలో రెండో గురువారంకు ఏర్పాట్లు పూర్తి

7వపేజీ తరువాయి

సందర్శించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. వీఐపీల తాకిడి కూడా అధికంగా వుండే అవకాశముండడంతో.. భక్తులకు అసౌకర్యం లేకుండా ఆ వీఐపీలకు అమ్మవారి దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు.

## సమగ్ర భూసర్వేపాస్ పుస్తకములు పంపిణీ కార్యక్రమంలో ముత్తంశెట్టి

7వపేజీ తరువాయి

418 ఈ బి పట్టా దారులకు గానూ వారి భూమి యొక్క ల్యాండ్ పార్సిల్ మ్యాప్ నిర్ధారించడం జరిగింది సదరు పట్టాదారులకు వారి పట్టాదారు పాస్ పుస్తకములు గానూ వారి భూమి యొక్క ల్యాడ్ పార్సిల్ మ్యాప్ నిర్ధారించడం జరిగింది. సదరు పట్టాదారులకు వారి పట్టాదారు పాస్ పుస ్తకములు శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈనేపథ్యంలో ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమగ్ర భూసర్వే ముఖ్యఉద్దేశం మునుపు ఉన్న భూములు హద్దులు ఇప్పుడు జరిగిపోవడం జరుగుతుంది దీని వలన సమస్యలు ఎదుర్కొంటున్నారు. అలాంటివి మరి పునరావృత్తం కాకుండా హద్దులు కొలిచి శాశ్వత భూహక్కు అందించడం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన అని ఇప్పటి వరకూ డిప్ ద్వారా ఆనందరపురం లో 5గ్రామాలకి సర్వే చేసాం 2024 ఏప్రిల్ నెలలోపు పూర్తి చేసి అందరికి పట్టాలు ఇవ్వడం జరుగుతుందని కలెక ్టర్ చెప్పిన విధంగా త్వరలో ఆనందపురం, మండలంకి రెండు పెద్ద యూనివర్సిటీ లు రావడం జరుగుతుందని అంతేకాకుండా 300ఎకరాల్లో ఎంఎస్‌మి 3 పార్కులు కూడా వస్తాయి. రూరల్ పరంగా చూసుకుంటే వైజాగ్ జిల్లాలో ఆనందపుపరం, మొట్ట మొదటి అభివృద్ధి చెందిన ప్రాతంగా ఉంటుంది. కనుక ఎవరూ భూమిని అమ్ముకోవద్దని కోరుతూ అలాగే దబ్బందతోపాటు కొన్ని గ్రామాలు సెల్ టవర్ లేక సమస్యలు ఎదుర్కొంటున్న విషయాన్ని ఏజి తో పరిష్కారం జరుగుతుందని మాట్లాడారు. అనంతరం దబ్బందలో 4150ఎకరాలు భూమి ఇకోజన్ (గ్రీన్ జెన్) లో పడిపోయాయి వాటిని గ్రీన్‌జోన్ నుంచి తొలగించాలని కలెక్టర్‌కి శాశధసభ్యులు కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో కలెక ్టర్ మల్లికార్జునరావు ఆర్డీవో భాస్కర్‌రెడ్డి, యంఆర్వో రామారావు, మండలం యంపిపి వైస్ యంపిపిలు జెడ్పిటిసిలు యంపిటిసి లు సర్పంచ్ లు ఆయా పదవుల్లో ఉన్న వారు నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి డాక్టర్స్ టి 202022ప్రీమియర్ క్రికెట్ లీగ్

7వపేజీ తరువాయి

విశాఖ వేదిక గీతం, వాల్తేర్ రైల్వే క్రికెట్ గ్రౌండ్స్ లో క్రికెట్ నిర్వమించడం ఆనందకరమన్నారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి హాజరై ప్రారంభిస్తారని తెలియజేశారు. ఇందులో ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. డ్రీమ్ ్స అధినేత అనిల్ పెండ్యాల మాట్లాడుతూ టి 20 నిర్వహణ డ్రీమ్స్ స్పోర్ట్స్ డాక్టర్ టి డి ఆర్ రెడ్డి ఆర్తో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో చేపడుతున్నామన్నారు. మొత్తం రెండు రాష్ట్రాల 8ప్రధాన టీములు ఇందులో ఈ తరహా కార్యక్రమాలు ద్వారా మరింతగా సేవలందించేలా చేయడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు. ఆయా టీం షెడ్యూల్ ప్రకారం పోటీలు జరుగుతాయి అన్నారు. డిసెంబర్ 6న గీతం క్రికెట్ గ్రౌండ్స్‌లో గ్రాండ్ ఫినాలే జరుగుతుందని దీనికి రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖామంత్రి గుడివాడ అమర్నాథ్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి ముత్తంశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసిన పంచకర్ల

అల్లిపురం , నవంబర్ 30, ప్రభాతవార్త

భీమిలి శాసనసభ్యులు, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావును బుధవారం ఉదయం సీతమ్మధార లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు కలిసారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు.

## పంచకర్లను కలిసిన వీసం

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులుగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబును రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ ఇటీవల దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ మర్యాదపూర్వకంగా బుధవారం విశాఖలో కలిశారు. పలు రాజకీయ పరమైన విషయాలపై చర్చించారు. అందరం కలిసి కట్టుగా విజయానికి కృషి చేద్దామని, అందుకు సహకరించాలని వీసం పంచకర్లను కోరారు.

## బాధ్యతగా ఉండాలి : కేజిబివి ఆకస్మిక తనిఖీ

### జెసిడివో వెంకటలక్ష్మీ

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త



ప్రతీ ఒక్కరూ పాఠశాల నిర్వాహణ విషయం బాధ్యతగా ఉండాలని సర్వశిక్ష అభియాన్ జీసీడీవో వెంకటలక్ష్మి సూచించారు. బుధవారం నక్కపల్లి కేజీబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలను, మరుగుదొడ్లను పరిశీలించి ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని, నిర్లక్ష్యం వద్దని, శీతాకాలంలో విద్యార్థులకు త్రాగేందుకు వేడి నీళ్ల అందజేయాలని హాస్టల్ నిర్వాహకులకు చెప్పారు. విద్యార్థినులకు మధ్యాహ్నం తయారు చేసిన భోజనాన్ని రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినుల విద్యాపట్ల సబ్జెక్టుల వారీగా బాధ్యత తీసుకుని బోధించాలన్నారు. రికార్డులు తనిఖీ చేసిన జీసీడీవో ప్రిన్సిపాల్ త్రివేణి తోటి ఉపాధ్యాయులను అభినందించారు. అనుమతి లేనిదే ఏ ఒక్కరిని పాఠశాలలోకి అనుమతించవద్దని, బాలికల రెసిడెన్షియల్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు.



## హమాలీలకు పెరిగిన రేట్ల జీవో వర్తింపచేయాలి




ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త

సివిల్ సప్లై ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన కూలి రేట్లు జీవోను వెంటనే వర్తింపచేయాలని ఏఐటియేసీ మండల అధ్యక్షులు బి.బలరాం డిమాండ్ చేశారు. కూలిరేట్ల జీవో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిసిసిలో పని చేస్తున్న హామలీలు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగాఏఐటియూసి మండల అధ్యక్షులు బలరాం మాట్లాడుతూ 2022 జనవరి నెల నుంచి ఎగుమతులు, దిగుమతులు క్వింటా బస్తాకు 3 రూపాయల చొప్పున పెంచుతామని రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు నిర్ణయించి నేటికి అమలు చేయకపోవడంపై అన్యాయం అని తక్షణమే జీవోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హమాలీలు కె.శివగణేష్, పి.సుబ్బారావు, కె.బిశ్వనాథం, కె.పోడ్లం, ఎం.జటన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న మండల సర్వసభ్య సమావేశం

ముంచంగిపుట్టు, నవంబర్ 30 ప్రభాతవార్త

ఈ నెల 5న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో ఎన్.కిరణ్‌కుమార్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన ఉదయం 11 గం.కు సమావేశం మొదలు అవుతుందని, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు హాజరు కావాలని, శాఖల వారీగా అధికారులు పూర్తి సమాచారంతో విధిగా హాజరుకావాలని, గైర్హాజరైతే శాఖపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో కిరణ్‌కుమార్ అన్నారు.

## సంవత్సరానికి చేరిన మత్స్యకారుల శాంతియుత ధర్నా

### నేడు భారీ సభ -ప్రముఖుల రాక- పోరాటం ఆగదు : మత్స్యకారులు




ఫైల్ ఫోటో

నక్కపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త

ఔషధ పరిశ్రమ వ్యర్థజలాలు సముద్రంలోనికి విడిచిపెట్టేందుకు నెలకొల్పే పైపులైన్లు నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన శాంతియుత మత్స్యకారుల ధర్నా గురువారం నాటికి సంవత్సరం కాబోతుంది. గత ఏడాది డిసెంబర్ ఒకటవ తేదీని పైపులైన్లు నిర్మాణాలను వ్యతిరేకిస్తూ రాజయ్యపేట గ్రామ మత్స్యకారులతో పాటు చుట్టు ప్రక్కల మత్స్యకారులు శాంతియుత ధర్నా చేపట్టిన విషయం తెలిసిందే. ఔషధ పరిశ్రమ తీరును నిరసిస్తూ వినూత్న రీతిలో పోరాటాలే కాకుండా తహశీల్దార్ మొదలుకొని ముఖ్యమంత్రి వరకు ప్రతీ ఒక్కరికి వినతిపత్రాలు అందిస్తూ వచ్చారు. ఈ పైపు లైన్లు నెలకొల్పితే పూర్తిగా మత్స్య సంపద దెబ్బతింటుదని, ఎట్టి పరిస్థితుల్లో పైపులేన్లు అదనంగా నెలకొల్పి వద్దయని గతంలో నెలకొల్పిన పైపులైన్లు కారణంగా మత్స్య సంపద పూర్తిగా దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ అనుమతులు లేకుండా పైపులైన్లు నెలకొల్పుతున్నారని శాంతియుత ధర్నాకు పిలుపు నిచ్చి ఆందోళన చేపట్టారు. ఆ ఆందోళన సంవత్సరానికి చేరుకుంది. యాజమాన్యం మాత్రం పైపులైన్లు



ఫైల్ ఫోటో

తొలగించామని ఎటువంటి పైపు లైన్లు నెలకొల్పడం లేదని, ఇప్పటికే వేసిన పైపు లైన్లను స్వచ్ఛందంగా తొలగించామని చెబుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ పైపులైన్లు పూర్తిగా నెలకొల్పమని, ఎటువంటి అనుమతులు ఇవ్వమని చెప్పినప్పుడే ఈ శాంతియుత ధర్నాను విరమిస్తామని భీష్మించడంతో ఈ ఆందోళన సంవత్సరానికి చేరిందంటే అశ్చర్యం ఈ పైపులైన్లు విషయమై నిబంధనలు పాటించలేదని, పర్యావరణం విషయం ఎటువంటి అనుమతులు లేకుండా పైపులైన్లు మూడు అంగుళాలు అక్టోబర్ 2021-21న గుర్తించిన మత్స్యకారులు జిల ఆల అధికారులను సంప్రదించడం, యాజమాన్యం పైపు లైన్లకు ధరఖాస్లు చేయడం, ఆ అనుమతులతో పనులు పూర్తి చేయడం ఇది నిబంధనలకు లోబడి జరగలేదని ఆందోళనకు మత్స్యకారులు సిద్ధమయ్యారు. అ సిద్ధమైన ఆందోళన నేటికి సంవత్సరానికి చేరుకుంది. ఇది ఒక భాగమైతే పర్యావరణాన్ని సక్రమంగా పాటించలేదని వాడిన రసాయనాలు శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెడుతున్నారని ఆరోపణలతో జాతీయ హరిత ట్రిబ్యునల్‌ను సంప్రదించగా ఒక అత్యున్నత కమిటీని నియమించడం, ఆ కమిటీ మత్స్యకారులను, చుట్టుప్రక్కల గ్రామాలను, ఫ్యాక్టరీ పరిసరాలను కలెక్టర్ రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, మత్స్యశాఖ అధికారులు ఆంధ్రా మెడికల్ కళాశాల వైద్యులతో కలిసిన కమిటీ మార్చి 29,30 2022లో పరిశీలించి 311 పేజీల నివేదికను హరిత ట్రిబ్యునల్‌కు అందించడం, ఎన్జీటీ అపరాధ రుసుం విధించడం జరిగిన విషయం తెలిసిందే. ఈ మేరకు నిబంధనలు పూర్తి స్థాయిలో పాటించలేదని పైపులైన్లు పలు గ్రామాల మత్స్యకారులకు నష్టం కలుగుతుందని చెబుతూ ఉద్యమానికి తెరలేపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మత ్స్యకారులు వెనుకడుగు వేయకుండా శాంతియుత ధర్నాకు పక్కగోడను నిర్మించుకుని ఉద్యమిస్తూ వచ్చారు. ఏనాటికైనా ఎన్ని రోజులైనా పోరాటం శాంతియుతంగా కొనసాగిస్తూ మే తప్ప పూర్తిస్థాయిలో హామీలు వచ్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని మత్స్యకారులు చెపుతున్న మాట. డిసెంబర్ ఒకటి 2021లో ప్రారంభమైన మత్స్యకార ఎపిజెఎసి ధర్నాకు మధ్యలో పలికిన రాజకీయ పక్షాలు గురువారం జరిగే సభకు మద్ధతుగా పాల్గొన్నట్లు తెలిసింది. స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, టీడపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జనసేన నాయకులు గెడ్డం బుజ్జి, శివదత్తు, సుందరపు శిడియ కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు తోటనగేష్, లతో పాటు మత్స్యకార జెఎసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొనేటట్టు మత్స్యకార నాయకులు చెబుతున్నారు. మరి సంవత్సరం శాంతియుత ధర్నా కొనసాగుతుందో, పోరాట పంథా మార్చుతారో వేచిచూడాల్సిందే...



ఫైల్ ఫోటో

# అద్భుతంగా వంజంగి మేఘాల కొండలు

### తన్మయం చెందుతున్న పర్యాటకులు -వంజంగి హిల్స్..కొత్తపల్లి జలపాతం పర్యాటక ప్రదేశాలకు పోటెత్తిన వేలాది మంది పర్యాటకులు -పర్యాటకులతో కిటకిటలాడుతున్న వంజంగి మేఘాల కొండలు

పాడేరు, నవంబర్ 20, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా మన్యం ప్రకృతి అందాలకు పుట్టినిల్లు..ఎక్కడ చూసినా ప్రకృతి ప్రసాధించిన సహజ అందాలు పచ్చటి కొండలు..లోయలు,,జలపాతాలు.వలిశపూల అందాలు.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ప్రకృతి సోయగాలు ఇలా అనేక అందాలతో పర్యాటకులను మంత్రముగ్ధుల్ని చేస్తూ మన్యం అందాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. భారత దేశంలో రెండవ కాశ్మీర్‌గా రెండవ ఊటీగా ఖ్యాతి సంపాదించిన మన్యంలో ఉన్న అందాలు ఎంత వర్ణించినా తక్కువే. ఈ చలికాలంలో సీజన్‌లో అయితే మంచు కురుస్తూ..అలాగే వలిశపూల అందాలు పర్యాటకులను మరింత మంత్రముగ్ధుల్ని చేస్తూ ప్రకృతి అందాలు సోయగాలు కనువిందు చేస్తూ మన్యం అందాలు దర్శనం ఇస్తాయి. చలికాలంలో చింతపల్లి మండలం లమ్మసింగి అందాలతో పాటు ఈ ప్రాంతం జీరో డిగ్రీ ఉష్ణోగ్రత నమోదు అవుతూ పర్యాటకులను వింత అనుభూతిని కలిగిస్తూ ఉండటంతో లమ్మసింగి అందాలను తిలకించడానికి రాష్ట్ర నలుమూలల నుంచి పర్యాటకులు వస్తూ వింత అనుభూతిని పొందుతారు. లంబసింగి సమీపంలో పాలసముద్రంలా కొండల మధ్య నుంచి మేఘాలు వెళుతూ కనువిందు చేస్తూ ఉంటాయి. దీంతో లమ్మసింగి ప్రాంతానికి పర్యాటక ప్రదేశంలో ఒకటిగా గుర్తింపు వచ్చింది. అక్కడ పర్యాటకులకుఉండటానికి కాటేజీలు సైతం ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఉదయం పూట మాత్రమే చలికాలంలో దర్శనం ఇచ్చే పాలసముద్రంలా ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది. ఇదిలా ఉండగా పాడేరు మండలం వంజంగి గ్రామ శివారు పోతురాజు కొండ కళ్లాలబైలు ప్రదేశంలో పాలసముంద్రంలా దర్శనం ఇస్తూ పర్యాటకులను ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తూ ఉంది. వేకూవజామున మంచు మేఘాల అందాలతో పాటు కిండలు మధ్య నుంచి మంచు మేఘాల నుంచి ఉదయించే సూర్యడు కిరణాలు ఉదయించే సమయంలో ఆకాశంలో రంగుల వెదజల్లుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శినం ఇస్తూఉంది. దీంతో వంజంగి మేఘాల కొండను సందర్శించడానికి ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా దేశంలోఉన్న వివిద ప్రాంతాల నుంచి పర్యాటకులు వేలాదిగా రావడంతో శని, ఆదివారాల్లో వంజంగి మేఘాల కొండ ప్రాంత మంతా పార్యటకులతో కిక్కిరిసిపోతుంది. ఎంతో అందంగా ఆకర్షణీయంగా కశ్మీర్ కొండల్లో కనిపించే మంచు దృశ్యాలుగా మాదిరిగా మేఘాలు పాల సముద్రంలా వెళుతూ ఎంతో ఆకర్షణీయంగా దర్శనం ఇస్తూ అందర్ని ఆకట్టుకుంటున్నాయి. లమ్మసింగి అందాలకు తలదన్నెలా కళ్లాలబైలు వద్ద దీవుల్లా కొండలు కనిపిస్తూ యద్యలో పాలసముద్రం మాదిరిగా వెండి మబ్బులు జారువారేలా వెళుతూ కనిపింస్తున్న అందాల దృశ్యాలు చూస్తున్న పర్యాటకులకు వింత అనుభూతితో పాటు ఇంత ప్రకృతి అందాలు తిలకించడం తో జన్మ దన్మమయిందని పర్యాటకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ వంజంగి కొండలు అందాలను తనివితీరా చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. పాలసముద్రంలా కనిపిస్తున్న ఈ ప్రకృతి అందాలను తిలకరించడానికి యువత ఈ కళ్లాలబైలు కొండ ప్రదేశానికి పర్యాటకులు బారులు తీరుతున్నారు. పర్యాటకులు రాష్ట్రంలో ఉన్న పలు ప్రాంతాల నుంచి తరలివస్తున్నారు. ఎంతో అహ్లాధకరంగా ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్న పాలసముద్రం దృశ్యాలు, చూపరులకు వింత అనుభూతిని కలిగిస్తున్నాయి. మేఘాలు..నీలిరంగు ఆకాశం రెండూ కలస్తే కనిపించే అందాలు తిలకిస్తే రెండు కళ్లు చాలదు. అంతేకాకుండా ఒక్కోక్క సారి మంచు మేఘాలతో ఆకాశం భూము కలిసిపోయేలా దర్శనం ఇస్తూ ఉంటూ వంజంగి మేఘాల కొండ ఎంతగానో పర్యాటకులను అలరిస్తూ ఉంది. దీవిలో మద్యమద్యలో కనిపించేలా కొండల అందాలు వింత అనపుభూతిని ఇస్తుంది. రానున్న రోజులన్నీ చలి కాలం రోజూ మంచు కురిసే కాలం కాబట్టీ ఈ పాలసముద్రాన్ని తిలకించడానికి పర్యాటకులు సంఖ్యలో రాను రానూ పెరగనుంది. వంజంగి మేఘాల కొండల అందాలు పాలసముంద్రంలా కనిపించే మంచు దృశ్యాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి పర్యాటకులు సుదూర ప్రాంతాల నుంచి వస్తూ వెళుతున్నారు. అయితే ఇక్కడ పర్యాటకులు అనుకూలంగా ఉండేలా రహదారి సదుపాయాలు మౌలిక వసతులు ప్రభుత్వం



కల్పిసే ్త ఈ ప్రాంతం పర్యాటకంగా ఎంతో అభివృద్ధి చెందటమే కాకుండా స్థానిక గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు రానున్నాయి. గత ఏడాది తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో నలుమూలల నుండి వంజంగి కొండలు, మేఘాల అందాలను తిలకించి ఎంజాయ్ చేయడానికి వేలాది మంది పర్యాటకులు వచ్చివెళ్లినట్టు ఈ ప్రాంతీయులు తెలియజేస్తున్నారు. వంజంగి కొండలు, పాలసముంద్రంలా కనిపించే మంచు, మేఘాల దృశ్యాలను సెల్ కెమెరాల్లో బంధిస్తున్న ఎంజాయ్ చేస్తున్నారు. పర్యాటకులు ఈ ప్రాంతానికి కారుల్లో, టూరిస్టు బస్సుల్లో, ద్వీఛక్రవాహనాల్లో పర్యాటకులు రావడంతో వంజంగి రహదారి అంతా పర్యాటకుల వాహనాలతో రద్దీగా మారింది. అయితే పర్యాటక శాఖ లేదా పాడేరు ఐటిడిఎ అధికారులు ఈ ప్రాంతానికి వచ్చె పర్యాటకులకు సౌకర్యాలు కల్పించాల్సి న అవసరం ఉంది. కాటేజీలు నిర్మాణాలు చేపడితే అల్లూరి జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా వంజంగి కొండల అందాలు ఖ్యాతి చెంది ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి లో దూసుకుపోనుందని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వంజంగి మేఘాల కొండలు తిలకించడానికి వచ్చిన పర్యాటకులు పాడేరు పట్టణానికి టిఫిన్లు, భోజనాలకు రావడంతో కాంపెక్లు రోడ్డు అంతా హోటళ్లు వద్ద రోడ్డు అంతా పర్యాటకులతో కిటకిటలాడుతూ ఉంది.

### కొత్తపల్లి జలపాతం వద్ద పోటెత్తిన పర్యాటకులు

జి.మాడుదుల మండలం కొత్తపల్లి జలపాతాన్ని ఆదివారం వేలాది మంది పర్యాటకులు సందర్శించడంతో జలపాతం ప్రదేశంఅంతా పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. జలపాతం అందాలను తిలకిస్తూ పర్యాటకులు తన్మయం చెందుతూ ఎంజాయ్ చేసారు. ఈ ఒక్క రోజే రెండువేల మందికి పైగా పర్యాటకులు సందర్శించినట్టు నిర్వాహాకులు పేర్కొంటున్నారు. కొత్తపల్లి జలపాతం వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేలా కట్టుదిట్టమైన భారీ భద్రతా ఏర్పాట్లను చేసినట్టు నిర్వాహాకులు మేనేజర్ బి.నవీన్, సూపర్‌వైజర్ వి.అభి, రాజు, మొత్తం 21 మంది సిబ ్బంది జాగ్రత్తలు తీసుకున్నారు.

## విశాఖపట్నం - అరకు మధ్య ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, నవంబర్ 30 ప్రభాతవార్త

డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, పర్యాటకులను సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి, ఈస్ట్ కోస్ట్ రైల్వే విశాఖపట్నం అరకు విశాఖపట్నం మధ్య 3 డిసెంబర్ నుంచి 22 వరకు ప్రతీ శని, ఆది వారాల్లో ప్రత్యేక రైళ్లను నడపనున్నట్టు సీనియర్ డివిజినల్ కమర్షియల్ మేనేజర్ ఎకె త్రిపాఠి తెలిపారు. రైలు నెం.08501 విశాఖపట్నం - అరకు ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 డిసెంబర్ వరకు శని ఆదివారాల్లో 8.30 గం.కు విశాఖపట్నంలో బయలు దేరి 11.30 గం.కు అరకు చేరుకుంటుంది. తిరుగు దిశలో రైలు నెం.08502 అరకు విశాఖపట్నం ప్రత్యేక రైలు 3 డిసెంబర్ నుంచి 22 జనవరి వరకు శని ఆది వారం మధ్యాహ్నం 2 గం.కు అరకులో బయలుదేరుతుంది. ఇది విశాఖపట్నం సాయంత్రం 6 గం.కు చేరుకుంటుంది. ఈ జంట రైళ్లలో ఐదు సెకండ్ క్లాస్ కోచ్‌లు, ఏడు జనరల్ క్లాస్ కోచ్‌లు రెండు సెకండ్ క్లాస్ కమ్ లగేజీ కోచ్‌లు ఉంటాయి. ఈ జంట రైల్లు విశాఖపట్నం అరకు స్టేషన్ల మధ్య సింహాచలం, కొత్తవలస, బొర్రాగుహాలు వద్ద ఆగుతాయి అని ఆయన తెలిపారు.

## యువత క్రీడలపై దృష్టి పెట్టాలి : ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి

**రంపచోడవరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ఏజెన్సీలోని క్రీడలపై శ్రద్ధ ఉన్న యువతీ యువకుల ను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవడం జరు గుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే పేర్కొన్నారు. సోమవారంఅల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరులో జరిగిన వివిధ రకాలైన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఐటీడీఏ ప్రాజె క్ట్ అధికారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంప చోడవరం ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే మాట్లాడుతూ జగనన్న క్రీడా సంబరాలు సందర్భంగా రంపచోడవరం డివిజన్ నుండి కొంతమంది పాడేరు యువకులు ఆటల పోటీలకు వెళ్లడం జరి గిందని, కబాడీలో ఫస్ట్ ప్రైజ్ రావడం జరిగిందని, వాలీబాల్ సెకండ్ ప్రైజ్, క్రికెట్ సెకండ్ ప్రైజ్, బాలికల కబాడీలో సెకండ్ ప్రైజ్ రావడం జరిగిందని తెలిపారు. ఇక్కడ గెలుపొందిన టీములు జోనల్ పోటీలకు విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో క్రీడల పోటీలకు వెళ్లవలసి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ఆటల పోటీలలో రంపచోడవరం డివిజన్‌కు ప్రైజులు తీసు కువచ్చిన యువతీ యువకులను ప్రాజెక్ట్ అధికారి అభినందించారు. ఫిజికల్ డైరెక్టర్లు కె.పోతు రాజు, కె.కిషోర్, జి.ఆటోని ఇరువురు కలిసి జోనల్ పోటీలకు వెళ్లే వారికి వివిధ క్రీడాలపై మంచి శిక్షణ ఇవ్వాలని ఆయన తెలిపారు. అనంతరం కబాడీలో ఫస్ట్ ప్రైజ్ తీసుకువచ్చిన వారిని ప్రాజెక్ట్ అధికారి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడి గిరిజన సంక్షేమ శాఖ సిహెచ్.శ్రీనివాసరావు, సూపర్డెంట్ బి.కిషోర్, ఫిజికల్ డైరెక్టర్లు పోతురాజు, కిషోర్, ఆంటోనీ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం ఉద్యోగులకు జీతాలు పెంపు.. జగన్‌కు పాలాభిషేకం

**మాడుగుల డిసెంబర్ 5 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ప్రభుత్వం మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు పెంచుతూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వారంతా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మాడుగుల మండలంలో గల ప్రభుత్వ మద్యం దుకాణ ఉద్యోగులు మాడుగుల బస్టాండ్ ఆవరణలో జగన్ చిత్రప టానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ రామ ధర్మజ గ్రామ సర్పంచ్ కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాసరావు వార్డు మెంబర్లు జే వరహాలు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు బి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అభినందన

**మాడుగుల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వి.మాడు గులలో మైక్రోసాఫ్ట్ సర్టిఫైడ్ కోర్సెస్‌లో అజూరియా ఫండమెంట్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 16 మంది విద్యార్థులను ముగ్గురు కళాశాల సిబ్బందిని కళాశాల ప్రిన్సిపల్ మాడు గుల ఎంపిపి పెదబాబు, సిపిడిసి చైర్మన్ త్రినాథ శ్రీనివాసరావు, మాడుగుల గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఎమ్మార్వో పివి రత్నం విద్యార్థులకు ఓటర్ రిజిస్ట్రేషన్ గురించి అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సివి ఎస్ఎస్ శాస్త్రి, మాడుగుల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెదబాబు, కళాశాల సిపిడిసి చైర్మ న్ దేవరాపల్లి, మాడుగుల సర్పంచి ఎడ్ల కళావతి మాడుగుల ఎమ్మార్వో పివి రత్నం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల జి జయలక్ష్మి, ఇతర ఉపన్యాసకులు షర్మిల పైడిరాజు, సులోచన, రాజు, రామ్ కుమార్, రమణ మూర్తి పాల్గొన్నారు.

## రోడ్డు వేయరూ...

**జి.మాడుగుల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



జి మాడుగుల మండలం వంతాల పంచాయితీ, సొలభం జంక్షన్ నుంచి వంతాల 5 కి.మీ రోడ్డు గత వర్షాలకు పూర్తిగా కొట్టుకు పోయి గోతులు పడి రాక పోకలకు ఇబ్బందికరంగా ఉందని అత్యవసర అంబులెన్స్ రావడానికి కూడా ఇబ్బంది కారంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. రోడ్డు మార్కెట్ యార్డులో మంజురైందని అధికార్లు చెప్పున్నప్పటికీ ఇంత వరకు పనులు ప్రారంభించలేదని ఇప్పటికైన రోడ్డు పనులు చేసి మా ప్రాణాల్ని కాపాడాలని వంతాల పంచాయితీ సర్పంచ్ జి.వెంకట్ తెలిపారు.

## వేతనాలు పెంచడం హర్షణీయం

**చింతపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేస్తున్న వారికి వేతనాలు పెంచడం హర్షణీయమని సూపర్ వైజర్ శ్రావణ కుమార్ అన్నారు. ఇప్పటి వరకు సూపర్ వైజర్లకు రూ.17,500లు, సేల్స్ మేన్‌లకు రూ.15 వేలు వేతనం ఇచ్చేవారు. నేడు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సూపర్ వైజర్లకు రూ.4,500లు, సేల్స్ మేన్‌లకు రూ.3,500లు వేతనాలు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. అందుకు వారు కృతజ్ఞత తెలుపుతూ సర్పంచ్ దురియా పుష్పలత, జెడ్పిటిసి పోతురాజు బాలయ్య, ఎంపిపి అనుషాదేవిలతో కలసి జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ గుర్తింపు లేని వారిని గుర్తించి చేయూత నివ్వడం జగన్ మోహన్ రెడ్డికే సాధ్యమన్నారు. గ్రామ సచివాలయంలో వాలం టీర్ వ్యవస్థను తీసుకు వచ్చి దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రం నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఎంతో మందికి వాలంటీర్ వ్యవస్థ వలన ఉపాధి కల్పించిందన్నారు. వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, చింతపల్లి సర్కిల్ పరిధిలో గల ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపిఎస్ బిసిఎల్) ఎంప్లాయిస్ వెంకటేష్, చిన్న, హరి, కృష్ణ, పీటర్, బాబీ, నాని పాల్గొన్నారు.

## అర్హులకు పట్టాలు ఇవ్వాలి

**చింతపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ప్రభుత్వం పిఎంఏవై జగనన్న ఇల్లుకు రూ.1,80,000లు నుండి 5 లక్షల వరకు పెంచాలని, గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న ఇల్లు బిల్లులు తక్షణమే చెల్లించాలని, పోడు భూములకు సర్వే చేయించి అర్హులైన లబ్దిదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఆగిపోయిన పింఛన్ వెంటనే పునరుద్దరిం చాలని, రద్దయిన జాబు కార్డులు వెంటనే పునరుద్దరించాల ని, కోరుతూ చింతపల్లి మండలం తాహశీల్దారుకు సోమవారం సిపిఐ మండల కార్యదర్శి పెట్ల పోతురాజు అధ్యక్షతలో మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయితీలు పరిధిలోగల ప్రజలందరికి ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఈ డిమాండ్స్ నెరవేర్చడానికి కృషి చెయ్యాలని తెలిపారు. ఈకార్యక్రమంలో మల్లేశ్వరరావు, చిన్నారావు, మాదనరావు కుజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

**చింతపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త**



చింతపల్లి పంచాయితీ అంతర్ల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరు చేశామని సర్పంచ్ దురియా పుష్పలత తెలిపారు. సోమవారం ఆమె జెడ్పిటిసి పోతు రాజు బాలయ్య, ఎంపిపి అనూష దేవితో కలిసి ఈ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. పంచాయితీలో రోడ్డు లేని వీధులలో రోడ్డు వేయడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని దీనిలో భాగంగా ఈ గ్రామంలో ఈ వీధి రోడ్డుకు నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ మండల పార్టీ అధ్యక్షులు మోరి రవి వార్డు మెంబర్లు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులను ఆదుకోవాలని వినతి

**భీమునిపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



రాష్ట్ర వ్యాప్తంగా 34 లక్షల మంది ప్రజలకు జగనన్న ఇల్లు కాలనీల ద్వారా లబ్ది చేకూ ర్చినా ఊరికి దూరంగా ఇవ్వడంవలన, నిర్మా ణ వ్యయం పెరగడం వలన లబ్దిదారులకు ప్రభుత్వం ఇస్తున్న సాయం రూ.1,80,000 సరిపోవని ప్రతి ఇళ్లకు లబ్దిదారునికి రూ.5 లక్షలు ఇచ్చి ఆదుకున్నప్పుడు మాత్రమే ముఖ్యమంత్రి లక్ష్యం నెరవేరుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిల్లి పైడిరాజు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం హయాంలో నిర్మించిన టిడ్కో ఇల్లు వైసీపీ ప్రభుత్వం వచ్చి నాలుగు సం.రాలు గడుస్తున్నా నేటికీ లబ్దిదారులకు స్వాధీనం చెయ్యక పోవడం అన్యాయమని వెంటనే మిగిలిన మౌలిక సదుపాయాలు పూర్తి చేసి వెంటనే అప్పజెప్పాలని పైడిరాజు డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా జీవీఎంసీ, మండల తాహశీల్దార్లకు జీవీఎంసీ భీమిలి కమిషనర్ వెంకటరావుకి వినతిపత్రం ఇచ్చారు. సిపిఐ నాయకులు కసూరి రాంబాబు, తూతిక సోమరాజు, నాలు ఆదినారాయణ, రంగారి ఈశ్వరరావు, శ్యాంసుందర్ జగనన్న ఇల్లు లబ్దిదారులు జి. సాయికుమార్, కె లీలా సుందరి, ఎ పద్మ, కె లక్ష్మి, ఎ వెంకటరావు, ఎ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## జీడి రామారావుకి వైసీపీ నాయకుల పరామర్శ

**దేవీపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి సీనియర్ ఎస్టి నాయకులు జీడి రామా రావు తండ్రి అకాల మరణం చెందినందున దేవీ పట్నం మండల నాయకులు, దేవీపట్నం మండలం వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, వైఎస్ఆర్సిపి నాయకులు కందుల బాబ్జి కుంజం మురళి గారపాటి మురళి తదితరులు పరామర్శించారు.

## ఉత్తమ వైద్యాధికారిగా శైలజ

**ఆనందపురం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ఆనందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారిణి డా.కె.శైలజ విశాఖపట్నం జిల్లా ఉత్తమ వైద్యాధికారి అవార్డ్‌ను జిల్లా కలెక్టర్ మల్లికార్జున రావు చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్ర మంలో ఉత్తమ ప్రతిభ కనపరిచినందుకుగాను ఈ అవార్డు ఇచ్చినట్లు ఆమె తెలిపారు. విశాఖలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారిణి డా.విజయలక్ష్మి పాల్గొని అవార్డుకు ఎంపికైన డాక్టర్ శైలజను అభినందించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, సూపర్‌వైజర్ గోవిందరావు, మిత్రులు శ్రేయోభిలాషులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్‌కు విశిష్ట సేవారత్న పురస్కారం

**భీమునిపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో డిసెంబర్ 5న స్వచ్ఛంద సేవకుల దినోత్సవం సందర్భంగా గత కొన్ని సం.లుగా వెంపాడ వెల్ఫేర్ సొసైటీ, వుయ్ కేర్ యు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా దివ్యాంగులకి, వీధిబాలలకు, వృద్ధులకు, పేద విద్యార్థినీ విద్యార్థులకు, యాచకులకు, మన కుటుంబం చారిటబుల్ ట్రస్ట్ బాలల సంరక్షణ కేంద్రం పిల్లల ఆశ్ర మానికి అందిస్తున్న నిస్వార్థ సేవలకు గాను విశిష్ట సేవారత్న పురస్కా రానికి ఎంపిక చేసినందుకు గాను ఆదరణ వెల్ఫేర్ సొసైటీ బి.మార్కా పురం, ప్రకాశం జిల్లా వారికి వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఫౌండర్ వెంపాడ శ్రీనివాసరెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ల్యాండ్ సర్వే సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల ఆహ్వానం

**భీమునిపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**

స్థానిక నేరెళ్ళవలసలో గల ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ నందు 4 నెలల ల్యాండ్ సర్వే సర్టిఫికెట్ కోర్సు చేయుటకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నారు. 10వ తర గతి చదువుతున్నా గాని లేక పాస్ అయిన వారు రూ.6,000 ఫీజు నందు ఎటువంటి రాయితీ లభించదు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు ఈ నెల 12వ తేదీ లోపు కాలేజీ ప్రిన్సిపల్ కార్యా లయం నందు సంప్రదించి దరఖాస్తు చేయగలరు.

## అగ్ని ప్రమాద బాధితులకు సహాయం

**భీమునిపట్నం, డిసెంబర్ 5, ప్రభాతవార్త**



స్థానిక గొల్లవీధిలో జరిగిన అగ్ని ప్రమాద బాధితురాలు డింగి అప్పలనరసమ్మని భారతీయ జనతాపార్టీ భీమిలి నాయకులు పరామర్శించి నిత్యావసర సరుకులు, నగ దు అందజేశారు. బాధితులను పరామర్శించిన వారిలో బీజేపి భీమిలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కంటుభుక్త రామానాయుడు, జిల్లా మత్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, భీమిలి అర్బన్ మండల అధ్యక్షురాలు కంటుభుక్త సునీత, డివిజన్ కన్వీనర్ బూర అశోక్ కుమార్, మండల ఉపాధ్యక్షురాలు పోలుబోతు విజయ పాల్గొన్నారు.

## మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ

**విశాఖపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



శ్రీరస్తు శుభమస్తు ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీ నుండి 28వ తేదీ వరకు మాలధారణ చేసిన భక్తు లకు చినవాల్తేరు కనకమ్మ అమ్మవారి గుడి వద్ద అన్నప్రసాద వితరణ నిర్వహిస్తునట్టు ట్రస్ట్ సభ్యులు పేర్కొన్నారు. ఈ మేరకు ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 5వ తేదీతో దాదాపు రాష్ట్రంలో అన్ని చోట్ల అన్నదాన కార్య క్రమాలు ముగుస్తున్నాయని మకర విలక్కుకి వెళ్లే స్వాములకు, చండి యాగానికి వెళ్లే భవానీల కు, ధనుర్మాస దీక్షలు చేసే నృసింహ దీక్షాపరులకు, గోవిందులకు అందుబాటులో ఉండే విధంగా ఈ కార్యక్రమం చేపట్టామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ కుమారన్ నంబూద్రి, అధ్యక్షులు తులసీ భాస్కర్, కార్యదర్శి పీలా ప్రేమ్ కిరణ్ జగదీష్, సభ్యులు నాగేశ్వరరావు, జగదీష్, రామకృష్ణ, బొట్టా రాము గురుస్వామి మరియు కనకమ్మ దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గంగాదేవి, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సిపిసీఆర్ ఆదేశాలు అమలు చేసిన కనక మహాలక్ష్మి దేవస్థానం

**విశాఖపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**




మార్గ శిర మాసోత్సవాలు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది భక్తులు, వేలాదిమంది పిల్లలు, బాలింతలు కనక మహాలక్ష్మి అమ్మవారి దర్శనం చేసుకుం టున్న సందర్భంగా పిల్లల హక్కుల పరి రక్షణలో భాగంగా వారి తల్లిదండ్రులకు ఉపయుక్తంగా ఉండేలా దర్శన క్యూలైన్లలో తల్లులు పాలు పెట్టడానికి తగినన్ని ప్రత్యేక షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పిల్లలకు పాలు, ఆహార పదా ర్థాలు అందించడంతో పాటు తాత్కాలిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుతో పాటు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి శిరీష దృష్టికి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొస్తూ ఇటీవల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఆదేశాలు జారీచేశారు. ఈ ఆదేశాలకు అనుగుణంగా కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ఈ.ఓ యుద్ధప్రాతిపదికన అన్ని ఏర్పాట్లు చేశారు. వీటిని సోమవారం ఆలయ ప్రాంగ ణాల్లో కలియదిరిగి పరిశీలించిన సీతారాం సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉత్సవాలు జరుగుతున్న అన్ని రోజుల్లోనూ పిల్లలకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా దేవస్థానం అధికారులు పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచనలు, ఆదేశాలు అమలు చేయడంలో పూర్తిగా సహకరించిన విశాఖ జిల్లా కలెక్టర్‌కు, దేవస్థానం కార్య నిర్వహణ అధికారికి, పాలక మండలి చైర్ పర్సన్‌కు పాలక మండలి సభ్యులకు సీతారాం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు ఎన్.సుబ్రమణ్యం, చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమణి కుమారి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు సత్యవతి, భవాని, సీఆర్పీఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్ పి.శేఖర్, నగర కన్వీనర్ కె.ఎల్లయ్య, దేవాదాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు

**యలమంచిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



గత ఐదు రోజుల పాటు జరిగిన పుస్తక వారోత్సవాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం.సత్య కళావతి సోమవారం ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సం దర్భంగా ఆమె పుస్తక విలువను, అంగ వైకల్యాలు ఉన్నప్పటికి అవన్నీ అసమర్థత లుగా ఆలోచించకుండా చాలామంది అంగవైకల్యం కలిగిన గొప్ప గొప్ప వ్యక్తులు ఎన్నో గొప్ప పుస్తకాలను రచించి వారి సమర్థతను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రాప్ షాప్ యజమాని మృతి

**ఆనందపురం డిసెంబర్5, ప్రభాతవార్త**



మండలంలోని లోడగలవానిపాలెం వద్ద స్క్రాప్ షాప్ నిర్వహిస్తున్న ఉప్పాడ ధర్మరాజు రెడ్డి మృతి చెందాడు. 30సం.ల క్రితం ఉప్పాడ జిమ్మాయ్యారెడ్డి, జిమ్మా దంపతులు జీవన ఉపాధి రీత్యా ఒరిస్సా రాష్ట్రం నుండి ఆనందపురం వచ్చారు. జిమ్మయ్య రెడ్డి పలు కంపెనీ లో పనులు చేస్తూ స్క్రాప్ షాప్ నిర్వహించుకుని జీవనోపాధి పొందే వాడు. తండ్రి మరణానంతరం కుమారుడు ధర్మరాజు రెడ్డి(41) స్క్రాప్ షాప్ నిర్మించుకొని తల్లి భార్య ఇద్దరు పిల్లలతో నివాసం ఉం టున్నారు. ఇలా ఉండగా ఆదివారం రాత్రి తన షాపులో పనిచేసిన ఏసమ్మ అనే మహిళ ఇంటి వద్ద మద్యం సేవించి, నాన్ వెజ్‌తో భోజనం చేసి రాత్రి అక్కడే పడుకున్నారు. తెల్లవారు ఏసమ్మ చూసేసరికి ధర్మరాజు రెడ్డి మృతి చెందాడు. ఏసమ్మ కుటుంబ సభ్యులకు సమాచారం అందిం చింది. మృతుడి భార్య హేమలత భర్త గుండెపోటుతో మరణించాడా లేదా మరే ఇతర కారణాల వల్ల మరణించాడని ఫిర్యాదు చేసింది. మృతుడికి తల్లి జిమ్మమ్మ, కుమారుడు భూపతి, కుమార్తె జీవిత ఉన్నారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు సిఐ రామచంద్ర రావు ఆధ్వర్యంలో ఎస్ శ్యాంసుందర్ దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమ కట్టడాల వలన అతిసారవ్యాధి..కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు

**పద్మనాభం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం తుని వలస గ్రామపంచాయితీలో బీసీ కాలనీలో సిసి రోడ్లను ఆక్రమించి అక్రమ కట్టడాలు కట్టినందున నివాస ప్రాంతాల వద్ద మురుగునీరు వెళ్లే మార్గం లేక ప్రతి ఇంటి వద్ద నిల్వ ఉండుటచే కాలనీలో దుర్గంధం ఏర్పడి పారిశుద్ధ్యం లేకపోవుటచే అతి సార వ్యాధి ప్రబలుతుందని తునివలస సామాజిక కార్యకర్త కంది సత్యం సోమవారం స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ అక్రమ నిర్మాణాలను కట్టుట వలన మురుగు నీరు పోవుటకు మార్గం లేక నిల్వగా ఏర్పడి త్రాగునీరు కూడా కలుషితమైపోతుందని దీనివల్ల గ్రామాల్లో ప్రజలు ఆసుపత్రి పాలై అనారోగ్యమునకు గురై ఆర్థిక నష్టాలకు గురవుతున్నారని ఈ పారిశుద్ధ్యం లోపం వలన అతి సార వ్యాధి వంటి వ్యాధులతో చనిపోయే పరిస్థితి ఏర్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. స్థానిక సచివాలయానికి పోలీస్‌స్టేషన్‌కు మండల కార్యాలయానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని స్పందించవలసిన అధికారులే అక్రమ కట్టడాలను ప్రోత్స హిస్తున్నారని కలెక్టర్‌కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పారిశుద్ధ్యం లోపం లేకుండా చూస్తారని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## బీసీలకు జరుగుతున్న అన్యాయంపై పద్మనాభం తహశీల్దార్‌కు వినతి

**పద్మనాభం డిసెంబర్ 5 ప్రభాతవార్త**



విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పద్మనాభం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ బీసీలపై జరుగుతున్న అన్యాయం గురించి పద్మనాభం తహశీల్దా ర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ వినతిపత్రంలో రాష్ట్ర జనాభాలో 50% పైగా జనాభా ఉన్న బీసీ కులస్తులు గత మూడున్నర సం.ల నుండి తీవ్రమైన అన్యాయానికి గురవు తున్నారని చేతివృత్తులు కులవృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి పురోగతి సర్వనాశనం అయిపోయిందని మత్స్యకారులకు సబ్సిడీపై వలలు పడవల పంపిణీని పునరు ద్ధరించి జీవో నెంబర్ 217న రద్దు చేసి బీసీలకు చిన్న మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటు చేయు టకు రాయితీలను అందించి బీసీ స్టడీ సర్కిల్‌కు పూర్వ వైభవం కల్పించి బీసీ నేతలపై ప్రభు త్వం పెడుతున్న అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుల కే రమణ, మాజీ ఎంపీపీ కే లీలావతి మాజీ జెడ్పిటిసి కేదాము మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షులు కే సత్యనారాయణ సీనియర్ నాయకులు మజ్జి నందేశ్ పద్మనాభం ఎంపీటీసీ కే లక్ష్మి వెంకటాపురం సర్పంచ్ రమణ తెలుగుదేశం సీనియర్ నాయకులు కే ఎర్నా నాయుడు నాయకులు కే సుమంత్ ఎక్స్ సర్పంచ్ ఆర్ సన్యాసిరావు గెద్ద ప్రసాద్ విలాస్కాన్ పాలెం టిడిపి సీనియర్ నాయకులు శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.



## లింగవివక్షతపై ర్యాలీ

**పద్మనాభం డిసెంబర్ 5 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో జెండర్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు పద్మనాభం ఏపిఎం ప్రభాకర్ తెలిపారు. జెండర్ వారోత్సవంలో భాగంగా ప్రతి 23 నవంబర్ నుండి 22 డిసెంబర్ వరకు గ్రామాలలో వారానికి ఒక విషయంపై లింగ వివక్షత బాల్య వివాహాలు గృహహింస నేరాల నుండి పిల్లల రక్షణ అనే నాలుగు రకాల నినాదంతో తల్లిదండ్రులు, బాల బాలికలకు పూర్తి అవగాహన కార్యక్రమం కల్పించడం జరుగు తుందని ఏపీఎం వి ప్రభాకర్ తెలియజేశారు. పద్మనాభం ఎంపీడీవో శ్రీమతి రాధా మాట్లాడుతూ ఆడ, మగ అనే తారతమ్యం భేదం లేకుండా అందరికీ సమాన హక్కులు కల్పించాలని తెలియజేశారు. వైఎస్సార్ క్రాంతి సిబ్బంది వివోఏలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న గృహ లబ్ధిదారులకు రూ.5 లక్షలు కేటాయించాలి : సిపిఐ

**పాడేరు,డిసెంబర్ 5,ప్రభాతవార్త**



సిపిఐ పార్టీ ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు జగనన్న గృహ నిర్మాణాలకు లబ్ధిదారులకు రూ.5 లక్షలు కేటా యించాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ జె శివ శ్రీనివాస్‌కి వినతి పత్రం సిపిఐ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి పి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు మంజూరు చేసిన స్థలంలో ఇంటి నిర్మాణానికి రూ.1,80,000 మాత్రమే ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ డబ్బు ఇంటి నిర్మా ణానికి ఏ మాత్రం సరిపోదని ఐదు లక్షలతో పక్క ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జాయింట్ కలెక్టర్‌కి వినతి ఇవ్వడం జరిగింది. మహిళా సమైక్య జిల్లా నాయకురాలు డి డిమలమ్మ, సిపిఐ పార్టీ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ, ఏఐటీయూసీ అల్లూరి జిల్లా కార్యదర్శి అమర్, నూక నాయుడు, కనక రత్నం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి : ఎంపీపీ అరిసెల సీతమ్మ

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



పంచాయితీల్లో జరిగే అభివృద్ధి పనుల్లో ప్రజాప్రతి నిధులను భాగస్వామ్యం చేయాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ అరి సెల సీతమ్మ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం సోమవారం జరిగింది. శాఖల వారీగా మండల స్థాయి అధికారులు జరుగుతున్న అభివృద్ధి పనులను వివరించారు. ఎంపీటీసీ, సర్పంచ్‌లు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ పథకాలపై అధికారుల పర్యవేక్షణ కొరవడడం, ఇంజనీరింగ్ అధికారులు అందుబాటులో లేకపోవడం తదితర సమస్యలపై సభ్యులు ప్రశ్నలు సంధించారు. ఉపాధ్యాయులు మారు మూల ప్రాంతాల్లో సమయానికి హాజరు కావడంలేదని ఇలా ఉంటే ఎలా అని రంగబ యలు సర్పంచ్ ధనియా ఎంఈవో చెల్లయ్యను నిలదీశారు. దీనితో స్పందించిన ఎంఈవో మాట్లాడుతూ అలాంటి పరిస్థితులు ఉంటే వెంటనే తమకు సమాచారం అందివ్వాలని తెలిపారు. వైస్ ఎంపీపీలు సత్యనారాయణ, భాగ్యవతి, ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్, ఎస్ఐ రవీం ద్ర, ఏవో మోహన్‌రావు, జీసీసీ మేనేజర్ మోహన్, ఎటిడబ్ల్యూవో స్వర్ణలత, విద్యుత్‌శాఖ ఏఈఈ ప్రభాకర్, పిఆర్ ఏఈఈ గోపాలకృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ లీలాకృష్ణ, ఏపివో సూరిబాబు, హెచ్‌వో పద్మపాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో కొత్త ఆలోచనలకు నాంది సైన్స్ ఫెయిర్

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



విద్యార్థులలో కొత్త ఆలోచనలకు నాంది సైన్స్ ఫెయిర్ అని హెచ్‌ఎం మాణిక్యాలరావు అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల-1లో స్కూల్ కాంప్లెక్స్ స్థాయి గిరి విజ్ఞాన సంబరాల పేరిట సైన్స్ ఫెయిర్‌ను సోమవారం ఉపాధ్యాయులు నిర్వహించారు. ఆ పాఠశాల హెచ్‌ఎం మాణిక్యాలరావు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గిరిజన విద్యార్థులు సాంఘిక శాస్త్రం, గణితశాస్త్రం, వృక్ష శాస్త్రం నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు మధుసూదన్, భాగత్‌రాం, ధనుంజయ, శ్రీను, శేఖర్, సీఆర్పీ గౌరీలు పాల్గొన్నారు.

## గతంలో నిలిచిన ఇళ్లకు బిల్లులు చెల్లించాలి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



గతంలో నిలిచిన పీఎంవై, ఎన్టీఆర్ ఇల్లులకు, బిల్లులు చెల్లించాలని వైస్ ఎంపీపీ పి.సత్య నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలో గల వనుగుమ్మ పంచాయితీ కిరంబో, దిమినిపుట్టు గ్రామాలకు చెందిన గిరిజనులు, వైస్‌ఎంపీపీ, గిరిజన సంఘం నేతలు స్థానిక ఎంపీడీవో కిరణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. వైస్‌ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ పిఎంవై, ఎన్టీఆర్ గృహాలు కొంతమంది పూర్తిచేయగా, మరి కొంతమందికి పునాది స్థాయిలోనే నిలిచిపోయాయని వెంటనే వాటికి బిల్లులు చెల్లించాలని కోరారు. సర్పంచ్ త్రినాథ్, గిరిజన సంఘం జిల్లా నేత ఎంఎం శ్రీను పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబును సన్మానిస్తున్న ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులు

**పాడేరు, డిసెంబర్ 5,ప్రభాతవార్త**



పాడేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా భాద్యతలు చేపట్టిన కుతం గు సూరిబాబును పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఏపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డా.తమర్భ నరసింగ రావు శాలువా కప్పి ఘనంగా సత్కరిం చారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి దిశ గా పాయనించాలని కమిటీకి మంచి పేరు తీసుకువచ్చి రైతుల అభివృద్ధికి కృషిచేయాలని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ సరస్వతి, వైస్ ఎంపిపి కనకలమ్మ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గబ్బాడ రాజారావు, సర్పంచ్లు సిదరి రాంబాబు, వంతల రాంబాబు, సన్నిబాబు, చిట్టిబాబు, సుశీల, చిట్టమ్మ, ఎంపీటీసీలు, సర్పంచ్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జయహో బీసీ సభను విజయవంతం చేయండి





శ్రీకాకుళం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

డిసెంబర్ 7వ తేదీన విజయవాడలో జరగనున్న బీసీ జయహో కార్యక్రమానికి సంబంధించి టెక్కలిలో ఎంఎల్సి, టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించన సమావేశానికి వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గం పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి హాజరయ్యారు. గత ప్రభుత్వంలో బీసీలు అంటే బ్యాక్‌వర్డ్ క్యాస్ట్‌గా గుర్తించారని మన ప్రభుత్వంలో బీసీలు అంటే బ్యాక్ బోన్‌గా గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి బీసీలంతా రుణపడి ఉండాలని వైఎస్సార్ సీపీ టెక్కలి నియోజకవర్గ పరిశీలకుడు కాయల వెంకటరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్సి దువ్వాడ మాట్లాడుతూ పెద్దఎత్తున నియోజకవర్గ బిసి నాయకులు అంతా జయహో బీసీ మహాసభకు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల జెడ్పీటిసిలు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, సర్పంచ్‌లు, పిఎసిఎస్ అధ్యక్షులు, వివిధ కార్పోరేసణ్ డైరెక్టర్లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, మండల కన్వీనర్లు, బిసి నాయకులు పాల్గొన్నారు.

# ఒండ్రుజోలలో 'జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష' సర్వేపై గ్రామసభ

కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఒండ్రుజోల పంచాయతీ సచివాలయంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ స్థానిక సర్పంచ్ గంధవరపు ఈశ్వరిల ఆధ్వర్యంలో సోమవారం వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష సర్వేపై పలువురు రైతులు, గ్రామస్తులతో గ్రామసభ నిర్వహించారు. ఈ మేరకు జగనన్న భూహక్కు భూరక్ష సర్వేపై రైతులతో మాట్లాడారు. అలాగే సిఎం జగన్మోహన్‌రెడ్డి తెలిపినట్లు వందేళ్ల తర్వాత భూసర్వే జరుగుతుందంటూ పారదర్శకంగా భూసర్వే జరగాలని పలువురు రైతులు సూచించారు. దీంతో పాటు విఎఎ మాట్లాడుతూ రైతులంతా తాము పండించే ధాన్యాన్ని దళారీదారుల పాల్పడకుండా రైతు భరోసా కేంద్రాల్లో అమ్మకాలు జరపాలని తెలుపుతూ ధాన్యం అమ్మకాల్లో రైతులు తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి విఎఎ వివరించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, పంచాయతీ సర్పంచ్ గంధవరపు ఈశ్వరి, సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర, కార్యదర్శి ఢిల్లేశ్వరరావు, విఆర్వో ఎ.హరిహరరావు, విఎఎ బూరళ్ల సౌజన్య, సర్వేయర్ తమ్మినేని ఉమామహేశ్వరరావు, వైకాపా నేత వరహాలింగం, రైతులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

# బీసీల ఆత్మీయ సమావేశం



హిరమండలం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న జయహో బిసి మహాసభ విజయవంతం చేయడంలో భాగంగా పాతపట్నం మండల కేంద్రంలోని స్థానిక శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ఆధ్వర్యంలో పాతపట్నం నియోజకవర్గ పరిశీలకులు పి.వి.సూర్యనారాయణరాజు, నెల్లిమర్ల ఎమ్మెల్యే సురేష్‌బాబు ముఖ్యఅతిథిగా బీసీల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

# ఘనంగా ప్రపంచ నేల దినోత్సవ ర్యాలీ

పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ప్రపంచ నేల దినోత్సవం సందర్భంగా పాతపట్నం మండలం శోభ పంచాయతీ కొమ్మలగూడ గ్రామంలో ప్రపంచ నేల దినోత్సవ ర్యాలీ కోఆర్డినేటర్ జి.జగన్నాథం ఆధ్వర్యంలో జరిగింది. భూమిని రక్షిద్దాం నేలను కాపాడుకుందాం, కాలుష్యాన్ని నివారిద్దాం, మానవాళితో పాటు సమస్త కోటి జీవరాశుల జీవన స్థితిగతులు ఈ నేలపై ఈ భూమిపై ఉండని భవిష్యత్తులో అందరూ బ్రతకాలంటే భూమిని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

# 9వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీలు

పలాస, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పలాస మున్సిపాలిటీలో న్యూ ఆంధ్ర బాడీ బిల్డర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 9వ మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ రాష్ట్రస్థాయి పోటీలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ పోటీలు కోసం మాట్లాడే ముందు మనం మన జిల్లా వెన్నె తెల్పిన కోడి రామ్మూర్తి కోసం మాట్లాడుకోవాలి, అలాగే మన జిల్లా మరో ఆణిముత్యం కరణం మల్లీశ్వరి కోసం కూడా మాట్లాడుకోవాలని అన్నారు. అంతే కాకుండా మన నియోజకవర్గం నుంచి ఎంతో మంది బాడీ బిల్డింగ్ మరియు ఇతర క్రీడల్లో రాణిస్తూ రాష్ట్ర కీర్తితో పాటు దేశ కీర్తిని పెంపొందించేలా ముందుకుపోతున్నారని మంత్రి తెలిపారు. బాడీ బిల్డింగ్ చేసేవారు నిజాయితీగా శారీర ధృఢత్వం సాధించుకోవాలని సూచించారు. యువతలో క్రీడలను ప్రోత్సహించడం చాలా ఆనందంగా ఉందని పోటీలను నిర్వహించిన యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరితో పాటు మున్సిపల్ చైర్పర్సన్ బల్ల గిరిబాబు, వైస్‌చైర్మన్ మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డబ్బీరు భవాని శంకర్, స్థానిక కౌన్సిలర్ బెల్లాల శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బేతాళపురం వాసికి అరుదైన అవకాశం

మందస, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఎచ్చెర్ల మండలం ఎస్ఎస్‌పురం సెంచూరియన్ అగ్రికల్చర్ కాలేజీలో మందస మండలం బేతాళపురం పంచాయతీ గ్రామ నివాసి బత్తిని లక్ష్మణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ఇంటర్నేషనల్ నేల దినోత్సవం సందర్భంగా బత్తిని లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ కె.మోహన్ మాట్లాడుతూ నేల దినోత్సవం చాలా ముఖ్యమైన దినోత్సవం. 2015 సంవత్సరాన్ని అంతర్జాతీయ నేలల సంవత్సరంగా ప్రకటించారు. ఏటా నేల దినోత్సవం నాడు విద్యార్థులకు దీనిపై అవగాహన కలిగిస్తున్నారు. దీనిపై అవగాహన కలిగిస్తున్నారు. నేలను కాపాడకపోతే చెట్టు పెరగనిని, పంటలు పండవని విషయాన్ని గుర్తు చేశారు. నేలన్ని తల్లిగా చూస్తాం అలాంటి తల్లికి రసాయనాలతో నాశనం చేస్తున్నాము. కావున నేలను కాపాడుకోవల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఎపి హార్టికల్చర్ బోర్డ్ మెంబర్ బత్తిని లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రస్తుతం భూమి పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రోజు లక్షల టన్నుల చెత్త భూమిపై పేరుకుపోతుంది. ప్లాస్టిక్ వాడకం భూమికి హానికరంగా మారింది. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు, విద్యార్థులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తోంది

ఆమదాలవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త



రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు మధ్యవర్తులు, దళారులను నమ్మవద్దని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియను శ్రీకారం చుట్టిందని అన్నారు. సోమవారం ఆమదాలవలస ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈక్రాప్ చేసుకున్న ప్రతి రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తామన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులకు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. దళారులు, మధ్యవర్తులు, మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకుండా గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు నేరుగా విక్రయించుకోవాలన్నారు. రైతులు తాము పండించిన పంటను కనీసం మద్దతు ధరకు ప్రభుత్వమే తీసుకోవడం జరుగుతుందన్నారు. ధాన్యం సాధారణ రకం క్వింటాలు 2040 రూపాయలుగాను గ్రేడ్ ఎ రకం 2060 రూపాయలుగాను ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించిందని, రైతులు మద్దతు ధర పొందేందుకు కావల్సిన నాణ్యత ప్రమాణాలను పాటించి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజుల్లోపు వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు అన్యాయం

కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర జనాభాలో 50శాతంకు పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు గత మూడున్నర సంవత్సరాల నుంచి తీవ్రమైన అన్యాయం జరుగుతుందని టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు బోయిన రమేష్, సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావులు అన్నారు. సోమవారం ఇదేం ఖర్మ బీసీలకు అన్న కార్యక్రమం టీడీపీ శ్రేణులు చేపట్టారు. ముందుగా కొత్తపేట నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు పలు నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి తహశీల్దార్ ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేశారు. చేతివృత్తులు, కులవృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయిందన్నారు. బిసి హక్కులుగా పొందాల్సిన సబ్‌ప్లాన్ నిధుల నుంచి స్థానిక సంస్థల రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాధరణకు దగాకు గురౌతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు కారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, సాసుమంతు ఆనందరావు, కోరాడ గోవిందరావు, పట్ట సింహాచలం, మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, దేవాది సింహాద్రితోపాటు వాన లక్ష్మి, ముద్ద రాందాసు, కొర్రాయి ధర్మరావు, రోణంకి లీలామోహన్ తదితరులు ఉన్నారు.

# రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల పొదలు తొలగించండి

కోటబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం పరిధిలోని పాకివలస గ్రామం నుంచి కొత్తపల్లి గ్రామం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపొదలు తొలగించాలని టెక్కలి నియోజకవర్గం టిఎన్‌టియుసి అధ్యక్షుడు జి.నర్సింగరావు ఆధ్వర్యంలో పలువురు ఆటో డ్రైవర్లు స్థానిక మండల పరిషత్ సూపరింటెండెంట్ ఎస్.రాజేశ్వరమ్మకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆ రోడ్డులో ముళ్లపొదలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల మలుపుల వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు దగ్గరకు వచ్చే వరకు కనబడడం లేదని దాని వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, స్పీడు బ్రేకర్లు సగం సగం వున్నాయని పూర్తిగా తీసివేసినా లేదా మొత్తం ఈ చివర నుంచి రోడ్డు చివర వరకు వేసినా ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ వినతిపత్రం ఇచ్చిన వారిలో బి.రమణ, ఎస్.శ్రీను, తదితరులు ఉన్నారు.

# వలసలను అరికట్టడమే లక్ష్యం



జలుమూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

గ్రామాల్లో వలసలను నివారించాలంటే ఉపాధి పనులకు ముందు ప్రణాళిక ఎంతో అవసరమని ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిటిసిలకు, సర్పంచ్‌లకు, నాలుగు రోజులు శిక్షణా కార్యక్రమంలో ఉపాధిహామీ సిబ్బందితో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి చూపించడం ద్వారా వలసలను నివారించవచ్చునన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ మౌలిక వసతుల కల్పన, జలవనరులను పునరుద్దరించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఎంపిపి వాన గోపి వేతన దారులకు గరిష్టంగా 257 రూపాయలు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. లేబర్ కాంపోనెంట్ పనులు ఎంత మేర జరిగితే ఆ స్థాయిలోనే మెటీరియల్ పనులు చేపట్టాలన్నారు. ఎపిఓ నారాయణరావు ఉపాధిహామీ పథకం లక్ష్యం గురించి వివరించారు. ఎఓ కె.సురేష్ పాడి ప్రొక్యూర్‌మెంట్ గురించి వివరించి తెలిపారు. ఐసిడిఎస్ పథకం ద్వారా అందుతున్న పోషక విలువలు గురించి సూపర్‌వైజర్ సుజాత తెలిపారు. ప్రతి వెయ్యి జనాభాకు ఒక అంగన్వాడీ సెంటర్ ఉంటుందని మండలంలో98 సెంటర్లు, 5 మినీ అంగన్వాడీ సెంటర్లు కలవని తెలిపారు. అదే విధంగా బిసి మహాసభను విజయవంతం చేయాలని ధర్మాన కృష్ణదాసు తెలిపారు. బిసిల పక్షపాతి సిఎం వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి అని బిసి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. 7వ తేదీన విజయవాడలో తలపెట్టిన జయహో బిసి మహాసభకు ప్రతి ఒక్కరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. బిసిలందరూ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, ప్రత్యేక సలహాదారు పైడి విఠల్, పిఎసిఎస్ అధ్యక్షులు ముసలినాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బి.లక్ష్మణరావు, సర్పంచులు బి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, ఆర్.సుధారాణి, కూన రమణ, నేతాజీ, ధర్మాన రమణమూర్తి, దామ మన్మథరావు, పంచిరెడ్డి రామచంద్రరావు, ఎంపిటిసి ప్రతినిధి పి.విజయకుమార్, వైసిపి నాయకులు కునుసు సీతారాం, భాస్కరరావు, వెంకటరమణ, శ్యాం, కరంజి కూర్మారావు, గోవిందరావు, బోర సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# వాన కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే 'కలమట'

కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం సోమరాజపురం గ్రామం మాజీ సర్పంచ్ వాన సర్వేశ్వరరావు సోదరుడు ఇటీవల మరణించిన సంగతి అందరికీ తెల్సిందే. ఈ మేరకు విషయాన్ని తెలుసుకున్న పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి సోమవారం తన అనుచరులతో కలిసి వాన కుటుంబాన్ని పరామర్శించారు. వాన కుటుంబంలో జరిగిన ఘటనకు కలమట చింతిస్తూ మాజీ సర్పంచ్ సర్వేశ్వరరావు సోదరుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కలమట వెంట పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# జూనియర్ కళాశాలలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాజాత



కొత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో శ్రీనివాస కళాబృందం శ్రీకాకుళం వారిచే హెచ్ఐవి ఎయిడ్స్‌పై కళాజాత రూపంలో వీధినాటిక ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ బారిన పడకుండా తీసుకోవల్సిన ముందస్తు జాగ్రత్తలపై వీధినాటిక ద్వారా అవగాహన కల్పించారు. అంత కంటే ముందు సామాజిక ఆరోగ్య కేంద్రం ఐసిటిసి కౌన్సిలర్ సిహెచ్.భాస్కరరావు హెచ్ఐవి ఎయిడ్స్ గురించి వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.రవికుమార్ లింక్ వర్కర్స్ సర్వేశ్వరరావు, లత, అంగన్వాడీ వర్కర్లు, నిర్మల జలజ ఆశా కార్యకర్తలు, రేసి రవణమ్మ, రాకోటి రత్నకుమారిలతోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా లక్ష దీపారాధన



సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రం సంతబొమ్మాళిలో పంచముఖంజనేయస్వామి, గోదావరి పోలమ్మతల్లి ఆలయం ఆవరణలో సోమవారం లక్ష దీపారాధన కన్నుల పండువగా జరిగింది. హనుమాన్ భక్తులు ప్రతీ ఏటా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గ్రామస్తులు సహకారం అందిస్తున్నారు. ముఖ్యంగా మహిళా భక్తులు ఈ కార్యక్రమంలో ఎకు ్కవగా పాల్గొన్నారు. హనుమాన్ వ్రతం వార్షికోత్సవ సందర్భంగా సాయంత్రం 7 నుంచి 8 గంటల వరకు కొనసాగింది. స్థానిక హనుమాన్, దుర్గామాత దీక్ష భక్తులు గోదావరి పోలమ్మతల్లి ఆలయ కమిటీ సభ్యులు, యువతి యువకులు సేవలు అందించారు.

# బిసి మహాసభను విజయవంతం చేద్దాం

పాతపట్నం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



7వ తేదీ విజయవాడలో నిర్వహించనున్న జయహో బిసి మహాసభను విజయవంతం చేయాలని విజయనగరం ఎమ్మెల్సీ, పాతపట్నం నియోజకవర్గం పరిశీలకులు పివిసూర్యనారాయణరాజు అన్నారు. పాతపట్నంలో స్థానిక శాసనసభ్యురాలు క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గస్థాయి బీసీల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల కోసం వేల కోట్ల నిధులు వెచ్చించి బీసీల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రతి బిసి సంఘానికి ఒక చైర్మన్‌ను నియమిస్తూ వెనుకబడిన మరియు బిసి కులాల సంక్షేమాన్ని బలోపేతం చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ బిసి సభలో హాజరై విజయవంతం చేయాలని వైఎస్సార్ శ్రేణులను కోరారు. అనంతరం జయహో బిసి మహాసభ పోస్టర్లును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, పిఎసిఎస్ అధ్యక్షులు ఎం.శ్యామసుందరరావు, ఎఎంసి చైర్మన్ కొండల అర్జునరావుతో పాటు నియోజకవర్గ ఐదు మండలాల నుంచి ఎంపిపిలు జెడ్పీటిసిలు, ఎఎంసి చైర్మన్లు, పిఎసిఎస్ అధ్యక్షులు, కార్పోరేషన్ డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సంతబొమ్మాళి ఎస్సై మధుసూదనరావు అన్నారు. సోమవారం సాయంత్రం సంతబొమ్మాళిలో బస్టాండ్‌లో ఆటోడ్రైవర్లుకు, ప్రజలకు అవగాహన కల్పించారు. వాహన చోదకులు ప్రయాణీకులతో స్నేహపూర్వకంగా మెలగాలని ఎస్సై సూచించారు. విధిగా చోదకులు తప్పనిసరిగా నడుపుతున్న వాహనాలకు సంబంధించిన రికార్డులు మెంటైన్ చేయాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్‌లు, ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# వినాశనం తప్ప అభివృద్ధి శూన్యం

జలుమూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



చల్లవానిపేటలో సర్పంచ్ పంచిరెడ్డి రామచంద్రరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ మూడున్నరేళ్ల పాలనలో అన్ని రంగాల్లో వినాశనం తప్ప అభివృద్ధి శూన్యమని అన్నారు. ప్రత్యేక హోదా నుంచి సిపిఎస్ రద్దు, పెట్రోలు, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలను పెంచి అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని ఓడించి చంద్రబాబును మరలా సిఎంగా చేస్తే అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేంద్రనాయుడు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బగ్గు గోవిందరావు, నియోజకవర్గ రైతు కమిటీ అధ్యక్షులు పంచిరెడ్డి రామచంద్రరావు, మండల తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అదే విధంగా గుండ రామకృష్ణ, సర్పంచ్ వాన రవీంద్ర, బోడాల బాలకృష్ణ, రెడ్డి జయరాం, రేగాన సత్యన్నారాయణ, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎంఇఓ ఆకస్మిక తనిఖీ



సంతబొమ్మాళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయులు బోధన ద్వారా విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఎలా ఉన్నాయోవిద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రికార్డులను, పరిసరాలనుపరిశీలించారు. ఆయనతో పాటు హెచ్ఎం వెంకటరమణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చే పిహెచ్‌సి భవనం ప్రారంభం

సారవకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త



సారవకోట మండలం చిన్న కిట్టాలపాడు బొంతు జంక్షన్ వద్ద రూ.188 లక్షలు నాడు నేడు గ్రాంటు నిధుల నుంచి నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాసు చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. అనంతరం మండలంలో 12 గ్రామాల్లో భూరీసర్వే చేసిన 794 మందికి భూహక్కు పత్రాలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం సిఎం జగన్మోహన్‌రెడ్డి చేతసిన సంక్షేమ పథకాలు అమలుపై ప్రసంగించారు. డిఎంఅండ్‌హెచ్ఓ మీనాక్షి మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రులలో అన్ని కేటగిరి పోస్టులు భర్తీ ఈ ప్రభుత్వం చేసిందన్నారు. జిల్లాలో 14 పిహెచ్‌సిలు కొత్తవి మంజూరు కాగా మొట్టమొదటగా ఈ భవనం ప్రారంభించారన్నారు. 57 పిహెచ్‌సిలు మరమ్మతు పనులు జరుగుతున్నాయన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి కొనుగోలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కూర్మినాయుడు, జెడ్పీటిసి నాగేశ్వరి, వైస్ ఎంపిపిలు, స్థానిక సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, డిసిసిబి చైర్మన్ రాజేశ్వరరావు, ఆర్అండ్‌బి ఇఇ, డిఇ, పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బిసిలకు న్యాయం చేయాలి



ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో అణగదొక్కుతున్న బిసిలకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో నిరసన తెలియజేస్తూ తహశీల్దార్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. గత మూడున్నర సంవత్సరాలుగా చేతివృత్తుల వారు అన్యాయానికి గురౌతున్నారని, సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పడుతున్నాయని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రద్దు చేసిన 10శాతం రిజర్వేషన్లును పునరుద్దరించాలని సబ్‌ప్లాన్ నిధులు వినియోగించాలని, 56 బిసి కార్పోరేషన్‌లకు నిధులు కేటాయించాలని కోరారు. విదేశీ విద్యా పథకాన్ని షరతులు లేకుండా కొనసాగించాలని, వైస్‌చాన్సలర్ పోస్టుల్లో 34 శాతం బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మారావు, ఆశి లీలారాణి, పత్రి తవిటయ్య, నందికి జాని, సాలిన ఢిల్లీ, సాడి సహదేవరెడ్డి, కాళ్ల అర్జున్, సంతోష్ రథో, గిలాయి కృష్ణ, ఎండి గిలాని, సాలిన జగదీష్, బోరుభద్ర లోహిదాసు, పూనా సంతోష్‌కుమార్, ఆశి రామకృష్ణ, నాగరాజు, కొండ శంకర్‌రెడ్డి, నందిగాం కోటి, తదితరులు పాల్గొన్నారు.

# చేపల మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మండలం ఈదుపురం పంచాయతీలో చేపల మార్కెట్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. భవనాలు అసంపూర్తిగా ఉండడంతో 5లక్షల రూపాయల అంచనాలతో మండల పరిషత్ నిధుల నుంచి పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించారు. జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, సర్పంచ్ నర్తు వరప్రసాద్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దువ్వు వివేకానందరెడ్డి, నర్తు ప్రేమ్‌కుమార్, మురా బెహరా, గయా రామచంద్రబెహరా, సతీష్‌రెడ్డి, బొనమాళి బెహరా, చందు, ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతిలో పుస్తక వారోత్సవం



ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో పుస్తక వారోత్సవ కార్యక్రమం జరిగింది. హెచ్ఎం జికెనాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తక పఠనం గురించి వివరించారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక హనుమత్ వ్రతములు

ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



స్థానిక కోదండరామస్వామి ఆలయంలో సామూహిక హనుమత్ వ్రతములు నిర్వహించారు. ప్రసన్నాంజనేయ పీఠం వద్ద రాంప్రసాద్ సిద్ధాంతి వ్రతములు నిర్వహించారు. గత 40 ఏళ్లుగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త ప్రత్తి లక్ష్మి చెప్పారు. 38 జంటలు పూజల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమాల్లో శ్రీనివాస ఆచార్యులు, రామతేజ ఆచార్యులు, పద్మకుమార్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మున్సిపాలిటీలో ఫాగింగ్ యంత్రం వినియోగం

ఇచ్ఛాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మున్సిపాలిటీలో ఎట్టకేలకు ఫాగింగ్ యంత్రాలను వినియోగంలోకి తీసుకు వచ్చారు. గత ఆరు సంవత్సరాలుగా ఫాగింగ్ పరికరాలు మూలన పడడంతో దోమల బెడద అధికమైంది. సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అన్‌టైడ్ గ్రాంట్‌తో సుమారు 15లక్షల రూపాయలతో రెండు ఫాగింగ్ యంత్రాలను కొనుగోలుచేశారు. కమిషనర్ నల్లి రమేష్ పర్యవేక్షణలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రకుమార్ పురేడ వినియోగంలోకి తీసుకు వచ్చి పట్టణంలోని మెయిన్‌రోడ్డు, పలు వార్డులలో ఫాగింగ్ వెదజల్లారు.

# ఫ్యూచర్ ఆఫ్ యంగ్ ఇండియా అవార్డు అందుకున్న రామ్‌చరణ్



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్‌ను ఫ్యూచర్ ఆఫ్ యంగ్ ఇండియా అవార్డు వరించింది.. ఈ అవార్డు వేడుకకు హాజరైన వారితో మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ ముచ్చటించారు. చిరంజీవి బ్లడ్ బ్యాంకు తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి బ్రెయిన్ చైల్డ్ అని అన్నారు. చరణ్ మాట్లాడుతూ, ఈ అవార్డును మా నాన్నకు అంకితం చేస్తున్నానని అన్నారు. 2007లో నేను సినిమా పరిశ్రమయలో అడుగుపెట్టి నపుడు మా నాన్న నాతో చెప్పిన మాటలు గుర్తు కొస్తు న్నాయని అన్నారు. దర్శకు లను, నిర్మాతలను గౌరవించాలి..అయితే వారికన్నా ముందు మన కోసం పని చేసేవారి బాగోగులు చూసుకోవాలని సూచించారని, ఆ మాటలను శ్రీరామరక్షగా భావిస్తున్నాని అన్నారు. ఎప్పటికీ ఆచరిస్తాను అని అన్నారు.. 1999లో చిరంజీవి బ్లడ్‌బ్యాంకు ఏర్పాటుచేయటానికి గల కారణాన్ని గుర్తుచేసుకున్నా రాయన.. సాంకేతికంగా ఇంత పురోభివృద్ధి చెందినా, వైద్యపరంగా మెరుగైన సదుపాయాలు అందుబాటులో ఉన్నా, దగ్గరవ్యక్తి ఒకరు సరైన సమయంలో రక్తం అందక కన్నుమూయటం చిరంజీవిగారిని కలచివేసిందనానరు. ఆ వేదన నుంచిపుట్టిందే చిరంజీవి బ్లడ్ బ్యాంకు అని అన్నారు. తన అభిమాన గణాన్ని రక్తదానం దిశగా ప్రోత్సహించారని, మెగాస్టార్ రక్తదానం చేసిన వారికి తనతో ఫొటోదిగే అవకాశాన్ని కల్పిస్తూమరింత మందిలో ఉత్సాహం నింపారన్నారు.. దాదాపు 75వేల మంది సినీ కార్మికులకు కోవిడ్ ప్యాండమిక్ సమయంలో చిరంజీవి రామ్‌చరణ్ అందించిన సేవలను నిర్వాహకులు గుర్తుచేసుకున్నారు.. సినిమా ఇండస్ట్రీలోని ప్రతి ఒక్కరి సపోర్ట్ వల్లనే ఇంత సాధ్యమైందని చరణ్ పేర్కొన్నారు. ఇదే సందర్భంలో రామ్‌చరణ్ ఆర్‌ఆర్‌ఆర్ మూవీ గురించి ప్రస్తావించారు. ఆర్‌ఆర్‌ఆర్ అంత పెద్ద సక్సెస్ కావటానికి కారణం మనస్ఫూర్తిగా పనిచేసిన ప్రతి ఒక్కరూ అన్నారు. దంగల్,తారే జమీన్‌ఫర్, త్రిపుల్ ఆర్ లాంటిసినిమాలు మన ఒరిజినల్ అంటెప్ట్ అని, హాలీవుడ్ సినిమాలకు కాపీ కాదని అన్నారు. భారతదేశంలో పుట్టిన ఆర్‌ఆర్‌ఆర్ తరహా కథల కోసం వరల్డ్ మూవీ లవర్స్ వేచిచూస్తున్నారని రామ్‌చరణ్ పేర్కొన్నారు.

# '18 పేజీస్' నుంచి క్రేజీ సాంగ్

వరుస హిట్ సినిమాలను నిర్మిస్తున్న జీఏ2 పిక్చర్స్‌లో రాబోతున్నతదుపరి చిత్రం 18పేజీస్.. నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్నారు. ఈసినిమాను బన్నీవాసు నిర్మిస్తున్నారు. మెగానిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు.. ఇటీవల కార్తికేయ సినిమాతోపాన్‌ఇండియా హిట్ అందుకున్న హీరో నిఖిల్ సిద్ధార్థ్, అనుపమ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్‌ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందించారు.. ఆయన శిష్యుడు కుమారి 21ఎఫ్ చిత్ర దర్శకుడు సూర్యప్రతాప్ పల్నాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. ఇటీవల ఈచిత్రం టీజర్, నన్నయ్య రాసిన అనే పాటకు మంచి స్పందన వచ్చింది. ఈ తరుణంలో 18పేజీస్ చిత్రం నుంచి తమిళస్టార్



హీరో శింబు పాడిన టైం ఇవ్వు పిల్ల కొంచెం ఇవ్వు.. శ్రీమణి రచించిన ఈ పాటను శింబు ఆలపించారు.. నీకు కొంచెమైనా గ్లిటే లేదా.. లాంటి లిరిక్స్ యూత్‌ను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. నన్నయ్యరాసిన లాంటి క్లాస్ మేలొడీ తర్వాత వచ్చిన ఈ క్రేజీ సింగిల్ అంత పెద్ద హిట్ అవుతుందని అని అర్థమవుతోంది.. మేకర్స్ ఇటీవల టైం ఇవ్వుపిల్ల కొంచెం .అనే పాట హుక్ స్టెప్ ప్రోమోను రిలీజ్ చేశారు. గ్రాండ్ విజువల్స్‌తో యూత్‌కు కనెక్ట్ అయ్యేవిధంగా ఈపాట ఉండబోతోంది.. అలాగే ఈపూర్తిపాటను సోమవారం విడుదల చేశారు. ఇదివరకే ఎన్టీఆర్ బాద్‌షాకు డైమండ్ గర్ల్, మంచు మనోజ్‌స్ పోటుగాడికి బుజ్జి పిల్ల.. , రామ్‌పోతినేని వారియర్‌కు బుల్లెట్ సాంగ్‌ను పాడిన శింబు ఇపుడు నిఖిల్ నటిస్తున్న ఈచిత్రానికి టైం ఇవ్వు పిల్ల.. అనే పాటను పాడారు. .వాటి మాదిరిగానే ఈ పాటకూడ పెద్దహిట్ అవ్వబోతోదని అర్థమవుతోంది.. మంచి అంచనాలను నెలకొల్పిన ఈ చిత్రాన్ని క్రిస్మస్‌కానుకగా డిసెంబర్ 23న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# అందిరికీ నచ్చుతుందని భావిస్తున్నా

నాగార్జున సాగర్ ఏరియాలోజరిగిన నిజఘటనల ఆధారంగా వీకెండ్ పార్టీ అనే చిత్రం రాబోతోంది.. వీకెండ్ పార్టీ నవలను అమరుడు డాక్టర్ బోయ జంగయ్యరచించారు. బోయ జంగయ్య కుమారుడు బోయ చేతన్‌బాబు ఈచిత్రాన్నినిర్మిస్తున్నారు. అమరేందర్ దర్శకత్వం

## 'వీకెండ్ పార్టీ' ఆడియో వేడుకలో చంద్రబోస్



వహిస్తునానరు. ఈచిత్రంలో ప్రధాన పాత్రగా బాహుబలి ప్రభాకర్, అక్షిత్ అంగీరస, రమ్య రాజ్, రమ్యనాని, సిరి, ప్రియా ,గుంటూరు విజయ్, గీతాసింగ్, డిడి ఎనివాస్, కిట్టయ్య హరిశ్చంద్ర, శరత్‌కుమార్, నిట్టల, జయనాయుడు, రమణిసిద్ధ, శ్రీమణి, లలితారాజు, ప్రధానపాత్రలో నటించారు.. వెంకట్ వేముల ఎడిటర్‌గా పనిచేస్తున్నారు.. ఈమూవీ ఆడియో ఆవిష్కరణ సోమవారం ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగింది.. సుచిత్రచంద్రబస్, చంద్రబోస్, కాసర్ల శ్యాం, ప్రముఖ జర్నలిస్టులు వినాయకరావు, ప్రభు, సంతోషం సురేష్ కొండేటి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పాటల రచయిత చంద్రబోస్ మాట్లాడుతూ, నా స్ఫూర్తితో వచ్చిన సదా చంద్ర పాటలు రాయటానికి వచ్చి సంగీతం కూడ అందించారని అన్నారు. కాసర్ల శ్యామ్ సోదరుడి వంటివాడని, అమర్ చేతన్ ఇలా అందరూ నాకు ఆప్తులే అన్నారు. పల్లెటూరి గురించి రాసిన పాట ప్రేక్షకులందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని అన్నారు. నా శ్రీమతి సుచిత్ర ఈ పాటలకు కొరియోగ్రఫీ చేశారని, సినిమా అందరికీ నచ్చుతుందని భావిస్తున్నానని అన్నారు.. కార్యక్రమంలో సుచిత్రా చంద్రబోస్, కాసర్ల శ్యామ్, సంగీత దర్శకుడు సదా చంద్ర, డైరెక్టర్ అమరేందర్, నిర్మాత చేతన్, సురేష్ కొండేటి,సీనియర్ జర్నలిస్టు వినాయకరావు తదితరులు మాట్లాడారు.

# కల్యాణ వైభోగమే!



బబ్లీ బ్యూటీ హన్సికా మొట్వాని, తన బిజినెస్ పార్టనర్, తన చిరకాల ప్రియుడు సోహైల్ కథూరియాను వివాహం చేసుకున్నారు.. ఆదివారం రారతి వీరి వివాహ వేడుక ఘనంగా జరిగింది. జైపూర్‌లోని చారిత్రక ముండోతా కోట వీరి పెళ్లికి వేదికైంది.. కుటుంబ సభ్యులు,



సన్నిహితులు, స్నేహితుల సమక్షంలోఈ జంట ఒకటైంది.. హన్సికా మోట్వాని,సోహైల్ కథూరియా పెళ్లి ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలోవైరల్ అవుతున్నాయి.. హల్దీ, మెహందీ, సంగీత్ వేడుకలకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి.. ఈ పెళ్లిఫొటోల్లో హన్సిక చాలా అందంగా కన్పిస్తున్నారు.

# నేహాశెట్టి బర్త్‌డే స్పెషల్

## 'బెదురులంక 2012' పోస్టర్ రిలీజ్



కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న చిత్రం 'బెదురులంక 2012' క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తు న్నారు. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకులు. ఈచిత్రంలో కార్తికేయ సరసన డిజె టిల్లు ఫేమ్‌నేహాశెట్టి హీరోయిన్‌గా నటిస్తు న్నారు.. కాగా సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సంద ర్భంగా సినిమాలో ఫస్ట్‌లుక్ విడు దల చేశారు. బెదురులంక 2012లో చిత్ర పాత్రలో నేహాశెట్టి కన్పించ నున్నట్టు యూనిట్ పేర్కొంది.. పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర ఆమెచేస్తున్నారని తెలియజేసింది.. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, సంప్రదాయబద్ధంగా కన్పించే మోడ్రన్ అమ్మాయి చిత్ర.. పైకిత బార్బ్ బొమ్మలా కన్పిస్తుందని కానీ, లోపల ఆర్డ్ఎక్స్ బాంబ్ లాంటి మనస్తత్వం ఆమెది. అందంగా కన్పిస్తూ అభినయంతో నేహాశెట్టి ఆకట్టుకుంటారు.. కార్తికేయ, నేహా కాంబినేషన్. వాళ్లిదరి సీన్స్ అందరినీ ఆకట్టుకుంటాయి. డ్రామెడీ జానర్ చిత్రమిది.. ఒక ఊరు నేపథ్యంలో వినోదం.. మానవ భావోద్వేగాలతో కూడిన కథతో సినిమా రూపొందిస్తున్నామని అన్నారు.. చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడుతూ, మా హీరోయిన్‌నేహాశెట్టి గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు.. సినిమాలో ఆమె రోల్‌చాలా బావుంటుంది.. కార్తికేయ, నేహాశెట్టి కాంబినేషన్ చాలా కలర్‌ఫుల్‌గా ఉంటుందన్నారు.. వినోదాత్మక చిత్రమన్నారు. చిత్రీకరణ దాదాపు పూర్తి కావొచ్చిందన్నారు. త్వరలో సినిమా కంప్లీట్ అవుతుందని అన్నారు. పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. కొత్త ఏడాదిలో చిత్రాన్ని విడుదల చేస్తున్నామని తెలిపారు.. థియేటర్లలో ప్రేక్షకులు కొత్త సినిమా చూస్తారని, డ్రామా, కామెడీ, యాక్షన్, ఎమోషన్స్ సినిమాలో మెయిన్ హైలెట్స్ అవుతా యన్నారు. కార్తికేయ, నేహాశెట్టి జంటగా నటిస్తున్న ఈసినిమాలో అజయ్ ఘోష్, రాజ్‌కుమార్ కసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటోరామ్ ప్రసాద్, గోపరాజు రమణ, ఎల్బీ శ్రీరామ్, సత్య, సురభి ప్రభావతి , కిట్టయ్య, అనితానాద్, దివ్య నార్ని తదితరులు నటిస్తున్నారు.

# పనిని ఎంజాయ్ చేయటమే నాకు తెలుసు..



మాస్ మహారాజా రవితేజ, కమర్షియల్ మేకర్ త్రినాధరరావు నక్కిన మాస్‌అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ధమాకా.. రవితేజ సరసన టాలీవుడ్ ఫేవరేట్ హీరోయిన్ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న ఈచిత్రాన్ని టిజి విశ్వప్రసాద్ భారీగా

## ధమాకాలో వింటేజ్ రవితేజను చూస్తారు -'ధమాకా' సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో

నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ,అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి వివేక్ కూచిబొట్ల సహనిర్మాత. ఇప్పటికే విడుదలైన ధమాకా పాటలు, టీజర్ అద్భుతమైన స్పందనతో సినిమాపై భారీ అంచనాలు పెంచేశాయి.. డిసెంబర్ 23న ధమాకా ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో మీడియాతో చిత్ర విశేషాలను తెలిపారు..

**ధమాకా మ్యూజిక్ ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?**

ధమాకా నుంచి విడుదలైన ప్రతి పాటకు అద్భుతమైన స్పందన వచ్చింది. ప్రతి పాట మిలియన్స్ కొలదీ వ్యూస్‌ను సాధించాయి.. ఆడియెన్స్ స్పందన చూస్తుంటే ధమాకాకి కచ్చితంగా రీసౌండ్ వస్తుందనే నమ్మకం ఉంది.

**రవితేజతో బెంగాల్ టైగర్ చేశారు.. అది బ్లాక్‌బస్టర్ అయ్యింది.. ఇపుడు రెండో సినిమా విషయంలో ఒత్తిడి ఫీలయ్యారా?**

ఒత్తిడి లేదండీ..పనిని ఎంజాయ్ చేయటమే నాకు తెలుసు.. రవితేజగారు నాకు రెండో సారి అవకాశం ఇవ్వటం చాలా హ్యాపీగాఉంది.. రవితేజగారు నాకు గొప్ప నమ్మకాన్ని ఇచ్చారు.. వందేళ్ల తర్వాత కూడ దీన్ని మర్చిపోను.. బెంగాల్ టైగర్‌కు మించి ఆల్బమ్ ధమాకా.

**రవితేజ మాస్ మహారాజా కదా.. ఆయనకి మ్యూజిక్ ఇచ్చినపుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటారు?**

రవితేజగారి కోసం సెపరేట్ పాటలుచేయాల్సిన అవసరం లేదు. ఆయన్నిచూస్తే చాలుపాటలు పుడతాయి.. అది పొగడ్త కోసం చెప్పే మాట కాదు.. ఆయన్నిచూసుకుంటూ వచ్చిన విధానం ఆయన ఎదిగొచ్చిన నేపథ్యం చూస్తే మనకి అర్థమవుతుంది. ఆయన మన ఇంట్లో మనిషిలా ఉంటారు. మన ఇంట్లో ఉన్న వ్యక్తి హీరో అయితే ఎలా ఫీలవుతామో ఆయన్ని చూస్తే అదేఫీలింగ్ వస్తుంది.. రవితేజగారి కటౌట్ చూసినా పాటలు పుడతాయి.. పాటలే కాదు.. ఆయన్ని చూస్తే ప్రేమ భక్తి పుడతాయి... నాకు చాలా ధైర్యాన్ని ఇచ్చారు ఆయన.. నిజానికి పాటలు చేశానని చెప్పటం కంటే ఈసినిమాకు రవితేజ గారి పూజ చేశానేమో అన్పిస్తుంది. రవితేజ లాంటి స్టార్ ఉండటం మన అదృష్టం.

**ధమాకా కథ పరంగా మీకు నచ్చిన అంశాలు?**

ఈచిత్రంలో ఊహించని మలుపులతో సాగే కథనం ఉంటుంది.. దర్శకుడు త్రినాధరావు నక్కిన సినిమాలు మనం చూశాం.. ఆయన మీద మనకి ఒక విశ్వాసం ఉంది.. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే చిత్రమిది..

**ఇందులో క్లాస్ మాస్ రెండు పాత్రలు కాబట్టి ఆల్బమ్‌ను కూడ అలా డిజైన్ చేసుకున్నారా:? రవితేజతో ఒక పాటకు హమ్ చేయించినట్టు ఉన్నారు?**

అవును. రెండు పాత్రలకు తగ్గట్టు పాటలు డిజైన్ చేశాం.. కిక్ సినిమాలో ఒరేయ్‌అజామూ.. లగెత్తరో.. అని రవితేజగారు చెప్పిన డైలాగ్ చాలా పాపులర్ . ధమాకాలో పాటలు చేస్తున్న పుడు పాట చివరలో ఏదో ఒక మెరుపు ఉండాలన్పించింది..పాటలోచివర్లో ఓ సిసిరోలియో ఏరా అపుడే అపేశావ్ ఇంకోసారి దరువేసుకో.. అనే డైలాగ్‌ను మొదట డైరెక్టర్‌గారితో అన్పిం చాను.. ఇది రవితేజగారితో అన్పించాలి..ఆయన్ని ఏదో రకంగా ఒప్పించాం.. ఆయన అంత బిజీషెడ్యూల్‌లోకూడ స్టూడియోకి వచ్చి అది పాడారు..

**కొత్తగా చేయబోతున్న సినిమాలు?**

కెరీర్‌లోకొంత గ్యాప్ వచ్చిన మాట వాస్తవమే.. అయితే ఈ గ్యాప్‌ను ఫుల్‌ఫిల్ చేసే విధంగా ఒక పదిహేను సినిమాలు చేస్తున్నాను.. ధమాకా 23న వస్తోంది.. వచ్చే ఏడాది ఏప్రిల్ లోగా మరోపది సినిమాలువస్తాయి.

# నయనతార హారర్ థ్రిల్లర్ 'కనెక్ట్'

నయనతార నాయికగా నటించిన హారర్ థ్రిల్లర్ కనెక్ట్ సినిమాను యూవీ క్రియేషన్స్ తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది.. ఈచిత్రాన్ని రౌడీ పిక్చర్స్ పతాకంపై విఘ్నేష్ శివన్ నిర్మించారు. దర్శకుడు అశ్విన్ శరవణన్ ఈచిత్రాన్నిరూపొందించారు. .హారర్‌థ్రిల్లర్ మూవీస్ రూపొందించటంలో దర్శకుడు అశ్విన్ శరవణన్ స్పెషలిస్టు.. నయనతార నాయికగా ఆయన రూపొందించిన మయూరి సినిమా తెలుగులో విజయం సాధించింది.. అలాగే తాప్సీ నాయకగా శరవణన్ తెర



కెక్కించిన గేమ్ ఓవర్ కూడ సూపర్‌హిట్‌అయ్యింది... కనెక్ట్ చిత్రాన్ని కూడ ఆయన ఇంతే ఆసక్తి కల్గించేలా రూపొందించినట్టు తెలుస్తోంది.. ఇటీవల నయనతార పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన కనెక్ట్ టజీర్‌కు మంచి స్పందన వచ్చింది. ఈచిత్రానిన ఈనెల22న తెలుగులో గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈమేరకు యూవీ క్రియేషన్స్ సన్నాహాలు చేస్తోంది.. ఈసినిమా నుంచి ఇప్పటి వరకు రిలీజ్ చేసిన టీజర్, పోస్టర్లు మూవీ చూడాలనే ఆసక్తిని కల్గిస్తున్నాయి.. అనుపమ్ ఖేర్‌తోపాటు సత్యరాజ్, వినయ్ రాయ్, హనియ, నఫీస కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పృధ్వీ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు.

# తేజ, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ 'అహింస'

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమ కథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్న యూత్‌ఫుల్, యాక్షన్ ఎంటర్ టైనర్ అహింస. ఈచిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఆనంది ఆర్ట్స్ క్రియేషన్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అహింస ఫస్ట్‌లుక్, టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అలాగేఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్న ఈచిత్రంలోని నీతోనే నీతోనే.. కమ్మ గుంటదే.. పాటలు చార్ట్ బస్టర్స్‌గా నిలి చాయి.. తాజాగా త్వరలోనే ఈసినిమాను విడు దల చేస్తు న్నట్టు తెలుపుతూ రెండు కొత్తపోస్టర్లను విడుదల చేశారు.. అభిరామ్ యాక్షన్ ఇంటెన్స్ లుక్‌లో కన్పిస్తున్న ఈ పోస్టర్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈచిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.





# సోషల్ మీడియాలో తెగ వైరల్!

'కంచె' భామ ప్రగ్యా జైస్వాల్ అందరికీ సుపరిచితమే.. ఈ భామ తొలి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది.. హీరోయిన్‌గా మంచి విజయాలను సొంతం చేసుకుంది.. టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా పేరు దక్కించుకుంది కూడ.. ఇదిలా ఉండగా అందాల విందు విషయంలో ఈ ముద్దుగుమ్మ బాలీవుడ్, సౌత్‌స్టార్ హీరోయిన్స్‌తో ఒకింత పోటీ పడుతూనే ఉంది.. తాజాగా ఈ భామ తన అందచందాలతో కుర్రకారు బాప్‌రే అనుకునేలాచేసింది.. తాజాగా ఈ ఫొటోలు సోషల్ మీడియాతో వైరల్ అవుతున్నాయి..

# మీసాల రాజు మీసాలు ఎవరు తీశారు?

జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసు మీసాల రాజు మీసాలు ఎవరు తీసేశారనేది ఆసక్తికరం.. ఓ డ్రైవర్, అహంకారంతో కూడిన బాగా డబ్బున్న అతని యజమాని, వైజాగ్‌లో శక్తివంతమైన పోలీసు, ఈ ముగ్గురి పాత్రల చుట్టూ కథ తిరుగుతుంది.. మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది.. కోటి పాత్రలో ఆనంద్ రవి, కరుణగా హరీష్ ఉత్తమన్, మీసాల



రాజుపాత్రలో శత్రు, మీనాక్షిగా కిశోరీ దత్రక్, దేవుడు పాత్రలో రాజా రవీంద్ర, సిఐ కృష్ణపాత్రలో గిరిధర్, ముత్యంగా జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్, సుజాతగా ఇందు కుసుమ, వీరభద్రమ్ పాత్రలో ప్రసన్నకుమార్, కరుణ అసిస్టెంట్ పాత్రలో ఆర్కేనాయుడు ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు.. ఈ చిత్రానికి నాయుడు సురేంద్రకుమార్ పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు.. ఫుల్‌బాటిల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మ్యాంగో మీడియా సమర్పణలో రాబోతోంది.. ఈచిత్రానికి ఆనంద్ రవి కథ, స్క్రీన్‌ప్లే అందిస్తుండగా, శ్రీపతి కర్రి దర్శకత్వం వహిస్తున్నారు. పెళ్లకూరు సమన్యరెడ్డి నిర్మాతగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త 25 Glorious years

మంగళవారం, 06 డిసెంబర్ 2022

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**రామభద్రపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు మధ్యవర్తులను దళారులను నమ్మవద్దని స్థానిక ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సూచించారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది అన్నారు. సోమవారం రామభద్రపురం మండల కేంద్రంలో గల ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారి అవసరాలను గుర్తించి రైతులు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు 21 రోజులోపు వారి ఖాతాల్లో డబ్బులు నేరుగా జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గణపతిరావు, ఎడి శ్యాంసుందరరావు, పిఎసిఎస్ అద్యక్షులు కిర్ల చంద్రశేఖర్, డైరెక్టర్ పువ్వల వెంకటరమణ, అగ్రికల్చర్ ఆఫీసర్ రామలింగేశ్వరరావు ప్రభుత్వ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డుకు మోక్షమెప్పుడు!



**గుర్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని చుక్కపేట జంక్షన్ నుంచి పోలాయివలస వరు లక్షల రూపాయలు వ్యయంతో తారు రోడ్డు మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో మెంటల్ వేసి పూర్తి చేయకుండా వదిలేశారు. గుత్తేదారు దీంతో రాళ్ళు తేలిపోవడంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల గడుస్తున్నారు. రోడ్డు పూర్తి చయకపోవడంతో పలు విమర్శలు వెల్లివెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు వమోం కలిగించాలని తెట్టంగి, పోలాయివలస గ్రామస్తులు కోరుతున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



**బొండపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రైతు భరోసా కేంద్రాలు ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నదని దీనిని రైతులు అందరూ వినియోగించుకోవాలని ఎంపిపి చల్ల చల్లంనాయుడు కోరారు. మండలంలో మరువాడ కొత్తవలస గ్రామంలో సోమవారం రైతుభరోసా కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జడ్పీటీసీ సభ్యులు రాపాక సూర్యప్రకాశరావుతో కలిసి ఎంపిపి చల్లచలం నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి చల్లమాట్లాడుతూ రైతు పండించిన ప్రతి ధాన్యం గిరిజనుల ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. రైతులు వద్దకే నేరుగా అధికారులను పంపించి ధాన్యం కొనగోలుకు అవసరమైన చర్యలను చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దళారి వ్యవస్థ లేని ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేయాలని అన్నదే ముఖ్యమంత్రి వై.ఎస.జగన్ మోహన్‌రెడ్డి ధ్యేయమన్నారు. జడ్పీటీసీ రాపాక సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఆశయమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బొండపల్లి, రాచకిండాం, పిఎఇఎస్ అద్యక్షులు బి.వి.ప్రభూజీ, గొల్లు సతీష్‌కుమార్, ఎంపిడిఒ వేదవతి, తహశీల్దార్ శ్రీనివాస్ మిశ్రా, వ్యవసాయ అధికారి మల్లికార్జునరావు, మండల వ్యవసాయసలహ కమిటీ ఛైర్మన్ తాళ్ళపూడి కృష్ణ, గ్రామ సర్పంచ్ కర్రోతు శ్రీనివాసరావు, వెఎస్సార్‌సిపి మండల కన్వీనర్ ఈదుబిల్లి కృష్ణ, మాజీ ఎంపిపి బండారు బంగారం, కర్రోతు మాధవ్, పలువురు సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# బీసీలకు ఇదేమి ఖర్మ



**కురుపాం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అద్యక్షులు, రాష్ట్ర బిసి విభాగాల అద్యక్షుల ఆదేశాల మేరకు కురుపాం మండల కేంద్రంలో ఇదేం ఖర్మ మన బిసిలకు అనే అంశంపై స్థానిక తహశీల్దార్ రమేష్‌కు వినతిపత్రాన్ని సోమవారం అందించారు. స్థానిక తెలుగుదేశంపార్టీ కురుపాం మండల అధ్యక్షులు కలిశెట్టి వెంకట కొండయ్య ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుకేష్‌చంద్ర పండా రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ మీడియా కోఆర్డినేటర్, కొత్తకోట విశ్వనాథం, అరుకు పార్లమెంటు వాణిజ్య విభాగ వైస్ ప్రెసిడెంట్ జి.వి రమణమూర్తి మాజీ ఎంపిపి బోటు గౌరీశంకర్ మండల వాణిజ్య విభాగం అద్యక్షులు, కర్రి శ్రీనివాసరావు, కురుపాం మండల రైతు సంఘం అద్యక్షులు, టెక్కలి దుర్గారావు, బిఎల్ఒ, కలిశెట్టి శ్రీనివాసరావు రైతు సంఘం వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# రైతులు తెచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి



**గంట్యాడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రైతులు తెచ్చిన ధాన్యం కొనుగోలు చేసేటట్టు అధికారులు సిద్ధంగా ఉండా లని ఎంపిపి హైమావతి అన్నారు. మండలంలోని రామవరం గ్రామంలో సోమవారం రైతుభరోసా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనేందుకు అధికారులు కృషి చేయాలని అన్నారు. కేంద్రానికి వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బంది పడకుండా చూడాలని జడ్పీటీసీ వర్రి నరసింహామూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు జైహింద్‌కుమార్, గ్రామ సర్పంచ్ ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో నూతనోత్సహం



**శృంగవరపుకోట, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** ఎస్.కోట అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు ఇంకా ఏడాదికి పైగా సమ యం ఉంది. కానీ ఎన్నికల హడావుడి మాత్రం అప్పుడే వేడెక్కింది. అయితే ఇది వైసిపి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్ళడమో లేదా ఎన్నికల ప్రచారమోగాని టిడిపి పార్టీ నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంతో ఎస్.కోట నియోజకవర్గ టిడిపి శ్రేణులలో కొత్త ఉత్సాహం నెలకొంది. గత మూడున్నరేళ్ళలో నియోజకవర్గంలో కొంతస్థాయి మేరకు టిడిపి క్యాక్రమాలు నిర్వహించినప్పటికీ ప్రస్తుతం నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ కార్యక్రమంతో టిడిపి పార్టీలో కొత్త జోష్ నెలకొంది. ఎస్.కోట టిడిపి పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాంప్రసాద్ పర్యవేక్షణలో ఇదేం ఖర్మ కార్యక్రమం జోరందుకుంది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతనోత్సహంతో కార్యక్రమంలో పాల్గొంటూ ముందుకు వెళుతున్నారు. అదేవిధంగా ఎస్.కోట నియోజకవర్గంలో టిడిపి పార్టీని బలోపేతం చేసేందుకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమం దోహపడుతుందనే ఒక ఆశ ఒక నినాదంతో టిడిపి శ్రేణులు ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఇదేంఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంతో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీ శ్రేణులలో ప్రస్తుతం కొత్తజోష్ నెలకొంది.

# ప్రభుత్వం అప్పులు చేయడం తప్పుకాదు : జూపూడి



**సాలూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర అభివృద్ధి పేదలకు సంక్షేమ పథకాలు అదించాలంటే ప్రభుత్వం అయినా అప్పులు చేయాల్సిందేనని, అభివృద్ధి అంటే పేదవాడికి ప్రతిపూట భోజనం, మంచిబట్ట, నీడనిచ్చే గూడు ఏ ప్రభుత్వం అందిస్తుందో ఆ ప్రభుత్వం మంచి పరిపాలన అందించడంలోని ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారుడు జూపూడి ప్రభాకర్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం జిల్లా పర్యటనలో భాగంగా సాలూరు పట్టణానికి వచ్చిన ప్రభావకర్ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర నివాసంలో బేటీ అయ్యారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్సీ చేసిన జూపూడి ప్రభాకర్ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వ లీగల్ అడ్వయిజర్‌గా ఉంటూ ఇక్కడికి వచ్చి కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. తరువాత జూపూడి మాట్లాడుతూ గతంలో రాజన్నదొర దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి అనుంగుడిగా మంచి పేరు తెచ్చుకుని తరువాతే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంత్రి వర్గంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి డిప్యూటీ సీఎంగా పదవిని అలంకరించిన రాజన్నదొరకు నాకు మంచి మిత్రుడని కలవడం సంతోషంఆ ఉందన్నారు. ప్రతి దేశానికి ప్రతిరాష్ట్రానికి అప్పులు ఉంటాయని టిడిపి చంద్రబాబు ప్రభుత్వంలో 30 లోల కోట్ల రూపాయలు అప్పు చేసి పాలన చేశారన్నారు. తరువాత వైఎస్సార్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ప్రతి పట్టణంలోనూ ప్రతి గ్రామంలోనూ పేదవాడికి విద్య, వైద్యం, కొత్త విధానాలతోను, సంక్షేమ పథకాలు అందిస్తూ దేశంలోనే నెంరబ్వన్ సిఎంగా ప్రజల అభిమానాన్ని సంపాదించారన్నారు. అనంతరం స్థానిక రామకాలనీలో చర్చి దగ్గర క్రిష్టియన్ మత పెద్దలు క్రిస్టియన్ మినీ ప్రారంభ వేడుకలు నిర్వహించగా డిప్యూటీ సిఎం రాజన్నదొర, జూపూడి ప్రభాకర్, వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంతో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో నేతలు ఇద్దరినీ ఘనంగా సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు.

# ఇదేం ఖర్మ కార్యక్రమంలో టిడిపి నేతలు



**పూసపాటిరేగ, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మండలం లోని పూసపాటిపాలెం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమం పూసపాటి పాలెం గ్రామ సర్పంచ్ రౌతు సోమినాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యమ్రంలో మాజీ ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు, మండల టిడిపి అధ్యక్షులు మహంతి శంకరరావు, మహంతి ఈశ్వరరావు, చందక ఆనంద్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలపై మెట్టవలసలో అవగాహన సదస్సు



**బొబ్బిలి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** చిరుధాన్యాలు అభివృద్ధిపై మెట్ట వలస గ్రామంలో ఏడి మజ్జి శ్యామసుందర్ ఆధ్యర్యంలో అవగాహన కల్పించారు. సోమవారం మండలంలో మెట్టవలస గ్రామంలో సర్పంచ్ పువ్వల మాధవరావు అధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం 2023సంవత్సరాలకుగాను చిరుధాన్యాలు సంవత్సరంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రతీ రైతు తమ సొంత అవసరాలకైనా చిరుధాన్యలు పండించికొవాలని అన్నారు. భవిష్యత్ అవసరాలు దృష్ట్యా ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొనిచిరుధాన్యాలు సాగు చేయాలని అన్నారు. నేల ధినోత్సవంసందర్భంగా ప్రస్తుతం అవలంబిస్తున్నవ్యవసాయ విధానం వల్ల భూమి సారాన్ని కోల్పోతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అరసాడ శంకరరావు, సర్పంచి పువ్వల మాధవ రావు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇల్లు లేక ఇక్కట్లు

**గజపతినగరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్రంలో గృహనిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సోమవారం తహశీల్దార్ కార్యాలయం సిపిఐ, ఎఐటియుసి నాయకులు రామునాయుడు ఆధ్వర్యంలో ఉపతహశీల్దార్ సత్యానారాయణకు వినతి పత్రం అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు పట్టణాల్లో ఇళ్ల నిర్మించి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేక ఇచ్చిన జగనన్న ఇళ్లుకు 1,80 వేలు రూపాయలు చాలదని దానిని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తూ తహశీల్దార్‌కు కార్యలయం వద్ద దర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశీలులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణానికి శ్రీకారం

**గరివిడి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** గరివిడి ఇంజనీరింగ్ కళాశాలకు సమీపంలో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణానికి శ్రీకారం జరిగింది. ఈ మేరకు కలెక్టరేట్‌లో లేఅవుట్‌ని ప్రారంభించారు. విశాఖపట్నం మెట్రోపాలిటిన్ రీజియన్ డెవలపహెంటు అధారిటీ ఆధ్వర్యంలో జగనన్న స్మార్ టౌన్‌షిప్ నిర్మాణం జరగనుంది. 272 ప్లాట్లు అమ్మకానికి సిద్ధం చేయనున్నారు. ఎం.ఐ.జి.–1లో 150 స్వేర్‌యార్డ్ గల 87 పాట్లు అందుబాటులోకి తేనున్నారు. స్వేర్‌యార్డ్ 7,700 రూపాయలు కాగా 150 స్వేర్‌యార్డ్‌గల ప్లాటు 11 లోల 55 వేలుగా నిర్దేశించారు. ఎంఐజి –2 200 స్వేర్‌యార్‌డగల ప్లాటు 15 లక్షల 40 వేలు కాగా 81 పాట్లు అందుబాటులోకి రానున్నాయి. ఎంఐజి –3 240 స్వేర్‌యార్డ్‌గల ప్లాట్ 18 లక్షల 48 వేలూ ధర నిర్ణయించారు. ఎంఐజి 2లో 43 పాట్లు అందుబాటులోకి రానున్నాయి. మరో 61 ప్లాట్లు కూడా అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొన్నారు. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ నిర్మాణంతో గరివిడి ఇంజనీరింగ్ కళాశాలకి ఆనుకుని ఉన్న ఇందిరమ్మ కాలనీ, జగనన్న కాలనీలకు కొత్త కళ రానుంది. అలాగ కందిపేట, కొండలక్ష్మీపురం గ్రామాల శివారు కూడా అభివృద్ధికి నోచుకునే అవకాశం ఏర్పడుతుంది ధర అధికమైనా సకల సౌకర్యాలు, ఆధునాతన హంగులతో పచ్చని చెట్ల మధ్య భూగర డ్రైనేజి, నిరంతర నీటి సరఫరా సౌకర్యాలతో ఏర్పాటు కానున్న జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఈ ప్రాంత అభివృద్ధికి కొలమానంగా నిలుస్తుందని పేర్కొనవచ్చు ఈ టౌన్ షిప్ వలన ఆ ప్రాంతలో రాకపోకలు, విద్యుత్ వెలుగులు ఇతర అనేక సౌకర్యాలు ప్రజల జీవన విధానంలో మార్పుకి కొత్త కాంతులీనేందుకు అవకాశం ఏర్పడుతుంది. ప్రదానంగా ఇందిరమ్మ, జగనన్నకాలనీల్లో ప్రజలు నివసించేందుకు ఉత్సుకత చూపే అవకాశం ఉంటుంది. కందిపేట, కొండలక్ష్మీపురం ప్రాంతాలకు నిరంతర రాకపోకలకు అవకాశాలు మరింత మెరుగవుతాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని ఉద్యోగులు, ఎగువ మధ్య తరగతి ప్రజలు, సంపన్నులు స్వాగతిస్తున్నారు. ప్లాట్లు హాట్‌కేకుల్లా అమ్ముడయ్యే అవకాశాలు ఉన్నాయి. అయితే ధరలో కొంత మేర తగ్గితే సామాన్యుడు కూడా కొనుక్కునే అవకాశం ఉంటుంది.

# నేటి నుంచి జిపిడిపిపై శిక్షణ

**వీరఘట్టం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ఈ నెల 6 నుంచి 9 వతేదీ వరకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎ.ప్రభాకరరావు సోమవారం విలేకర్లుకు తెలిపారు. మండల స్థాయిలో శిక్షణ పొందిన వారు గ్రామస్థాయిలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ సిబ్బందికి శిక్షణను అందిస్తారన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పైన సూచించిన వారందరూ తప్పనిసరిగా హాజరు కావల్సిందిగా ఆయన కోరారు.

### మున్సిపల్ కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకురాకుండా

# వర్క్ ఆర్డర్ ఎలా ఇచ్చారు

– అధికారులను ప్రశ్నించిన స్టాండింగ్ కమిటీ సభ్యుడు రాజేశ్

– కమిషనర్ శ్రీరాములునాయుడు సమాధానం చెప్పకుండా మౌనం



**విజయనగరం కార్పొరేషన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** నగరంలోని చికెన్, మటన్ వ్యర్థాలను తరలించేందుకు బహిరంగ నోటీసు ఇవ్వకుండా, కనీసం మున్సిపల్ కౌన్సిల్ దృష్టికి గాని, స్టాండింగ్ కమిటీ దృష్టికి గాని తీసుకురాకుండా వర్క్‌ఆర్డర్ ఎలా ఇచ్చారని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్.వి.వి.రాజేశ్వరరావు (రాజేశ్) నిలదీశారు. చికెన్, మటన్ వ్యర్థాల తరలింపునకు సంబంధించి జీవీఎంసీలో ఏడాదికి ఐదు నుంచి ఆరు లక్షల రూపాయల ఆదాయం వస్తుందని చెప్పారు. అయితే విజయనగరంలో గుట్టుచప్పుడు కాకుండా కౌన్సిల్, స్టాండింగ్ కమిటీ దృష్టికి తీసుకురాకుండా వర్క్ ఆర్డర్ ఇవ్వడం చాలా దారుణమన్నారు. ఏ అధికారంతో వర్క్‌ఆర్డర్ ఇచ్చారని, దీనికి సంబంధించిన జీవోలు ఉన్నాయా? అని ఆయన నిలదీశారు. దీనిపై తగిన సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేయగా కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు ఎటువంటి సమాధానం చెప్పకుండా మౌనం వహించారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశ భవనంలో సోమవారం సాయంత్రం నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాజేశ్ మాట్లాడుతూ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ముఖ్యంగా నగరంలోని టెలికం సంస్థలు, నెట్‌వర్క్‌ల నుంచి రావాల్సిన ఆదాయ వనరులను పూర్తిస్థాయిలో సమకూర్చడంలో ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. ఆదాయ వనరుల సంబంధించి నాలుగు సమావేశాల నుంచి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఆదాయ వనరులను పూర్తిస్థాయిలో సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని ఆయన సలహా ఇచ్చారు. మీకు ధైర్యం లేకపోతే మేమే రంగంలోకి దిగుతామని ఘాటుగా హెచ్చరించారు. క్లాప్ ప్రోగ్రాంకు సంబంధించి ఒక్కొక్క వాహనం 600 కిలోమీటర్లు తిరగాలని అయితే 400 కిలోమీటర్లకు మించి తిరగడం లేదని, సంబంధిత ఏజెన్సీ ప్రతినిధులతో కుమ్మక్కై పూర్తిస్థాయిలో పేమెంట్లు చెల్లింపులు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో నగరమేయర్ వెంపాడ విజయలక్ష్మి, కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతీదేవి, స్టాండింగ్ కమిటీ సభ్యులు పిన్నింటి కళావతి, పట్నాన పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ సేవకుల దినోత్సవం



**పార్వతీపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** అంతర్జాతీయ సేవకుల దినోత్సవాన్ని పార్వతీపురం మన్యం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. సోమవారం అంతర్జాతీయ సేవకుల దినోత్సవంను పురస్కరించుకుని బెలగం బి.ఎస్.బి క్వార్టర్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్.దామోదరరావు, జిల్లా జడ్జి పాల్గొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ మంచుపల్లి శ్రీరామ మూర్తి, ఐఆర్పీడబ్ల్యు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.కె.ప్రకాష్ బి.ఎస్.బి.రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి దామోదరరావు మాట్లాడుతూ న్యాయ సలహ సంస్థ ద్వారా చేపడుతున్న పది అంశాలపై అమ్యూల్యమైన సందేశాన్ని తెలియజేశారు. చివరి వ్యక్తి వరకు న్యాయ సహయం అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎ.రమేష్, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ మంచుపల్లి శ్రీరామమూర్తి, జల్దు వినయ్, ఐఆర్పీడబ్ల్యు స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పి.కె.ప్రకాష్, బెలగం జయప్రకాష్‌నారాయణ, మంచుపల్లి శ్రీరామ్మూర్తి, బోటు రామకృష్ణ, కానిస్టేబుల్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**బాడంగి, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** మండలంలోని బాడంగి, పాల్తేరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎంపిపి బోగి గౌరి, జడ్పీటీసీ పెద్దింటి రామారావు చేతుల మీదుగా కొనుగోలు ప్రారంభించారు. రైతులు ఎవరు ఆందోళన పడోద్దని ప్రతి ధాన్యం గింజ కొనుగోలు చేస్తోందని దళారులను నమ్మి మోస పోవద్దని ఎంపిపి తెలిపారు. దాన్యం నాణ్యతా ప్రమాణాలు ఆధారంగా ఈ పంట నమోదు ప్రతిపాదిక ప్రభుత్వం క్వింట 2040 కామన్ రకాలుకి 2060 గ్రేడ్ ఎ రకానికి ఇస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎల్‌డిసిఒ రామకృష్ణ, ఎంపిడిఒ అక్కారావు, వ్యవసాయాధికారి కె.శిరీష, ఎఇఒ పుష్పలత పాల్గొన్నారు.

# అణచివేతే లక్ష్యంగా వైకాపా పాలన



**కొత్తవలస, డిసెంబర్ 5 ప్రభాతవార్త :** రాష్ట్ర జనాభాలో 52 శాతానికి పైగా ఉన్న వెనుకబడిన తరగుతులు (బీసీ)ను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం గత మూడున్నరేళ్ళుగా అణచివేయడమే లక్ష్యంగా పని చేస్తోంది. అందుకు నిరసనగా ఇదేం ఖర్మ–మన బీసీలకి పేరుతో తెలుగుదేశం పార్టీ ఎస్.కోట మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ అప్పల రాంప్రసాద్, ఆదేశాల మేరకు కొత్తవలస టిడిపి మండల పార్టీ అద్యక్షులు గొరపల్లి రాము ఆధ్వర్యంలో కొత్తవలస మండలంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపడుతూ, కొత్తవలస మండలంలోని తహశీల్దార్ బిసిలకు రావాల్సిన ప్రధాన డిమాండ్‌లతో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ నిరసన కారక్రమంలో గొరపల్లి రాము, మండలాద్యక్షులు స్టేట్ బిసి సెల్ నాయకులు కోళ్ళ శ్రీను, స్టేట్ అయ్యారక బీసీ సెల్ అద్యక్షులు బంగారు రమేష్, విశఖ టిడిపి పార్లమంఎటు తెలుగురైతు అధ్యక్షులు తిక్కాన చినదేముడు, విశాఖ టిడిపి పార్లమెంటు ఉపాద్యక్షులు పొలరమశెట్టి జగ్గారావు, విశాఖ టిడిపి పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి నక్కరాజు చినరాము తదితరులు పాల్గొన్నారు.

6-12Pg10:Layout 1 12/6/22 12:11 AM Page 1



# మెస్సీ కొడుకు మహాతుంటరి!

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న అంతర్జాతీయ ఫుట్‌బాల్‌టోర్నీలో అర్జంటీనాస్టార్ లియోనల్ మెస్సీ కొడుకు అల్లరికింగ్ అయ్యాడు. ఆస్ట్రేలియాతోజరిగిన ప్రీక్వార్టర్స్ మ్యాచ్‌కు మెస్సీ భార్య ఆంటోనలిలా రొక్కుజో తన కుమారుడితో హాజరయింది. మ్యాచ్‌లో 35వ నిమిషంలో మెస్సీ గోల్‌చేసినపుడు కొడుకుతో సంతోషం పంచుకున్న ఆంటోనిలా మెస్సీకి ఫ్లైయింగ్‌కిస్



ఇచ్చింది. అయితే ఆ తర్వాత కాసేపటికే మెస్సీ కొడుకు తనలోని తుంటరితనాన్ని బైటికి తీసాడు. నోటిలో ఉన్న చూయింగ్ గమ్‌ను బయటకు తీసి ఎదురుగా ఉన్న ఫ్యాన్స్‌పైకి విసిరేసాడు. ఈ చర్యతో షాక్ తిన్నవాళ్లు వెనక్కితిరిగిచూడడదా చేసింది మెస్సీ కొడుకు అని తెలుసుకుని ఏమీ అనలేకపోయారు. అయితే తల్లి ఆంటోనిలా రొక్కుజోమాత్రం కొడుక్కి చీవాట్లుపెట్టింది. ఇందుకు సంబంధించినవిడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఫ్యాన్స్ ఫన్నీకామెంట్స్ వెల్లువెత్తించారు. మెస్సీ వారసుడు అంటున్నారు. ఆతడి లక్షణాలు ఒక్కటికూడా రాలేదు. పిల్లాడి వల్ల చాలా ముప్పు వెంటనే స్కూలుకు పంపిం చేయండి వాళ్ల నాన్నకనిపించేసరికి ఆతనిపై వేద్దామనుకున్నాడు.

కానీ మిస్ అయిపోయింది అంటూపే ర్కొన్నారు. ఇకప్రీక్వార్టర్స్‌లో ఆస్ట్రేలియాను 2:1తేడాతోఓడించిన మెస్సీ జట్టు ఈనెల 10న జరగనున్న క్వార్టర్‌ఫైనల్‌లో నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. ఇకాస్ట్రేలియాతో మ్యాచ్ మెస్సీ కెరీర్‌లో వెయ్యోమ్యాచ్. ఈమ్యాచ్‌లో గోల్‌చేసిన మెస్సీదిగ్గజం మరడోనారికార్డు బద్దలుకొట్టాడు.

# పీలే రికార్డుబ్రేక్‌చేసిన ఎంబాపే



**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్ నాకౌట్‌మ్యాచ్‌లు రికార్డులతో హోరెత్తిపోతున్నాయి. ప్రీక్వార్టర్‌ఫైనల్‌లో ఫ్రాన్స్ స్టార్‌ప్లేయర్ కిలియన్ ఎంబాపే డబుల్ గోల్స్‌తో చెలరేగాడు. ఈ టోర్నీలో ఆతడు ఇప్పటికే ఐదు గోల్స్ కొట్టాడు. గత టోర్నీలో నాలుగుసాధించాడు. ఫిఫా వరల్డ్‌కప్స్‌లో అత్యధిక గోల్స్‌చేసిన ఆటగాళ్ల జాబితాలో అర్జంటీనా దిగ్గజం డీగో మరడోనా, పోర్చుగల్ కెప్టెన్ క్రిస్టియానో రొనాల్డోలను అధిగమించాడు. ప్రస్తుతం అర్జంటీనా స్టార్ లియోనల్ మెస్సీతో కలిసి జాయింట్‌గా 9 గోల్స్‌తో ఉన్నాడు. ఈ రికార్డుతో పాటు బ్రెజిల్ దిగ్గజం పీలేపేరిట 60ఏళ్లుచెక్కుచెదరకుండా ఉన్న మరో రికార్డునుకూడా ఎంబాపే బ్రేక్‌చేసాడు. అదేమిటంటే 24 ఏళ్లలోపే ప్రపంచకప్ టోర్నీల్లో ఎక్కువ గోల్స్‌చేసిన ఫుట్‌బాలర్‌గా రికార్డుసాధించాడు. పీలే 24 ఏళ్లలోపు మూడు గోల్స్‌సాధించాడు. ఈ రికార్డు 60 ఏళ్లుగా చెక్కుచెదరలేదు. ఇపుడు ఎంబాపే 23 ఏళ్లకే తొమ్మిది గోల్స్‌తో కొత్తచరిత్ర రాసాడు. ఆతనితోపాటు ఒలివర్ గిరౌడ్‌కూడా ఓగోల్‌సాధించడంతో ప్రీక్వార్టర్ ఫైనల్‌లోఫ్రాన్స్ 3:1తో పోలెండ్‌జట్టును ఓడించింది. ఒలివర్ గిరౌడ్ 44వ నిమిషంలో గోల్‌సాధించగా ఎంబాపే 74, 91వ నిమిషంలో రెండు గోల్స్ రాబట్టాడు. పోలెండ్ తరపున రాబర్ట్ లావెండోస్కీ అదనపు సమయం తొమ్మిదోనిమిషంలో ఏకైక గోల్ అందించాడు.




## తొలిటెస్ట్‌లో ఇంగ్లండ్

# అద్భుత విజయం

## 74 పరుగుల తేడాతో పాక్ ఓటమి

**రావల్పిండి:** పాకిస్థాన్‌లోజరిగిన తొలిటెస్టులో ఇంగ్లండ్‌జట్టు అద్భుత విజయం సాధించింది. చివరిరోజు విజయం ఇరుజట్లమధ్య ఊగిసలాడింది. చివరికి ఇంగ్లండ్ పుంజుకుని పాక్ ఫ్యాన్స్‌కు నిరాశమిగిల్చింది. 74 పరుగులతో ఇంగ్లండ్ విజయం సాధించింది. భారీ స్కోర్లు నమోదయిన ఈ మ్యాచ్‌లో దూకుడుగా ఆడిన ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 657 పరుగులుచేసింది. తొలిరోజే నలుగురు బ్యాటర్లు సెంచరీలతో 506 పరుగులుచేసి ప్రపంచరికార్డు సాధించింది. పాక్ కూడా తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగానే బదులిచ్చింది. 579 పరుగులుచేసి ఆలౌట్ అయింది. ఆజట్టులో ముగ్గురు బ్యాటర్లు సెంచరీలుచేసారు. 78 పరుగులు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఇంగ్లీస్‌జట్టు 35.5 ఓవర్లలోనే 264 పరుగులుచేసి నాలుగోరోజు ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. ఇదొక సాహసమనే చెప్పాలి. టి20 ప్రపంచకప్ విశ్వవిజేతగా పాజిటివ్ మైండ్‌తో పాక్ గడ్డపై అడుగుపెట్టిన ఇంగ్లండ్ జట్టు ఈ టెస్టులో విజయంపై అలా తన ఆత్మవిశ్వాసం ప్రకటించింది. 364 పరుగుల లక్ష్యంతో చివరి ఇన్నింగ్స్ ప్రారంభించిన పాకిస్థాన్ నాలుగోరోజు ఆటముగిసేసమయానికి 80 పరుగులుచేసి రెండు కీలక వికెట్లు కోల్పోయింది. చివరిరోజు పాకిస్థాన్ విజయానికి 263 పరుగులు అవసరం కాగా ఇంగ్లండ్ గెలవాలంటే 8 వికెట్లు పడేయాల్సిన పరిస్థితి. చివరిరోజు ఆట ఆరంభంలోనే ఇమామ్ ఉల్‌హక్ వికెట్‌తీసిన ఇంగ్లండ్ బౌలర్లు పాక్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే ఆ తర్వాత రిజ్వాన్ 46, షకీల్ 76 జోడీ నాలుగో వికెట్‌కు 87 పరుగులు జోడించి సవాల్‌విసిరింది. తర్వాత రిజ్వాన్, షకీల్ ఇద్దరూ 22 పరుగుల వ్యవధిలో ఔట్ కావడంతో 198 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయి పాక్ ఒత్తిడిలోపడింది. తర్వాత అజహార్ ఆలీ, ఆఘా సల్మాన్‌లు జాగ్రత్తగా ఆడినట్లే కనిపించినా తర్వాత తడబడ్డారు. చివరిరోజుచివరి సెషన్‌లో ఇంగ్లండ్‌పేసర్లు అద్భుతంగా బౌలింగ్‌చేసారు. బ్యాటింగ్ పిచ్‌పై బంతిని ఇరువైపులా స్వింగ్ రాబట్టి ఫలితం సాధించారు. ఇంగ్లండ్ జట్టును గెలుపు తీరాలకు చేర్చారు. ఆ జట్టు ప్రధానపేసర్లు ఆండర్సన్, రాబిన్సన్ తలో నాలుగు వికెట్లు తీసి పాక్‌జట్టు పతనం శాసించారు. పాక్ గడ్డపై ఇంగ్లండ్‌కు ఇది కేవలం మూడో టెస్టుమ్యాచ్ కావడం విశేషం. అత్యంత నిస్సారమైన పిచ్‌పై ఇంగ్లండ్ సాహసంచేసి విజయం సాధించింది. పది వికెట్లకు తగినంతసమయం కావాలనేప్రయత్నంలో గెలుపును పణంగా పెట్టేందుకు సిద్ధం అయ్యారు. అనుకున్న సమయంలో చివరి వికెట్‌ను నేలకూల్చి గెలుపుసంబరాల్లో మునిగిపోయారు. నరాలుతెగే ఉత్కంఠమధ్య పాకిస్థానీ ప్రేక్షకులు ఓటమి భారంతో తల్లడిల్లారు.

# అండర్19 జట్టుకెప్టెన్‌గా షెఫాలీవర్మ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల అండర్19 ప్రపంచకప్ అరంగేట్రసీజన్‌లో పాల్గొనే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది సభ్యులతో కూడిన జట్టుకు టీమిండియా యువ బ్యాటర్ షెఫాలీవర్మను అండర్19 మహిళల జట్టు కెప్టెన్‌గా ఎంపికచేసింది. ఇప్పటికే షెఫాలివర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అరంగేంట్రం చేసి టి20 ప్రపంచకప్‌కూడా ఆడేసింది. అయితే ఆమె వయసు ఇంకా 19 ఏళ్లుపూర్తికాకపోవడంతో బిసిసిఐ అండర్19 జట్టుకు ఎంపికచేసింది. షెఫాలీ మాదిరే సీనియర్ వికెట్‌కీపర్ రిచాగోష్ సైతం జట్టులోస్థానం దక్కించుకుంది. వైస్ కెప్టెన్‌గా శ్వేతా సెహ్రావత్ ఎంపిక కాగా తెలంగాణ అమ్మాయి గొంగడి త్రిషకు అవకాశం దక్కింది. ఐసిసి అండర్19 ప్రపంచకప్‌లో భాగంగా తొలి ఎడిషన్‌లో 16 జట్లు పాల్గొంటాయి. దక్షిణాఫ్రికా వేదికగా 2023 జనవరి 14నుంచి 29వరకూ ఈ టోర్నీ జరుగుతుంది. గ్రూప్‌డిలో టీమిండియాతోపాటు దక్షిణాఫ్రికా, యుఎఇ, స్కాట్లాండ్‌లున్నాయి. ఒక్కోగ్రూపునుంచి టాప్3లో నిలిచిన జట్లు సూపర్‌సిక్స్ రౌండ్‌లో ఎంట్రీకి ఇస్తాయి. ప్రతిగ్రూపుండి మొదటి రెండుస్థానాల్లో నిలిచిన జట్లు జనవరి 27న జరగనున్న సెమీఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఈ మెగా టోర్నీకి ముందు దక్షిణాఫ్రికా వేదికగా ఆ జట్టు అండర్19 జట్టుతో షెఫాలీసేన ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌కు సంబంధించిన జట్టునుకూడా బిసిసిఐ ప్రకటించింది. దక్షిణాఫ్రికాతో టి20కి ఎంపికైన జట్టు షెఫాలివర్మ, శ్వేతా సెహ్రావత్, రిచాగోష్, గొంగడి త్రిష, సౌమ్యతివారి, సోనియా మెహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనం యాదవ్, మన్నత్ కశ్యప్, అర్జనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్ సధు, పలక్‌నాజ్, షబ్నమ్ ఎండి, షికా, నజ్లా, యశశ్రీలున్నారు. ఇక అండర్19 ప్రపంచ కప్‌జట్టులో షెఫాలీ, శ్వేతా సెహ్రావత్; రిచాఘోష్, గొంగడి త్రిష, సైమ్యతివారి, సోనియా మోహ్దియా, హర్లీగాలా, హర్షితా బసు, సోనమ్ యాదవ్;మన్నత్ కశ్యప్, అర్చనాదేవి, పర్షవిచోప్రా, టిటాస్‌సధు, ఫలక్‌నాజ్, షబ్నమ్ ఎండిలున్నారు.



# వన్డేసిరీస్‌నుంచి పంత్‌ను రిలీజ్‌చేసిన బిసిసిఐ

**ఢాకా:** బంగ్లాదేశ్‌తో తొలివన్డేలో భారత జట్టు వికెట్‌కీపర్‌గా కెఎల్‌రాహుల్ వ్యవహరించాడు. అప్పటివరకూ రిషబ్‌పంత్ ఈమ్యాచ్‌లో ఆడతాడని అంతా అనుకున్నారు. కానీ టాస్ సమయంలో పంత్ ఆడటంలేదని తేలింది. పంత్‌గురించి తనకు కూడా ముందుగా ఎలాంటి సమాచారం లేదని ఈసందర్భంగా రాహుల్ వెల్లడించాడు. నాక్కూడా ఈ విషయం డ్రెస్సింగ్ రూమ్‌లోనే తెలిసింది. సడెన్‌గా పంత్ ఆడటంలేదని చెప్పారు. తనను రిలీజ్‌చేస్తున్నామని చెప్పారు. ఎందుకు ఏమిటి అనే కారణాలు నాకు తెలీదు. ఈ ప్రశ్నలకు మెడికల్‌టీమ్ అయితే సరైన సమాధానం ఇస్తుందన్నాడు. అదేసమయంలో ఏడాదిగా తాముఎక్కువ వన్డేలు ఆడలేదని, ఆడినవాటిలో తాను నాలుగైదుస్థానాల్లో బ్యాటింగ్‌చేసానన్నాడు. అలాగే వికెట్‌కీపింగ్‌చేసే విషయంలో తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని, జట్టు ఎప్పుడు ఆబాధ్యతలు తీసుకోమన్నా తీసుకుంటానన్నాడు. మ్యాచ్‌కుముందు డ్రెస్సింగ్‌రూమ్‌లోనే పంత్ ఆడటంలేదని అందరికీ తెలిసిందన్న రాహుల్ నాకు డ్రెస్సింగ్‌రూమ్‌లో కూడా పంత్‌కనిపించలేదు. ఏమైందని అందరూ అడిగామని, అప్పుడే ఆతడిని రిలీజ్‌చేసినట్లు తెలిసిందని, మేం మ్యాచ్‌పై ఫోకస్‌పెట్టాల్సి ఉన్నందున ఎక్కువగా చర్చించలేదన్నాడు. టాస్‌ముగిసిన తార్వతనే బిసిసిఐ పంత్ ఆడటంలేదన్న ప్రకటన విడుదలచేసింది. మెడికల్‌సమస్య కారణంగా పంత్ ఈ వన్డేసిరీస్ ఆడటంలేదని, టెస్టుసిరీస్‌నాటికి జట్టుతోకలుస్తాడని బిసిసిఐ వెల్లడించింది. ఆతడి స్థానంలో ఇషాన్‌కిషన్ ఉన్నప్పటికీ రాహుల్‌కు కీపింగ్ ఛాన్స్ ఇచ్చారు.

# మూడు నెలల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు నెమ్మదిస్తున్న తరుణంలో ఈ యేడాది నవంబరు నెలకు సంబంధించి భారత సేవల రంగ కార్యకలాపాలు పుంజుకున్నాయి. బలమైన దేశీయ డిమాండ్ కారణంగా నవంబర్‌లో సేవల రంగ పిఎంఐ సూచి మూడు నెలల గరిష్టస్థాయికి చేరుకుందని ఓ సర్వే తెలిపింది. నవంబర్‌లో ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పర్చేజింగ్ మాన్యుఫారింగ్ ఇండెక్స్ (పిఎంఐ) వ్యాపార కార్యకలాపాల సూచి 56.4 పాయింట్లకు మెరుగు పడింది. అంతకుముందు అక్టోబర్‌లో పిఎంఐ సూచి 55.1 పాయింట్లుగా నమోదైంది. గత మూడు నెలల్లో కొత్త ఆర్డర్లు వరుసగా 16వ నెలలోనూ గణనీయంగా, వేగవంతంగా పెరగడం, సానుకూల గిరాకీ, అమ్మకాలు ఊపందుకోవడంతో పిఎంఐ సూచి బలమైన వృద్ధిని సూచిస్తోందని సర్వే పేర్కొంది. ప్రస్తుత త్రైమాసికంలో డిమాండ్ పెరగడంతో ఈ రంగంలో



ఉపాధి పెరిగిందని గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియానా డి లిమా అన్నారు. సాధారణంగా పిఎంఐ సూచి 50కిపైగా ఉంటే వృద్ధిగానూ, 50కి దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారనే విషయం విదితమే. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గణనీయంగా పెరిగాయని సర్వే పేర్కొంది. గతనెల ఈయేడాది జులై తర్వాత అత్యధికంగా నిర్వహణ ఖర్చులు పెరిగాయని నివేదిక తెలిపింది. రాణా ఖర్చులతో పాటుఇంధన, ఆహార, ప్యాకేజింగ్, ప్లాస్టిక్, విద్యుత్ ఉత్పత్తులకు ఎక్కువ వ్యయం నమోద యినట్లు కంపెనీ వెల్లడించింది.

# ఇక ఔషధాలపై క్యూఆర్ కోడ్: కేంద్రం ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రస్తుతం ఎందులోనైనా నకిలీల బెడద పెరిగిపోతోంది. ఈ నకిలీల బెడద మందుల్లో కూడా ఉంది. ఈ మధ్య చాలా మెడిసన్స్ నకిలీవి వస్తున్నాయి. నకిలీపై



ఉక్కుపాదం మోపడానికి కేంద్రం ఓ నిర్ణయం తీసుకుంది. అదే ఔష ధాలపై క్యూఆర్ కోడ్ ముద్రించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించి ఫార్మా కంపెనీలకు ఆదేశాలు జారీచేసింది. మందులపై క్యూఆర్ కోడ్ ముద్రించడం 2023 ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానుంది. ఔషధాలను తయారుచేసే అన్ని ఫార్మా కంపెనీలకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో మార్కెట్‌లో విక్రయిస్తున్న నకిలీ మందులను నియంత్రించవచ్చని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం కేవలం 300 పెద్ద ఫార్మా కంపెనీలను మాత్రమే తమ మందులపై బార్‌కోడ్‌లు పెట్టాలని కేంద్రం ఆదేశించింది. ఇందులో అల్లెగ్రా, డోలో, ఆగ్మెంటిన్, సారిడాన్, కాల్పోల్, థైరోనార్మ్ వంటి బ్రాండ్ పేర్లు ఉన్నాయి. ఈ తర్వాత క్రమంగా అన్ని కంపెనీలకు విస్తరించాలని నిర్ణయించింది. జూన్ 2022 నెలలో, ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఈ విషయంపై వారి అభిప్రాయాన్ని కోరుతూ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. అనంతరం ప్రజల నుంచి వచ్చిన సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. డ్రగ్ అండ్ కాస్మెటిక్స్ చట్టంలోని రూల్ 96లోని హెచ్2 ప్రకారం, ఇప్పుడు 300 ఔషధ కంపెనీలు తమ ప్రాథమిక, ద్వితీయ శ్రేణిలో బార్‌కోడ్ లేదా క్యూఆర్ కోడ్‌ను ఉంచాల్సింద్వే. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం, ప్రపంచంలోని మధ్యతరగతి, తక్కువ-ఆదాయ దేశాలలో నకిలీ మందుల వ్యాపారం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రజల ఆరోగ్యంపై చాలా చెడు ప్రభావం చూపుతుంది. అందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. మందులపై వచ్చే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం వల్ల ఔషధం పేరు, సాధారణ పేరు తెలుస్తుంది. బ్రాండ్‌పేరు, ఫార్మా కంపెనీ పేరు, చిరునామా, డ్రగ్ బ్యాచ్ నంబర్, ఔషధం ఏ రోజు తయారు చేశారు, ఔషధం చివరి గడువు తేదీ, ఫార్మాస్యూటికల్ కంపెనీ లైసెన్స్ నంబర్ తెలుస్తుంది.

# అమెజాన్ టార్గెట్ 20వేల మంది ఉద్యోగులు!

**వాషింగ్టన్, డిసెంబరు 5:** ఇ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరో బాంబు పేల్చింది. టాప్ మేనేజర్లు సహా 20వేల మందికి ఉద్వాసన పలికేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. గత నెలలో ఉద్యోగుల తొలగింపు ప్రక్రియ ప్రారంభించిన అమెజాన్, కార్పొరేట్, టెక్నాలజీ పని చేస్తున్న సుమారు 10వేల మంది ఉద్యోగులను తగ్గించాలని యోచిస్తున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. దీనికి రెట్టింపు సంఖ్యలో పింక్ స్లిప్ ఇవ్వవచ్చని అంచనా వేస్తున్నారు. తాజా నివేదికల ప్రకారం రిటైల్, క్లౌడ్ కంప్యూటింగ్ బిజినెస్ దెబ్బతో రానున్న రోజుల్లో అమెజాన్ ఉద్యోగులపై వేటు వేసేందుకు సన్నద్ధమవుతోంది. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వర్కర్లు, టెక్నాలజీ సిబ్బంది, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా రాబోయే నెలల్లో కంపెనీ అంతటా 20వేల మంది ఉద్యోగులను తొలగించాలని అమెజాన్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మాంద్యం, ఆదాయల క్షీణత నేపథ్యంలో వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నాట్లు సమాచారం. తొలగించే ఉద్యోగులకు 24 గంటల ముందు నోటీసు జారీచేయడంతో పరిహార ప్యాకేజ్‌ను సెటిల్ చేయనున్నారు. మెటా, ట్విట్టర్ వంటి టెక్ దిగ్గజాలు లేఆఫ్ స్ప్రీకి వెళ్లిన తర్వాత అమెజాన్ కూడా ఉద్యోగులను తొలగిస్తుందని న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. అమెజాన్ 20వేల మంది ఉద్యోగులను తగ్గించినట్లయితే కార్పొరేట్ సిబ్బందిలో 6శాతం తొలగించినట్లు అవుతుంది. తొలగించాల్సిన ఉద్యోగుల సంఖ్యపై ఎటువంటి వివరాలను వెల్లడించకుండా తొలగింపులు జరుగుతున్నాయని నవంబరు 17న సిఇఒ అయిన ఆండీ జాస్సీ ధృవీకరించారు.

# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం రోజంతా ఒడుదుడుకుల్లో కొనసాగి చివరికి ఫ్లాట్‌గా ముగిసాయి. సెన్సెక్స్ స్వల్ప నష్టాల్లో ముగియగా, నిఫ్టీ మాత్రం స్వల్ప లాభాల్లో ముగిసింది. ఉదయం 62,865 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 350 పాయింట్లు నష్టపోయి 62,507 పాయింట్లకు చేరింది. చివరిక 33.90 పాయింట్లు నష్టపోయి 62,834.60 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా కేవలం 4.90 పాయింట్లు పెరిగి 18,701 పాయింట్ల వద్ద నిలిచింది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, ఎన్‌టిపిసి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, టెక్ మహీంద్రా, డాక్టర్



రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు స్వల్ప నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి, ఫార్మా రంగాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. అదేవిధంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియాల్టీ, మెటల్ షేర్లలో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 58పైసలు క్షీణించి రూ.81.79 వద్ద స్థిరపడింది. మరోవైపు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మూడు రోజుల మానిటరీ పాలసీ కమిటీ సమావేశంపై ఇన్వెస్టర్లు దృష్టిపెట్టారు.

# ఐపిఒకు ఆర్‌ఆర్ కేబుల్!

**ముంబై, డిసెంబరు 5:** స్టాక్ మార్కెట్లకు క్రమంగా ఐపిఒల తాకిడి పెరుగుతోంది. తాజాగా ఆర్‌ఆర్ కేబుల్ త్వరలో ఇన్వెస్టర్ల కోసం ఐపిఒను తీసుకురానుంది. ఆర్‌ఆర్ కేబుల్ అనేది ఆర్‌ఆర్ గ్లోబల్ గ్రూప్ కంపెనీ. ఇటీవల ఈ కంపెనీ ఐపిఒ కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి పత్రాలను సమర్పించింది. ఇప్పుడు ఈ ఐపిఒ ద్వారా సెబి కోట్ల విలువైన ఐపిఒని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తోంది. కంపెనీ ఐపిఒ 2023 సంవత్సరంలో వస్తుందని ఆర్‌ఆర్ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీగోపాల్ కాబ్రా తెలిపారు. ఈ ఐపిఒ 2023-24 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసకం నాటికి వస్తుందని భావిస్తున్నారు. ఐపిఒ ద్వారా మార్కెట్ నుంచి రూ.11వేల కోట్లు




సమీకరించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. అ ఐపిఒ వచ్చే యేడాది అక్టోబరు-నవంబరు 2023లో వచ్చే అవకాశం ఉంది. ఇందుకోసం కంపెనీ వచ్చే యేడాది మే నాటికి అన్ని పత్రాలను మార్కెట్ రెగ్యులేటర్‌లకు సమర్పించనుంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ ఆదాయాలు రూ.4,800 కోట్లు కావడం విశేషం. ఇదే సమయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆదాయం 25శాతం పెరగవచ్చు. అనేక రాష్ట్రాల్లో ఆర్‌ఆర్ కేబుల్ వ్యాపారం కొనసాగుతోంది. గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హార్యానాలో ఈ కంపెనీకి ఎక్కువగా ప్రెసెన్స్ ఉంది. ఈ కంపెనీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో తన వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటోంది.

## వాణిజ్యం

# చమురు ధరలు పై పైకి

**ముంబై, డిసెంబరు 5:** రష్యా విక్రయించే చమురు ధరలపై జి-7 దేశాలు విధించిన ఆంక్షలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీంతో చమురు ధరల్లో ఒక శాతం మేరకు పెరుగుదల కనిపించింది. ఆసియా ట్రేడింగ్‌లో సోమవారం బ్రెంట్ క్రూడ్ పీపా ధర 86డాలర్లకుపైగానే ట్రేడయింది. ఒకదశలో ఇది 2.4 శాతం వరకు పెరిగి, ఆ తర్వాత తగ్గింది. ఇక వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ చమురు ఫ్యూచర్ 1.1శాతం ధర పెరిగింది. మరోవైపు ఒపెక్ దేశాలు మాత్రం చమురు ఉత్పత్తి పెంచేందుకు సానుకూలంగా లేవు. గతంలో నిర్ణయించిన ప్రకారమే ఉత్పత్తి తగ్గించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించాయి. దీంతో రోజుకు 20 లక్షల పీపాల చమురు



ఉత్పత్తి కోత పడడం ఖాయమైంది. ఇది ప్రపంచ డిమాండ్‌లో రెండుశాతానికి సమానం. ఒపెక్ చమురు తగ్గింపు నిర్ణయంపై అక్టోబర్‌లోనే అమెరికాలోని శ్వేతసౌధం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒపెక్‌ప్లస్ దేశాలు రష్యాతో కలిశాయని ఆరోపించింది. మరోవైపు చైనాలో ఆందోళనల కారణంగా జీరో కొవిడ్ పాలసీలో మార్పులకు అక్కడి ప్రభుత్వం సానుకూలంగా ఉండడం చమురు మార్కెట్‌లో డిమాండ్‌కు కారణమైంది. రెండు రోజుల క్రితమే జీ-7 దేశాలు సమావేశమై రష్యా చమురుకు గరిష్టంగా 60 డాలర్లు చెల్లించాలని నిర్ణయించాయి. కానీ ఒపెక్ నిర్ణయం, చైనాలో మారుతున్న పరిస్థితులు జీ-7 దేశాల నిర్ణయం అమలుకు పెనుసవాలుగా మారనున్నాయి. ఉత్పత్తి తగ్గి, డిమాండ్ పెరిగి రష్యా నుంచి చమురు ఎగుమతి నిలిచిపోతే ధరలు మరింత పెరిగే ప్రమాదం ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.